

'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 5.50

సంపుటి: 16 సంచిక: 278

శుక్రవారం 29-12-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


'జగనన్న విద్యా దీవెన'

పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్..

క్రమం తప్పకుండా ఏ త్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికం అయిన వెంటనే చెల్లిస్తూ..

జూలై-సెప్టెంబర్ 2023 త్రైమాసికానికి 8.09 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ. 584 కోట్లను నేడే పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరంలో బటన్ నొక్కి నేరుగా తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



జగనన్న విద్యా దీవెన

పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్..

క్రమం తప్పకుండా ఏ త్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికం అయిన వెంటనే చెల్లిస్తూ..

జూలై - సెప్టెంబర్, 2023 త్రైమాసికానికి **8,09,039** మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ. **584** కోట్లను నేడే పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరంలో బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి



జగనన్న విద్యా దీవెన క్రింద నేడు అందిస్తున్న రూ.**584** కోట్లతో కలిపి ఇప్పటి వరకు విద్యా దీవెన, వసతి దీవెనల క్రింద జగనన్న ప్రభుత్వం చేసిన, చేస్తున్న వ్యయం మొత్తంగా రూ.**18,576** కోట్లు.. ఇది గత ప్రభుత్వం చేసిన వ్యయం కంటే రూ. **6,435** కోట్లు అధికం..



'జగనన్న విద్యా దీవెన'

గత ప్రభుత్వ హయాంలో ఎన్నడూ జరగని విధంగా పేద విద్యార్థులు కూడా పెద్ద చదువులు చదవాలన్న సమున్నత లక్ష్యంతో.. ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కాలేజీలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పకుండా ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అంత మంది పిల్లలకు ఇస్తూ, తల్లులు, విద్యార్థుల జాయింట్ అకౌంట్లో నేరుగా జమ చేస్తున్న జగనన్న ప్రభుత్వం..

'జగనన్న వసతి దీవెన'

గత ప్రభుత్వ హయాంలో ఎన్నడూ జరగని విధంగా ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థులు భోజన, వసతి ఖర్చుల కోసం ఇబ్బంది పడకుండా ప్రతి విద్యా సంవత్సరంలోనూ (జూన్ -జూన్) రెండు వాయిదాల్లో ఐటీఐ విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు అభ్యసించే వారికి రూ. 20 వేల చొప్పున ఆర్థిక సాయం.. కుటుంబంలో ఎంత మంది చదువుతుంటే అంత మందికీ.. తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్న జగనన్న ప్రభుత్వం..

ఫైనల్ పరీక్షలు రాసిన, కోర్సు ముగుస్తున్న విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశ్యంతో ఆయా త్రైమాసికాలు ముగియక ముందే మే 2023, ఆగస్టు 2023 లలో **2,00,648 మంది** విద్యార్థులకు మేలు చేస్తూ **రూ.185.85 కోట్లు** ఇప్పటికే విడుదల చేయడం జరిగింది.. ఫైనల్ పరీక్షలు ఇటీవలే ముగిసిన లేదా పరీక్షలకు సన్నద్ధం అవుతున్న **59,724 ఫైనల్ ఇయర్ విద్యార్థులకు** కూడా ప్రస్తుత **జగనన్న విద్యా దీవెన** లో భాగంగా నిధులు విడుదల చేయబడుతున్నాయి..

తల్లులకు, విద్యార్థులకు మనవి..

మీ ఖాతాల్లో జమ అయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును వారం, పది రోజుల్లో కళాశాలలకు చెల్లించాలని విజ్ఞప్తి.. ప్రభుత్వం విడుదల చేసిన ఫీజు మీకు అందిన తర్వాత కూడా మీరు కళాశాలకు చెల్లించకపోతే, తదుపరి విడత నేరుగా కాలేజీలకే జమ చేయవలసి వస్తుంది..

అధికారంలోకి వచ్చిన ఈ **55** నెలల కాలంలో కేవలం విద్యా రంగ సంస్కరణలపై మన జగనన్న ప్రభుత్వం చేసిన, చేస్తున్న వ్యయం అక్షరాలా రూ.**73,417** కోట్లు..



"జగనన్న విద్యా దీవెన" కు సంబంధించిన సలహాలు, సూచనలు, ఫిర్యాదుల కొరకు

జగనన్నకు చెబుదాం

1902

టోల్ ఫ్రీ నంబర్



శ్రీ. మేరుగు నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి "జగనన్న విద్యా దీవెన" కార్యక్రమంలో భాగంగా 29 డిసెంబర్, 2023 ఉదయం 10 గంటలకు పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో బటన్ నొక్కి ఫీజు రీయింబర్స్‌మెంట్ ను తల్లుల, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం


కృష్ణా జిల్లా కృత్తివెన్నులో కబడ్డీలో తలపడుతున్న జట్లు


పల్నాడు జిల్లా ఫణిదంలో వాలీబాల్ మ్యాచ్‌లో హోరాహోరీగా తలపడుతున్న క్రీడాకారులు


ప్రకాశం జిల్లా పెట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖోఖో ఆడుతున్న జట్లు


శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరులో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

ఉరకలేస్తున్న క్రీడోత్సాహం

- మూడో రోజూ ఉత్సాహంగా 'ఆడుదాం–ఆంధ్రా' పోటీలు
- జోరు కొనసాగించిన యువ క్రీడాకారులు
- 8,319 సచివాలయాల పరిధిలో వేలాదిగా మ్యాచ్‌లు
- 8,948 క్రీడా మైదానాల్లో పోటీలు
- పోటీలను తిలకించిన 6.69 లక్షల మంది

సాక్షి నెట్‌వర్క్/అమరావతి: రాష్ట్రంలో క్రీడా సంబరం ఉరకలేస్తోంది. 'ఆడుదాం ఆంధ్రా' అంటూ యువత ఉత్సాహాన్ని ప్రదర్శిస్తోంది. మూడో రోజైన గురువారం 8,319 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో ఐదు క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించారు. 26 వేల మ్యాచ్‌లకు గాను 82 శాతం షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. అత్యధికంగా ఏలూరు (96.80 శాతం), బాపట్ల (92.13 శాతం), అనంతపురం (90 శాతం) మేర ప్రణాళిక ప్రకారం పోటీలు జరిగాయి. గుంటూరు, ఏలూరు, బాపట్లలో 99.15కుపైగా, అన్నమయ్య, తూర్పుగోదావరి, విజయనగరం, ఎన్టీఆర్, అనకాపల్లిలో 96 శాతానికిపైగా సచివాలయాల్లో పోటీలు ఊపందుకున్నాయి. 8,948 క్రీడా మైదానాల్లో క్రీడాకారులకు, వీక్షకులకు అవసరమైన వసతులను కల్పించారు. క్రీడాకారులను ఉత్సాహ పరిచేందుకు ప్రత్యేకంగా కామెంట్రీ బాక్స్‌లను ఏర్పాటు చేశారు. సుమారు 6.69 లక్షల మంది పోటీలను వీక్షించారు.

విక్రమార్కులై చెలరేగారు

చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో క్రీడాకారులు నువ్వా–నేనా అన్నట్టుగా పోటీల్లో తలపడ్డారు. నగరిలోని బుగ్గ అగ్రహారంలో వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలను తిలకించేందుకు వీక్షకులు పోటెత్తారు. పోటీల పర్యవేక్షణకు చిత్తూరు కలెక్టరేట్‌లోని పూలే భవనంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ప్రారంభించారు. చిత్తూరు మైదానాల్లో నిర్వహిస్తున్న పోటీలను జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బాలాజీ పరిశీలించారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు, పుంగనూరు, జీడీ నెల్లూరు, కుప్పం నియోజకవర్గాల్లో పోటీలు ఘనంగా నిర్వహించారు. కడప నగరంలోని డీఎస్‌ఏ క్రీడా మైదానంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కె.జగన్నాథరెడ్డి మూడో రోజు క్రీడా పోటీలను ప్రారంభించారు. ఒంటిమిట్టలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. వైఎస్సార్ జిల్లా వ్యాప్తంగా 645 సచివాలయాల పరిధిలోను, అన్నమయ్య జిల్లాలో 501 సచివాలయాల పరిధిలో పోటీలు కొనసాగుతున్నాయి. కర్నూలు జిల్లాలోని 672 సచివాలయాల పరిధిలో ఐదు క్రీడాంశాల్లో పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. ఖోఖో, వాలీబాల్ క్రీడాంశాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పోటీ పడుతున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఉత్సాహభరిత వాతావరణంలో పోటీలు కొనసాగుతున్నాయి.

సివంగులై తలపడుతున్న యువతులు

పశ్చిమ గోదావరి జిల్లాలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. యువతులు సివంగులను తలపిస్తూ పోటీల్లో హోరాహోరీగా తలపడుతున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని 535 గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో నిర్వహించిన ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీల్లో దాదాపు 13 వేల మంది క్రీడాకారులు పాల్గొనగా, 3 రోజుల్లో 81,860 మ్యాచ్‌లను తిలకించారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా 625 సచివాలయాల స్థాయిలో 956 మ్యాచ్‌లు జరగాల్సి ఉండగా, 730 మ్యాచ్‌లు జరిగాయి. మొత్తంగా మూడు రోజుల్లో 3,280 మ్యాచ్‌లు జరిగాయి. సుమారు 33 వేల మంది కారులు పోటీల్లో పాల్గొన్నారు. బాలికలు, యువతులతోపాటు డ్వాక్రా సంఘాల మహిళలు సైతం పెద్దసంఖ్యలో పోటీల్లో పాల్గొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఆడుదాం ఆంధ్రా పోటీలు విజయవంతంగా సాగుతున్నాయి.

విజయం కోసం హోరాహోరీ..

పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో వివిధ జట్లు హోరాహోరీగా తలపడుతున్నాయి. యువత పెద్దసంఖ్యలో పోటీల్లో పాల్గొంటున్నారు. సత్తెనపల్లిలోని శరభయ్య గుప్తా హిందూ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం, ప్రగతి పాఠశాల క్రీడామైదానంలో క్రికెట్ పోటీలను ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్న పరిశీలించారు. క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. దాచేపల్లి మండలంలోని గామాలపాడులో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పోటీలను ప్రారంభించారు. ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఉమ్మడి కృష్ణా జిల్లాకు సందడి తెచ్చాయి. గురువారం ఎన్టీఆర్ జిల్లా పరిధిలో 260 సచివాలయాల్లో 707 మ్యాచ్‌లలో క్రీడాకారులు తలపడ్డారు. కృష్ణా జిల్లాలో 508 సచివాలయాల్లో 977 మ్యాచ్‌లలో క్రీడాకారులు పోటీ పడ్డారు. మండల స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించే క్రీడాకారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా జెర్సీ (టీ.షర్ట్, టోపీ)లను జిల్లా క్రీడల అభివృద్ధి కార్యాలయాలకు సరఫరా చేసింది. ఎన్టీఆర్ జిల్లాలోని 605 సచివాలయాలకు 68,970 జెర్సీలు, కృష్ణా జిల్లాలో 508 సచివాలయాలకు 57,912 జెర్సీలు వచ్చాయి.

ఇవిగో నవరత్నాల వెలుగులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నిర్విఘ్నంగా అమలు చేస్తున్న నవరత్న పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నిండింది. ఈ పథకాల వల్లే తాము ఆనందంగా జీవిస్తున్నామని ఊరూరా ప్రజలు సంతోషంగా చెబుతున్నారు. వారంతా ఏ విధంగా అభివృద్ధిపథం వైపు పయనిస్తున్నారో వారి మాటల్లోనే 'సాక్షి' మీ ముందుకు తెస్తోంది.

మా జీవితాలు మారిపోయాయి



మేము ఇద్దరం అన్నదమ్ములం. మా అన్న పేరు పల్లా రాము. విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం మండలం గొల్లలపాలెం గ్రామంలో ఒకరికి ఎకరం, మరొకరికి అర ఎకరం పంట భూమి ఉంది. మేము కలిసే వ్యవసాయం చేసుకుంటాం. గతంలో పెట్టుబడి కోసం అప్పులు చేసి వడ్డీతో సహా తిరిగి కట్టేందుకు కూలి పనులకు వెళ్లేవాళ్లం. అయినప్పటికీ అప్పులు తీరక చాలా ఇబ్బందులు పడేవాళ్లం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రావడంతో మా జీవితాలు మారిపోయాయి. జలకళ పథకంలో భాగంగా సుమారు రూ.2 లక్షలు ఖర్చయ్యే బోరు బావిని ఉచితంగా తవ్వించి మోటారు కూడా పెట్టించారు. నాలుగేళ్లుగా వైఎస్సార్ రైతు భరోసా పథకం కింద ఇద్దరికీ విడివిడిగా రూ.13,500 వంతున అందిస్తున్నారు. దీంతో అప్పులు చేసే బాధ తప్పింది. బోరు వేశాక ఎకరా పొలంలో వరి సాగు చేస్తున్నాం. అర ఎకరంలో కాయగూరలు, ఆకుకూరలు పండించి తగరపువలస ప్రైవేట్ మార్కెట్‌లో విక్రయిస్తాం. టీడీపీ హయాంలో రైతులకు ప్రోత్సాహకాలు ఇవ్వలేదు. దీనివల్ల ప్రైవేట్ వ్యాపారుల వద్ద నకిలీ విత్తనాలు, పురుగుల మందులు కొనుక్కుని మోసపోయేవాళ్లం. రైతుల నుంచి అప్పుడు పంటలు కొనుగోలు చేసేవారు కాదు. ఈ ప్రభుత్వం వచ్చాక రైతులకు అందుబాటులో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి సహాయకుల ద్వారా మట్టి, విత్తనాల పరిశీలన, నియోజకవర్గానికో ప్రయోగశాల, పంట కొనుగోలు, విత్తనాలు, ఎరువుల సరఫరా వంటి సౌకర్యాలు కల్పించారు. వ్యవసాయాన్ని పండగలా మార్చారు. నా భార్య డ్వాక్రా గ్రూపులో ఉంది. ఆమె మూడేళ్లుగా సున్నా వడ్డీ పథకం కింద లబ్ధి పొందుతోంది. మా అన్న రాముకు పిల్లలు లేరు. నాకు ముగ్గురు పిల్లలు. పెద్దమ్మాయికి వివాహం చేశాము. రెండో అమ్మాయి ఇంటర్ వరకు చదివింది. బాబు 5వ తరగతి చదువుతున్నాడు. నాలుగేళ్లుగా అమ్మఒడి వస్తోంది. – పల్లా సన్యాసిరావు, గొల్లలపాలెం, భీమిలి మండలం

(గేదెల శ్రీనివాసరెడ్డి, విలేకరి తగరపువలస, విశాఖపట్నం జిల్లా)

నీడనిచ్చిన మేలు మరువలేను



నాకు భర్త లేడు. కొడుకును కూడా దేవుడు తీసుకెళ్లిపోయాడు. ఆ కేసులో కోడలికి కోర్టు శిక్ష విధించడంతో ఆమె మాకు దూరమైంది. నెలల వయసులో ఉన్న నా మనవడు ఉపేంద్రను తీసుకుని శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం బెలమర పాలవలస గ్రామంలో అద్దె ఇంట్లో ఉండేదాన్ని. వ్యవసాయ కూలి పనులు చేసుకుని అతి కష్టమ్మీద బతుకీడ్చాను. నా కష్టం పగవారికి కూడా రాకూడదని అనుకునేదాన్ని. అలాంటి సమయంలో ఈ ప్రభుత్వం వచ్చింది. నా కొడుకే సీఎం రూపంలో వచ్చినట్టయింది. నేను ఇది కావాలి అని ఎవరినీ అడగలేదు. నవరత్నాల్లో భాగంగా ఇంటి పట్టా ఇచ్చారు. ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయం చేశారు. దాంతో ఇల్లు కట్టుకుని నివాసం ఉంటున్నాం. నాకు నీడనిచ్చి నిలబెట్టిన వారి మేలు ఎన్నటికీ మర్చిపోలేను. ప్రతి నెలా ఒకటో తేదీనే మా వలంటీర్ పింఛన్ సొమ్ము పట్టుకుని మా ఇంటికి వచ్చి ఎంతో ఆప్యాయంగా చేతికి అందిస్తోంది. మనవడు ఆరో తరగతి చదువుతున్నాడు. మూడేళ్లుగా అమ్మ ఒడి డబ్బులు కూడా నా ఖాతాలో జమవుతున్నాయి. ఇప్పుడు ఇంటి అద్దె బెడద లేదు. పింఛన్ డబ్బులు, నెలనెలా వచ్చే రేషన్‌తో నా జీవనానికి ఇబ్బంది లేదు. అమ్మ ఒడి డబ్బులతో మనవడిని చదివిస్తున్నాను. వాడిని పెద్ద చదువులు చదివించగలనన్న నమ్మకం కలిగింది.

– శిష్టు జయలక్ష్మి, బెలమరపాలవలస, పోలాకి మండలం

(చింతు షణ్ముఖరావు, విలేకరి, పోలాకి)

పండుటాకును కాపాడారు



నాకు ఇద్దరు కుమార్తెలు. కాకినాడ జిల్లా ఏలేశ్వరం గ్రామానికి చెందిన నేను కూలి పనులు చేసుకుని జీవించే దాన్ని. నా ఇద్దరు కుమార్తెలకు పెళ్లిళ్లు చేశాను. వాళ్లమానాన వాళ్లు బతుకుతున్నారు. ఇప్పుడు నా వయసు 80 ఏళ్లు. ఈ వయసులో ప్రభుత్వం అందించే పెన్షనే పెద్ద ఆధారం. ఈ ప్రభుత్వం వచ్చాక వృద్ధాప్య పింఛన్ రూ.2,750కు పెంచారు. వచ్చే నెల నుంచి మూడు వేలు ఇస్తారని వలంటీర్ చెబుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో వచ్చిన పెన్షన్ డబ్బులు కనీసం మందుల ఖర్చులకు కూడా సరిపోయేవి కాదు. అదీ ఎప్పుడిస్తారో కూడా తెలిసేది కాదు. దాని కోసం రోజూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. కానీ ఇప్పుడలా కాకుండా ఒకటో తేదీ ఉదయానికల్లా ఇంటికే వలంటీర్ తెచ్చి డబ్బులు ఇస్తున్నారు. ఎవరి మీదా ఆధార పడకుండా నా నెలవారీ ఖర్చులకు, మందుల ఖర్చులకు జగనన్న ఇచ్చిన పింఛన్ సొమ్ము సరిపోతోంది. నా మనుమరాళ్లకు కూడా అమ్మఒడి పథకం కింద ఏటా రూ.15 వేలు వస్తోంది. అన్ని వర్గాల ప్రజల కష్టాలు తెలుసుకొని ఈ ప్రభుత్వం అండగా నిలుస్తోంది.

– ప్రగడ రత్నం, వృద్ధురాలు, ఏలేశ్వరం

(కోరాడ శ్రీనివాసరావు, విలేకరి, ఏలేశ్వరం)

మైనింగ్ డాన్.. ధూళిపాళ్ల

- రానున్న ఎన్నికల్లో ఉనికి కోసం టీడీపీ డ్రామాలు
- జెడ్పీ, రైల్వే, ప్రభుత్వ భూములను తవ్వేసిన నరేంద్ర
- పాతికేళ్లలో ఆయన చేయలేని అభివృద్ధిని నాలుగున్నరేళ్లలో చేసి చూపించాం
- పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య


టీడీపీ నేత, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ క్వారీయింగ్ చేసిన జెడ్పీ భూములను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రోశయ్య

చేబ్రోలు : రైల్వే, జెడ్పీ భూములు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి క్వారీయింగ్‌తో తవ్వేసిన సంగం డెయిరీ చైర్మన్, టీడీపీ నేత ధూళిపాళ్ల నరేంద్రకుమార్.. ఈ ప్రాంతంలో మైనింగ్ డాన్‌గా గుర్తింపు పొందారని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య ధ్వజమెత్తారు. చేబ్రోలు మండలం వడ్లమూడి క్వారీ బాలకోటేశ్వరస్వామి దేవస్థానం సమీపంలో గురువారం మీడియాతో మాట్లాడారు. అనంతరం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. రెండు రోజులుగా టీడీపీ నేత ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పాదయాత్ర పేరుతో క్వారీ ప్రాంతాలకు వెళ్లి వైఎస్సార్‌సీపీని విమర్శించటంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. నరేంద్ర తవ్విన జెడ్పీ భూముల్లోని క్వారీ ప్రాంతాన్ని పరిశీలించారు. ఆయా చోట్ల జరిగిన సమావేశాల్లో పొన్నూరు ఎమ్మెల్యే రోశయ్య మాట్లాడుతూ దొంగే.. దొంగ దొంగ అన్నట్లు ధూళిపాళ్ల వ్యవహారం ఉందన్నారు. పాతికేళ్లుగా చేబ్రోలు మండలం సుద్దపల్లి, వడ్లమూడి, శలపాడు, శేకూరు, వీరనాయకునిపాలెం తదితర గ్రామాల్లో 172 ఎకరాల్లో ప్రభుత్వ భూముల్ని తవ్వేశారని విమర్శించారు. నరేంద్ర, ఆయన సోదరుడు సురేంద్రలు కలిసి మైనింగ్ మాఫియాను నడిపించారని దుయ్యబట్టారు. ఇప్పటికీ టీడీపీకి చెందిన కోటేశ్వరరావు, నాగరాజు తదితరులు క్వారీలు నిర్వహిస్తున్నారని, ఈ ప్రాంతంలోని క్వారీలతో పాటు గుండిమెడ, ధరణి కోట ప్రాంతాల్లో ఇసుక రీచ్‌లతో వేల కోట్లు అక్రమంగా సంపాదించారని ఆరోపించారు. నీరు–చెట్టు పేరుతో అన్ని గ్రామాల్లో క్వారీయింగ్ పాల్పడిన విషయం ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. డీవీసీ ట్రస్టు పేరుతో పదెకరాల సంగం డెయిరీ భూమిని కాజేసి, మిల్క్ సొసైటీలకు చెందిన బోనస్‌ను ట్రస్టుకు తరలించి డీవీసీ హాస్పటల్‌ను నిర్మించారని ధ్వజమెత్తారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు వైఎస్సార్‌సీపీ శ్రేణులపై బెదిరింపులు, తప్పుడు కేసులు బనాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని టీడీపీ నాయకులు ఉనికి కోసం కొత్త డ్రామాలకు తెరలేపారన్నారు.

హెరిటేజ్‌కు సంగం డెయిరీ పాలు

పొన్నూరు నియోజకవర్గంలో టీడీపీకి డిపాజిట్లు కూడా దక్కవని ఎమ్మెల్యే రోశయ్య స్పష్టం చేశారు. పాదయాత్ర పేరుతో ఆయన తవ్విన క్వారీల్లోనే దిగారని దుయ్యబట్టారు. సీఎం వైఎస్ జగన్‌ను విమర్శించే అర్హత ధూళిపాళ్లకు లేదన్నారు. సంగం డెయిరీకి చెందిన పాలు, ప్యాకెట్లను చంద్రబాబుకు చెందిన హెరిటేజ్‌కు తరలిస్తున్నారని ఆరోపించారు. ఏలూరుకు చెందిన టీడీపీ సానుభూతిపరులైన పాల రైతులు డబ్బు చెల్లించాలని అడిగినందుకు వాళ్లపై నరేంద్ర దాడి చేయించారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిందని, వలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా గడప వద్దకే పరిపాలన తీసుకొచ్చినట్టు తెలిపారు. కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే అందిస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు ఎంపీపీ భవనం పద్మలీల, పెదకాకాని ఎంపీపీ టి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గోళ్ల జ్యోతి, ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లోనూ సీఎం జగన్‌కు తిరుగుండదు

- సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కాకర్ల వెంకటరామిరెడ్డి



సాక్షి, అమరావతి: రానున్న ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తిరుగుండదని ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ చైర్మన్, సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాకర్ల వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయం మీడియా పాయింట్ వద్ద గురువారం పీఆర్‌టీయూ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. కరోనా లాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా ఉద్యోగుల సమస్యలను సీఎం జగన్ ఇప్పటికే చాలా తీర్చారని, మిగిలిన వాటిని తప్పక తీరుస్తారని స్పష్టం చేశారు. సీఎం జగన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సహాయం చేసే వ్యక్తి కాదన్నారు. ఎన్నికలకు, కులమతాలకు, వర్గాలకు, పార్టీలకు అతీతంగా అడిగిన ప్రతి వారికీ సహాయం చేయాలనే తలంపు ఉన్న మనిషని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల్లో రెండు ఎమ్మెల్సీలను గెలుచుకున్న అతిపెద్ద సంఘమైన పీఆర్‌టీయూ గత ప్రభుత్వంలో రెండుగా చీలిపోయిందని.. చీలిక సంఘాల నేతలతో మాట్లాడి రెండు సంఘాలు కలిసేలా చూశామని చెప్పారు. ఒప్పందం ప్రకారం విడిపోయిన రెండు సంఘాలూ తిరిగి ఐక్యం కావడం వల్ల పీఆర్‌టీయూ బలం పెరిగిందని చెప్పారు.

వలంటీర్లు ఎక్కడా సమ్మె చేయడం లేదు

రాష్ట్రంలో సచివాలయ వలంటీర్లు ఎక్కడా సమ్మె చేయడం లేదని వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. వామపక్ష సంఘాలు కావాలని కొందరు వలంటీర్లను రెచ్చగొట్టి ఆందోళన చేయిస్తున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకే కమ్యూనిస్టులు ఇలా వ్యవహరిస్తున్నారన్నారు. వలంటీర్లంతా సీఎం జగన్ సైన్యమని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగనే తిరిగి సీఎం అవుతారని, ఉద్యోగుల పెండింగ్ అంశాలన్నీ నెరవేరుస్తారని చెప్పారు. వలంటీర్లకు వేతనాలు పెంచే విషయమై సీఎం జగన్ ఆలోచిస్తున్నారని, సందర్భం వచ్చినపుడు వారి వేతనాలను పెంచుతారని పేర్కొన్నారు. పీఆర్‌టీయూ అధ్యక్షుడు ఎం.కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్సీ జి.శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ.. కలిసి ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులకు మంచి జరుగుతుందని అన్నారు. తమలో తమకు విభేదాలు ఉండటం వల్ల సమస్యలను ప్రభుత్వం ముందుకు సరిగా తీసుకెళ్లలేకపోయామని, ఇకపై రెండు సంఘాలు ఏకమైనందున సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి ఏఎం గిరిప్రసాద్ పాల్గొన్నారు.

వైద్యరంగానికి జగన్ పెద్దపీట

డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అప్పలనాయుడు


భోగాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నూతన భవనాలను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అప్పలనాయుడు

భోగాపురం: రాష్ట్రంలోని అన్ని వర్గాల పేదల ఆరోగ్యానికి కొండంత భరోసా కల్పిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగానికి పెద్దపీట వేస్తున్నారని డిప్యూటీ సీఎం, విజయనగరం జిల్లా ఇన్‌చార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు చెప్పారు. భోగాపురం మండలంలోని సుందరపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 30 నుంచి 50 పడకలకు పెంచుతూ రూ.3.95 కోట్లతో నిర్మించిన భవనాలను వారు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంకాడ, పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆస్పత్రిలో పడకల సంఖ్యను పెంచినట్టు చెప్పారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, పడాల భానుప్రకాష్, ఉప్పాడ శివారెడ్డి, పడాల శ్రీనివాసరావు, సుందరహరీష్, నియోజకవర్గ పరిశీలకుడు అందవరపు సూరిబాబు, కొమ్మూరు సుభాషణరావు, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ బి.గౌరీశంకర్, సీహెచ్‌సీ వైద్యాధికారి బండారు వెంకటేష్, తహసీల్దార్ చింత బంగార్రాజు, ఎంపీడీవో నీలం అప్పలనాయుడు పాల్గొన్నారు.

పశుసంవర్ధక సహాయకుల పోస్టుల భర్తీపై పిటిషన్ కొట్టివేత

- ఒక్కో పిటిషనర్‌కు రూ.5 వేలు ఖర్చులు విధించిన హైకోర్టు
- ఈ మొత్తాన్ని రెడ్‌క్రాస్‌కు చెల్లించాలని ఆదేశం



సాక్షి, అమరావతి: రైతుభరోసా కేంద్రాల్లో విధులు నిర్వర్తించేందుకు 1,896 గ్రామ పశుసంవర్ధక సహాయకుల పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం గతనెలలో జారీచేసిన నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ పలువురు వెటర్నరీ మెడికల్ ప్రాక్టీషనర్లు దాఖలు చేసిన వ్యాజ్యాన్ని హైకోర్టు కొట్టేసింది. నోటిఫికేషన్ విషయంలో జోక్యానికి హైకోర్టు నిరాకరించింది. నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేసిన 37 మంది వెటర్నరీ వైద్యులకు రూ.5 వేల చొప్పున ఖర్చులు విధించింది. ఈ మొత్తాన్ని రెడ్‌క్రాస్‌కు చెల్లించాలని ఆ వైద్యులను ఆదేశించింది. గురువారం ఈ వ్యాజ్యాన్ని విచారించిన న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ ఈ ఉత్తర్వులు జారీచేశారు. విచారణలో పిటిషనర్ల న్యాయవాదులు జడా శ్రవణ్ కుమార్, ఆర్.వెంకటేష్ వాదనలు వినిపిస్తూ.. పశుసంవర్ధక సహాయకులకు విస్తృతాధికారాలు, వెటర్నరీ సర్జన్లకు ఉన్న అధికారాలు కల్పిస్తున్నారని, ఇది వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలకు విరుద్ధమని చెప్పారు. పశుసంవర్ధక సహాయకులు నేరుగా వెటర్నరీ సర్జన్‌ల ప్రత్యక్ష పర్యవేక్షణలో పని చేయాల్సి ఉంటుందని జాబ్‌చార్ట్ చెబుతున్నప్పటికీ, వాస్తవరూపంలో సహాయకులకు విస్తృత అధికారాలు కల్పించారని వివరించారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది మహేశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ న్యాయవాది జి.వి.ఎస్.కిషోర్‌కుమార్ వాదనలు వినిపిస్తూ.. పోస్టుల భర్తీకి జారీచేసిన నోటిఫికేషన్‌కు, వెటర్నరీ చట్ట కౌన్సిల్ నిబంధనలకు సంబంధం లేదన్నారు. సర్వీసు సంబంధిత క్రమశిక్షణ చర్యలకే వెటర్నరీ కౌన్సిల్ నిబంధనలు వర్తిస్తాయని చెప్పారు. పశుసంవర్ధక సహాయకులకు విస్తృతాధికారులు ఇవ్వడం లేదన్నారు. రైతులకు సహాయ సహకారాలు అందించడమే వారి ప్రధాన బాధ్యతని తెలిపారు. పోస్టుల భర్తీని అడ్డుకోవడమే లక్ష్యంగా పిటిషనర్లు ఈ వ్యాజ్యం దాఖలు చేశారని చెప్పారు. ఈ పోస్టుల భర్తీలో కేవలం ఈడబ్ల్యూఎస్ వర్గానికి మాత్రమేగాక, అన్ని వర్గాలకు స్థానం కల్పించామని తెలిపారు. ప్రభుత్వ న్యాయవాదుల వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం వెటర్నరీ వైద్యుల పిటిషన్‌ను కొట్టేసింది.

నేడు జగనన్న విద్యా దీవెన

- 8.09 లక్షల మందికి రూ.584 కోట్లు
- భీమవరంలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్న సీఎం వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: జగనన్న విద్యాదీవెన పథకం కింద పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో భాగంగా 2023–24 విద్యా సంవత్సరంలో జూలై–సెప్టెంబర్ త్రైమాసికానికి సంబంధించి అర్హులైన 8,09,039 మంది విద్యార్థులకు రూ.584 కోట్లు జమ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో శుక్రవారం జరిగే కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి ఈ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఈ మొత్తంతో కలిపి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాల కింద వైఎస్ జగన్ ప్రభుత్వం ఇప్పటివరకు రూ.18,576 కోట్లు ఖర్చు చేసింది. ఈ మొత్తం గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఖర్చు చేసిన మొత్తం కంటే రూ.6,435 కోట్లు అధికం. పేద విద్యార్థులు కూడా పెద్ద చదువులు చదవాలన్న సమున్నత లక్ష్యంతో ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కాలేజీలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పకుండా ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ ఇచ్చేలా తల్లులు–విద్యార్థుల జాయింట్ అకౌంట్‌లో నేరుగా జమ చేస్తున్నారు.

ముందెన్నడూ లేనివిధంగా..

గతంలో ఎన్నడూ లేనివిధంగా ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థులు భోజన, వసతి ఖర్చుల కోసం ఇబ్బంది పడకుండా ప్రతి విద్యా సంవత్సరంలో రెండు వాయిదాలలో ఐటీఐ విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు అభ్యసించే వారికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. కుటుంబంలో ఎంతమంది చదువుతుంటే అంతమందికీ విద్యావసతి కింద తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నారు. అదేవిధంగా ఫైనల్ పరీక్షలు రాసిన, తుది సంవత్సరం ముగుస్తున్న విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశంతో ఆయా త్రైమాసికాలు ముగియకముందే మే 2023–ఆగస్టు 2023లలో 2,00,648 మంది విద్యార్థులకు మేలు చేస్తూ రూ.185.85 కోట్లు ఇప్పటికే విడుదల చేసింది. ఫైనల్ పరీక్షలు ఇటీవలే ముగిసిన, పరీక్షలకు సన్నద్ధం అవుతున్న 59,724 ఫైనల్ ఇయర్ విద్యార్థులకు మాత్రమే ప్రస్తుత జగనన్న విద్యాదీవెనలో భాగంగా నిధులు విడుదల చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన ఈ 55 నెలల కాలంలో విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు విద్యారంగంపై అక్షరాలా రూ.73,417 కోట్లు ఖర్చు చేసింది. జగనన్న విద్యా దీవెనకు సంబంధించి సలహాలు, సూచనలు, ఫిర్యాదుల కోసం జగనన్నకు చెబుదాం–1902 నంబర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ప్రభుత్వం పేర్కొంది.

సత్యమేవ జయతే

సాక్షి


WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 5.50

సంపుటి: 16
సంచిక: 278

శుక్రవారం 29-12-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'స్వచ్ఛమైన రక్షిత జలాలను అందిస్తేనే గోండు, చెంచు, ఆదివాసి గిరిజనులు ఆరోగ్యంగా ఉంటారు.'


ప్రపంచ ర్యాపిడ్ చెస్ రన్నరప్ హంపి



భారత చెస్ స్టార్ ప్లేయర్, ఆంధ్రప్రదేశ్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్‌లో రన్నరప్‌గా నిలిచింది. మహిళల ర్యాపిడ్ ఈవెంట్‌లో కోనేరు హంపి 'ప్లే ఆఫ్' టైబ్రేక్స్‌లో 1.5– 2.5 పాయింట్ల తేడాతో అనస్తాసియా చేతిలో ఓడిపోయి రజతం సొంతం చేసుకుంది.

- వివరాలు స్పోర్ట్స్‌లో

మరణశిక్ష రద్దు



గూఢచర్యం ఆరోపణలపై 8 మంది భారత మాజీ నేవీ అధికారులకు విధించిన మరణ శిక్షను ఖతార్ అప్పీలేట్ కోర్టు రద్దు చేసింది.

వివరాలు 6లో ▸

వారి ఫోన్లపై పెగాసస్ నిఘా!



ఇద్దరు భారతీయ జర్నలిస్టుల ఫోన్లు పెగాసస్ స్పైవేర్ హ్యాకింగ్‌కు గురైనట్లు నిర్ధారణ అయిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రకటించింది.

వివరాలు 6లో ▸

ఎయిర్‌పోర్ట్‌కు వాల్మీకి పేరు!



అయోధ్యలో విమానాశ్రయం సహా పలు అభివృద్ధి ప్రాజెక్టులు, నూతన రైల్వే సర్వీసులను ప్రధాని మోదీ శనివారం ప్రారంభించనున్నారు.

వివరాలు 6లో ▸

ఈడీ చార్జిషీట్‌లో ప్రియాంకా గాంధీ



వ్యాపారవేత్త సి.సి.థాంపీ నిందితుడుగా ఉన్న మనీ లాండరింగ్ కేసులో కాంగ్రెస్ నేత ప్రియాంక పేరును ఈడీ చార్జిషీట్‌లో పేర్కొంది.

వివరాలు 6లో ▸

విశ్వసనీయత చాటుకున్నాం

అవ్వాతాతలకు పెన్షన్ల పెంపు నుంచి అక్కచెల్లెమ్మలకు హామీలన్నీ పూర్తిగా నెరవేరుస్తున్నాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్

ఈ ప్రభుత్వం విశ్వసనీయతకు మరోపేరు.. ఈ సందేశాన్ని ప్రతి గడపకూ చేర్చాలి

- జనవరిలో మూడు.. ఫిబ్రవరిలో ఒకటి.. మొత్తంగా 4 ప్రధాన కార్యక్రమాలు చేస్తున్నాం
- 1 నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుక రూ.3 వేలకు పెంపు.. 8 వరకు పండుగలా కార్యక్రమాలు
- ప్రజా ప్రతినిధులు, వలంటీర్లు, గృహ సారథులు, మన మద్దతుదారులు, ఉత్సాహవంతులంతా పాల్గొనాలి
- 3న కాకినాడలో నేనూ పాల్గొంటున్నా.. అవ్వాతాతలు వేచి చూడకుండా 1నే దీన్ని ప్రారంభిస్తున్నాం
- పెంచిన పెన్షన్‌తో పాటు నా తరఫున లేఖ, వీడియో సందేశాన్ని లబ్ధిదారులకు చేరవేయాలి
- పెన్షన్లకు ఏటా రూ.23 వేల కోట్లకుపైగా వ్యయం.. దేశంలో ఇంత ఎక్కడా ఇవ్వట్లేదు
- కొత్తగా 1.17 లక్షల పెన్షన్లూ 1 నుంచే ఇస్తాం.. అర్హత ఉండీ మిగిలిపోయిన వారికీ లబ్ధి

2లో



ప్రభుత్వ కార్యక్రమాలపై కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం చేస్తున్న సీఎం వైఎస్ జగన్

విజయ గాథలతో వీడియోలు

అక్క చెల్లెమ్మల స్థితిగతులను మార్చేసిన వైఎస్సార్ ఆసరా, చేయూత: సీఎం వైఎస్ జగన్

లబ్ధిదారుల స్ఫూర్తిదాయక ప్రస్థానాన్ని వీడియోల రూపంలో పంపాలి

అత్యుత్తమమైన వాటికి బహుమతులు ప్రదానం

- వివరాలు 2లో

వెనుకబడిన ప్రాంతాల్లో పారిశ్రామిక ప్రగతికి ప్రోత్సాహం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వెల్లడి

సీఎం జగన్‌తో జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్ భేటీ

3లో



ప్రముఖ క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. రాజకీయాలు తన సెకండ్ ఇన్నింగ్స్ అని.. వైఎస్సార్‌సీపీలో చేరడం చాలా సంతోషంగా ఉందని అంబటి రాయుడు చెప్పారు.

2లో

ఫ్యాక్ట్‌చెక్

తొందరపడి తప్పుడు రాతలు

- రబీకి ఇంకా సమయం ఉన్నా.. రామోజీ కడుపుమంట
- ప్రత్యేక పరిస్థితుల్లో జనవరి 3వ వారం వరకు రబీకి అవకాశం
- ముందస్తు రబీ కోసం సబ్సిడీపై సెప్టెంబర్ నుంచే శనగ విత్తనం
- సీజన్‌కు గడువు ఉండగా, విస్తీర్ణం తగ్గిందనడం విడ్డూరం
- ఇప్పటికే రూ. 43.09 కోట్లతో 80% సబ్సిడీపై విత్తనాలు

5లో

విద్యపై ఎల్లోమీడియా విషపు కథలు

- రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ఒకే తరహా సిలబస్
- బోధన ఏదైనా పుస్తకాలు ఒక్కటే
- పరీక్షా విధానం ఏదైనా ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలే కొనసాగుతాయి.. స్టేట్ సిలబస్ అయినా.. సీబీఎస్‌ఈ, ఐబీ అయినా అవే పుస్తకాలు
- సీబీఎస్‌ఈ, స్టేట్ స్కూళ్ల పరీక్షల్లో మాత్రమే వ్యత్యాసం
- పిల్లల్లో జిజ్ఞాసను పెంచేందుకు 21వ శతాబ్దపు నైపుణ్యాలు

11లో

లోకేశ్‌కు నోటీసులు జారీ చేయండి



- విజయవాడ ఏసీబీ న్యాయస్థానం ఆదేశం.. లోకేశ్ అరెస్టుకు అనుమతి ఇవ్వాలన్న సీఐడీ పిటిషన్‌పై విచారణ
- తదుపరి విచారణ జనవరి 9కి వాయిదా
- నోటీసులు ఇచ్చేందుకు వెళ్లిన సీఐడీ అధికారులు.. ఇంట్లో ఉన్నా బయటకురాని లోకేశ్

10లో

మా అవినీతే బయటపెడతారా.. మీ అంతుచూస్తాం

అసైన్డ్ భూముల కేసులో సాక్షులను బెదిరిస్తున్న చంద్రబాబు ముఠా

10లో



బడుగుల బతుకుల్లో వెలుగు

అన్నమయ్య జిల్లా రాయచోటి, కృష్ణా జిల్లా కంకిపాడులో ఘనంగా సామాజిక సాధికార యాత్ర

వెల్లువలా తరలివచ్చిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు

ఉత్సాహంగా బస్సు యాత్ర, సభల్లో పాల్గొన్న యువత, మహిళలు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమాభివృద్ధి

అన్ని వర్గాలూ ఆయనకు బాసటగా నిలవాలని పిలుపునిచ్చిన నేతలు

జై జగన్ నినాదాలతో హర్షం వ్యక్తం చేసిన ప్రజలు

అన్నమయ్య జిల్లా రాయచోటిలో నిర్వహించిన సామాజిక సాధికార సభకు హాజరైన భారీ జనసందోహంలో ఓ భాగం


2లో



ఇదండీ సంగతి



'కెప్టెన్' విజయకాంత్ కన్నుమూత



డీఎండీకే అధ్యక్షుడు, సినీనటుడు విజయకాంత్ (71) అనారోగ్యంతో గురువారం ఉదయం 6.10 గంటలకు కన్నుమూశారు. చెన్నైలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. విజయకాంత్ మృతి పట్ల సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. శుక్రవారం సాయంత్రం చెన్నైలోని డీఎండీకే ప్రధాన కార్యాలయం ఆవరణలో విజయకాంత్ పార్థివదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

10లో

మనసున్న మాస్ హీరో - సినిమా పేజీలో..

శరవేగంగా బందరు పోర్టు నిర్మాణ పనులు

సీఎం జగన్ చొరవతో పక్కా ప్రణాళికతో నిర్మాణ పనులు

జనవరి నుంచి డ్రెడ్జింగ్ పనులు ప్రారంభం

వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చర్యలు: మాజీ మంత్రి పేర్ని నాని

- వివరాలు 3లో



చురుగ్గా జరుగుతున్న పోర్టు పనులు

LIC
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతి క్షణం మీకు తోడుగా

ప్రియమైన కస్టమర్‌కి, ఎల్ఐసిలో మీ భద్రతకు మేము ప్రాధాన్యత ఇస్తాము.

మోసగాళ్ళ విషయంలో జాగ్రత్తగా ఉండండి



హెచ్చరిక

- నిర్ధారించుకోని మూలాల నుంచి వచ్చిన కాల్స్, మెసేజ్‌లు లేదా ఈ-మెయిల్స్ స్వీకరించకండి.
- ఏదైనా ఆర్థిక ప్రయోజనం కల్పిస్తామంటూ వచ్చే అతిశయోక్తితో కూడిన వాగ్దానాలకు ఆకర్షితులవ్వకండి మరియు మీ పాలసీ మరియు కెవైసి వివరాలు వెల్లడించకండి లేదా ఎవరైనా వ్యక్తికి లేదా అకౌంట్‌కి చెల్లింపు చేయకండి.
- కెవైసి నిర్ధారణ కోసం ఎల్ఐసి ఆఫ్ ఇండియా ఎప్పుడూ కాల్/ఎస్ఎంఎస్/వాట్సాప్/ ఈమెయిల్ చేయదు.
- మీ వ్యక్తిగత/బ్యాంక్ వివరాలను మోసగాళ్ళతో పంచుకోకండి మరియు ఫిషింగ్ ఈ-మెయిల్స్, లింకుల విషయంలో జాగ్రత్తగా ఉండండి.
- ఆన్‌లైన్ మోసాల నుంచి అప్రమత్తంగా ఉండండి, మీ వ్యక్తిగత డేటాను పరిరక్షించుకోండి.
- మా అధికారిక వెబ్‌సైట్ www.licindia.inలోని కస్టమర్ పోర్టల్‌లో రిజిస్టరు చేసుకోండి. గూగుల్ ప్లే స్టోర్/ఐఓఎస్ యాప్ స్టోర్ నుంచి ఎల్ఐసి డిజిటల్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి.

సమిష్టిగా, సైబర్ ముప్పుల కంటే ఒక అడుగు ముందుందాం.

ఒకవేళ మీకు ఇలాంటి మోసపూరిత కాల్స్, వాట్సాప్ మెసేజ్‌లు లేదా ఈ-మెయిల్స్ వస్తే, దయచేసి దీనిని మాకు spuriouscalls@licindia.comలో రిపోర్టు చేయండి.

ఆన్‌లైన్ ఆర్థిక మోసాల గురించిన ఫిర్యాదులను దయచేసి వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్‌కి https://cybercrime.gov.in/లో దాఖలు చేయండి లేదా హెల్ప్‌లైన్ నంబరు 1930కి కాల్ చేయండి.

LIC/P1/2022-23/25/Tel

డౌన్‌లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ digital | LICHELP <పాలసీ నం.> టైప్ చేసి 92224 92224 కి ఎస్ఎంఎస్ పంపండి | సందర్శించండి: licindia.in | కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827 | మా వాట్సాప్ నం. 8976862090 'Hi' చెప్పండి

మమ్మల్ని ఫాలో అవ్వండి: LIC India Forever | www.licindia.in | IRDAI Regn No.: 512

విజయ గాథలతో వీడియోలు

అక్క చెల్లెమ్మల స్థితిగతులను మార్చేసిన వైఎస్సార్ ఆసరా, చేయూత: సీఎం వైఎస్ జగన్

- లబ్ధిదారుల స్ఫూర్తిదాయక ప్రస్థానాన్ని వీడియోల రూపంలో పంపాలి.. అత్యుత్తమమైన వాటికి బహుమతులు ప్రదానం
- సచివాలయాల స్థాయిలో రూ.10 వేలు, మండల స్థాయిలో రూ.15వేలు, నియోజకవర్గ స్థాయిలో రూ.20 వేలు, జిల్లా స్థాయిలో రూ.25 వేలు
- ఫిబ్రవరిలో వలంటీర్లకు సేవామిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులు
- వాటితోపాటు లబ్ధిదారులపై ఉత్తమ వీడియోలు పంపినవారికి అవార్డులు
- గ్రామస్థాయిలో సుపరిపాలన తెచ్చాం.. సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి వరకు సామాజిక న్యాయ నినాదం వినిపించాలి
- సామాజిక న్యాయానికి చిహ్నంగా విజయవాడలో 19న అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

సాక్షి, అమరావతి: వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత పథకాల ద్వారా అక్క చెల్లెమ్మలను నాలుగేళ్ల పాటు చేయి పట్టుకుని నడిపిస్తూ ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ పథకాల లబ్ధిదారుల విజయగాథలను వీడియోల రూపంలో వలంటీర్ల ద్వారా సేకరించి పంపాలని కలెక్టర్లకు సూచించారు. ఈ పథకాలు, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు మహిళల జీవితాలు, స్థితిగతులను ఏ రకంగా మార్చాయో వీడియోల్లో పొందుపరచాలని సూచించారు. పంపిన వాటిల్లో అత్యుత్తమమైన వాటికి బహుమతులు ఇస్తామని ప్రకటించారు. ఇవి మరి కొందరిలో స్ఫూర్తిని పెంచుతాయన్నారు. సచివాలయాల స్థాయిలో రూ.10 వేలు, మండల స్థాయిలో రూ.15 వేలు, నియోజకవర్గ స్థాయిలో రూ.20 వేలు, జిల్లా స్థాయిలో రూ.25 వేలు చొప్పున ఉత్తమ విజయ గాథలకు బహుమతులు ఇస్తామని చెప్పారు. ఉత్తమ సేవలు అందించిన వలంటీర్లకు ఫిబ్రవరి 15, 16 తేదీల్లో సేవామిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులు ఇస్తామని, వాటితో పాటే లబ్ధిదారులపై ఉత్తమ వీడియోలు పంపినవారికి అవార్డులు అందచేస్తామని తెలిపారు. సీఎం జగన్ గురువారం తన క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో మాట్లాడారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టాం

వైఎస్సార్ ఆసరా, చేయూత, సున్నా వడ్డీ, అమ్మ ఒడి పథకాలతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టాం. 2019లో మన ప్రభుత్వం రాకముందు పొదుపు సంఘాలన్నీ పూర్తిగా కుదేలైపోయాయి. ఏ గ్రేడ్, బీ గ్రేడ్ సంఘాలు పూర్తిగా కనుమరుగైపోయి సీ గ్రేడ్, డీ గ్రేడ్‌గా మారిపోయిన దుస్థితి నెలకొంది. 18 శాతం పైచిలుకు ఖాతాలన్నీ అవుట్ స్టాండింగ్, ఎన్‌పీఏల స్థాయిలోకి వెళ్లిపోయాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుదేలైపోయింది. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి చేయూతనిచ్చి ఆసరా, సున్నా వడ్డీ, చేయూత, అమ్మ ఒడి పథకాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టగలిగాం.

ఆర్థిక స్వావలంబన, సాధికారత

క్రమం తప్పకుండా ఏటా లబ్ధిదారులకు పలు పథకాలను అందించడం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారితను సాధించగలిగాం. అందువల్లే ఈ రోజు పొదుపు సంఘాల్లో ఎన్‌పీఏలు కేవలం 0.3 శాతానికి పరిమితమయ్యాయి. అక్క చెల్లెమ్మలకు ఇంతగా తోడుగా నిలిచి నడిపించిన ప్రభుత్వం మనది.

జనవరిలో వైఎస్సార్ ఆసరా చివరి విడత

ఒక్క వైఎస్సార్ ఆసరా ద్వారానే రూ.25 వేల కోట్లకుపైగా మహిళలకు లబ్ధి చేకూరుస్తున్నాం. ఈ పథకం కింద మూడు విడతలుగా ఇప్పటికే రూ.19,195 కోట్లు ఇచ్చాం. నాలుగో విడతగా, చివరి ఇన్‌స్టాల్‌మెంట్ కింద సుమారు రూ.6,400 కోట్లు ఇస్తున్నాం. జనవరి 23న ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. ఇది జనవరి 23 నుంచి 31వ తారీఖు వరకూ కొనసాగుతుంది. దీని ద్వారా 78.94 లక్షల మంది మహిళలు లబ్ధి పొందారు. ఈ కార్యక్రమాలన్నీ ఉత్సవ వాతావరణంలో జరగాలి. ఇందులో మహిళా సంఘాల కార్యకలాపాలను వివరించే స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేయాలి.

సుస్థిర జీవనోపాధి..

మహిళలకు సుస్థిర జీవనోపాధి కల్పించాలన్నదే ఆసరా, చేయూత పథకాల ఉద్దేశం. స్వయం ఉపాధి పథకాల ద్వారా వారి జీవితాల్లో వెలుగులు చూడగలుగుతాం. ఇందులో భాగంగానే పలు మల్టీ నేషనల్, ప్రముఖ కంపెనీలు, బ్యాంకులతో అనుసంధానించాం. ప్రీ లాంచ్, లాంచ్, పోస్ట్ లాంచ్ కార్యక్రమాల ద్వారా మహిళలు, మహిళా సంఘాలకు దీనిపై అవగాహన పెంపొందించాలి. ఆసరా, చేయూత కార్యక్రమాల లబ్ధిదారులకు ఇది చాలా అవసరం. మహిళా సంఘాలు తీర్మానాలు చేస్తే ఆసరా కింద ఇచ్చే డబ్బు గ్రూపు ఖాతాల నుంచి వారి వ్యక్తిగత ఖాతాల్లోకి వెళ్తుంది.

'చేయూత'తో రూ.14,129 కోట్లు

ఫిబ్రవరి 5 నుంచి 14 వరకూ వైఎస్సార్ చేయూత కార్యక్రమం వేడుకలా జరుగుతుంది. ఇలాంటి కార్యక్రమం గతంలో ఎప్పుడూ జరగలేదు. పథకం కింద ఇప్పటివరకూ రూ.14,129 కోట్లు అందచేశాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అక్క చెల్లెమ్మలకు తోడుగా నిలిచి వారికి జీవనోపాధి చూపించేలా కార్యక్రమం చేపట్టాం. 45 ఏళ్లకు పైబడ్డ మహిళలకు ఏడాదికి రూ.18,750 చొప్పున అందిస్తూ 26.50 లక్షల మందికి పైగా అక్కచెల్లెమ్మలకు మంచి చేస్తున్నాం. లబ్ధిదారులు 31,23,466 మంది ఉన్నారు. ఈ పథకం వారి జీవితాల్లో ఏ రకంగా మార్పులు తెచ్చిందో తెలియజెప్పాలి. జీవనోపాధి మార్గాలపై అవగాహన కల్పిస్తూ వారికున్న అవకాశాలను వివరించాలి. ఈ కార్యక్రమంలో కూడా నా తరఫున లేఖను లబ్ధిదారులకు అందించాలి. నా వీడియో సందేశాన్ని కూడా వారికి చేరవేయాలి.

సామాజిక న్యాయానికి చిహ్నంగా అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

సామాజిక న్యాయానికి చిహ్నంగా విజయవాడలో 19 ఎకరాల్లో రూ.404 కోట్లతో రూపొందించిన 125 అడుగుల ఎత్తైన డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని జనవరి 19న ఆవిష్కరిస్తున్నాం. సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయివరకూ ప్రతి అడుగులోనూ సామాజిక న్యాయ నినాదం వినిపించాలి. ప్రతి సచివాలయం పరిధిలో సమావేశాలు నిర్వహించాలి. ప్రతి సచివాలయం నుంచి ఐదుగురిని 19న జరిగే అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానించాలి. ప్రతి మండల కేంద్రం నుంచి ప్రత్యేకంగా బస్సులు నడుపుతాం. సామాజిక న్యాయానికి ప్రతిరూపంగా అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణలో వారందరినీ భాగస్వాములను చేస్తాం. గ్రామ స్థాయిలో పరిపాలనను చేరువ చేసి సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చాం. తద్వారా గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేశాం. ఇదొక గొప్ప మార్పు. అంబేడ్కర్ విగ్రహావిష్కరణ ఈ మార్పులకు ప్రతిరూపంగా నిలుస్తుంది.

రణన్నినాదం

- రాయచోటిలో వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర
- జగనన్నతోనే సామాజిక సాధికారత
- నినదించిన బడుగు, బలహీనవర్గాలు
- భారీ ఎత్తున హాజరైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా



రాయచోటి సామాజిక సాధికార సభలో పాల్గొన్న అశేష జనవాహినిలో ఓ భాగం

సాక్షి, రాయచోటి: ఇన్నాళ్లూ సామాజిక సాధికారత అంటే ఒక నినాదంగానే వింటూ వచ్చామని, కానీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కాగానే దాన్ని ఒక విధానంలా అమలు చేశారని బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీ నేతలు కొనియాడారు. సామాజిక విప్లవమే జగనన్న విధానం అని స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో గురువారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహించారు. సభకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. రింగ్‌రోడ్డు సర్కిల్ నుంచి శివాలయం వరకు మెయిన్‌రోడ్డు మీదుగా వేలాది మందితో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, ఎమ్మెల్సీలు రమేష్ యాదవ్, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు ఎంతో మేలు

మైనార్టీలకు సీఎం జగన్ చేసిన మేలు అంతా ఇంతా కాదని డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియాఖానమ్ చెప్పారు. ఆయన చేసిన మేలును ముస్లిం మైనార్టీ వర్గాలు ఎప్పటికీ మరిచిపోవన్నారు. దేశ చరిత్రలో ముస్లింలకు న్యాయం చేస్తున్న ఏకైక సీఎం జగనేనని వారు కొనియాడారు.

పేదల బతుకుల్లో వెలుగులు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అగ్రవర్ణాల్లోని పేదల బతుకుల్లో జగనన్న వెలుగులు నింపారని ఎంపీ నందిగం సురేష్ తెలిపారు. ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు కోసం ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, ఇలాంటి ముఖ్యమంత్రి రాష్ట్రానికి దొరకడం మన అదృష్టమన్నారు.

జగనన్నలా ఏ ఒక్కరూ చేయలేదు..:

రాజ్యాంగ పదవుల్లో బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన ఘనత సీఎం జగన్‌దేనని మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే కోరుముట్ల శ్రీనివాసులు తెలిపారు. ఎవరూ ఊహించని రీతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేబినెట్‌లో పెద్దపీట వేశారని కొనియాడారు. ఎంతోమందిని ఎమ్మెల్యేలుగా, మేయర్లుగా, మునిసిపల్ చైర్మన్లుగా చేశారన్నారు. డీబీటీ రూపంలో దాదాపు రూ.2.4 లక్షల కోట్లు వారి ఖాతాల్లో వేశారని చెప్పారు.

సంక్షేమ సారథి.. జగనన్న

రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అందిస్తూ సీఎం జగన్ పేదల గుండెల్లో సంక్షేమ సారథిగా నిలిచిపోయారని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి చెప్పారు. అభివృద్ధి పనులతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. అన్నమయ్య జిల్లా అంటే రాయచోటి అని గుర్తు వచ్చేలా చేసిన ముఖ్యమంత్రి జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాయచోటి నియోజకవర్గానికే ఈ నాలుగున్నరేళ్లలో రూ.1,289 కోట్ల ప్రయోజనం కల్పించారని వెల్లడించారు.

కంకిపాడు జన కెరటం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి



పెనమలూరు సామాజిక సాధికార సభకు తరలివచ్చిన అశేష జనవాహినిలో ఓ భాగం

- కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సుయాత్ర
- వెల్లువలా తరలివచ్చిన బడుగు, బలహీనవర్గాలు, మైనార్టీలు

కంకిపాడు: వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార నినాదం గురువారం కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం కంకిపాడులో మార్మోగింది. ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరుగెట్టేలా బహిరంగ సభకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, బీసీలు పెద్ద ఎత్తున కదం తొక్కారు. సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపిస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు అక్కచెల్లెమ్మలు, యువత, అవ్వాతాతలు జేజేలు పలికారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగనన్నను సీఎంను చేసుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, మర్రి రాజశేఖర్ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహించారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ప్రారంభ ఉపన్యాసం చేశారు.

బాబు, పవన్‌ను తరిమికొట్టండి

దొంగలకు, చంద్రబాబు, పవన్‌లకు తేడా లేదని మంత్రి జోగి రమేష్ చెప్పారు. వీరిద్దరూ పిక్‌పాకెటర్స్ మాదిరిగా వ్యవహరిస్తున్నారని, ఇలాంటి జేబు దొంగలను ప్రజలు మూకుమ్మడిగా తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. చంద్రబాబుకు సామాజిక న్యాయం చేశానని చెప్పే దమ్ముందా? అని ప్రశ్నించారు.

చంద్రబాబు పాలనలో అసమానతలు

జగనన్న పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు తలెత్తుకు బతుకుతున్నాయని మంత్రి మేరుగు నాగార్జున, ఎంపీ మోపిదేవి వెంకటరమణ చెప్పారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో సామాజిక న్యాయం లేకపోగా, అన్నీ అసమానతలు, అవమానాలు, వెలివేతలే మిగిలాయన్నారు.

టీడీపీలో ముస్లింలకు స్థానమేది?

ముస్లిం వర్గాలకు టీడీపీలో స్థానం లేదని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ చెప్పారు. వారికి కనీస గుర్తింపు కూడా మృగ్యమేనన్నారు. చంద్రబాబు పాలనలో ఒక్క ముస్లింకు అయినా మంత్రి పదవి ఇచ్చారా.. అని ప్రశ్నించారు. సీఎం జగన్ ముస్లింలకు ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అనేక నామినేటెడ్ పదవులు ఇచ్చారని గుర్తు చేశారు. పాలన అంతా చంద్రబాబు దోపిడీని సాగిస్తే.. జగనన్న సామాజిక న్యాయంతో అణగారిన వర్గాల ఉన్నతికి అహర్నిశలు పాటుపడుతున్నారని ప్రశంసించారు.

విప్లవాత్మక సంస్కరణలతో అన్ని వర్గాల ప్రగతి..

సామాజిక న్యాయంతో అణగారిన వర్గాలకు జగన్ రాజ్యాధికారం చేరువ చేశారని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం పాటుపడిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వం అణగారిన వర్గాలకు ఏం చేసిందో శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా.. అని సవాల్ విసిరారు. సామాజిక న్యాయంపై మాట్లాడే అర్హత చంద్రబాబుకి ఎక్కడిదని, సీఎం జగన్ విప్లవాత్మక సంస్కరణలతో అన్ని వర్గాల ప్రగతికి కృషి చేస్తున్నారని కొనియాడారు. రోడ్లు, ప్రాజెక్టులు, విదేశీ పెట్టుబడులే కాదని, అణగారిన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కూడా ముఖ్యమే అని చాటారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, ఎమ్మెల్యేలు కొక్కిలిగడ్డ రక్షణనిధి, సామినేని ఉదయభాను, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, కేడీసీసీ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పడమట స్నిగ్ధ, నియోజకవర్గ పరిశీలకులు బొప్పన భవకుమార్, మంగళగిరి పార్టీ ఇన్‌చార్జి గంజి చిరంజీవి, కమ్మ, కాపు కార్పొరేషన్ చైర్మన్‌లు తుమ్మల చంద్రశేఖర్, అడపా శేషు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన క్రికెటర్ అంబటి రాయుడు

సాక్షి,అమరావతి: టీమిండియా క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో గురువారం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆయనకు సీఎం జగన్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాలిటిక్స్ .. నా సెకండ్ ఇన్నింగ్స్

రాజకీయాలు తన సెకండ్ ఇన్నింగ్స్ అని టీమిండియా అంబటి తిరుపతి రాయుడు తెలిపారు. సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. మొదటి నుంచి సీఎం జగన్ మీద మంచి అభిప్రాయం ఉందని, ఆయన కులమతాలు, రాజకీయాలతో పనిలేకుండా పారదర్శకంగా పాలన చేస్తున్నారని ప్రశంసించారు. అందుకే ఆయనకు మద్దతుగా గతంలో ట్వీట్లు పెట్టినట్లు పేర్కొన్నారు. తన ప్రాంత ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానని అంబటి రాయుడు స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలపై చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ చాలా ఆరోపణలు చేశారని, అయితే ఇప్పుడు వారే అంతకంటే ఎక్కువ ఇస్తామని ఎలా చెప్తారని ప్రశ్నించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అంబటి రాయుడు అన్నారు.

యువత ఆకాంక్షలకు అద్దం పడుతున్న రాయుడి అరంగేట్రం

రాజకీయాల్లో నైతిక విలువలకు పట్టం కట్టి, ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి, సుపరిపాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు ప్రజల్లో ఆదరణ రోజు రోజుకు పెరుగుతోంది. ప్రధానంగా యువతలో జగన్‌కు మద్దతు నానాటికీ అధికమవుతోంది. పలు సంస్కరణలతో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా రాష్ట్రంలోని విద్యార్థులను తీర్చిదిద్దుతుండడం.. విదేశీ, స్వదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తూ భారీ ఎత్తున పరిశ్రమలను ఏర్పాటు చేస్తూ ఉపాధి అవకాశాలను పెంపొందిస్తుండడమే ఇందుకు నిదర్శనం. రాజకీయాల్లో నైతిక విలువలకు వలువలు వదిలి, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాటను అమలు చేయకుండా మోసం చేసిన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు.. ఆయనకు వంతపాడుతున్న జనసేన అధ్యక్షుడు, సినీనటుడు పవన్ కళ్యాణ్‌ను మెజార్టీ ప్రజలు ఛీదరించుకుంటున్నారు. ప్రధానంగా వారిద్దరి రాజకీయ వ్యవహారశైలిపై యువతలో అసహనం పెల్లుబికుతున్నది. ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించి.. వైఎస్సార్‌సీపీలో చేరడం రాష్ట్రంలో యువత ఆకాంక్షలకు అద్దంపడుతున్నదని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన అంబటి రాయుడు క్రికెట్‌కు వీడ్కోలు పలకక ముందు రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ చేస్తున్న అభివృద్ధిని గుర్తుచేస్తూ సామాజిక మాధ్యమాల్లో ప్రశంసల వర్షం కురిపించేవారు. క్రికెట్‌కు వీడ్కోలు పలికాక అంబటి రాయుడు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాలు.. సుపరిపాలనకు ప్రజలు జేజేలు పలుకుతుండడం.. ప్రధానంగా యువతలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతుండడాన్ని గమనించారు. అందుకే కాపు సామాజిక వర్గానికి చెందిన అంబటి రాయుడు యువత ఆకాంక్షలకు అద్దం పడుతూ.. వైఎస్సార్‌సీపీలో చేరి రాజకీయ అరంగేట్రం చేశారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

విశ్వసనీయత చాటుకున్నాం

అవ్వాతాతలకు పెన్షన్ల పెంపు నుంచి అక్కచెల్లెమ్మలకు హామీలన్నీ పూర్తిగా నెరవేరుస్తున్నాం

1 నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుక రూ.3 వేలకు పెంపు.. 8 వరకు పండుగలా కార్యక్రమాలు

- చరిత్రలో ఎప్పుడూ పెద్దలను ఇలా పట్టించుకున్న ప్రభుత్వం లేదు
- కష్టమైనా సరే మాట నెరవేర్చాలనే కృత నిశ్చయంతో అడుగులు వేశాం: సీఎం వైఎస్ జగన్



ఉన్నతాధికారులు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సీఎం వైఎస్ జగన్

అమరావతి: అవ్వాతాతలకు పెన్షన్ల పెంపుతో పాటు అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత పథకాలను అమలు చేస్తూ ఎన్నికల హామీలను పూర్తిగా నెరవేర్చడం ద్వారా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విశ్వసనీయతకు మారుపేరు అని మరోసారి రుజువు చేసుకుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఇదే సందేశాన్ని అవ్వా తాతలతో పాటు ప్రతి లబ్ధిదారుడికీ, ప్రతి గడప వద్దకు తీసుకెళ్లాలని అధికార యంత్రాంగానికి సూచించారు. జనవరిలో మూడు కార్యక్రమాలతోపాటు ఫిబ్రవరిలో ఒక కార్యక్రమం కలిపి మొత్తం నాలుగు ప్రధాన కార్యక్రమాలను తలపెట్టామని, వీటి ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి పొరపాట్లు దొర్లకుండా బ్రహ్మాండంగా జరిగేలా కలెక్టర్లు, జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ప్రతి కార్యక్రమానికి నిర్దేశించిన విధంగా ప్రీ లాంచ్, లాంచ్, పోస్ట్ లాంచ్ కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా కలెక్టర్లు షెడ్యూల్ చేసుకోవాలని సూచించారు. జనవరి నుంచి 8 వరకు 'వైఎస్సార్ పెన్షన్ కానుక' రూ.3 వేలకు పెంపు కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నామని, రెండో కార్యక్రమంగా జనవరి 19న విజయవాడలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నామని, మూడోది జనవరి 23 నుంచి 31 వరకు 'వైఎస్సార్ ఆసరా' కార్యక్రమాన్ని తలపెట్టగా నాలుగో కార్యక్రమం 'వైఎస్సార్ చేయూత' ఫిబ్రవరి 5 నుంచి 14 వరకు జరుగుతుందని ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు. ఈ నాలుగు కార్యక్రమాలను ప్రభుత్వం చాలా ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తోందని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి జగన్ గురువారం తన క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, ఉన్నతాధికారులకు దీనికి సంబంధించి దిశా నిర్దేశం చేశారు. ఆ వివరాలివీ..

1 నుంచి వైఎస్సార్ పెన్షన్ రూ.3,000

1వతేదీ నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుకను రూ.3 వేలకు పెంచుతూ అవ్వాతాతలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని సంపూర్ణంగా నెరవేరుస్తున్నాం. ఈ ప్రభుత్వం విశ్వసనీయతకు మారు పేరు అని మరోసారి రుజువు చేస్తున్నాం. పెన్షన్ల పెంపు సందర్భంగా జనవరి 1 నుంచి 8వ తారీఖు వరకూ రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. 2019లో మన ప్రభుత్వం రాక ముందు ఎన్నికలకు 2 నెలల ముందు వరకూ పెన్షన్ కేవలం రూ.1,000 మాత్రమే ఇచ్చారు. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.2,250 చేశాం. ఇప్పుడు రూ.3 వేలకు పెంచుకుంటూ వెళ్తున్నాం. గత సర్కారు హయాంలో పెన్షన్ల కోసం సగటున నెలకు రూ.400 కోట్లు మాత్రమే ఖర్చు చేయగా ఇవాళ మన ప్రభుత్వంలో నెలకు సుమారు రూ.1,950 కోట్లు వ్యయం చేస్తున్నాం. మనం రాక ముందు ఎన్నికలకు ఆర్నెల్ల ముందు దాకా పెన్షన్ల సంఖ్య కేవలం 39 లక్షలు మాత్రమే కాగా ఇవాళ దాదాపు 66 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం.

మంచి మార్పు తేగలిగాం

ప్రతి అడుగులోనూ అర్హులు ఏ ఒక్కరూ మిగిలిపోకూడదని, ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని, ఎవరూ ఇబ్బందులు పడకూడదని మునుపెన్నడూ లేని విధంగా గ్రామస్థాయిలో వలంటీర్, సచివాలయాల వ్యవస్థను తెచ్చాం. ప్రతి నెలా ఒకటో తారీఖు రోజు.. అది ఆదివారమైనా, పండుగైనా సరే పొద్దునే వలంటీర్ చిక్కటి చిరునవ్వుతో ఇంటి వద్దే పెన్షన్లు అందించేలా చర్యలు తీసుకున్నాం. ఈ మార్పు ఎలా తీసుకు రాగలిగాం? ఇంత మంచి ఎలా చేయగలిగాం? అన్నది ప్రతి గడపకూ తెలియజేయాల్సిన అవసరం ఉంది.

1.17 లక్షల కొత్త పెన్షన్లు కూడా 1 నుంచే..

అర్హత ఉండీ ఎవరైనా, ఎక్కడైనా మిగిలిపోయిన సందర్భాల్లో మళ్లీ రీ వెరిఫికేషన్ చేసి వారికి కూడా పథకాలను వర్తింపచేసే బై యాన్యువల్ (ఏడాదికి రెండు దఫాలు) కార్యక్రమం జనవరి 5వతేదీన జరుగుతుంది. ఆలోపే వెరిఫికేషన్ పూర్తి చేసిన దాదాపు 1.17 లక్షల కొత్త పెన్షన్లు ఒకటో తారీఖు నుంచే ఇస్తారు. దీంతో 66,34,742మందికి సుమారు రూ.1,968 కోట్లకుపైగా పెన్షన్ల రూపంలో అందుతాయి. మన ప్రభుత్వం విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచింది. క్రెడిబిలిటీకి అర్థం చెబుతూ పని చేస్తోంది. ఈ సందేశం ప్రతి ఒక్కరికీ చేరాలి.

అవ్వాతాతలు వేచి చూడకుండా

పెన్షన్ల పెంపు కార్యక్రమాలు జనవరి 1వ తేదీనే ప్రారంభమవుతాయి. ఇందులో భాగంగా నేను (సీఎం జగన్) కూడా 3వ తారీఖున కాకినాడలో ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నా. అవ్వాతాతలు వేచి చూసే పరిస్థితి లేకుండా 1వ తారీఖునే ఈ కార్యక్రమాలను ప్రారంభిస్తున్నాం. ప్రజా ప్రతినిధులు అందరూ వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపు కార్యక్రమంలో భాగస్వాములు కావాలి. ఎమ్మెల్యేలు ప్రతి మండలంలో వీటిని నిర్వహించాలి. 8 రోజులపాటు పెంచిన పెన్షన్ల పెంపు కార్యక్రమాలు జరుగుతాయి. ఏ మండలాల్లో ఏ రోజుల్లో నిర్వహించాలో ముందుగానే షెడ్యూల్ సిద్ధం చేసుకోవాలి.

లబ్ధిదారులకు సీఎం లేఖ, వీడియో సందేశం

పెంచిన పెన్షన్‌తోపాటు నా తరఫున లేఖను కూడా లబ్ధిదారులకు అందించాలి. నా వీడియో సందేశాన్ని కూడా వారికి చేరవేయాలి. ప్రజాప్రతినిధులు, వలంటీర్లు, గృహ సారథులు, ఉత్సాహవంతులు, వైఎస్సార్ సీపీ మద్దతుదారులు, పార్టీ సానుభూతిపరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలి. ఈ కార్యక్రమాన్ని ఒక పండుగ వాతావరణంలో నిర్వహించాలి. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ స్పెషల్ సీఎస్ అజయ్‌జైన్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై.శ్రీలక్ష్మి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇలా పట్టించుకున్న ప్రభుత్వం చరిత్రలో లేదు

రాష్ట్ర చరిత్రలో అవ్వాతాతలను ఈ విధంగా పట్టించుకున్న ప్రభుత్వం గతంలో లేదు. పెద్దల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటి వద్దే పెన్షన్ డబ్బులు అందిస్తున్నాం. వారి కోసం పట్టించుకునే వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ లాంటివి గతంలో ఎప్పుడూ లేవు. దేశంలో ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్ డబ్బులు ఎక్కడా ఇవ్వలేదు. చెప్పిన మాటను నెరవేర్చాలనే కృత నిశ్చయంతో మన ప్రభుత్వం అడుగులు వేసింది. ఇచ్చిన హామీని మనసా వాచా అమలు చేయడానికి ఎంతగా కష్టపడ్డామో, ఎంత గొప్పగా చేయగలుగుతున్నామో మీ అందరికీ తెలిసిందే. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలన్నీ ప్రతి లబ్ధిదారుడికీ తెలియచేయాలి. ఒక్క పెన్షన్ల కోసమే ఏడాదికి రూ.23 వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తున్నాం. ఎంతో అంకిత భావంతో అవ్వాతాతలకు అండగా నిలుస్తూ సమర్థంగా దీన్ని నిర్వహిస్తున్నాం.

జనవరి 1 – 8: వైఎస్సార్ పెన్షన్ కానుక రూ.3 వేలకు పెంపు	జనవరి 23 – 31: వైఎస్సార్ ఆసరా
జనవరి 19: విజయవాడలో అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ	ఫిబ్రవరి 5 – 14: వైఎస్సార్ చేయూత

శరవేగంగా బందరు పోర్టు పనులు

- సీఎం జగన్ చొరవతో పక్కా ప్రణాళికతో నిర్మాణ పనులు
- జనవరి నుంచి డ్రెడ్జింగ్ పనులు ప్రారంభం
- మాజీ మంత్రి పేర్ని నాని


బందరు పోర్టు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న పేర్ని నాని

చిలకలపూడి(మచిలీపట్నం) : బందరు పోర్టు నిర్మాణ పనులు నిరంతరాయంగా శరవేగంగా జరుగుతున్నాయని మాజీ మంత్రి, బందరు ఎమ్మెల్యే పేర్ని నాని తెలిపారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం మండల పరిధిలో జరుగుతున్న పోర్టు పనులను గురువారం ఆయన ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కొందరు ఎన్నో కుట్రలు, కుతంత్రాలు చేసినప్పటికీ దేవుడు సీఎం జగన్ రూపంలో పంపి పోర్టు నిర్మాణ పనులు జరిగేలా చేస్తున్నారని చెప్పారు. ఏడు నెలలుగా నిరంతరాయంగా పనులు జరుగుతున్నాయని, పోర్టుకు వచ్చేందుకు పక్కా రహదారి నిర్మాణం జరుగుతోందని ఇందుకోసం 90 శాతం భూమిని కూడా సేకరించినట్టు చెప్పారు. మిగిలిన భూమి మరో నెల రోజుల్లో సేకరించనున్నట్టు తెలిపారు. మెఘా ఇంజనీరింగ్ సంస్థ 25 నెలల్లో నిర్మాణ పనులు పూర్తి చేసేలా ఆత్మస్థైర్యంతో ముందుకుసాగుతోందన్నారు. నార్త్, సౌత్ బ్రేక్ వాటర్ పనులు పూర్తి చేసి జనవరి నుంచి డ్రెడ్జింగ్ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. పోర్టు నిర్మాణాన్ని ఆరు నెలలు ముందుగానే పూర్తి చేసేలా మొక్కవోని దీక్షతో పనిచేస్తుండటం అభినందనీయమన్నారు. నిర్మాణం ఆగకుండా, బిల్లులు పెండింగ్ లేకుండా సీఎం జగన్ పక్కా ప్రణాళికతో ఉన్నారని వివరించారు.

గతంలో పచ్చ పార్టీ పోర్టు పనుల ప్రారంభ నాటకం

గతంలో చంద్రబాబు ప్రజలను మోసగించేలా పోర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన విషయాన్ని ఎమ్మెల్యే నాని గుర్తుచేశారు. నిర్లజ్జగా బరితెగించి మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అబద్ధాలు చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. 2014 నుంచి 2019 వరకు ఏమీ చేయకుండా చివరిలో రైతు భూమిలో శంకుస్థాపన చేసి రూ.8.5 కోట్లు ఖర్చు పెట్టారని తెలిపారు. 22 గ్రామాల్లో 33 వేల ఎకరాలు బలవంతపు భూసేకరణ చేసేందుకు ప్రయత్నించారని, అనుమతులు, నిధుల్లేకుండా శంకుస్థాపన రాళ్లు వేసి ప్రజలను మోసగించారని గుర్తుచేశారు.

మూలపేట పోర్టుతో శ్రీకాకుళం జిల్లాకు మహర్దశ


మూలపేట పోర్టు పనులను పరిశీలిస్తున్న మంత్రి అమర్‌నాథ్, వైవీ సుబ్బారెడ్డి తదితరులు

టెక్కలి: రాష్ట్రంలోని తీరప్రాంతంలో రూ.16వేల కోట్లతో మూడు పోర్టుల నిర్మాణం శరవేగంగా సాగుతున్నట్టు వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, రాష్ట్ర మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, సీదిరి అప్పలరాజు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట తీరంలో నిర్మాణం జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ పోర్టు పనులను గురువారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వైవీ మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వం తీర ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వం వచ్చాక ప్రస్తుతం ఉన్న 5 పోర్టులతో పాటు అదనంగా రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ నిర్మాణాలు పూర్తయితే సుమారు 75 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. 320 మిలియన్ టన్నుల మేరకు ఎగుమతులు, దిగుమతులు చేసుకోవచ్చని తెలిపారు. వచ్చే ఏప్రిల్ నాటికి మూలపేట పోర్టు నుంచి షిప్ ట్రయల్ రన్ చేయనున్నట్టు చెప్పారు. పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ 2025 నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు నుంచి విమానాలు తిరిగేలా చేయాలన్నది సీఎం వైఎస్ జగన్ లక్ష్యమని తెలిపారు. రానున్న రోజుల్లో మూలపేట ప్రాంతం విశాఖతో పోటీ పడే అవకాశాలు ఉన్నాయన్నారు. మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ సంకల్పంతో ఉత్తరాంధ్రలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. 14 ఏళ్ల టీడీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్‌లో తీరాన్ని పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు.

మేనిఫెస్టోలపై చర్చకు సిద్ధమా?

టీడీపీ నేతలకు మంత్రి జోగి రమేశ్ సవాల్

- చంద్రబాబు ఎన్ని హామీలు నెరవేర్చారో చెప్పే సత్తా మీకుందా?
- వీటిపై చర్చకు టైం, ప్లేస్ మీరే చెప్పండి.. మేం వస్తాం



సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకూ, కరోనా లాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా 99.5 శాతం హామీల్ని నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేశ్ తెలిపారు.పొత్తుల పేరుతో అందరి కాళ్లు పట్టుకుంటూ టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు తిరుగుతున్నారని దుయ్యబట్టారు. ఫెయిల్డ్ పార్టీ.. దివాలా బాబు.. ఇది వారి చరిత్ర.. అలాంటి పార్టీకి చెందిన అచ్చెన్నాయుడు వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో ఫెయిల్ అయిందని ఆరోపించటం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి గురువారం మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో మీరు మా పార్టీ మేనిఫెస్టో హామీల గురించి మాట్లాడటం కాదు. మీకు నిజంగా దమ్ము, ధైర్యముంటే, మీ నాయకుడు చంద్రబాబు ప్రజలకు ఏమేమి హామీలిచ్చారో, వాటిల్లో ఏం నెరవేర్చారో చెప్పే సత్తా ఉందా? మీ హయాంలో మీరు ఏం చెప్పి, ఏం చేశారో, మేము మా మేనిఫెస్టో హామీల్ని ఎంత చిత్తశుద్ధిగా అమలు చేశామో చర్చిద్దాం రండి. చర్చా వేదిక, సమయం మీరు చెప్పండి. ఈ రాష్ట్రంలో ఎక్కడ చర్చిద్దామన్నా, మా పార్టీ తరఫున మేం వస్తాం అని ఆయన సవాల్ విసిరారు. ఎన్నికల మేనిఫెస్టోను బైబిల్, ఖురాన్, భగవద్గీత మాదిరిగా సీఎం జగన్ భావిస్తారని,మేనిఫెస్టో అంటే టీడీపీకి పనికిరాని ఒక చెత్త కాగితమని మంత్రి పేర్కొన్నారు.

ప్రజాదరణ ఉన్న ప్రభుత్వం మాది

''మా నాయకుడు జగనన్న నేతృత్వంలో ఈ ప్రభుత్వం సుభిక్షమైన పరిపాలన అందిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు సోదరులతో పాటు అగ్ర వర్ణాల్లోని పేదలంతా వైఎస్సార్‌సీపీ నాయకుల్ని అక్కునజేర్చుకుని ఆశీర్వదిస్తున్నారంటే, అది ఒక్క మా నాయకుడు జగనన్న గొప్పదనమే. రాష్ట్రంలో ఈ రోజు దాదాపు 65 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నాం. డీబీటీ ద్వారా రూ.2.41 లక్షల కోట్లు సంక్షేమాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేస్తున్నాం. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి'' అని జోగి రమేశ్ వివరించారు

వై నాట్ 175 దిశగా అడుగులు..

అన్ని వర్గాల వారు మమ్మల్ని మరోసారి ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నందునే 2024 ఎన్నికల్లో 'వై నాట్ 175' దిశగా అడుగులేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈ రాష్ట్రానికి ఎలాంటి సంబంధంలేని చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్, ఈనాడు రామోజీరావు, ఏబీఎన్ రాధాకృష్ణ, టీవీ5 నాయుడు పక్క రాష్ట్రాలకు పారిపోవాల్సిందేనని అన్నారు.

క్లుప్తంగా...

జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

సాక్షి, అమరావతి: ప్రభుత్వ ఇంటర్మీడియెట్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఖాళీలు, అర్హతలు, పే స్కేల్ తదితర వివరాలను జనవరి 31లోగా ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని కమిషన్ కార్యదర్శి ప్రదీప్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 20వ తేదీ వరకు https://psc.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

దళితులపై టీడీపీ వర్గాల దాడి

- అడ్డొచ్చిన మహిళలపైనా దాడి
- పోలీసులను ఆశ్రయించిన బాధితులు
- అట్రాసిటీ కేసు నమోదు


మీడియా ముందు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితులు

గంగవరం(చిత్తూరు జిల్లా): దళితులపై టీడీపీకి చెందిన అగ్రవర్ణాలవారు దాడులకు పాల్పడిన ఘటనలో తమకు న్యాయం చేయాలంటూ బాధితులు పోలీసులను ఆశ్రయించారు. గురువారం మీడియా ఎదుట బాధితులు తమ ఆవేదన వెళ్లగక్కారు. చిత్తూరు జిల్లా గంగవరం మండలం మేలుమాయి పంచాయతీ మబ్బువారిపేట దళితవాడలో దాదాపు 30 ఇళ్లలో ప్రజలు నివాసం ఉంటున్నారు. వీళ్లందరికీ అధికార పార్టీ వైఎస్సార్‌సీపీ అంటే అమితమైన అభిమానం. దీన్ని జీర్ణించుకోలేని ఇదే గ్రామంలో టీడీపీకి చెందిన అగ్ర కులస్థులు నిత్యం కులం పేరుతో దూషించడం, అవమానించడం వంటివి పరిపాటిగా సాగిస్తున్నారు. బుధవారం రాత్రి వారు పుట్టిన రోజు వేడుకలు జరుపుకొంటుండగా.. టీడీపీకి చెందిన అల్లరిమూకలు దుర్గ, గోవర్ధన్, రాకేష్ మరి కొంతమంది అనుచరులతో వెళ్లి అక్కడ గొడవలు సృష్టించారు. ఇంతలో రవి అనే వ్యక్తి అందరికీ సర్దిచెప్పే ప్రయత్నం చేయగా.. అందరూ కలిసి అతనిపై పైశాచికంగా దాడి చేశారు. అడ్డొచ్చిన మహిళలపైనా దాడులకు పాల్పడి కులం పేరుతో దూషించినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు దళితులపై దాడి విషయాన్ని ఎమ్మెల్యే వెంకటే గౌడ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎస్‌ఐ ప్రతాప్‌రెడ్డిని వివరణ కోరగా బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్టు చెప్పారు.

వెనుకబడిన ప్రాంతాల్లో పారిశ్రామిక ప్రగతికి ప్రోత్సాహం

- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడి
- సీఎం జగన్‌తో జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్ భేటీ


సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతాల్లో పారిశ్రామిక ప్రగతిని ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారు. పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి తమ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. జిందాల్ సౌత్ వెస్ట్ (జేఎస్‌డబ్ల్యూ) గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్ గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో సమావేశమయ్యారు. కడపలో ఉక్కు కర్మాగారం నిర్మాణ పురోగతి, ఇతరత్రా అంశాలపై వారు చర్చించారు. కడప ఉక్కు కర్మాగారం నిర్మాణ ప్రగతిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు సజ్జన్ జిందాల్ వివరించారు. జనవరి నుంచి ప్రాజెక్టు పనులు మరింత వేగవంతం అవుతాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. జేఎస్‌డబ్ల్యూ గ్రూప్‌లో ఈ ప్లాంటు కీలకపాత్ర పోషిస్తుందని, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో ఒక మైలు రాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. విజయనగరం జిల్లా ఎస్.కోట సమీపంలో ఎంఎస్ఎంఈ పార్కు అభివృద్ధి కోసం అన్ని రకాలుగా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. వచ్చేనెలలో దీని శంకుస్థాపకు సన్నద్ధమవుతున్నామన్నారు. సౌరవిద్యుత్ రంగానికి సంబంధించి రాష్ట్రంలో పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నట్లు జిందాల్ సీఎంకు వివరించారు.

విద్యుత్ రంగ అభివృద్ధికి రూ.13వేల కోట్లు

- 51 లక్షల స్మార్ట్ మీటర్ల ఏర్పాటు
- కొత్తగా 484 సబ్‌స్టేషన్ల నిర్మాణం
- ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్


డైరీ ఆవిష్కరిస్తున్న విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో విద్యుత్ రంగ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ తూర్పు, మధ్య, దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)ల పరిధిలో దాదాపు రూ.13 వేల కోట్లను 'ఆర్డీఎస్ఎస్' ద్వారా వెచ్చిస్తున్నట్లు ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. విద్యుత్ సంస్థ (ఏపీజెన్‌కో, ట్రాన్స్‌కో, ఏపీఎస్పీసీఎల్, డిస్కం)ల డైరీల ఆవిష్కరణ, 'ఏపీసీపీడీసీఎల్' 4వ వార్షికోత్సవం గురువారం నిర్వహించారు. విజయానంద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 51 లక్షల స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. నాలుగేళ్లలో కొత్తగా దాదాపు 484 33/11 కేవీ సబ్‌స్టేషన్ల నిర్మాణం జరిగిందని చెప్పారు. విద్యుత్ నష్టాలు ఈ ఏడాది బాగా తగ్గాయని, 10 శాతానికి తీసుకొచ్చామని వివరించారు. ఇటీవల సీఎం జగన్ పలు సబ్‌స్టేషన్లు ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు. కృష్ణపట్నం 800 మెగావాట్ల యూనిట్‌లో వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించామన్నారు. డాక్టర్ ఎన్టీటీపీఎస్‌లో మరో 800 మెగావాట్లు ఇటీవల అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. 99.7 శాతం ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ లభ్యతతో మనం దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నామని చెప్పారు. ఏపీఈపీడీసీఎల్ సీఎండీ ఐ.పృథ్వీతేజ్, ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ, ఏపీసీపీడీసీఎల్ ఇన్‌చార్జ్ సీఎండీ కె.సంతోషరావు, ఏపీసీపీడీసీఎల్ మాజీ సీఎండీ జె.పద్మజనార్థనరెడ్డి, ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ సీఎండీ కమలాకర్ బాబు, ట్రాన్స్‌కో విజిలెన్స్ జేఎండీ బి.మల్లారెడ్డి, విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.



చిత్తూరు జిల్లా రవాణా శాఖలో ఏసీబీ తనిఖీలు

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎంవీఐ బంధువు ఇంట్లోనూ సోదాలు


రామాపురంలోని చెంగల్రాయ నాయుడు ఇల్లు

చిత్తూరు రూరల్/పలమనేరు: చిత్తూరు నగరంలోని జిల్లా రవాణా శాఖలో గురువారం ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. విజయవాడకు చెందిన ఏసీబీ సీఐ రవీంద్రబాబు, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, ఇతర శాఖకు చెందిన వివి విజయభాస్కర్, జి.ఉదయ్‌కుమార్ కార్యాలయంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విచారణ చేపట్టారు. ఓ గది తాళం మాత్రం తీయకూడదని వారు ముందుగానే శాఖ అధికారులకు సూచించారు. ఏసీబీ అధికారులు కార్యాలయానికి చేరుకున్న తర్వాత.. ఆ గది తాళం తెరిచారు. ఆ గదిలోని బీరువా, ఇతరత్రాలను క్షుణంగా పరిశీలించారు. అందులో నగదు, విలువైన పత్రాలు ఏవైనా ఉన్నాయా అనే కోణంలో చూశారు. ఈ తనిఖీలు మొత్తం ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎంవీఐగా పనిచేస్తున్న మధుసూదన్‌కు సంబంధించినదని, అతని పాతకేసులపై ఆరా తీసినట్లు తెలిసింది. అతనికి సంబంధించి విలువైన ఆస్తి పత్రాలు, నగదు నిల్వలు ఉంటాయనే కోణంలోనే చిత్తూరు కార్యాలయంలో తనిఖీలు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. కాగా, తిరుపతిలో సమావేశం నిర్వహించి తనిఖీకి సంబంధించిన వివరాలను వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, పలమనేరు మండలంలోని మొరం పంచాయతీ రామాపురంలో విజయవాడ ఏసీబీ అధికారులు చెంగల్రాయనాయుడు ఇంట్లో సోదాలు చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎంవీఐగా పనిచేస్తున్న మధుసూదన్‌కు రామాపురంలోని చెంగ్రలాయనాయుడు బంధువు. ఈ నేపథ్యంలో చెంగ్రలాయ నాయుడు ఇంట్లోని కొన్ని భూములకు సంబంధించిన డాక్యుమెంట్లు తదితరాలను పరిశీలించినట్టు సమాచారం.

శ్రీశైలంలో ఆర్జిత అభిషేకం, స్పర్శ దర్శనాలు నిలుపుదల

శ్రీశైలం టెంపుల్: శ్రీశైల దేవస్థానంలో శ్రీమల్లికార్జున స్వామివార్ల స్పర్శదర్శనం, ఆర్జిత అభిషేకాలను ఈ నెల 31వ తేదీ, వచ్చే నెల జనవరి 1న నిలుపుదల చేస్తున్నట్లు దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు గురువారం తెలిపారు. రద్దీ దృష్ట్యా భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉచిత దర్శనం యథావిధిగా కొనసాగుతుందని, అలంకార దర్శనం మాత్రమే కల్పిస్తామన్నారు. ఆర్జిత హోమాలు, అమ్మవారి కుంకుమార్చన యథావిధిగా కొనసాగుతాయని, ముందస్తుగా ఆన్‌లైన్ టికెట్ పొందాలన్నారు. రూ.150తో శీఘ్రదర్శనం, రూ.300తో అతి శీఘ్రదర్శనం టికెట్ ఆన్‌లైన్‌తోపాటు కరెంట్ బుకింగ్ ద్వారా పొందవచ్చన్నారు. 30 శాతం టికెట్లను ఆన్‌లైన్‌లో, మిగిలిన 70 శాతం టికెట్లు కరెంట్ బుకింగ్ ద్వారా ఇస్తామన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED
విజయవాడ ప్రముఖ హెల్త్‌కేర్ సర్వీసెస్ ఆఫీస్ వారికి వృద్ధులను, బెడ్ పేషెంట్‌లను వారి ఇంటి వద్దనే వుండి చూసుకొనుటకు
ఆయాలు, నర్సులు, వార్డ్‌బాయ్స్, కాంపౌండర్స్
కావలెను. జీతం 15-25K భోజనం + వసతి. కాల్ / వాట్సప్
ANDHRA HOME CARE, VR Enclave, Old 5 Route, VJA-8
9885025559, 9160835559

FATHIMA INSTITUTE OF MEDICAL SCIENCES
An Institution of MOHAMMADIYA EDUCATIONAL SOCIETY
(Approved by NMC New Delhi, Affiliated to Dr YSR University of Health Sciences, Vijayawada, A.P)
Ramarajupalli, Pulivendula Road, KADAPA - 516003
Email: executivedirectorfimsd@gmail.com
Contact No.:8790907287, 9704863263, 9704578045
Applications are invited for the Posts of NURSING SUPERINTENDENT, STAFF NURSES FOR GENERAL & OT, AUDIOLOGIST AND SPEECH THERAPIST, ANESTHESIA TECHNICIAN, OT TECHNICIAN, 2D ECHO TECHNICIAN, REFRACTIONIST, LAB TECHNICIANS, CSSD TECHNICIANS, DIETICIAN, BIO MEDICAL ENGINEER, AND PHARMACIST. Also required COMPUTER OPERATORS, CIVIL ENGINEERS AND CIVIL SUPERVISORS.
The qualified candidates can apply with their detailed Bio-data by email/Post to the above mentioned address on or before 07.01.2024.
EXECUTIVE DIRECTOR

Estd : 2004 Counselling Code: VBIT
VIGNANA BHARATHI Institute of Technology
(A UGC Autonomous Institution, Approved by AICTE, Accredited by NBA & NAAC-AGrade, Affiliated to JNTUH)
Aushapur (V), Ghatkesar (M), Hyderabad- 501301 Ph: 9949605992, 9966872351, www.vbithyd.ac.in
REQUIRES
Professors / Assoc. Professors / Asst. Professors
for the following departments CSE, CSE (AI&ML), CSE (DS), CSE(CS), CSBS & IT
(Qualifications, Experience & Pay Scales as per AICTE norms)
& Programmers, Office Assistants with good knowledge in MS office
Interested candidates who are eligible can send your resumes along with preferred location for interview to recruitment@vbithyd.ac.in on or before 06-01-2024.
Interviews will be conducted at Hyderabad, Vijayawada & Tirupati.
Eligible candidates will be intimated about interview dates by phone/e-mail.
Sd/- Chairman

Estd : 1990
MANAIR COLLEGE OF LAW
(Approved by Bar Council of India & Permitted by Govt. of Telangana)
Affiliated to KAKATIYA UNIVERSITY
Central Office : #15-9-494, Street No. 6, Kaviraj Nagar, Yellandu 'X' Road, KHAMMAM-TS.
WANTED
PRINCIPAL
PROF. / ASST. PROF. / SR. LECTURER
Apply Bio-data with Photo, Xerox Certificates, Aadhar Card and Pan Card send to e-mail : younissultan@yahoo.co.in
Salary & Qualifications as per Bar Council of India
Sd/- SECRETARY

ANNAMACHARYA INSTITUTE OF TECHNOLOGY AND SCIENCES - RAJAMPET
Estd 1998 (AUTONOMOUS)
New Boyanapalli, RAJAMPET, Annamayya District. (formerly Kadapa Dist.) A.P.
Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Anantapuramu
Accredited by NBA & NAAC with 'A' Grade.
Counseling Code: AITS website: www.aitsrajampet.ac.in
WANTED FACULTY
Applications are invited for the following positions at the Institute.
Professors / Associate Professors / Assistant Professors in the Departments of CSE, CSE(AI), CSE(DS), Artificial Intelligence & Data Science, Artificial Intelligence & Machine Learning, ECE, Civil, Physics, MBA, MCA, Psychiatry, Yoga Trainer.
Qualifications: As per AICTE Norms
Non-Teaching positions: Radio Jockey
Qualification: As per Ministry of Broadcasting norms / at least six months of experience as Radio Jockey.
Salary: Commensurate with qualifications & experience.
Apply before 08-01-2024 through www.aitsrajampet.ac.in/recruitment
Ph.9666675279. PRINCIPAL



అత్యవసర విచారణ జరపండి

- విశాఖలో కార్యాలయాల ఏర్పాటుకు ప్రభుత్వ అప్పీల్
- మంగళవారం విచారణ జరుపుతామన్న ధర్మాసనం
- జస్టిస్ నిమ్మగడ్డ ఉత్తర్వుల వల్ల ఉత్తరాంధ్ర అభివృద్ధికి విఘాతం
- పూర్తిస్థాయి సమీక్షల నిర్వహణకు అవరోధం
- ధర్మాసనం దృష్టికి ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది చింతల సుమన్



సాక్షి, అమరావతి: విశాఖపట్నంలో క్యాంపు కార్యాలయాల ఏర్పాటు చేయాలన్న నిర్ణయానికి బ్రేక్ వేస్తూ సింగిల్ జడ్జి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై రాష్ట్ర ప్రభుత్వం అప్పీల్ దాఖలు చేసింది. లంచ్‌మోషన్ రూపంలో అత్యవసరంగా ఈ అప్పీల్‌పై విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) చింతల సుమన్ హైకోర్టు ధర్మాసనాన్ని కోరారు. అయితే లంచ్ మోషన్ రూపంలో కాకుండా మంగళవారం సమగ్రంగా విచారణ జరుపుతామని హైకోర్టు తెలిపింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావులతో కూడిన ధర్మాసనం గురువారం స్పష్టం చేసింది.

క్యాంపు కార్యాలయాల ఏర్పాటుకు జస్టిస్ నిమ్మగడ్డ బ్రేక్

ఉత్తరాంధ్ర అభివృద్ధి పర్యవేక్షణ, సమీక్ష నిమిత్తం విశాఖపట్నంలో ప్రభుత్వ క్యాంపు కార్యాలయాల ఏర్పాటు అనివార్యమని ఐఏఎస్‌ల కమిటీ ఇచ్చిన నివేదికకు అనుగుణంగా ప్రభుత్వం జీవో 2283 జారీ చేసింది. ఈ జీవోను సవాలు చేస్తూ రాజధాని రైతులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు విచారణ జరిపారు. ఈ వ్యాజ్యాలు రాజధాని అంశంతో ముడిపడి ఉన్న నేపథ్యంలో వీటిపై త్రిసభ్య ధర్మాసనమే విచారించాల్సి ఉంటుందని, అందువల్ల వాటిని త్రిసభ్య ధర్మాసనానికి నివేదించాలని ప్రభుత్వం కోరింది. దానికి పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వ్యతిరేకించారు. ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, ఈ వ్యాజ్యాలను త్రిసభ్య ధర్మాసనానికి నివేదిస్తూ ఉత్తర్వులిచ్చారు. అయితే త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టేంత వరకు విశాఖపట్నంలో క్యాంపు కార్యాలయాల ఏర్పాటుకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం తెలిసిందే.

ఉత్తరాంధ్ర అభివృద్ధికి విఘాతం

ఈ మధ్యంతర ఉత్తర్వులను సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అప్పీల్ దాఖలుకు నిర్ణయించి, ఆ విషయాన్ని సీజే ధర్మాసనం ముందు ప్రస్తావించింది. గురువారం కేసు విచారణ మొదలు కావడానికి ముందే ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది చింతల సుమన్ స్పందిస్తూ, తాము దాఖలు చేసే అప్పీల్‌పై అత్యవసర విచారణ జరపాలని కోరారు. అంత అత్యవసరం ఏముందని ధర్మాసనం ప్రశ్నించగా, సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల వల్ల ఉత్తరాంధ్ర అభివృద్ధికి విఘాతం కలుగుతోందని, దీని వల్ల అక్కడి ప్రజలకు నష్టం కలుగుతోందని, అందువల్లే అత్యవసర విచారణ జరపాలని కోరుతున్నామని తెలిపారు. సుమన్ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, అప్పీల్‌పై మంగళవారం విచారణ జరుపుతామని వెల్లడించింది.

ప్రజా ప్రతినిధులపై నమోదైన కేసుల విచారణకు మార్గదర్శకాలు

సాక్షి, అమరావతి: ఎంపీ, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులపై నమోదైన కేసుల్లో ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు విచారణను వేగవంతం చేసేందుకు వీలుగా మార్గదర్శకాలు జారీ చేస్తామని హైకోర్టు తెలిపింది. వాటికనుగుణంగా ప్రత్యేక న్యాయస్థానం విచారణను కొనసాగించాల్సి ఉంటుందని పేర్కొంది. ఇప్పటికే విచారణ(ట్రయల్) ప్రారంభమైన కేసుల్లో నిర్ణీత వ్యవధిలోపు పూర్తి చేసేలా ప్రత్యేక కోర్టులకు సూచనలు చేస్తామంది. కేసులపై హైకోర్టు స్టే ఇచ్చి ఉంటే, ఆ వ్యాజ్యాలు విచారణ నిమిత్తం సంబంధిత జడ్జిల ముందుకు వచ్చేలా హైకోర్టు రిజిస్ట్రీతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్యాలయం చర్యలు తీసుకోవాలని తెలిపింది. ప్రత్యేక కోర్టులో మౌలిక సదుపాయాల కల్పన విషయంలో తమకు సమాచారం ఇచ్చేందుకు వీలుగా అధికారిని నియమించాల్సిన అవసరం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. తాము జారీ చేసే మార్గదర్శకాలను పరిశీలించాలని అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎస్.శ్రీరామ్‌కు స్పష్టం చేసింది. అవసరాన్ని బట్టి ఆ మార్గదర్శకాల్లో మార్పులు చేస్తామంటూ విచారణను 4 వారాలకు వాయిదా వేస్తూ జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాదరావు, జస్టిస్ మండవ కిరణ్మయి ధర్మాసనం గురువారం ఉత్తర్వులిచ్చింది. ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులపై నమోదైన కేసుల్లో సత్వర విచారణ నిమిత్తం తగిన చర్యలు తీసుకోవాలంటూ సుప్రీం కోర్టు ఇటీవల ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా హైకోర్టు చర్యలు చేపట్టింది. సుప్రీం ఆదేశాలను సుమోటో పిల్‌గా మలిచిన విషయం తెలిసిందే. దీనిపై జస్టిస్ దుర్గాప్రసాద్ ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. ఏజీ స్పందిస్తూ ప్రజా ప్రతినిధులపై నమోదైన కేసుల్లో విచారణను వేగవంతం చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో వివరిస్తూ సుప్రీం ఉత్తర్వుల్లో ముఖ్యాంశాలను ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు.

టీటీడీ ఉద్యోగులకు ఇంటి పట్టాలు పంపిణీ

ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని టీటీడీ చైర్మన్ భూమన


ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న టీటీడీ చైర్మన్ కరుణాకర రెడ్డి, ఈవో ధర్మారెడ్డి

తిరుపతి (అలిపిరి): టీటీడీ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ధర్మకర్తల మండలి అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఉద్యోగుల సంక్షేమం, ధార్మిక ప్రచారంలో వెనుకడుగు వేసేది లేదన్నారు. గురువారం తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో టీటీడీ ఉద్యోగులకు ఇంటి పట్టాల పంపిణీ పండుగలా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులందరికీ ఇంటి స్థలాలు ఇప్పించే విషయంపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సంప్రదించినప్పుడు.. ఆయన ఉద్యోగులందరికీ ఉచితంగా ఇంటి స్థలాలు ఇద్దామని చెప్పారన్నారు. అయితే.. చట్టప్రకారం ఇందులో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న కారణంగానే నామమాత్రపు ధరతో ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి అంగీకరించారన్నారు. పాగాలి వద్ద 350 ఎకరాల భూమి టీటీడీకి ఇవ్వడంలో కలెక్టర్ వెంకటరమణారెడ్డి కృషి అభినందనీయమన్నారు. ఇందుకు రూ.87 కోట్లు మంజూరు చేయించడంలో ఈవో ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. ఎన్నో ప్రభుత్వాలు ఉద్యోగుల ఇళ్ల స్థలాల అంశాన్ని చూస్తాం, చేస్తామని చెప్పారని.. కానీ చేసి చూపించింది మాత్రం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని చెప్పారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం వల్లే టీటీడీ పారిశుద్ధ్య కార్మికులకు రూ.5 వేలు, పోటు కార్మికులకు రూ.10 వేల జీతం పెంచగలిగామని చెప్పారు. వాహనం బేరర్లు, ఉగ్రాణం కార్మికులను స్కిల్డ్ లేబర్‌గా గుర్తించి వారికీ జీతాలు పెంచగలిగే ఏర్పాటు చేయగలిగామన్నారు.

జనవరి నాటికి ప్రతి ఉద్యోగికీ ఇంటి స్థలం

టీటీడీ ఈవో ఏవీ పాగాలి వద్ద 350 ఎకరాలు త్వరలోనే స్వాధీనం చేసుకుని జనవరి చివరి నాటికి టీటీడీలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికీ ఇంటి స్థలం ఇప్పించే ఏర్పాటు చేస్తామని ఈవో ఏవీ ధర్మారెడ్డి చెప్పారు. వడమాలపేట వద్ద ప్రస్తుతం ఉద్యోగులకు ఇస్తున్న ఇంటి స్థలం మార్కెట్ విలువ రూ.40 లక్షలకు చేరుకుందన్నారు. అనంతరం సీనియర్ అధికారుల సంఘం తరఫున టీటీడీ పీఆర్వో టి.రవి, పలువురు ఉద్యోగులు ప్రసంగించారు. అనంతరం టీటీడీ చైర్మన్, ఈవో చేతుల మీదుగా ఉద్యోగులకు ఇంటి పట్టాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సీవీఎస్వో నరసింహ కిషోర్ పాల్గొన్నారు.

మోదీ సుపరిపాలన అందిస్తున్నారు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి



అమలాపురం రూరల్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుపరిపాలన అందిస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. అమలాపురంలో పార్టీ జిల్లా నూతన కార్యాలయాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు రూ.200 కోట్లు ఇచ్చారన్నారు. అంతర్వేదిలో మినీ హార్బర్ నిర్మించేందుకు రూ.1,800 కోట్లను కేంద్రం ఇచ్చిందన్నారు. ఉపాధి కోసం ఇతర దేశాలకు వెళ్లే వారి కోసం పాస్‌పోర్ట్ కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు. జల్‌జీవన్ మిషన్ కింద జిల్లాకు రూ.270 కోట్లు ఇచ్చినట్టు చెప్పారు. అమలాపురంలో రూ.475 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మిస్తున్నామన్నారు. కోనసీమ రైల్వే లైన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం రూ.1,100 కోట్లు ఇస్తే.. నేటికీ రాష్ట్రం 25 శాతం వాటా ఇవ్వలేదన్నారు. ప్రజల సొమ్ముకు సమాధానం చెప్పడం లేదని, భగవంతుడి సొమ్ము దోచేస్తున్నారన్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం మాదిరిగా నేడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కేంద్ర పథకాలకు స్టిక్కర్‌లు వేసుకుని ప్రచారం చేసుకుంటోందన్నారు. టీటీడీ చైర్మన్‌గా అన్యమతస్తుడిని నియమిస్తే బీజేపీ మాత్రమే ప్రశ్నించిందన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు దొరబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయ్యాజీ వేమా పాల్గొన్నారు.

సీఎం జగన్ చొరవతోనే కోటిపల్లి–నరసాపురం రైల్వే లైన్ పనులు

- అమలాపురం ఎంపీ చింతా అనురాధ
- బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి వ్యాఖ్యలపై మండిపాటు



అల్లవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతోనే కోటిపల్లి–నరసాపురం రైల్వే లైన్ పనుల్లో పురోగతి సాధ్యమైందని అమలాపురం ఎంపీ చింతా అనురాధ స్పష్టం చేశారు. ఆమె గురువారం 'సాక్షి'తో మాట్లాడుతూ కోటిపల్లి రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.1,100 కోట్లు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు ఇవ్వలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. 2012లో కోటిపల్లి రైల్వే లైన్‌కు నిధులు మంజూరు కాగా గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా నిర్మాణం ఆలస్యం అయిందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక రైల్వే లైన్ కోసం భూసేకరణ నిర్వహించి రైల్వే బోర్డుకి అప్పగించడంతో నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయని తెలిపారు. వాస్తవాలను కప్పిపుచ్చి పురందేశ్వరీ మాట్లాడడం తగదన్నారు. ఉపాధి నిధులు, జల జీవన్ మిషన్ నిధుల్లో కేంద్రం నుంచి రావాల్సిన రాష్ట్రాల వాటా తప్ప ప్రత్యేకంగా ఇచ్చిందేమీ లేదని ఎంపీ విమర్శించారు. అడ్డగోలుగా రాష్ట్ర విభజన చేసి ఏపీకి ప్రత్యేక హోదాను అమలు చేయడంలో కేంద్రం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందో పురందేశ్వరి చెప్పాలన్నారు. విభజన అనంతరం అధికారం చేపట్టిన టీడీపీ ప్రభుత్వం అనేక ప్రాజెక్టులను పూర్తి చేయడంలో విఫలమైందని వివరించారు. పేదవారి కోసం ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు వైఎస్ జగన్ అమలు చేస్తున్నారని ఎంపీ అన్నారు. ఇప్పటికైనా నిజాలు తెలుసుకుని మాట్లాడాలని పురందేశ్వరికి ఎంపీ చింతా అనురాధ హితవు పలికారు.

ట్యూషన్ సెంటర్ నిర్వాహకుడికి పాతికేళ్ల జైలు

- రూ.50 వేలు జరిమానా
- బాలికపై లైంగిక దాడి కేసులో పోక్సో ప్రత్యేక కోర్టు తీర్పు

విశాఖ లీగల్: పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఆ ట్యూషన్ సెంటర్ నిర్వాహకుడు పదో తరగతి బాలికను లైంగికంగా వేధించాడు. తాను చేసిన అకృత్యాలను బయట పెడితే చంపేస్తానంటూ బెదిరించాడు. అతడి దుశ్చర్యలు బయటపడటంతో న్యాయస్థానం సైతం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. నిందితుడికి పాతికేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధించింది. అలాగే బాధిత బాలికకు రూ.4 లక్షలు చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సభ్య సమాజం తలదించుకునేలా ఆ ట్యూషన్ మాస్టర్ నిర్వాకంపై విశాఖలోని పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి జి.ఆనందిని గురువారం పైవిధంగా తీర్పునిచ్చారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం కృష్ణ అందించిన వివరాలు.. జానకేశ్వరరావు, అతని భార్య అక్కయ్యపాలెంలోని ఓ ట్యూషన్ కేర్ సెంటర్ నిర్వహిస్తున్నారు. బాధిత బాలిక సమీపంలోని ఒక పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. బాలిక, ఆమె సోదరి రోజూ ఉదయం, మధ్యాహ్నం ట్యూషన్‌కి వెళ్లేవారు. ఇదే అదునుగా జానకేశ్వరరావు బాలికను పలుమార్లు బెదిరించాడు. విద్యార్థులందరూ బయటకు వెళ్లాక ఆ బాలికను ఉండమని చెప్పి తన చాంబర్‌లో లైంగికంగా హింసించేవాడు. దాదాపుగా ఆరు నెలల పాటు బాలికను బెదిరించి లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయాన్ని బాలిక ఆమె బంధువులకు చెప్పడంతో, వారు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితుడిపై ఐపీసీ 376(2), 506, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. 2020 ఫిబ్రవరి 27వ తేదీన పోలీసులు కేసును విచారణ జరిపి నేరాభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. అతి కిరాతకంగా ప్రవర్తించిన జానకేశ్వరరావును శిక్షించాలని ఆ రోజుల్లోనే పలు ప్రజా సంఘాలు ఆందోళన చేశాయి. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పునిచ్చారు.

తిరుమలలో వైభవంగా ప్రణయ కలహ మహోత్సవం


ప్రణయ కలహ మహోత్సవంలో మలయప్పస్వామి

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో గురువారం ప్రణయ కలహ మహోత్సవం వైభవంగా జరిగింది. ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశికి సరిగ్గా ఆరో రోజు, అధ్యయనోత్సవంలో 17వ రోజు తిరుమలలో ప్రణయ కలహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా సాయంత్రం 4 గంటలకు ప్రణయ కలహ మహోత్సవం జరిపించారు. ఆ తర్వాత ఆస్థానం నిర్వహించారు. ఈ ఉత్సవంలో నమ్మాళ్వార్ రచించిన ఆళ్వార్ దివ్య ప్రబంధంలోని పాశురాలను నిందా–స్తుతి శైలిలో అర్చకులు పారాయణం చేయడం ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, వీజీవో నందకిషోర్, పేష్కార్ శ్రీహరి, పారుపత్తేదార్ తులసి ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి నిరోధకుడు చంద్రబాబు

1,187వ రోజు రిలే దీక్షల్లో బహుజన నాయకులు


రిలే దీక్షలో పాల్గొన్న బహుజన నేతలు

తాడికొండ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందిస్తూ రాష్ట్రాభివృద్ధికి నిరంతరం పాటుపడుతుంటే.. అడుగడుగునా అడ్డుకుంటూ చంద్రబాబు అండ్‌కో రాక్షసానందం పొందుతున్నారని బహుజన పరిరక్షణ సమితి నాయకులు ధ్వజమెత్తారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 1,187వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షల్లో గురువారం పలువురు మాట్లాడారు. రాజధాని ప్రాంతాన్ని మెట్రోపాలిటన్ రీజనల్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోకి తీసుకుని 29 గ్రామాలను కలిపి మెట్రోపాలిటన్ సిటీ నిర్మాణానికి ప్రభుత్వం ముందుకొస్తే చంద్రబాబు తప్పుడు కేసులు వేయించి అడ్డుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. నాయకులు మాదిగాని గురునాథం, పులి దాసు, నూతక్కి జోషి పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయంతో అధిక దిగుబడి

ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్‌కే చౌదరి

రేణిగుంట(తిరుపతి జిల్లా): రైతులు ఆధునిక వ్యవసాయ విధానాలను అవలంభించి అధిక దిగుబడులను సాధించడంతోపాటు ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చని ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ (న్యూఢిల్లీ) జనరల్ డాక్టర్ ఎస్‌కే చౌదరి సూచించారు. రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ వనస్థలిలో ఉన్న రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం 'జిల్లా రైతులతో ముఖాముఖి' కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయనతోపాటు కేంద్ర వ్యవసాయ కమిషనర్ డాక్టర్ పీకే సింగ్, ఐసీఏఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాయ్ బర్మన్, ఐసీఏఆర్–అటార్నీ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్ మీరా, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఏఆర్ రెడ్డి బృందం పాల్గొని రైతులకు వ్యవసాయ సాగుపై మెళకువలను వివరించారు. యాంత్రికీకరణ, డ్రమ్ సీడర్, ప్రకృతి వ్యవసాయం, భూసార ఆధారిత వ్యవసాయం, సమగ్ర వ్యవసాయ విధానం, కోళ్ల పెంపకం, వానపాము ఎరువుల తయారీ, వ్యవసాయ డ్రోన్ సాంకేతికత వినియోగం, ఔషధ మొక్కల పెంపకం, వాణిజ్య పంటల గురించి ఎస్‌కే చౌదరి వివరించారు.

Government of Andhra Pradesh
Andhra Pradesh Township and Infrastructure Dev. Corporation Limited (APTIDCO)
ROC No.03/Quotations/APTIDCO/CTO-1/VZM-PVP WS/2023-24, Dated 28.12.2023
Sealed Quotations are invited from eligible consultants for the work of "Providing water supply facilities for Parvathipuram APTIDCO Housing Colony from Thotapalli Reservoir" on or before 09.01.2024 vide ROC No. 03/Quotations/APTIDCO/CTO-1/VZM-PVP WS/2023-24, Dated 28.12.2023 which is available in APTIDCO website ie., www.aptidco.com Sd/- Managing Director, APTIDCO, Vijayawada
DIPR RO No.2572PP/CL/Advt/1/1/2021-22, Dt. 28.12.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ప్రభుత్వ పరీక్షల సంచాలకులు
Rc.No.165/J-1/2023 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 27.12.2023
పని స్వభావము: 2024 సంవత్సరానికి SSC పబ్లిక్ పరీక్షల కోసం బార్ – కోడెడ్ OMR షీట్, కంట్రోల్ బండిల్ స్లిప్స్ మరియు సీలింగ్ స్టిక్కర్స్ ప్రింటింగ్ మరియు సరఫరా. అంచనా వ్యయం: రూ.1,65,00,000/-.వెబ్‌సైట్ నుండి టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ తేది: 29.12.2023 ఉ.10.00 గం. నుండి 09.01.2024 సా.5.00 గం. వరకు. తదుపరి వివరాలకు దర్శించండి: www.apeprocurement.gov.in ఫోన్ నం.9177002458.
సం/- డైరెక్టర్, గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్
DIPR RO No.12205/CL/Advt/1/1/2021-22, Dt. 28.12.2023

ఎన్నికల అధికారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్
5వ భవనం, సెక్రటేరియట్, వెలగపూడి
మాన్యువల్స్, హ్యాండ్‌బుక్స్ మరియు చెక్‌లిస్టులు మొ.వి ముద్రణ మరియు సరఫరా
టెండరు సంబంధిత కార్యాల టైమ్ షెడ్యూలు:
బిడ్ పిలుపు తేది: 29.12.2023, బిడ్ ముగింపు తేది/ సమయం: 11.01.2024 సా.05:00 గం, సంప్రదించు వ్యక్తి: పేరు: జి. చిన్న కొండారెడ్డి, హోదా: సెక్షన్ ఆఫీసర్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ (ఎలక్షన్స్) డిపార్ట్‌మెంట్, ఏ.పి. సెక్రటేరియట్, వెలగపూడి, సంప్రదించు నం. మరియు మెయిల్: మొబైల్: +91 9705347616, ఇమెయిల్: patakota.e1991@gmail.com. సవివరమైన టెండరు ప్రకటన, స్పెసిఫికేషన్లు మరియు డిజిటల్ సర్టిఫికెట్‌కు సంబంధించి తదుపరి వివరాలకు దర్శించండి: https:www.ceoandhra.nic.in మరియు www.apeprocurement.gov.in
సం/- ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి ప్రభుత్వ E.O. ప్రధాన కార్యదర్శి
DIPR RO No.12208/CL/Advt/1/1/2021-22, Dt. 28.12.2023

यूनियन बैंक Union Bank of India
జోనల్ ఆఫీస్
విజయవాడ, 2వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్.అప్పారావు వీధి, బస్‌టాండ్, విజయవాడ-520001
టెండర్ నోటీసు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జోనల్ ఆఫీస్ విజయవాడ, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, విజయవాడ. రెండు (2) సంవత్సరాలకు ఓపెన్ టెండర్ నోటిఫికేషన్ ద్వారా క్యాటరింగ్ కాంట్రాక్టర్ (స్టాఫ్ క్యాంటీన్) నియామకం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. మరింత సమాచారం కోసం www.unionbankofindia.co.in మరియు http://eprocure.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు మరియు ది.25-01-2024 న మ. 3.00 గం.లకు అంతకంటే ముందుగా బిడ్స్ తో పాటు టెండర్ ఫీజు రూ.1000/- ("యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా" పేరున డిడి విజయవాడలో చెల్లుబాటు అగునట్లు సమర్పించవలెను) మరియు ధరావత్తు (ఇఎండి) రూ.60,000/- ("యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా" పేరున డిడి విజయవాడలో చెల్లుబాటు అగునట్లు సమర్పించవలెను) ప్రతి బిడ్ సీల్డ్ కవర్‌లో పంపగలరు. బ్యాంకు వారు ఎటువంటి కారణం తెలియజేయకుండానే అన్ని అప్లికేషన్‌లను స్వీకరించడానికి లేదా తిరస్కరించడానికి అన్ని హక్కులు కలిగి ఉంటాయి.
డిప్యూటీ జోనల్ హెడ్

Government of Andhra Pradesh
Andhra Pradesh Food Processing Society
REQUEST FOR PROPOSAL (RFP)
Selection of Plant & Machinery Suppliers/Turnkey erectors and Reputed Companies/ Agency(s) for Operation & Maintenance (O&M) of Common Incubation Center on Lease, Operate, Transfer Model for a Block Period of 5 Years, at Regional Agricultural Research Station, Anakapalle, Andhra Pradesh.
Andhra Pradesh Food Processing Society (APFPS) through this Request for Proposal (RFP) is inviting Bids for the following:
1) Operation & Maintenance (O&M) Agency(s) for common Incubation Centre on Lease, Operate, Transfer Model for a Block Period of 5 Years at Regional Agricultural Research Station (RARS-Anakapalle), Anakapalle District (Erstwhile Visakhapatnam District), Andhra Pradesh.
2) Plant & Machinery (P&M) Suppliers/Contractors/Turnkey erectors for Integrated Sugarcane, Jaggery, Millets & Jackfruit Processing Unit at Regional Agricultural Research Station (RARS-Anakapalle), Anakapalle District (Erstwhile Visakhapatnam District), Andhra Pradesh.
The RFP document along with the Project information can be accessed from https://tender.apeprocurement.gov.in starting at 16:00 Hrs (IST) 30th December 2023 subject terms and conditions set out therein. Last Date: 19-01-2024.
For queries, please write to: apfps@yahoo.com, leadpmfmeap@gmail.com
Contact: Mr. Subhash Kiran, Ph: 9154852013. Sd/- Chief Executive Officer, APFPS

ఎన్నికల అధికారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్
5వ భవనం, సెక్రటేరియట్, వెలగపూడి
రాబోయే సాధారణ ఎన్నికలు-2024 సంబంధించి ఎన్నికల రోజున ఉపయోగం కోసం ఎన్వలప్‌లు, ఫారాలు, ప్రత్యేక చిరునామా ట్యాగ్‌లు, Arrow క్రాస్‌మార్క్‌తో కూడిన రబ్బర్ స్టాంప్, ప్రిసైడింగ్ ఆఫీసర్ కోసం మెటల్ సీల్, చిన్న ప్లాస్టిక్ బాక్సు మొదలైనవి కలిగిన 4 కలర్ ప్రింటెడ్ లామినేటెడ్ కాన్వాస్ బ్యాగ్ పోలింగ్ కిట్ సేకరణ
టెండరు సంబంధిత కార్యాల టైమ్ షెడ్యూలు:
బిడ్ పిలుపు తేది: 29.12.2023, బిడ్ ముగింపు తేది/ సమయం: 11.01.2024 సా.05:00 గం, సంప్రదించు వ్యక్తి: పేరు: జి. చిన్న కొండారెడ్డి, హోదా: సెక్షన్ ఆఫీసర్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ (ఎలక్షన్స్) డిపార్ట్‌మెంట్, ఏ.పి. సెక్రటేరియట్, వెలగపూడి, సంప్రదించు నం. మరియు మెయిల్: మొబైల్: +91 9705347616, ఇమెయిల్: patakota.e1991@gmail.com. సవివరమైన టెండరు ప్రకటన, స్పెసిఫికేషన్లు మరియు డిజిటల్ సర్టిఫికెట్‌కు సంబంధించి తదుపరి వివరాలకు దర్శించండి: https:www.ceoandhra.nic.in మరియు www.apeprocurement.gov.in
సం/- ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి ప్రభుత్వ E.O. ప్రధాన కార్యదర్శి
DIPR RO No.12209/CL/Advt/1/1/2021-22, Dt. 28.12.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జైళ్ళ శాఖ
సంక్షిప్త టెండరు నోటీస్
ఆర్థిక సంవత్సరము 2024–2025నకు గాను తేది. 01.04.2024 నుండి 31.03.2025 వరకు ఈ దిగువ చూపిన జైళ్ళ పర్యవేక్షణాధికారులు మరియు జిల్లా జైళ్ళ అధికారులు ఆహార పదార్థములు, పరిశ్రమల విభాగమునకు సంబంధించిన ముడిసరుకులు మరియు ఇతర వస్తువులు సరఫరా సంబంధించి ఈ క్రింద చూపిన తేదీల వరకు సీల్డ్ టెండరు కవర్లు స్వీకరించబడును. కారాగారము పేరు మరియు టెండర్లు స్వీకరించవలసిన చివరి తేది : 1) పర్యవేక్షణాధికారి, కేంద్ర కారాగారము, నెల్లూరు-05.01.2024, 2) జిల్లా సబ్ జైళ్ళ అధికారి, నెల్లూరు-18.01.2024, 3) పర్యవేక్షణాధికారి, జిల్లా కారాగారము, ఒంగోలు-09.01.2024, 4) జిల్లా సబ్ జైళ్ళ అధికారి, ఒంగోలు-17.01.2024, 5) పర్యవేక్షణాధికారి, జిల్లా కారాగారము, గుంటూరు-08.01.2024, 6) జిల్లా సబ్ జైళ్ళ అధికారి, గుంటూరు-11.01.2024, 7) పర్యవేక్షణాధికారి, జిల్లా కారాగారము, విజయవాడ-06.01.2024, 8) జిల్లా సబ్ జైళ్ళ అధికారి, విజయవాడ-12.01.2024, 9) పర్యవేక్షణాధికారి, జిల్లా కారాగారము, ఏలూరు-10.01.2024, 10) జిల్లా సబ్ జైళ్ళ అధికారి, ఏలూరు-19.01.2024. పై టెండర్లకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు, ఏదేని ఇతర సందేహముల నివృత్తి కొరకు ఈ కార్యాలయము ఫోన్ నెం. 8008229604ను సంప్రదించగలరు. సం/- జైళ్ళ ఉపశాఖాధికారి, గుంటూరు రేంజ్, గుంటూరు
DIPR RO No.12203/CL/Advt/1/1/2021-22, Dt. 28.12.2023

भारत सरकार - अंतरिक्ष विभाग / GOVERNMENT OF INDIA - DEPARTMENT OF SPACE
निर्माण एवं अनुरक्षण समूह, एसडीएससी-शार / CONSTRUCTION AND MAINTENANCE GROUP, SDSC-SHAR
श्रीहरिकोटा / नेल्लूर (जिला), आं.प्र / SRIHARIKOTA - 524124
संक्षिप्त ई–निविदा सूचना / Brief E-TENDER NOTICE
सं.शार:सीएमजी सिविल: अनुरक्षण: ई–जन निविदा / No:SHAR:CMG CIVIL:MAINT:E-PT-22/23-24 तिथि/ Date. 27.12.2023
भारत के राष्ट्रपति की ओर से "शार में प्रस्तावित हवाई पट्टी हेतु भू तकनीकी जांच" (टी/सी-23-086, अनुमानित लागत ₹ 14.15 लाख) "शार में प्रस्तावित हवाई पट्टी हेतु स्थलाकृतिक सर्वेक्षण" (टी/सी-23-087, अनुमानित लागत ₹ 22.58 लाख) हेतु मद दर ई–निविदाएं आमंत्रित की जाती हैं। निविदा दस्तावेजों को 05.01.2024 को 14:30 बजे तक डाउनलोड किया जा सकता है। इच्छुक निविदाकार विस्तृत सूचना के लिए हमारी वेबसाइट www.isro.gov.in या www.tenderwizard.com/ISRO देखें।
On behalf of President of India, Item Rate tenders are invited through e-tendering for "GeoTechnical investigation for proposed Airstrip @ SHAR" (T/C-23-086, Est. cost ₹ 14.15 Lakhs), "Topographical Survey for proposed Airstrip @ SHAR" (T/C-23-087, Est cost ₹ 22.58 Lakhs). Tender documents can be downloaded up to 05.01.2024, 14:30 hrs. Interested tenderers may visit www.isro.gov.in or www.tenderwizard.com/ISRO for details.
हस्ताक्षरित- समूह प्रधान, सीएमजी / एसडीएससी शार / Sd/- GROUP HEAD, CMG / SDSC SHAR

క్లుప్తంగా...

హార్బర్‌లో బోట్ల శిథిలాల వెలికితీత పూర్తి



బోట్లను వెలికితీస్తున్న క్రేన్లు

మహారాణిపేట(విశాఖ దక్షిణ): విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌లో మునిగిపోయిన మరపడవలు, బోట్ల శిథిలాలను వెలికితీసే కార్యక్రమం పూర్తయింది. నవంబర్ 19వ తేదీన హార్బర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 29 మరపడవలు, 18 బోట్లు పాక్షికంగా కాలిపోయాయి. అగ్నికి ఆహుతైన బోట్లు పూర్తిగా సముద్రంలో మునిగిపోయాయి. ఫిషింగ్ హార్బర్‌లో మునిగిపోయిన మత్స్యకార బోట్లను వెలికి తీసేందుకు విశాఖపట్నం పోర్టు అథారిటీ వెంటనే రంగంలోకి దిగింది. 150 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన భారీ క్రేన్‌లను ఇందుకోసం వినియోగించింది. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని పూర్తిస్థాయిలో బోట్లను వెలికి తీసింది. కేవలం పది రోజుల వ్యవధిలో వెలికితీత పనులు పూర్తిచేసింది. ఇందుకోసం పోర్టు రూ.50 లక్షలు వెచ్చించింది.

ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా జయధీర్



ఏపీ ప్రభుత్వ వైద్యుల సంఘం కార్యవర్గ సభ్యులు

గుంటూరు మెడికల్ : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ జయధీర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం రాష్ట్ర సమావేశం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలోని శుశ్రుత హాలులో గురువారం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. రాష్ట్ర విభజన తరువాత మొదటిసారిగా రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ జయధీర్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ బాణాల రమేష్, కోశాధికారిగా డాక్టర్ పి.శ్రీనివాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, 11 మెడికల్ కాలేజీల ప్రతినిధులు, 10 జిల్లాల యూనిట్ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వ వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జయధీర్ హామీ ఇచ్చారు.

తొందరపడి తప్పుడు రాతలు

అడ్డగోలు రాతలు... అబద్ధాలు వండివార్చడం... ప్రభుత్వంపై దుష్ప్రచారానికి పూనుకోవడం... ఇవి ఈనాడుకు అలవాటుగా మారింది. ఎంత చేస్తున్నా... ఏమీ చేయలేదన్నట్టు తప్పుడు కథనాలు అల్లడం రామోజీకి నిత్యకృత్యమైపోయింది. ఇప్పుడు తాజాగా రబీపై సర్కారు నిర్లక్ష్యం వహిస్తోందంటూ మరో కట్టుకథ అచ్చేశారు. రబీ సీజన్ గడువు ఇంకా ముగిసిపోలేదు... ఇప్పటివరకూ పండిన పంటలపై ఇంకా లెక్క తేలలేదు. అయినా సాగు విస్తీర్ణం తగ్గిపోయిందంటూ అడ్డగోలు రాతలు. రబీ సాగుపై ఒక్కసారి కూడా సమీక్ష జరపలేదంటూ దొంగ ఏడుపులు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ ప్రత్యామ్నాయ పంటల రాయితీ విత్తనంపై సర్కార్ సన్నాయి నొక్కులు నొక్కుతోందంటూ విషపు రాతలు. 'రబీలోనూ సర్కార్ మొద్దు నిద్రే' అంటూ వండివార్చిన ఈ అడ్డగోలు కథనంపై వాస్తవాలు ఒక్కసారి పరిశీలిద్దాం.

రబీకి ఇంకా సమయం ఉన్నా... రామోజీ కడుపుమంట

- వాస్తవాలు తెలుసుకోకుండా అడ్డగోలుగా రాతలు
- ప్రత్యేక పరిస్థితుల్లో జనవరి 3వ వారం వరకు రబీకి అవకాశం
- ముందస్తు రబీ కోసం సబ్సిడీపై సెప్టెంబర్ నుంచే శనగ విత్తనం
- సీజన్‌కు గడువు ఉండగా, విస్తీర్ణం తగ్గిందనడం విడ్డూరం
- ఇప్పటికే రూ. 43.09 కోట్లతో 80 శాతం సబ్సిడీపై విత్తనాల పంపిణీ
- సీజన్ ప్రారంభం నుంచే ఎప్పటికప్పుడు సమీక్షలు
- అయినా ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా విషప్రచారం
- ఈనాడు అవాస్తవ రాతలతో విస్తుపోతున్న రైతాంగం


రబీలోనూ సర్కారు మొద్దు నిద్రే

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో రబీ సాధారణ విస్తీర్ణం 55.27 లక్షల ఎకరాలు. ఇప్పటి వరకు 18.84 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పంటలు సాగయ్యాయి. రబీ సీజన్ అక్టోబర్ నుంచి డిసెంబర్ చివరి వరకూ వరినాట్లు వేస్తారు. ఒకవేళ వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే జనవరి 15 వరకు వేసుకోవచ్చన్నది ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తల సూచన. సాధారణంగా ఖరీఫ్ వరికోతలు పూర్తయిన తర్వాత అదే పొలంలో జొన్న, నువ్వులు, కొర్ర పంటలను జనవరి నెలవరకు వేసుకోవచ్చు. ప్రాంతాల వారీగా చూస్తే కోస్తా జిల్లాల్లో ఖరీఫ్ వరి కోతలు పూర్తయిన తర్వాత అదే పొలంలో అపరాలు, మొక్కజొన్న, జొన్న, రాగి పంటలను డిసెంబర్ చివరి వరకూ వేయడం ఆనవాయితీ. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో వేరుశనగకు ప్రత్యామ్నాయంగా మినుములు, మేత మొక్కజొన్న, మేత జొన్న, మేత అలసంద డిసెంబర్ చివరి వరకూ విత్తుతారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో వరికి ప్రత్యామ్నాయంగా శనగ, అపరాలు, ప్రొద్దుతిరుగుడు, మొక్కజొన్న డిసెంబర్ చివరి వరకూ సాగు చేస్తారు. తిరుపతి జిల్లాలో మొక్కజొన్నకు ప్రత్యామ్నాయంగా సజ్జ, రాగి, కొర్ర పంటలను జనవరి 2వ వారం వరకు వేస్తారు. నెల్లూరు జిల్లాలో నువ్వులకు ప్రత్యామ్నాయంగా పెసర పంటను జనవరి 3వ వారం వరకు వేస్తారు. ఈ లెక్కన వచ్చే మూడు వారాల్లో వరి, జొన్న, రాగి, మొక్కజొన్న, అపరాలు, సజ్జ పంటల విస్తీర్ణం భారీగా పెరిగే అవకాశం ఉంది. ఇంతలోనే రబీ విస్తీర్ణం 12 లక్షల ఎకరాలు తగ్గిందంటూ ఓ కథనాన్ని ఈనాడు వండి వార్చింది.

నష్టపరిహారం పంపిణీకి చర్యలు

- ఖరీఫ్ పంట కాలంలో కరువు పరిస్థితులు, మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించేందు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.
- నష్టపోయిన రైతులకు మెరుగైన సాయం అందించాలన్న సంకల్పంతో నష్టపరిహారాన్ని భారీగా పెంచుతూ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. కేంద్రం ఇచ్చే పెట్టుబడి రాయితీ కంటే మెరుగైన రీతిలో ఇచ్చేలా మార్పులు చేసింది.
- పంట నష్టం ప్రాథమిక అంచనా వివరాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లడంతో కేంద్ర బృందాలు రాష్ట్రంలో పర్యటించి కేంద్రానికి నివేదిక కూడా సమర్పించాయి.
- ఖరీఫ్ సీజన్‌లో ప్రకటించిన కరువు మండలాల పరిధిలో పంట దెబ్బతిన్న రైతులకు పంట నష్టపరిహారం ఇచ్చేందుకు, కరువు, తుఫాన్ ప్రభావంతో పంటలు దెబ్బతిన్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.
- తుఫాన్ ప్రభావం వల్ల ధాన్యం రంగు మారినా, పాడైనా, తేమ శాతంలో నిబంధనలను సడలించి మరీ కొనుగోలుచేసింది. ఇలా డిసెంబర్ 1 నుంచి 14 వరకు తుఫాన్ తర్వాత నిబంధనలు సడలించి 12.70లక్షల క్వింటాళ్ల వరి ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేశారు.
- వాస్తవాలు ఇలా ఉంటే ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చడమే లక్ష్యంగా రైతులను గందరగోళ పర్చేలా బురద రాతలు రాయడం ఈనాడుకే చెల్లింది.

ఎప్పటికప్పుడు సాగుపై సమీక్షలు

- ఈ సీజన్‌లో సాగు పరిస్థితులపై వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి నవంబర్ 3న, 23న వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారులతో ఉన్నత స్థాయిలో సమీక్షించారు.
- ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తరఫున ఆయన కార్యదర్శి నవంబర్ 8న, ముఖ్యకార్యదర్శి నవంబర్ 9, 25, డిసెంబర్ 15న, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి నవంబర్ 3, 17, 20, 29, డిసెంబర్ 18న సమీక్షించారు.
- శాస్త్రజ్ఞులు సిఫార్సు చేసిన ప్రత్యామ్నాయాలను రైతులు పాటించేందుకు వీలుగా నవంబర్ 10 నుంచి 28 వరకు జాయింట్ ఇరిగేషన్ - వ్యవసాయ అడ్వైజరీ బోర్డు సమావేశాలు నిర్వహించారు.
- దెబ్బతిన్న నారు మళ్ళు, లేత దశలో వున్న రబీ పంటలకు తిరిగి విత్తుకునేందుకు 80 శాతం రాయితీపై ప్రత్యామ్నాయ పంటల విత్తనాల (86వేల క్వింటాళ్లు) సరఫరాకు ఏర్పాటు చేశారు.
- ఇప్పటి వరకు 24 జిల్లాల్లోని అర్హులైన రైతులకు 31వేల క్వింటాళ్ల వరి, వేరుశనగ, శనగ, మినుములు, పెసర, నువ్వులు, ఉలవలు విత్తనాలను పంపిణీ చేశారు. ఇందుకోసం రూ.16.63 కోట్ల రాయితీ రూపంలో ప్రభుత్వం అందించింది.
- కానీ ఇవేవీ పట్టించుకోకుండా అసలు ప్రభుత్వం సమీక్షలే నిర్వహించలేదంటూ తప్పుడు ఆరోపణలు ఈనాడు చేసింది.

ఖరీఫ్‌కు అనుకూలించని వర్షాలు

- ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్‌కు తీవ్ర జాప్యం ఏర్పడింది. సెప్టెంబర్ చివరి వరకు పంటలు వేసుకోవడం వల్ల, పంట కోతలు ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి. దానివల్ల రబీ పంటల సాగులోనూ ఆలస్యం అయింది. ఖరీఫ్ సాధారణ విస్తీర్ణం 84.94 లక్షల ఎకరాలకు 61.70 లక్షల ఎకరాల్లోనే వేశారు. అంటే 23.24లక్షల ఎకరాల్లో సాగు తగ్గింది. కానీ ఖరీఫ్‌లో 31 లక్షల ఎకరాల్లో పంటలు వేయలేదంటూ ఈనాడు ఆరోపించింది.
- ఖరీఫ్ సాగు చేయలేని చోట ప్రత్యామ్నాయంగా వరి, మొక్కజొన్నతో పాటు చిరుధాన్యాలు, అపరాలు సాగు చేసేందుకు ముందుకొచ్చిన 1.16 లక్షల మంది రైతులకు 80 శాతం సబ్సిడీపై 30,977 క్వింటాళ్ల విత్తనాలను పంపిణీ చేశారు. ఇందుకోసం రూ.26.46 కోట్లు వెచ్చించారు. మరో వైపు రబీ ముందస్తు ప్రణాళికలో భాగంగా 2.70 లక్షల క్వింటాళ్ల శనగ, వేరుశనగ,వరి, మినుములు, పెసర పంటల విత్తనాలను సరఫరా చేశారు.

అభివృద్ధి చెందిన దేశంగా భారత్

గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్



స్టాల్స్ తిలకిస్తున్న గవర్నర్ అబ్దుల్‌నజీర్, చిత్రంలో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ సాయికాంత్ వర్మ

డాబా గార్డెన్స్ (విశాఖ దక్షిణ): భారతదేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించనుందని, అదే ప్రధాని మోదీ లక్ష్యమని గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. విశాఖలో ఏయూ కన్వెన్షన్ వేదికగా వికసిత్ భారత్ సంకల్ప యాత్రను గవర్నర్ నజీర్ గురువారం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ.. అర్హులై కేంద్ర పథకాలు అందని వారిని గుర్తించి లబ్ధి చేకూర్చడమే సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై గ్రామ గ్రామాన అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. ప్రధాని మోదీ చెప్పినట్టుగా వచ్చే 25 ఏళ్లలో లక్ష్యాలను చేరుకునేందుకు 140 కోట్ల మంది భారతీయులు ప్రణాళికాయుతంగా అడుగేయాల్సి ఉందన్నారు. అర్హులెవరూ సంక్షేమ, ఆర్థిక ఫలాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదని, వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఎక్కడికక్కడ సహాయ కేంద్రాలు పెడుతున్నామని తెలిపారు. నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ, కేంద్ర ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సాల్మన్ ఆరోఖ్యరాజ్, జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్, ఏయూ ఇన్‌చార్జ్ వీసీ కె.సమత పాల్గొన్నారు. 2047 నాటికి ప్రపంచ దేశాల్లో భారత దేశాన్ని అభివృద్ధి చెందిన ఆత్మనిర్భర్ భారతదేశంగా తయారు చేస్తామని, దేశ చరిత్ర, సంస్కృతి, వారసత్వం తమకు గర్వకారణమని.. దేశాన్ని రక్షించే వారిని గౌరవిస్తానని.. దేశ పౌరునిగా విధులు నిర్వర్తిస్తామని సభకు హాజరై ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. కాగా.. పర్యావరణ కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ ఆధ్వర్యంలో నగరంలో రెండో విడతగా 10 వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని గవర్నర్ ప్రారంభించారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్



మున్సిపల్ కార్మిక సంఘం నాయకులతో మాట్లాడుతున్న మంత్రి సురేష్

సాక్షి, అమరావతి: మున్సిపల్ కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సాధ్యమైనంత మేర పరిష్కరించేందుకు కృషి చేస్తామని పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ స్పష్టం చేశారు. మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులతో గురువారం మంత్రి సమావేశమై మాట్లాడారు. దాదాపు 7 గంటల పాటు సచివాలయంలోని మంత్రి చాంబర్‌లో జరిగిన సమావేశంలో యూనియన్ ప్రతినిధులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల్లో కొన్నిటిపై సానుకూలంగా స్పందించడంతో పాటు మరికొన్ని మంత్రుల బృందంతో చర్చిస్తామని, సమ్మె విరమించాలని సంఘం నాయకులకు సూచించడంతో వారు పునరాలోచిస్తామని చెప్పారు. అనంతరం మంత్రి సురేష్ మీడియాతో మాట్లాడారు. మొత్తం పురపాలక సంఘాల్లో 41 చోట్ల 100 శాతం కార్మికులు పనిలో ఉన్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 48,753 మంది కార్మికులకు గానూ 19,162 మంది సమ్మెలో పాల్గొన్నారని, ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య పనులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కార్మికులకు సంబంధించిన కొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించామన్నారు. గత ప్రభుత్వం పారిశుధ్య కార్మికులను విస్మరించిందన్నారు. కానీ జగనన్న వారికి అన్నివిధాలా మేలు జరిగేలా చర్యలు తీసుకున్నారని గుర్తుచేశారు. దళారీ వ్యవస్థ లేకుండా కాంట్రాక్టు కార్మికులకు నేరుగా జీతాలు ఇస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కార్మికులకు దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధిక జీతాలు ఇస్తున్నామని వివరించారు. ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్ కింద అదనంగా రూ. 21 వేల వరకు ఇస్తున్నామని చెప్పారు. సంఘాల నాయకులు సూచించిన అన్ని అంశాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని, కార్మికులు సమ్మె విరమిస్తారని భావిస్తున్నామని మంత్రి సురేష్ తెలిపారు. సీడీఎంఏ కోటేశ్వరరావు, ఆప్కాస్ ఎండీ వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

మార్చి 11 నుంచి ప్రపంచ సాహిత్య ఉత్సవాలు

కేంద్ర సాహిత్య అకాడమీ చైర్మన్ మధు కౌశిక్, కార్యదర్శి శ్రీనివాసరావు

మోపిదేవి: ప్రపంచ సాహిత్య ఉత్సవాలను మార్చి 11 నుంచి 16వ తేదీ వరకు ఢిల్లీలో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కేంద్ర సాహిత్య అకాడమీ చైర్మన్ మధు కౌశిక్, కార్యదర్శి కృత్తివెంటి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఉదయం కృష్ణా జిల్లా మోపిదేవిలోని శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. కొత్తగా రచనలు చేసేవారిని ప్రోత్సహిస్తామని మధు కౌశిక్, కృత్తివెంటి శ్రీనివాసరావు తెలిపారు.



For more details: **Vizag:** Honda BigWing Vizag East (Asilmetta): 7337505252, 8008864692, Honda BigWing Gajuwaka: 8008864692, 7337505252; **Vijaywada:** Honda BigWing Vijayawada North (Currency Nagar): 9959396633; **Rajamundhry:** Honda BigWing Rajamahendravaram Central (Ayyappa Nagar): 8297717999; **Kurnool:** Honda BigWing Kurnool West (Radha Nagar): 9003281414; **Nellore:** Honda BigWing Nellore (Vedayapalem): 9248729999; **Chitoor:** Honda BigWing Chittor West (Vaddipalli): 9059909207; **Anantpur:** Honda BigWing Ananthapuram West (Rudrampeta): 9666846666; **Kadapa:** Honda BigWing Kadapa (Almaspet): 9246941808.

ఖతార్‌లో 8 మంది భారతీయులకు మరణ శిక్ష రద్దు

కేవలం జైలు శిక్షగా మారుస్తూ ఖతార్ అప్పిలేట్ కోర్టు తీర్పు ● భారత్‌కు అతిపెద్ద దౌత్య విజయం

న్యూఢిల్లీ: ఖతార్‌లో గూఢచర్యం ఆరోపణలపై మరణ శిక్ష పడిన 8 మంది భారత నావికాదళం మాజీ అధికారులకు భారీ ఊరట లభించింది. వారికి విధించిన మరణ శిక్షను ఖతార్ అప్పిలేట్ కోర్టు రద్దు చేసింది. ఈ శిక్షను కేవలం జైలు శిక్షగా మారుస్తూ గురువారం కీలక తీర్పు వెలువరించింది. అయితే, వారు ఎంతకాలం జైలులో శిక్ష అనుభవించాలన్నది తెలియరాలేదు. దీనిపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అల్‌–దాహ్రా గ్లోబల్ టెక్నాలజీస్ కేసులో ఖతార్ కోర్టు 8 మందికి శిక్షను తగ్గించినట్లు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. గూఢచర్యం కేసులో 8 మంది నేవీ మాజీ అధికారులు 2022 ఆగస్టులో ఖతార్‌లో అరెస్టయ్యారు. అప్పిలేట్ కోర్టు తాజా తీర్పును భారత దౌత్య విజయంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాప్‌–28 సదస్సు సందర్భంగా ఇటీవల దుబాయ్‌లో ఖతార్ పాలకుడు షేక్ తమీమ్ బిన్ హమద్ అల్‌–థానీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఖతార్‌లో 8 మంది భారతీయులకు విధించిన మరణ శిక్ష గురించి ఈ భేటీలో మోదీ ప్రస్తావించినట్లు సమాచారం. శిక్ష నుంచి వారికి విముక్తి కల్పించాలంటూ మోదీ చేసిన విజ్ఞప్తి పట్ల ఖతార్ పాలకులు సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఖతార్‌లో నివసిస్తున్న భారతీయుల సంక్షేమంపై అల్‌–థానీతో చర్చించినట్లు ఈ భేటీ తర్వాత మోదీ వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే మరణ శిక్షను రద్దు చేసి, జైలు శిక్షగా కుదిస్తూ ఖతార్ కోర్టు తీర్పు ప్రకటించింది.

బాధితులకు అండగా ఉంటాం

ఖతార్ కోర్టు తాజా తీర్పునకు సంబంధించిన పూర్తి వివరాల కోసం ఎదురు చూస్తున్నామని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. తదుపరి చర్యల విషయంలో న్యాయ నిపుణులతో, బాధితుల కుటుంబ సభ్యులతో సంప్రదింపులు కొనసాగిస్తున్నామని వెల్లడించింది. కోర్టులో గురువారం జరిగిన విచారణకు ఖతార్‌లోని భారత రాయబారి, ఇతర అధికారులు, బాధితుల కుటుంబ సభ్యులు కొందరు హాజరయ్యారని తెలియజేసింది. బాధితులకు అండగా ఉంటామని, అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టంచేసింది.

ఏమిటీ కేసు?

8 మంది భారత మాజీ అధికారులు ఖతార్ రాజధాని దోహాకు చెందిన అల్‌–దాహ్రా గ్లోబల్ టెక్నాలజీస్ అనే ప్రైవేట్ సంస్థలో పని చేస్తున్నారు. ఈ సంస్థ ఖతార్ సైనిక దళాలకు, సెక్యూరిటీ ఏజెన్సీలకు శిక్షణ ఇస్తోంది. ఇతర సేవలు అందిస్తోంది. అల్‌–దాహ్రా సంస్థలో పని చేస్తున్న 8 మంది భారతీయులను గత ఏడాది ఆగస్టులో ఖతార్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. తమ దేశ రహస్యాలను చోరీ చేస్తున్నట్లు వారిపై అభియోగాలు మోపారు. ఇతర దేశాలకు సమాచారం చేరవేస్తూ గూఢచర్యానికి పాల్పడుతున్నట్లు ఆరోపించారు. అయితే, ఈ అభియోగాలను బహిరంగపర్చలేదు. ఈ ఏడాది అక్టోబర్‌లో ఖతార్ కోర్టు 8 మందికి మరణ శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. దీంతో భారత ప్రభుత్వం న్యాయ పోరాటం ప్రారంభించింది. శిక్షను వ్యతిరేకిస్తూ ఖతార్‌లోని కోర్టు ఆఫ్ అప్పీల్‌ను ఆశ్రయించింది. ఖతార్‌లో శిక్ష పడిన వారిలో నవతేజ్ గిల్, సౌరభ్ వశిష్ట్, పూర్ణేందు తివారీ, అమిత్ నాగ్‌పాల్, ఎస్.కె.గుప్తా, బి.కె.వర్మ, సుగుణాకర్ పాకాల, సైలర్ రాగేశ్ ఉన్నారు. వీరిలో సుగుణాకర్ పాకాల ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నానికి చెందినవారు.

మంచు పొగ









1. చైనాలోని హుయాన్‌పై మంచు దుప్పటి
2. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో..
3. ఇరాక్‌లోని మోసుల్ నగరంలో ..
4. జమ్మూ పట్టణంలో..

నదిపైనే ల్యాండింగ్!

ఉపరితలం గడ్డకట్టడంతో తప్పిన ప్రమాదం | రష్యాలో ఘటన



మాస్కో: రన్‌వేపై ల్యాండ్ చేయడం మామూలే.. నది ఉపరితలంపై విమానాన్ని పరుగెత్తించడంలోనే ఉంది అసలు మజా అనుకున్నాడో ఏమో. రష్యాలో చిన్న విమానాన్ని ఒక పైలట్ నేరుగా నదిపైనే ల్యాండ్ చేశాడు. అదృష్టవశాత్తు నది ఉపరితలం మొత్తం దట్టంగా మంచుతో నిండిపోవడంతో ప్రయాణికుల ప్రాణాలు నిలబడ్డాయి. రష్యాలో తూర్పు సైబీరియా పరిధిలోని జిర్యాంకా విమానాశ్రయ సమీపంలో జరిగిందీ ఘటన. రష్యాలోని సఖా రిపబ్లిక్ ప్రాంతంలోని యాకుట్స్క్ నగరం నుంచి 34 మంది ప్రయాణికులతో ఆంటోవ్ ఏఎన్‌–24 విమానం గురువారం ఉదయం జిర్యాంకా నగరానికి బయల్దేరింది. భారీగా మంచు కురుస్తుండటంతో జిర్యాంకా ఎయిర్‌పోర్ట్ రన్‌వే సరిగా కనబడక దానిని దాటేసి ఎదురుగా ఉన్న కోలిమా నదిపై ల్యాండ్‌చేశాడు. నగరంలో ప్రస్తుతం గడ్డకట్టే చలి వాతావరణం రాజ్యమేలుతోంది. మైనస్ 40 డిగ్రీల ఉష్ణోగ్రత దెబ్బకు నది ఉపరితలం మొత్తం గడ్డకట్టింది. దీంతో దీనిపై ల్యాండ్ అయిన విమానం అలాగే కొన్ని మీటర్లు సర్రున జారుతూ ముందుకెళ్లి ఆగింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. ఘటనకు కారకుడైన పైలట్‌పై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు. సోవియట్ కాలంనాటి ఈ చిన్న విమానాన్ని పోలార్ ఎయిర్‌లైన్స్ నడుపుతోంది.

భారతీయ జర్నలిస్టుల ఫోన్లపై పెగాసస్ నిఘా!

ఆధారాలు వెల్లడించిన ఆమ్నెస్టీ ఇంటర్నేషన్

న్యూఢిల్లీ: ఇజ్రాయెల్‌కు చెందిన పెగాసస్ నిఘా సాఫ్ట్‌వేర్‌తో కేంద్రప్రభుత్వం హ్యాకింగ్‌కు పాల్పడిందన్న ఆరోపణలకు తాజాగా బలం చేకూరింది. ప్రభుత్వ ప్రాయోజిత హ్యాకర్లతో దేశంలోని ప్రముఖుల ఐఫోన్లను లక్ష్యంగా చేసుకున్నారంటూ 'యాపిల్' నుంచి అప్రమత్తత సందేశాలు అక్టోబర్‌లో వచ్చిన విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో ఇద్దరు భారతీయ జర్నలిస్టులు తమ ఫోన్లను ల్యాబ్ పరీక్షకు పంపించగా అవి పెగాసస్ స్పైవేర్ హ్యాకింగ్‌కు గురయ్యాయని తేలింది. తమ సెక్యూరిటీ ల్యాబ్ పరీక్షలో ఈ విషయం నిర్ధారణ అయిందని లాభాపేక్షలేని అంతర్జాతీయ సంస్థ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ గురువారం ప్రకటించింది. దీంతో ఆనాడు చాలా మందికి పొరపాటున అలర్ట్‌లు వచ్చాయన్న యాపిల్ ఇచ్చిన వివరణ తప్పు అని తేలింది. పెగాసస్ తమ నిఘా సాఫ్ట్‌వేర్‌ను కేవలం దేశాల ప్రభుత్వాలకే విక్రయిస్తోంది. భారత్‌కు చెందిన నిఘా విభాగం సైతం ఇదే సంస్థ నుంచి కొంత హార్డ్‌వేర్‌ను 2017లో కొనుగోలుచేసినట్లు వాణిజ్య గణాంకాల్లో వెల్లడైంది. ఈ స్పైవేర్ సాయంతో దేశంలోని ప్రముఖులు, రాజకీయవేత్తలు, సామాజిక కార్యకర్తలు, న్యాయమూర్తుల ఫోన్లను హ్యాక్ చేశారని 2021 జూలై నెలలో అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడటం తెల్సిందే. భారత్‌లోనూ ప్రముఖులు ఈ హ్యాకింగ్‌బారిన పడ్డారని 'ది వైర్' వార్తాసంస్థ సంచలన కథనం వెలువరించింది. 'ది వైర్' వెబ్‌సైట్ ఎడిటర్ సిద్ధార్థ్ వరదరాజన్, ఆర్గనైజ్డ్ క్రైమ్స్ అండ్ కరప్షన్ రిపోర్ట్ ప్రాజెక్ట్(ఓసీసీఆర్‌పీ) సౌత్ ఆసియా ఎడిటర్ ఆనంద్ మంగ్నాలే ఫోన్లను హ్యాకర్లు లక్ష్యంగా చేసుకున్నారని ఆమ్నెస్టీ వెల్లడించింది. వివాదాన్ని కప్పిపుచ్చే ఉద్దేశంతోనే భారత ప్రభుత్వమే యాపిల్ సంస్థపై ఒత్తిడి తెచ్చి తప్పుడు అలర్ట్‌లు వచ్చాయని చెప్పించిందని 'వాషింగ్టన్ పోస్ట్' పేర్కొంది. ' భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా 150 దేశాల ఐఫోన్ యూజర్లకు ఇలా పొరపాటున అలర్ట్‌లు వెళ్లాయి'' అని యాపిల్ ఆనాడు ప్రకటించింది. రాహుల్ గాంధీసహా పలువురు విపక్ష నేతలు, జడ్జీలు, సామాజిక కార్యకర్తల ఫోన్ల హ్యాకింగ్ ఉదంతం గతంలో పార్లమెంట్‌నూ కుదిపేసింది. ఇంత జరిగినా ''తాము స్పైవేర్‌ను ఇజ్రాయెల్ సంస్థ నుంచి కొనలేదు. వినియోగించలేదు'' అని మోదీ సర్కార్ చెప్పకపోవడం గమనార్హం. భారత రక్షణ నిఘా విభాగానికి చెందిన సిగ్నల్ ఇంటెలిజెంట్ డైరెక్టరేట్ గతంలో కాగ్నైట్ అనే సంస్థ నుంచి నిఘా పరికరాలు కొనుగోలు చేసిందని ఆరోపణలు వచ్చాయి.

337 విమానాలు ఆలస్యం

ఢిల్లీలో దట్టమైన పొగమంచు

సాక్షి, న్యూఢిల్లీ: ఢిల్లీని పొగమంచు కష్టాలు వదలట్లేవు. వరుసగా నాలుగో రోజు దట్టమైన పొగమంచు కారణంగా విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గురువారం ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో 337 విమానాలు ఆలస్యంగా బయలుదేరాయి. కొన్ని విమానాలను సమీపంలోని ఇతర ఎయిర్‌పోర్టులకు దారి మళ్లించారు. ఈ ఎయిర్ పోర్టు నుంచి ప్రతి రోజు దాదాపు 1200ల విమానాలు రాకపోకలు సాగిస్తాయి. కాగా.. పొగమంచు కారణంగా విమానాల రాకపోకల్లో ఇబ్బందులు తలెత్తితే ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా ప్రయాణికులు తమ ప్రయాణాన్ని వాయిదా లేదా రద్దు చేసుకునేందుకు అనుమతిస్తున్నట్లు ఎయిర్ ఇండియా ప్రకటించింది. ప్రతి ఏడాది చలి కాలంలో నెల నుంచి నెలన్నర రోజులు ఇలాంటి పరిస్థితి తలెత్తడం సాధారణం.

హాఫీజ్ సయీద్‌ను అప్పగించండి

పాకిస్తాన్‌కు భారత్ అధికారిక విజ్ఞప్తి

న్యూఢిల్లీ: 26/11 ముంబై దాడుల సూత్రధారి, కరడుగట్టిన ఉగ్రవాది, లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌ను తమకు అప్పగించాలని భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు అధికారికంగా విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ఒక వినతిని పాకిస్తాన్ ప్రభుత్వానికి పంపించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. సయీద్‌ను అప్పగించడానికి చట్టపరమైన ప్రక్రియను ప్రారంభించాలని కోరినట్లు తెలియజేశాయి. భారత్ రూపొందించిన మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల జాబితాలో హాఫీజ్ సయీద్ ఉన్నాడు. అతడి తలపై అమెరికా ప్రభుత్వం 10 మిలియన్ డాలర్ల బహుమానం ప్రకటించింది. 2008 నాటి ముంబై దాడులకు వ్యూహ రచన చేసిన హాఫీజ్ సయీద్‌ను విచారించేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అతడిని తమకు అప్పగించాలని భారత్ పదేపదే కోరుతున్నా పాకిస్తాన్ పట్టించుకోవడం లేదు.

రూ.15 వేల కోట్ల ఎలక్టోరల్ బాండ్ల అమ్మకం

సాక్షి, న్యూఢిల్లీ: 2018 ఏడాది నుంచి ఇప్పటిదాకా రూ.15 వేల కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లను విక్రయించామని భారతీయ స్టేట్ బ్యాంక్(ఎస్‌బీఐ) వెల్లడించింది. సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) కింద ఒక ఆర్టీఐ కార్యకర్త అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఎస్‌బీఐ ఈ విషయం చెప్పింది. ''2018 ఏడాది నుంచి ఇప్పటిదాకా 29 దఫాలుగా ఎలక్టోరల్ బాండ్లను విక్రయించాం. వాటి మొత్తం విలువ రూ.15,956.30 కోట్లు. ఇందులో రూ.23.88 కోట్ల విలువైన 194 బాండ్లు ఏ రాజకీయ పార్టీ బ్యాంక్ ఖాతాలో జమకాని కారణంగా ఆ బాండ్ల మొత్తాన్ని ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి(పీఎంఎన్‌ఆర్‌ఎఫ్)కు బదిలీ చేశాం'' అని బ్యాంక్ తెలిపింది. లోకేశ్ బాత్రా అనే మాజీ నావికా అధికారి ఆర్టీఐ చట్టం కింద అభ్యర్థించడంతో బ్యాంక్ పై విధంగా సమాధానమిచ్చింది.

గాజాలో మృత్యుఘోష

ఇజ్రాయెల్ దాడుల్లో ఒకేరోజు 50 మంది బలి

ఖాన్ యూనిస్: గాజా స్ట్రిప్‌లో హమాస్ మిలిటెంట్ గ్రూప్‌పై యుద్ధం పేరిట ఇజ్రాయెల్ సైన్యం రక్తపుటేరులు పారిస్తోంది. గురువారం బీట్ లాహియా, ఖాన్ యూనిస్, అల్‌–మఘాజీ ప్రాంతాలపై వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఈ దాడుల్లో ఒకేరోజు 50 మంది పాలస్తీనియన్లు మరణించారని గాజా ఆరోగ్య శాఖ ప్రకటించింది. వైమానిక దాడుల నుంచి తప్పించుకోవడానికి వేలాది మంది సామాన్య ప్రజలు ఇతర ప్రాంతాలకు తరలివెళ్లారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. మరోవైపు ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లోని రమల్లాతోపాటు ఇతర నగరాలపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు కొనసాగిస్తోంది. అక్టోబర్ 7 నుంచి మొదలైన ఇజ్రాయెల్ దాడుల్లో గాజాలో ఇప్పటిదాకా 21,320 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 55,603 మంది గాయపడ్డారు.

మేమొస్తే కుల గణన

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పునరుద్ఘాటన
- రాజ్యాధికారాన్ని సామాన్యుల చేతికి అప్పగించాలి
- దేశంలో అన్ని వ్యవస్థలను చెరపట్టిన బీజేపీ
- సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రధాని మోదీ వ్యతిరేకి: ఖర్గే
- నాగపూర్‌లో కాంగ్రెస్ 'హై తయ్యార్ హమ్' సభ

నాగపూర్: దేశంలో కీలకమైన రంగాల్లో ఓబీసీలు, దళితులు, గిరిజనులకు వారికి జనాభా తగ్గట్టుగా తగిన ప్రాతినిధ్యం లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్ష 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన నిర్వహిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ 139వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మహారాష్ట్రలోని నాగపూర్‌లో గురువారం 'హై తయ్యార్ హమ్' పేరిట నిర్వహించిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. రాజ్యాధికారాన్ని సామాన్య ప్రజల చేతికి అప్పగించాలన్నదే కాంగ్రెస్ ప్రధాన ఉద్దేశమని వ్యాఖ్యానించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కోట్లాది మందిని పేదరికంలోకి నెట్టేసిందని ఆరోపించారు. పేదల ఇండియా, ధనికుల ఇండియా అనే రెండు దేశాలను తాము కోరుకోవడం లేదన్నారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో చెప్పాలని నిలదీశారు. దేశంలో నిరుద్యోగం అత్యధిక స్థాయికి చేరిందని ఆరోపించారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

మోదీ ఓబీసీనని ఎందుకు చెప్పుకుంటున్నారు

ప్రధాని మోదీ తాను ఓబీసీనని పదేపదే చెప్పుకుంటున్నారని, ఇప్పుడు కుల గణన గురించి తాము ప్రశ్నిస్తే నోరు విప్పడం లేదని రాహుల్ విమర్శించారు. పేదలు అనే ఒకే కులం ఉందని అంటున్నారని ఆక్షేపించారు. నిజంగా ఒకే కులం ఉంటే ఓబీసీనని ఎందుకు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. బీజేపీలో అగ్రనేతల నుంచి ఆదేశాలు వస్తుంటాయని, కాంగ్రెస్‌లో మాత్రం సామాన్య కార్యకర్తలు సైతం నాయకత్వాన్ని ప్రశ్నించే వెసులుబాటు ఉందని అన్నారు. దేశంలో పాలనా పగ్గాలు సాధారణ ప్రజల చేతుల్లో ఉండాలని ఆకాంక్షించారు. దేశంలో హరిత విప్లవం, శ్వేత విప్లవం, సమాచార సాంకేతిక విప్లవానికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పునాది వేశాయని, వీటితో రైతులు, మహిళలు, యువత లబ్ధి పొందారని గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం దేశంలో అన్ని వ్యవస్థలను చెరపట్టిందని రాహుల్ గాంధీ దుయ్యబట్టారు.

ప్రతిపక్ష ఇండియా కూటమి అధికారం చేపట్టిన తర్వాత పేదలు, మహిళల సంక్షేమం కోసం కనీస వేతన పథకాన్ని(న్యాయ్ స్కీమ్) అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. 'హై తయ్యార్ హమ్' సభలో ఆయన ప్రసంగించారు. నాగపూర్ నగరం రెండు సిద్ధాంతాలకు కేంద్ర బిందువు అని చెప్పారు. ఒకటి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రవచించిన ప్రగతిశీల సిద్ధాంతమైతే, మరొకటి దేశాన్ని విచ్ఛిన్నం చేసే ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతమని అన్నారు. దేశంలో బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం అంతమైపోతుందని హెచ్చరించారు. సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రధాని నరేంద్ర మోదీ బద్ధ వ్యతిరేకి అని ఆరోపించారు. దేశంలో ప్రస్తుతం ప్రజాస్వామ్య వ్యవస్థ పెనుముప్పు ఎదుర్కొంటోందని అన్నారు. మోదీ పాలనలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఆకాశం అంచులకు చేరాయని విమర్శించారు.

బీజేపీలో బానిసత్వం: రాహుల్

అధికార బీజేపీలో బానిసత్వం కొనసాగుతోందని ఆ పార్టీ ఎంపీ ఒకరు తనతో చెప్పారని రాహుల్ గాంధీ అన్నారు. గతంలో కాంగ్రెస్‌లో ఉన్న ఆ ఎంపీ ఇటీవల తనను ప్రైవేట్‌గా కలిశాడని చెప్పారు. బీజేపీలో ఉన్నప్పటికీ తన హృదయం మాత్రం కాంగ్రెస్‌తోనే ఉందని వెల్లడించాడని పేర్కొన్నారు. బీజేపీ పెద్దల నుంచి వచ్చే ఆదేశాలను ఎవరైనా పాటించాల్సిందేనని, నోరెత్తడానికి వీల్లేదని, పార్టీ కార్యకర్తల గోడును ఎవరూ పట్టించుకోరని ఆ ఎంపీ ఆవేదన వ్యక్తం చేశాడని రాహుల్ తెలిపారు.



నాగ్‌పూర్‌లో కాంగ్రెస్ సభలో ప్రసంగిస్తున్న రాహుల్ గాంధీ

ఈడీ చార్జిషీట్‌లో ప్రియాంక పేరు

న్యూఢిల్లీ: ప్రవాస భారతీయుడు, వ్యాపారవేత్త సి.సి.థాంపీ నిందితుడుగా ఉన్న అక్రమ నగదు లావాదేవీల(మనీ లాండరింగ్) కేసులో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ వాద్రా పేరును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) తమ చార్జిషీట్‌లో తొలిసారిగా ప్రస్తావించింది. అయితే, ఆమెను నిందితురాలిగా పేర్కొనలేదు. ఈ చార్జిషీట్‌ను గత నెలలో ఢిల్లీలోని ప్రత్యేక పీఎంఎల్‌ఏ కోర్టులో ఈడీ సమర్పించింది. ఈ నెల 22న చార్జిషీట్‌ను న్యాయస్థానం విచారణకు స్వీకరించింది. తదుపరి విచారణను వచ్చే 29వ తేదీకి వాయిదా వేసింది. ఇదే కేసులో గతంలో సమర్పించిన చార్జిషీట్‌లో ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రా పేరును ఈడీ చేర్చింది.

చార్జిషీట్‌లో ఏముందంటే..

- కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రా 2005–06లో హెచ్.ఎల్.పహ్వా అనే ఢిల్లీ రియల్ ఎస్టేట్ ఏజెంట్ నుంచి హరియాణాలోని అమీపూర్‌లో 40.08 ఎకరాలు కొన్నాడు. అదే భూమిని 2010 డిసెంబర్‌లో పహ్వాకు అమ్మేశాడు.
- ప్రియాంకాగాంధీ 2006 ఏప్రిల్‌లో పహ్వా నుంచి అమీపూర్‌లో 5 ఎకరాలు కొనుగోలు చేశారు. 2010 ఫిబ్రవరిలో ఆ భూమిని తిరిగి అతడికే విక్రయించారు.
- పహ్వా సహాయంతో సి.సి.థాంపీ 2005 నుంచి 2008 మధ్య అమీపూర్‌లో 486 ఎకరాలు కొన్నాడు.
- రాబర్ట్ వాద్రా, థాంపీ మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఇద్దరి మధ్య ఉమ్మడి, వ్యాపార ప్రయోజనాలు కూడా ఉన్నాయి.
- రాబర్ట్ వాద్రాకు, థాంపీకి విక్రయించిన భూమికి గాను లెక్కలోని రాని నగదును పహ్వా స్వీకరించాడు.
- థాంపీ 2020 జనవరిలో అరెస్టయ్యాడు. వాద్రా తనకు గత పదేళ్లుగా తెలుసని ఈడీ విచారణలో అంగీకరించాడు. దుబాయ్‌లో, ఢిల్లీలో పలుమార్లు కలుసుకున్నామని వెల్లడించాడు.

అయోధ్య ఎయిర్‌పోర్ట్‌కు మహర్షి వాల్మీకి పేరు!

న్యూఢిల్లీ: అయోధ్యలో భవ్య రామమందిరం ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆ పట్టణంలో ఇప్పటికే పూర్తయిన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ శనివారం ప్రారంభించనున్నారు. నూతన విమానాశ్రయం సహా రూ.11,100 కోట్లకుపైగా విలువైన మౌలిక వసతుల ప్రాజెక్టులను ఆయన ప్రారంభిస్తారు. అయోధ్య ఎయిర్‌పోర్ట్‌కు 'మహర్షి వాల్మీకీ అంతర్జాతీయ విమానాశ్రయం, అయోధ్య ధామ్'గా నామకరణం చేసే వీలుంది. సంబంధిత వివరాలను ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఏటా 10 లక్షల మంది విమానప్రయాణికుల రాకపోకలకు అనువుగా రూ.1,450 కోట్లతో నిర్మించిన నూతన ఎయిర్‌పోర్ట్, పూర్తయిన అయోధ్య ధామ్ జంక్షన్ తొలి దఫా, అయోధ్య రైల్వేస్టేషన్, రోడ్లు, పౌర వసతుల ప్రాజెక్టులను మోదీ ప్రారంభిస్తారు. ఉత్తర ప్రదేశ్‌లో రూ.2,300 కోట్ల విలువైన మూడు రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితమివ్వనున్నారు. కొత్తగా రెండు అమృత్ భారత్, ఆరు కొత్త వందేభారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభిస్తారు. సువిశాలంగా కొత్తగా నిర్మించిన అయోధ్య, రామపథ్, బక్తిపథ్, ధర్మపథ్, శ్రీరామజన్మభూమి పథ్ రోడ్లను ప్రారంభిస్తారు. అధునాతన సదుపాయాలతోపాటు తక్కువ విద్యుత్‌ను వినియోగించుకునేలా పర్యావరణహిత నిర్మాణం, వాననీటి సంరక్షణ, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, మురుగునీటి శుద్ధి ప్లాంట్, సౌరవిద్యుత్ ప్లాంట్‌వంటి ఎన్నో ప్రత్యేకతలు ఉన్న అయోధ్య ఎయిర్‌పోర్ట్‌ను ఫైవ్ స్టార్ గ్రీన్ రేటింగ్ వచ్చేలా నిర్మించారు.

పెట్రో ధరలు తగ్గించే యోచనలో కేంద్రం!

లీటర్‌కు రూ.6-10 తగ్గించే అవకాశం !



న్యూఢిల్లీ: అధిక పెట్రో ధరల నుంచి ప్రజానీకానికి కాస్తంత ఉపశమనం కల్గించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మూడు రాష్ట్రాల్లో గెలుపుతో జోరు మీదున్న బీజేపీ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించే ఉద్దేశంతో ప్రజలకు పెట్రో ధరల భారం తగ్గించనుందని జాతీయ మీడియాలో వార్తలొచ్చాయి. పెట్రోల్, డీజిల్ ధరలను లీటర్‌కు రూ.6–10 తగ్గించాలని మోదీ సర్కార్ భావిస్తోందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ధరల తగ్గింపునకు సంబంధించిన ప్రతిపాదనలను పెట్రోలియం శాఖ అధికారులు ప్రధాని మోదీ ఆమోదం కోసం పంపించారని వార్తలొచ్చాయి. అయితే ఈ ధరల సవరణపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. చాలా నెలలుగా ప్రభుత్వరంగ రిటైల్ చమురు కంపెనీలు పెట్రో ధరలను తగ్గించలేదు, పెంచలేదు. గత ఆర్థికసంవత్సరంలో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు పెరగడంతో రిటైల్ కంపెనీలు ఆ ధరల భారాన్ని ప్రజలపై పడేశాయి. దీంతో అప్పుడు ధరలు పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు తగ్గినా ఆమేరకు రిటైల్ అమ్మకం ధరలను సంస్థలు తగ్గించలేదు. దాంతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, హెచ్‌పీసీఎల్‌లు ప్రస్తుత ఆర్థిక సంవత్సర తొలి ఆరు నెలల్లో ఏకంగా రూ.58,198 కోట్ల ఆదాయాన్ని మూటగట్టుకున్నాయి. చివరిసారిగా 2022 మే 22వ తేదీన కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ఎక్సయిజ్ సుంకాన్ని తగ్గించింది. దీంతో లీటర్ పెట్రోల్ ధర రూ.8 , లీటర్ డీజిల్ ధర రూ.6 తగ్గింది. కొద్ది నెలలుగా కీలక రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో పెట్రో ధరలను పెంచలేదని, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మరింత తగ్గించనున్నారని జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.



దుర్గమ్మ సేవలో..

ఇంద్రకీలాద్రి: బెజవాడ దుర్గమ్మను రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశిభూషణ్ గురువారం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు.



క్రీడాకారుడికి సన్మానం

అవనిగడ్డ: జాతీయ వాలీబాల్ పోటీల్లో రజత పతకం సాధించిన విద్యార్థి గుర్రాల మోహన్ సంజయ్‌ని పులిగడ్డ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కుమార్ గురువారం సత్కరించారు.

ఈవీఎం గోడౌన్ పరిశీలన

చిలకలపూడి(మచిలీపట్నం): కృష్ణా కలెక్టరేట్‌లోని ఈవీఎం గోడౌన్లను కలెక్టర్ పి.రాజాబాబు గురువారం పరిశీలించారు. గోడౌన్‌లో అమర్చిన సీసీ కెమెరాల పనితీరుపై ఆరా తీశారు.



న్యూస్‌రీల్

జనవరి 4 నుంచి రోజ్ షో




లబ్బీపేట(విజయవాడతూర్పు): రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హరిత ప్రియ ప్లాంట్ లవర్స్ సొసైటీ ఆధ్వర్యంలో జనవరి నాలుగు నుంచి ఎనిమిదో తేదీ వరకు అగ్రీ హార్టీకల్చర్ అండ్ రోజ్ షో నిర్వహిస్తున్నట్లు రోజ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎస్.పద్మప్రియ గురువారం తెలిపారు. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, ఆంధ్రా నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ సంయుక్త భాగస్వామ్యంతో పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ ఇనిస్టిట్యూట్ ప్రాంగణంలో ఈ ప్రదర్శన జరుగుతుందని పేర్కొన్నారు. ప్రదర్శన జరిగే ప్రాంగణంలో నిర్వాహకులు బ్రోచర్‌ను ఆవిష్కరించారు. రోజ్ సొసైటీ అధ్యక్షుడు జి.ఎస్.ఆర్.మోహనరావు, కోశాధికారి కె.ఛాయాదేవి, సభ్యులు రత్నలక్ష్మి, శిరీష, నళిని, పద్మజ, శోభ తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద మందుల కొరత లేకుండా చర్యలు



లబ్బీపేట(విజయవాడతూర్పు): స్థానిక డాక్టర్ నోరి రామశాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలకు అనుబంధంగా ఉన్న డాక్టర్ ఆచంట లక్ష్మీపతి ఆయుర్వేద ఆస్పత్రిలో మందుల కొరత లేకుండా చూస్తానని ఆయుష్ కమిషనర్ డాక్టర్ ఎస్.వి.రాజేంద్రకుమార్ తెలిపారు. ఆయన ఆయుర్వేద ఆస్పత్రి ప్రాంగణంలో పునఃప్రతిష్ఠించిన ధన్వంతరి విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. అనంతరం కళాశాల ఏర్పాటుచేసి వందేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో శతాబ్ది వేడుకల సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన ఫ్లాష్ మాబ్‌లో పాల్గొన్నారు. వార్షికోత్సవ బ్యానర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయుర్వేద ఆస్పత్రి, కళాశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాయిసుధాకర్, ప్రిన్సిపాల్ డాక్టర్ రాజరాజేశ్వరి, రీజినల్ డెప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ శేఖర్, డాక్టర్ వెంకటకృష్ణ, డాక్టర్ పద్మజాభి, డాక్టర్ కె.వి.కె.బాబు, ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ టి.బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

భవానీ దీక్షల విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి



విజయవాడ స్పోర్ట్స్: శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద భవానీ దీక్షల విరమణ రోజుల్లో విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ డెప్యూటీ పోలీస్ కమిషనర్ కె.చక్రవర్తి ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. తన కార్యాలయంలో ట్రాఫిక్ పోలీసులతో ఆయన గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జనవరి ఒకటి నుంచి ఏడో తేదీ వరకు భవానీ దీక్షల విరమణ కొనసాగుతుందన్నారు. దసరా ఉత్సవాల్లో తలెత్తిన సమస్యలు ఈ కార్యక్రమంలో పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనాల మళ్లింపు, పార్కింగ్ ప్రదేశాలను ముందుగా నిర్దేశించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ ఏడీసీపీ డి.ప్రసాద్, ఏసీపీలు ఆర్.రామచంద్రరావు, వెంకటనారాయణ, ఎస్.సురేష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకలాపాలు సజావుగా జరగాలి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జిల్లాలోని 1,475 అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకలాపాలు పూర్తిస్థాయిలో సజావుగా సాగేలా చూడాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు చేసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఐసీడీఎస్ పీడీలు తదితరులతో మహిళాశిశు సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయలక్ష్మి, డైరెక్టర్ విజయకృష్ణన్ గురువారం వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వర్చువల్‌గా కలెక్టర్, ఇన్‌చార్జి జేసీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశం అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ వర్కర్లు సమ్మెలో ఉన్నందున ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు ఎప్పటిలాగే 100 శాతం సమర్థతతో పనిచేసేలా చూడాలని ఆదేశించారు. సచివాలయాల సిబ్బంది అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పూర్తిస్థాయిలో సేవలందేలా చూడాలని స్పష్టం చేశారు.

ఎగసిన జన కెరటం

- సామాజిక సాధికార బస్సు యాత్రకు విశేష స్పందన
- పెనమలూరు నుంచి కంకిపాడు వరకూ భారీ ర్యాలీ
- నేతలకు గజమాలలతో స్వాగతం పలికిన వృత్తిదారులు
- కంకిపాడులో కిక్కిరిసిన సభా ప్రాంగణం



వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రులు మేరుగ నాగార్జున, జోగి రమేష్, ఎంపీ మోపిదేవి

కంకిపాడు/ఉయ్యూరు/పెనమలూరు: సామాజిక సాధికార బస్సు యాత్రలో ప్రజాచైతన్యం పరిఢవిల్లింది. అడుగడుగునా జనం జేజేలు పలికారు. మహిళాలోకం కదంతొక్కింది. యువత ఉత్సాహంగా కేరింతలు కొట్టింది. అవ్వాతాతల కళ్లల్లో ఆనందం వెల్లివిరిసింది. బస్సుయాత్ర ఆద్యంతం జై జగన్ నినాదం మారుమోగింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను చైతన్యం చేస్తూ వైఎస్సార్ సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో గురువారం పెనమలూరు నియోజకవర్గంలో విజయవంతమైంది. కంకిపాడు ప్రధాన సెంటరులో నిర్వహించిన బహిరంగ సభలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల నేతలు చేసిన ప్రసంగాలు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపాయి.

వృత్తిదారుల సంఘీభావం

తమకు న్యాయం జరిగిందంటూ గీత కార్మికులు మోకులు ధరించి యాత్రలో భాగస్వామ్యమై సంఘీభావం తెలిపారు. సుగాలీలు సంప్రదాయ దుస్తులతో నృత్యం చేస్తూ స్వాగతం పలికారు. కేరళ సంప్రదాయ డప్పు వాయిద్యం, కొమ్ము నృత్యం, తీన్మార్ కళాకారుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రంగస్థల కళాకారులు, సినీగాయకులు సభావేదికపై ఆలపించిన గేయాలు, ఇచ్చిన ప్రదర్శనలు అలరించాయి.

ఆకట్టుకున్న ప్రసంగాలు

మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ.. సామాజిక సాధికార యాత్రను ఏపీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాలన్నారు. 'ఎస్సీ కులంలో ఎవరైనా పుట్టాలనుకుంటారా? బీసీల తోకలు కత్తిరిస్తా, బీసీలు జడ్జీలుగా పనికిరారు' అంటూ అణగారిన కులాలను అవమానించిన చరిత్ర చంద్రబాబుదని మండిపడ్డారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ.. దేశంలో సామాజిక న్యాయాన్ని, ధర్మాన్ని పాటించిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని కొనియాడారు. వర్ల రామయ్యకు రాజ్యసభ సీటు ఇస్తానని, ప్రకాశం బ్యారేజీ దాటకముందే తన బంధువు కనకమేడలకు సీటు అమ్ముకున్న నీచచరిత్ర చంద్రబాబుదని గుర్తుచేశారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ.. మహిళలకు సముచిత స్థానం కల్పించి, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అందలం ఎక్కించిన జగనన్నకు బాసటగా నిలవాలన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను మాట్లాడుతూ.. సామాజిక చైతన్య యాత్రతో టీడీపీ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. బీసీలు, అణగారిన వర్గాలకు వైఎస్సార్ సీపీ అవకాశాలు ఇస్తే, చంద్రబాబు మాత్రం పెత్తందార్లను అందలం ఎక్కించారని పేర్కొన్నారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ.. వెనుకబడిన వర్గాల అభివృద్ధి వైఎస్సార్ సీపీతో సాధ్యమన్నారు. పెనమలూరు అభివృద్ధికి ఎమ్మెల్యే పార్థసారథి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి మాట్లాడుతూ.. సామాజిక న్యాయానికి అడ్రస్సే జగన్ అని అన్నారు. ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు నేరుగా 1,763 కోట్ల రూపాయల లబ్ధిచేకూరిందన్నారు. 75 శాతం రోడ్లను అభివృద్ధి చేశామన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వైఎస్సార్ ఆరోగ్య శ్రీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకు ఆత్మబంధువు అయ్యారన్నారు. ఆయనకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ.. మహిళా సాధికారితకు జగనన్న పాటుపడుతున్నారని అన్నారు. 50 శాతం పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయన్నారు. బీసీ మహిళగా తనకు అవకాశం రావటమే సామాజిక న్యాయానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు, కేడీసీసీబీ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పడమట స్నిగ్ధ, గంజి చిరంజీవి, సీడీసీ చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు, ఉయ్యూరు పట్టణం, తాడిగడప మునిసిపల్ అధ్యక్షులు సంగెపు శ్రీనివాసరావు, మద్దాలి రామచంద్రరావు, దాసే రవి, షేక్ అబుకలాం, అన్నే శ్రావణ్‌కుమార్, కార్పొరేషన్ల డైరెక్టర్లు పి.రాఘవరావు, నక్కా శ్రీనివాసరావు, నంది పాటి బిందుమాధవి, ఈడే చాముండేశ్వరి, పెనమలూరు, ఉయ్యూరు ఏఎంసీ చైర్మన్‌లు నేనావత్తు చిన్ని, వల్లభనేని వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ మాదు వసంతరావు, జేసీఎస్ చైర్మన్ రాచూరి చిరంజీవి, సీహెచ్‌సీ చైర్మన్ మేదంశ్రావు కుటుంబరావు, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుమ్మడి విజయ్‌కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ చైర్మన్‌లు పాల్గొన్నారు.



ప్రజాప్రతినిధులకు భారీ గజమాలతో స్వాగతం

కదంతొక్కిన శ్రేణులు

సామాజిక చైతన్యం ప్రతిబింబించేలా వైఎస్సార్ సీపీ శ్రేణులు కదం తొక్కాయి. యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మద్దతు తెలిపారు. కానూరు 100 అడుగుల రోడ్డులోని వైఎస్సార్ సీపీ పెనమలూరు నియోజకవర్గ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ ప్రారంభమైంది. ఈ ర్యాలీని పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, మర్రి రాజశేఖర్, రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున ప్రారంభించారు. గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, ఎమ్మెల్యేలు కొలుసు పార్థసారథి, కైలే అనిల్‌కుమార్ బైక్ నడిపి కార్యకర్తల్లో జోష్ నింపారు. మోటారు బైక్‌లు, ఆటోలు, కార్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ర్యాలీగా కంకిపాడు బైపాస్ మార్గానికి చేరుకున్నారు. దారి పొడవునా ఆయా గ్రామాల వద్ద స్వాగత బ్యానర్లు కట్టి, గజమాలలు, పూలు చల్లి బస్సు యాత్రకు ఘనస్వాగతం పలికారు. ర్యాలీ కంకిపాడు అండర్ పాస్ వద్దకు చేరుకున్న తరువాత మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు బస్సుయాత్ర వాహనంపై ఎక్కి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అయానా ఫంక్షన్ హాల్ వద్ద గోసాల వైఎస్సార్ సీపీ శ్రేణులు గజమాలతో నేతలను సత్కరించారు.



భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి, మంత్రి మేరుగ నాగార్జున

అభివృద్ధికి పుస్తకాలే మెట్లు



జ్యోతి వెలిగించి పుస్తక మహోత్సవాన్ని ప్రారంభిస్తున్న జాతీయ సాహిత్య అకాడమీ చైర్మన్ మాధవ్ కౌశిక్. చిత్రంలో రచయితలు శివారెడ్డి, శ్రీనివాసరావు తదితరులు

- కేంద్ర సాహిత్య అకాడమీ చైర్మన్ మాధవ్‌కౌశిక్
- 34వ విజయవాడ పుస్తక మహోత్సవం ప్రారంభం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): భారతదేశం విశ్వగురువుగా మార్పు చెందటంలో భారతీయ సాహిత్యం ప్రముఖ పాత్ర పోషించిందని కేంద్ర సాహిత్య అకాడమీ చైర్మన్ మాధవ్‌కౌశిక్ అన్నారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ మైదానంలో నిర్వహిస్తున్న 34వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని మాధవ్‌కౌశిక్ గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. కేతు విశ్వనాథరెడ్డి సాహిత్య వేదికపై జరిగిన ప్రారంభోత్సవ సభలో మాధవ్‌కౌశిక్ మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యానికి దేశ సాహిత్యంలో సమున్నతస్థానం ఉందన్నారు. రాతియుగం నుంచి రాకెట్ యుగం వరకూ మానవుల అభివృద్ధియానానికి పుస్తకాలే మెట్లుగా ఉన్నాయన్నారు. మనిషి, మనిషిగా ఎదగడంలోని ప్రతిమెట్టులోనూ పుస్తకాలదే కీలకపాత్ర అని పేర్కొన్నారు. కోవిడ్ తరువాత దేశం నలుమూలలా మళ్లీ పుస్తకమహోత్సవాలు ప్రారంభం కావడం, పుస్తకప్రియులతో కళకళలాడటం ముదావహమన్నారు.

పుస్తకాలది అత్యంత కీలకమైన పాత్ర

ప్రఖ్యాత కవి కె.శివారెడ్డి మాట్లాడుతూ.. మానవ అభ్యున్నతిలో పుస్తకాలది అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తాయన్నారు. మారుమూల గ్రామం నుంచి వచ్చిన తనను ప్రపంచం మొత్తం తిరిగేలా పుస్తకమే చేసిందన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి కృత్తివెంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మంచి పుస్తకాలు చదివినప్పుడే మంచి ఆలోచనలు, మంచి స్ఫూర్తి కలుగుతాయన్నారు. పుస్తకమహోత్సవానికి సాహిత్య అకాడమీ పూర్తిస్థాయిలో అండదండలు అందిస్తోందన్నారు. ఎమెస్కో ప్రచురణల అధినేత డి.విజయకుమార్ ప్రారంభోత్సవ సభకు స్వాగతం చెప్పారు. విజయవాడ పుస్తకమహోత్సవ చరిత్రలో మొట్టమొదటిసారి ఒకే కాలండర్ సంవత్సరంలో రెండు సార్లు పుస్తకమహోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సాహితీవేత్త కృష్ణారావు మాట్లాడుతూ.. పుస్తకపఠనాన్ని మహోద్యమంగా తీసుకుని ముందుకు తీసుకువెళ్లాలని విజ్ఞప్తిచేశారు. బుక్‌ఫెస్టివల్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు టి.మనోహర నాయుడు, కె.లక్ష్మయ్య మాట్లాడుతూ.. జనవరి ఏడో తేదీ వరకూ పుస్తక మహోత్సవం కొనసాగుతుందన్నారు. పుస్తకమహోత్సవ సంఘ కార్యదర్శి కె.లక్ష్మయ్య వందన సమర్పణ చేశారు. కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు, సాహితీవేత్త కృష్ణారావు, గౌరవాధ్యక్షుడు బెల్లపు బాబ్జీ, సభ్యుడు గోళ్ల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. మాధవ్ కౌశిక్ రాసి కృష్ణారావు అనువదించిన 'రాధికా ఆలకించు' కవిత్వ పుస్తకాన్ని వేదికపై ఆవిష్కరించారు.



పుస్తకాలను తిలకిస్తున్న సందర్శకులు



బుక్ ఫెస్టివల్ స్వాగత ద్వారం

పేద విద్యార్థులకు జగనన్న విద్యాదీవెనలు

- నేడు నాలుగో విడత జగనన్న విద్యా దీవెన నిధుల విడుదల
- ఎన్టీఆర్ జిల్లాలో 31,482 మంది విద్యార్థులకు ప్రయోజనం
- 28,925 మంది తల్లుల బ్యాంక్ ఖాతాల్లోకి జమకానున్న రూ.25.52 కోట్లు
- భీమవరం నుంచి డీబీటీ ద్వారా విడుదల చేయనున్న సీఎం వైఎస్ జగన్

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. ఫీజులు చెల్లించలేక పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల ఉన్నత చదువులు మధ్యలోనే ఆగకూడదనే దృఢ సంకల్పంతో జగనన్న విద్యా దీవెన పథకాన్ని అమలు చేస్తోంది. వివిధ కోర్సులు చదువుతున్న అర్హులైన విద్యార్థులకు ఆహారం, హాస్టల్, ఇతర నిర్వహణ ఖర్చుల కోసం జగనన్న వసతి దీవెన పథకాన్ని వర్తింపజేస్తోంది. దీంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ విద్యార్థులు ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ తదితర కోర్సులను పూర్తిచేస్తున్నారు. ఈ ఏడాది తొలి విడతగా మార్చి 19వ తేదీన జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా జిల్లాలోని ఆయా సామాజిక వర్గాలకు చెందిన 38,389 మంది విద్యార్థులకు సంబంధించి 34,377 మంది తల్లుల బ్యాంక్ ఖాతాల్లో రూ.32.55 కోట్లను (ఫీజులను) ప్రభుత్వం జమ చేసింది. రెండో విడతగా మే 24న 29,462 మంది విద్యార్థులకు సంబంధించి 26,687 మంది తల్లుల ఖాతాల్లోకి రూ.29.34 కోట్లు, మూడో విడతగా ఆగస్టు 28న 35,041 మంది విద్యార్థులకు సంబంధించి రూ.28.83 కోట్లను జమ చేసింది. నాలుగో విడతగా శుక్రవారం 31,482 మంది విద్యార్థులకు సంబంధించి 28,925 మంది తల్లుల ఖాతాల్లోకి రూ.25.52 కోట్లు జమ చేయనుంది. జిల్లాలోని విజయవాడ పశ్చిమ, విజయవాడ తూర్పు, విజయవాడ సెంట్రల్, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు నియోజకవర్గాల పరిధిలోని 31,482 మంది విద్యార్థులకు రూ.25.52,58,727 మేర లబ్ధిచేకూరుతుంది.




వర్గం	విద్యార్థుల సంఖ్య	జమ కానున్న మొత్తం (రూ.ల్లో)
ఎస్సీలు	9,735	7,18,10,145
ఎస్టీలు	1,083	88,95,866
బీసీలు	11,759	9,50,35,291
ఈబీసీలు	4,031	3,95,59,816
ముస్లిం మైనార్టీలు	1,948	1,52,02,319
కాపులు	2,726	2,28,89,940
క్రిస్టియన్ మైనార్టీలు	200	18,65,350
మొత్తం	31,482	25,52,58,727

డీబీటీ ద్వారా నగదు బదిలీ

పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరంలో ఈ నెల 29న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న విద్యా దీవెన కార్యక్రమం ద్వారా నగదును బదిలీ చేయనున్నారు. అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి డీబీటీ ద్వారా నగదు జమ కానుంది. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లోని సమావేశ భవనంలో జిల్లాస్థాయి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

అర్హులందరికీ దీవెనలు



జగనన్న విద్యా దీవెన నాలుగో విడతలో జిల్లాలోని 31,482 మంది విద్యార్థులు ప్రయోజనం పొందనున్నారు. జగనన్న విద్యా, వసతి దీవెన కింద ఆర్థిక తోడ్పాటు పొందేందుకు అర్హులైన విద్యార్థులు 'గ్రామ/వార్డు సచివాలయాల్లోను, తాము చదువుతున్న కళాశాలల్లో ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి. భీమవరంలో శుక్రవారం జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి నిధులను తల్లుల ఖాతాల్లోకి జమచేసే ప్రక్రియను ప్రారంభిస్తారు.

– బి.విజయభారతి, ఎస్సీ వెల్ఫేర్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫీసర్, ఎన్టీఆర్ జిల్లా

నిరంతరాయంగా పోర్టు నిర్మాణం



డ్రెడ్జింగ్ పనుల మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పేర్ని నాని

చిలకలపూడి(మచిలీపట్నం): బందరు పోర్టు నిర్మాణ పనులు నిరంతరాయంగా, శరవేగంగా జరుగుతున్నా యని బందరు ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) తెలిపారు. పోర్టు పనులను ఆయన గురు వారం పరిశీలించారు. ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ.. మే 22న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక గంట కూడా ఆగకుండా పనులు జరుగుతున్నాయని తెలిపారు. సౌత్ బ్రేక్ వాటర్ పనులు 1400 మీటర్ల వరకు జరగ్గా, నార్త్ బ్రేక్ వాటర్ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఆరు నెలల పాటు సామ ర్థ్యత కోసం వేచి చూసిన అనంతరం అలలను తట్టుకోవటం కోసం గోడ నిర్మాణం, ట్రెట్రా ప్యాట్ల ఏర్పాటు పనులు జరుగుతాయని వివరించారు. ఫిబ్రవరి 15వ తేదీ నాటికి ఈ పనులు పూర్తవుతాయని తెలిపారు. 30 నెలల్లో పూర్తి చేయాల్సిన పోర్టు పనులను 24 నెలల్లోనే ముగిస్తామని ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారని పేర్కొన్నారు. సౌత్ బ్రేక్ వాటర్, నార్త్ బ్రేక్ వాటర్ పనులకు సమాంతరంగా అన్ని పనులు జరుగుతున్నాయని పేర్ని నాని తెలిపారు. 40 రోజుల క్రితం నుంచే బెర్త్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.



క్లుప్తంగా

స్నేహితుడి వివాహానికి వచ్చి.. కానరాని లోకాలకు..

కారు ఢీకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

కృష్ణలంక(విజయవాడతూర్పు): కారు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దుర్మరణం పాలయ్యాడు. ఈ ఘటన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ప్రకాశం జిల్లా గిద్దలూరుకు చెందిన పిట్టం రవికుమార్(30) హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. అతని స్నేహితుడైన సునీల్ వివాహానికి బుధవారం ఉదయం హైదరాబాద్ నుంచి నగరానికి వచ్చి బందరురోడ్డులోని ఒక హోటల్‌లో రూమ్ అద్దెకు తీసుకున్నాడు. రాత్రి భోజనం చేసే క్రమంలో అతని మరో స్నేహితుడు కానూరుకు చెందిన కాశీవిశ్వనాథ్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై బందరురోడ్డులోని ఫుడ్‌కోర్టుకు వెళ్లారు. అక్కడ పార్శిల్ తీసుకుని హోటల్ రూమ్‌కు బయలుదేరారు. కాశీ విశ్వనాథ్ వాహనం నడుపుతుండగా రవికుమార్ వెనుక కూర్చున్నాడు. ఈ క్రమంలో మరో స్నేహితుడు ఫోన్ చేసి తనకు భోజనం తీసుకురమ్మని చెప్పాడు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి 1.30 గంటల సమయంలో తిరిగి ఫుడ్‌కోర్టుకు వెళ్తున్నారు. ఈ సమయంలో గేట్‌వే హోటల్ వద్ద యూటర్న్ తీసుకుంటుండగా బెంజిసర్కిల్ వైపు నుంచి పశువుల హాస్పిటల్ వైపు వేగంగా వెళ్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో వాహనంపై వెళ్తున్న ఇద్దరు కిందపడిపోయారు. రవికుమార్ రోడ్డుకు గుద్దుకుని బలమైన గాయాలతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. కాశీవిశ్వనాథ్ స్వల్ప గాయాలపాలయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కారును స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

క్రీడోత్సాహం

రసవత్తరంగా 'ఆడుదాం ఆంధ్రా' పోటీలు

- ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రామ/వార్డు సచివాలయాల స్థాయిలో మూడో రోజు హోరాహోరీగా మ్యాచ్‌లు
- క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ స్త్రీ, పురుషుల విభాగాల్లో తలపడిన జట్లు
- 40 ఏళ్లు పైబడిన మహిళలు సైతం పోటీలకు ప్రాతినిధ్యం
- గ్రామాల్లో సందడి వాతావరణం



బంటుమిల్లి మండలం పెదతుమ్మిడి గ్రామంలో కబడ్డీ పోటీల్లో తలపడుతున్న యువకులు

విజయవాడ స్పోర్ట్స్: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఉమ్మడి కృష్ణా జిల్లాకు సందడి వాతావరణాన్ని తీసుకొచ్చాయి. ఈ నెల 26వ తేదీన ప్రారంభమైన ఈ పోటీలు గురువారం మూడో రోజు హోరాహోరీగా సాగాయి. గ్రామ/వార్డు సచివాలయాల స్థాయిలో జరుగుతున్న ఈ పోటీల్లో జట్ల మధ్య పోరు ఉత్కంఠ భరితంగా సాగుతోంది. ముందస్తు షెడ్యూల్ ప్రకారం జనవరి 8వ తేదీ వరకు సచివాలయాల స్థాయిలో ఈ పోటీలు జరుగుతాయి. ఈ పోటీల అనంతరం ప్రతి క్రీడాంశంలోనూ స్త్రీ, పురుషుల జట్లను ఎంపిక చేస్తారు. ఈ జట్లు మండల స్థాయికి ప్రాతినిధ్యం వహిస్తాయి. మండల స్థాయిలో విజేత జట్లు నియోజకవర్గ స్థాయి, నియోజకవర్గ స్థాయిలో విజేత జట్లు జిల్లా స్థాయికి ప్రాతినిధ్యం వహిస్తాయి.

చిన్ననాటి జ్ఞాపకాలు జ్ఞప్తికి తెచ్చేలా..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పోటీలతో చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా ప్రతి ఒక్కరి జీవితంలోనూ స్కూల్, కాలేజీ చదువుతో పాటే ఆటల శకం ముగుస్తుంది. క్రీడల్లో పాల్గొనాలనే ఆశ ఉన్నా.. ఉరుకుల, పరుగుల జీవితంలో అదీ అందరికీ సాధ్యపడదు. అయితే 15 ఏళ్లు పైబడిన వారందరూ ఈ పోటీల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించడం, ప్రాథమికంగా సచివాలయాల స్థాయిలోనే పోటీలు నిర్వహిస్తుండటం.. గ్రామాల్లోని మధ్య, పెద్ద వయసు వారిలో క్రీడోత్సాహన్ని తిరిగి తీసుకొచ్చింది. తొలి రోజు కాస్త బిడియంగా ఈ క్రీడల్లో పాల్గొన్న వారు రెండు, మూడో రోజు అసలు, సిసలైన క్రీడాకారుల అవతారమెత్తారు. ప్రధానంగా గ్రామీణ క్రీడలైన ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ ఆటల్లో పెద్ద వయసు వారు సైతం రాణిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.



విస్సన్నపేట మండలం నరసాపురంలో ఖోఖో పోటీల్లో తలపడుతున్న గృహిణులు

హోరాహోరీగా మ్యాచ్‌లు

- పోటీలు ప్రారంభమైన తొలి రోజు 26వ తేదీన ఎన్టీఆర్ జిల్లాలోని 365 సచివాలయల్లో 1,105 మ్యాచ్‌లు జరగ్గా, రెండో రోజు 27వ తేదీన 285 సచివాలయాల్లో 808 మ్యాచ్‌లు జరిగాయి. గురువారం 260 సచివాలయాల్లో 707 మ్యాచ్‌లలో క్రీడాకారులు తలపడ్డారు.
- కృష్ణాజిల్లాలో గురువారం 508 సచివాలయాల్లో 977 మ్యాచ్‌లలో క్రీడాకారులు పోటీపడగా, 27వ తేదీన 482 సచివాలయాల్లో 938 మ్యాచ్‌లు, ప్రారంభ రోజు 26వ తేదీన 508 సచివాలయాల్లో 1,005 మ్యాచ్‌లు జరిగాయి. పోటీలకు ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులకు ప్రభుత్వం ముందస్తుగానే అన్ని క్రీడాంశాలకు సంబంధించి కిట్లను సరఫరా చేసింది.

జెర్సీలు వచ్చేశాయ్..

మండల స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులకు అందజేసే నిమిత్తం రాష్ట్ర ప్రభు త్వం ఆడుదాం ఆంధ్రా జెర్సీ(టీ-షర్ట్, టోపీ)లను జిల్లా క్రీడల అభివృద్ధి కార్యాలయాలకు సరఫరా చేసింది. ఎన్టీఆర్ జిల్లాలోని 605 సచివాలయాలకు 68,970 జెర్సీలు, కృష్ణాజిల్లాలో 508 సచివాలయాలకు 57,912 జెర్సీలను ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిని ఒక్కో సచివాలయం నుంచి ఒక్కో క్రీడాంశానికి ఎంపికయ్యే స్త్రీ, పురుషుల జట్ల క్రీడాకారులకు అందజేస్తారు.

సమర్థంగా నిర్వహిస్తున్నాం..



జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆదేశాలతో జిల్లాలో పోటీలను సమర్థంగా నిర్వహిస్తున్నాం. మునిసిపల్, పంచాయతీ, రెవెన్యూ, పోలీస్, అటవీ తదితర ప్రభుత్వ శాఖల అధికారులను సమన్వయం చేసుకుని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. క్రీడాకారులు అందరికీ అందేలా పుష్కలంగానే క్రీడా సామగ్రిని అందజేశాం. తాజాగా జెర్సీలను ఎంపీడీవోలకు, మునిసిపల్ కమిషనర్‌లకు సరఫరా చేస్తున్నాం.

– ఎస్‌ఏ అజీజ్, డీఎస్డీవో, ఎన్టీఆర్ జిల్లా

పండగ వాతావరణం..



ఆడుదాం ఆంధ్రా పోటీలతో గ్రామాల్లో పండగ వాతావరణం వచ్చింది. ఊహించని రీతిలో అన్ని వయసుల వారు ఈ ఆటల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ముందస్తుగా ఇచ్చిన ప్రణాళికతో పోటీలను సమర్థంగా నిర్వహిస్తున్నాం. ప్రభుత్వం మంజూరు చేసిన జెర్సీలను అన్ని మండలాలకు, మునిసిపాలిటీలకు శుక్రవారం నుంచి సరఫరా చేస్తాం.

– కె.ఝాన్సీలక్ష్మి, డీఎస్డీవో, కృష్ణాజిల్లా

13 నుంచి బ్రదర్ జోసఫ్ తంబి వర్ధంతి మహోత్సవాలు



ఉంగుటూరు: బ్రదర్ జోసఫ్ తంబి 79వ వర్ధంతి మహోత్సవాలకు వచ్చే యాత్రికులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రెక్టర్ జోసఫ్ పాలడుగు తెలిపారు. పెద అవుటపల్లిలో జనవరి 13, 14, 15 తేదీలలో జరగనున్న బ్రదర్ జోసఫ్ తంబి వర్ధంతి మహోత్సవాల వాల్ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులతో మహోత్సవాల సన్నాహక సమావేశం నిర్వహించారు. మహోత్సవాల ఏర్పాట్లపై పలువురు అధికారుల సూచనలు చేశారు. మహోత్సవాలు మూడు రోజులు అన్ని ప్రాంతాల నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. అదే విధంగా పెద అవుటపల్లి రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ ట్రెన్‌లు ఆపుతారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరిరావు, ఈవోపీఆర్డీ అమీర్ బాషా, సర్పంచ్ తిరుపతమ్మ, ఫైర్, ఆర్టీసీ, ఎలక్ట్రికల్, పంచాయతీ, పోలీస్ శాఖల ప్రతనిధులు, విచారణ ఫాదర్ బిలాస్, మేరిమాతా కపూచియన్ అసిస్టెంట్ ప్రావెన్షియల్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆరుద్రోత్సవాలు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శివకామ సుందరీ సమేత నటరాజ స్వామి వారి ఆరుద్రోత్సవాలు గురువారంతో ముగిశాయి. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆవరణలోని నటరాజస్వామి వారి ఆలయంలో గత మూడు రోజులుగా ఈ ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో మూడో రోజున ఉదయం మూలమంత్ర హవనం, బలిహరణ, మంటప పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ స్థానాచార్య శివప్రసాద్ శర్మ పర్యవేక్షణలో వైదిక కమిటీ సభ్యులు పూర్ణాహుతి కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శివకామ సుందరీ సమేత నటరాజ స్వామి వారి నగరోత్సవ సేవ వైభవంగా సాగింది. ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీపై శివకామ సుందరీ సమేత నటరాజ స్వామి వారు కొలువై ఉండగా, నగర పురవీధుల్లో ఊరేగింపును నిర్వహించారు. మేళ తాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపు కనుల పండువగా సాగింది. ఊరేగింపులో పలువురు ఉభయదాతలు, భక్తులతో పాటు ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చెరకు సీజన్ ప్రారంభం

పమిడిముక్కల(పామర్రు): ఉయ్యూరు కేసీపీలో చెరకు క్రషింగ్ జరుగుతుండటంతో చెరకు తరలింపు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఎడ్లబళ్లు, ట్రాక్టర్లు, లారీల ద్వారా చెరకును ఉయ్యూరు కేసీపీకి తరలిస్తున్నారు. చెరకు నరుకుడు పనులకు తుని, ప్రకాశం, నల్గొండ జిల్లాల నుంచి కూలీలు తరలివచ్చారు. చెరకు నరుకుడు టన్నుకు రూ.700, తరలింపునకు దూరాన్ని బట్టి రవాణా చార్జీలు వసూలు చేస్తున్నారు. కేసీపీ పరిధిలో ఈ సీజన్‌లో 11,600 ఎకరాల్లో చెరకు సాగు చేశారు. టన్నుకు రూ.3465లు ధర చెల్లిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

జి.కొండూరు(మైలవరం): ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో యువకుడు మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. కొండపల్లి గ్రామానికి చెందిన అమర్లపూడి వంశీ(23) కొండపల్లి ఐడీఏలోని ఓ కంపెనీలో డైలీ కూలీగా పనిచేస్తున్నాడు. కాగా బుధవారం ఉదయం కంపెనీలో పనికి వెళ్లిన వంశీ, కంపెనీ పనిమీద సాయంత్రం తన బైకుపై మైలవరం వెళ్లాడు. తిరిగి కొండపల్లి వచ్చే క్రమంలో రాత్రి 9గంటల సమయంలో జి.కొండూరు మండల పరిధి చెవుటూరు గ్రామ శివారులోకి రాగానే జాతీయ రహదారిపై ఎదురుగా వేగంగా వస్తున్న బైక్ వంశీ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వంశీని స్థానికులు మైలవరం ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి అన్న ప్రశాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ షబ్బీర్ అహ్మద్ తెలిపారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED
రామచంద్ర బ్రదర్స్
మెగా ఫర్నీచర్ షోరూమ్స్
BRANCH MANAGERS
(Min. 3-5yrs Retail Trade Exp.)
HR (Manager)
+91 99638 48003

ప్రగతి పథాన అట్టడుగు వర్గాలు

- సామాజిక సాధికారత చేతల్లో చూపిన సీఎం వైఎస్ జగన్
- సమపాళ్లలో అభివృద్ధి, సంక్షేమం
- ఎంపీ అయోధ్యరామిరెడ్డి



మాట్లాడుతున్న ఎంపీ అయోధ్యరామిరెడ్డి, చిత్రంలో మంత్రులు మేరుగ నాగార్జున, జోగి రమేష్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యేలు పార్థసారథి, కైలే అనిల్, రక్షణనిధి, హఫీజ్‌ఖాన్

పెనమలూరు: జగనన్న పాలనలో రాష్ట్ర ప్రజలకు సామాజిక న్యాయం చేకూరిందని, రాష్ట్రం సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్ సీపీ రీజినల్ కోఆర్డినేటర్ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి అన్నారు. సామాజిక సాధికార యాత్ర సందర్భంగా గురువారం కానూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. జగనన్న అధికారం చేపట్టిన తర్వాత బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం కల్పించారన్నారు. గత నాలుగున్నరేళ్లుగా అమలు చేసిన సంక్షేమ పథకాలతో అట్టడుగు వర్గాలు ప్రగతి సాధించారని తెలిపారు.

అన్ని రంగాల్లో ఏపీ నంబర్ వన్..

ఏపీ అభివృద్ధిలో కూడా ముందంజలో ఉందని ఎంపీ అయోధ్యరామిరెడ్డి వివరించారు. ఏపీ జీఎస్‌డీపీలో వృద్ధి నమోదు చేసి 16వ స్థానం నుంచి 4వ స్థానానికి చేరినట్లు ఆర్బీఐ నివేదించిందన్నారు. తలసరి ఆదాయంలో 17వ స్థానం నుంచి 9వ స్థానానికి, రుణ వృద్ధి రేటు 111 శాతం తగ్గిందన్నారు. టీడీపీ హయాంలో ప్రభుత్వ ఉద్యోగాలు 34 వేలు ఇస్తే జగనన్న పాలనలో 4.93 లక్షల ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. పారిశ్రామిక రంగంలో 3 శాతం వృద్ధి, వ్యవసాయంలో 6వ స్థానానికి చేరుకుందని అన్నారు. నాలుగేళ్లలో చిన్న పరిశ్రమలు 5 రెట్లు పెరిగాయని, పెట్టుబడి సదస్సులో రూ. 13.5 లక్షల కోట్లు వచ్చాయన్నారు.

జగనన్న పాలనలో పదవులు..

జగనన్న పాలనలో బడుగు బలహీన వర్గాలకు పదవులు వచ్చాయని రీజినల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ అన్నారు. రాష్ట్ర మంత్రులు 25 మందిలో 15 మంది, రాజ్యాసభ ఎంపీల్లో నలుగురికి, ఎమ్మెల్సీలో అత్యధిక స్థానాలు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీలకే ఇచ్చారన్నారు. పేద పిల్లలకు నాణ్యమైన విద్య, ప్రజలకు అందుబాటులోకి వైద్యం జగనన్న పాలనలోనే వచ్చిందన్నారు.

పెనమలూరు అభివృద్ధి..

జగనన్న సీఎం అయిన తరువాత పెనమలూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. పెనమలూరులో 1.10 లక్షల మందికి ప్రభుత్వం రూ. 1,299 కోట్లు సాయం అందించిందన్నారు. చరిత్రలో లేని విధంగా పెనమలూరు నియోజకవర్గంలో 29 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చామన్నారు. కాలువ కట్టలపై 70 శాతం సీసీ రోడ్లు నిర్మాణం చేశానని, రూ. 13 కోట్లతో తాగునీటికి టెండర్లు పిలిచామన్నారు. మైనార్టీలకు 3 షాదీఖానాలు, బీసీలకు కమ్యూనిటీ హాల్, మత్స్యకారులు, పద్మశాలీలకు కమ్యూనిటీ హాల్స్ కేటాయించామన్నారు. రూ. 7 కోట్లతో బందరు కాలువ ఆధునీకీకరించటంతో దిగువ ప్రాంతాలకు నేడు సాగు నీరు అందుతుందన్నారు. కార్యక్రమంలో మంత్రులు జోగి రమేష్, మేరుగ నాగార్జున, ఎమ్మెల్యేలు కైలే అనిల్‌కుమార్, రక్షణ నిధి, హఫీజ్‌ఖాన్, జెడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, కేడీసీసీబీ చైర్ పర్సన్ తాతినేని పద్మావతి, డీసీఎంఎస్ చైర్ పర్సన్ పడమట స్నిగ్ధ, పెనమలూరు నియోజకవర్గ పరిశీలకుడు బొప్పన భవకుమార్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు సంఘటితంగా ఉండాలి



ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గంతో చప్పిడి కృష్ణమోహన్

మధురానగర్(విజయవాడసెంట్రల్): ముదిరాజ్ సంఘం ఉమ్మడి కృష్ణా జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం ఏకగ్రీవం అయ్యింది. మధురానగర్ కమ్యూనిటీ హాల్‌లో గురువారం ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చప్పిడి కృష్ణమోహన్ అధ్యక్షతన ఎన్టీఆర్, కృష్ణా జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కొంగితల సుధాకర్, వెంకట్రామయ్య, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులుగా దుర్గారావు, కాశిరాజును ఎంపిక చేశారు. అలాగే విజయవాడ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులుగా దేశబోయిన నాగు, వేమారెడ్డి వీరబాబులను నియమించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చప్పిడి కృష్ణమోహన్ ముదిరాజ్ మాట్లాడారు. ముదిరాజ్‌లు సంఘటితంగా ఉండి హక్కులను సాధించుకోవాలని సూచించారు. అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లకు తగిన న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు విజయ, పి. శ్రీనివాసరావు పాల్గొన్నారు

బైక్‌ను ఢీకొట్టిన కారు

ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

గుడివాడరూరల్: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మల్లాయపాలెంలో గురువారం చోటు చేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం విజయవాడ భవానీపురానికి చెందిన షేక్ సుభాని(30), తంటపరెడ్డి రాజశేఖర్(28)లు గుడివాడ మీదుగా కైకలూరు వెళ్తున్నారు. మార్గమధ్యలో మల్లాయపాలెం వద్దకు రాగానే ముదినేపల్లి నుంచి గుడివాడ వస్తున్న కారు అతివేగంగా వచ్చి బైక్‌పై వెళ్తున్న వీరిని ఢీకొంది. దీంతో బైక్ వెళ్తున్న యువకులు ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు 108కు సమాచారం అందించారు. గాయపడిన వారిని గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా సుభాని మార్గమధ్యలో మృతి చెందాడు. తీవ్ర గాయాలకు గురైన రాజశేఖర్‌కు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవల నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న గుడివాడ తాలూకా ఎస్‌ఐ ఎల్ఎస్ఎన్ మూర్తి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. రోడ్డు ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌ను అదుపులోకి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా పోలీసులు తెలిపారు.

కారు డ్రైవర్‌కు ఏడాది కఠిన కారాగార శిక్ష

గన్నవరం: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతికి కారకుడైన కారు డ్రైవర్‌కు ఏడాది కఠిన కారాగార జైలుశిక్ష, రూ. 3 వేలు జరిమానా విధిస్తూ గన్నవరం 12వ అదనపు మేజిస్ట్రేట్ కోర్టు గురువారం తీర్పు ఇచ్చింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమాచారం ప్రకారం విజయవాడలోని చిట్టినగర్‌కు చెందిన మెండెం సుబ్బారావు, అతని స్నేహితుడు కోసూరి ఆంజనేయులు 2020 ఏప్రిల్ 13న స్కూటీపై గన్నవరం వచ్చారు. తిరిగి వెళ్తున్న వీరిని కేసరపల్లి శివారు దుర్గాపురం వద్ద కారు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన సుబ్బారావు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన గన్నవరం పోలీసులు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్షులను విచారించిన న్యాయస్థానం తాడేపల్లిగూడెంకు చెందిన కారు డ్రైవర్ షేక్ ఖాశీంపై నేరం రుజువు కావడంతో జైలుశిక్ష, జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో జైలుశిక్ష మరో మూడు నెలలు పొడిగించాలని జడ్జి తీర్పులో పేర్కొన్నట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.ప్రసన్న తెలిపారు.

కొత్త వత్సరంలో సంక్షేమ జాతర



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఢిల్లీరావు, ఎమ్మెల్యేలు వెలంపల్లి, మల్లాది, జగన్‌మోహనరావు

- జనవరి 1 నుంచి ఫిబ్రవరి 14 వరకు వరుసగా పథకాల అమలు
- వైఎస్సార్ పెన్షన్ కానుక మొత్తాన్ని రూ. 3 వేలకు పెంపు
- జనవరి 19న అంబేడ్కర్ విగ్రహావిష్కరణ
- ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాల విజయవంతానికి కృషి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జనవరి ఒకటో తేదీ నుంచి ఫిబ్రవరి 14 వరకు మూడు ప్రధాన పథకాల ద్వారా అర్హులకు లబ్ధిని చేకూర్చడంతో పాటు సామాజిక న్యాయస్ఫూర్తికి ప్రతిబింబమైన 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాలను పండగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా కొత్త సంవత్సరంలో అమలు చేసే ప్రధాన కార్యక్రమాలు వైఎస్సార్ పెన్షన్ కానుక మొత్తం రూ.3వేలకు పెంపు, వైఎస్సార్ ఆసరా, చేయూత పథకాల ద్వారా చివరి విడత ఆర్థిక సహాయం, విజయవాడలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాసరావు, మొండితోక జగన్‌మోహన్ రావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, వివిధ విభాగాల అధికారులతో కలిసి హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ వివరాలు వెల్లడించారు.

షెడ్యూల్ ఇలా..

- ప్రభుత్వం వైఎస్సార్ పెన్షన్ కానుక మొత్తాన్ని రూ.3 వేలకు పెంచుతోందని కలెక్టర్ తెలిపారు. దీనిపై లబ్ధిదారులకు జనవరి 1 నుంచి 8వ తేదీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా 2023, డిసెంబర్ వరకు ఎన్టీఆర్ జిల్లాలో 17 కేటగిరీల్లో 2,36,041 మందికి రూ. 65.54 కోట్లు అందించామన్నారు.
- జనవరి 19న విజయవాడలో రూ. 404 కోట్లతో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ, స్మృతివనం ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. సీఎం వైఎస్ జగన్ మార్గదర్శకాలకు అనుగుణంగా సచివాలయ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.
- రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తోన్న ఆసరా ద్వారా మహిళలకు లబ్ధి చేకూర్చే కార్యక్రమం జనవరి 23 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పథకం నాలుగో విడత ద్వారా జిల్లాలో 20,756 స్వయం సహాయక సంఘాల మహిళలకు దాదాపు రూ. 179 కోట్లు లబ్ధి జరగనుందన్నారు.
- వైఎస్సార్ చేయూత పథకం ద్వారా నాలుగో విడతలోనూ ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం ఫిబ్రవరి 5 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ 100% ప్లేస్‌మెంట్ ISO 9001:2015 Certified APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్ర యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

ADMISSIONS

■ M.Com, MA English - Spot / MQ Admissions Last Date: 29/12/2023. Ladies No Fee, Gents- 5000/-. PLNM Degree College, Opp: ANU, Guntur. ✆ 9177408565

REAL ESTATE

PLOT FOR SALE

■ 100 గజాలు 5 లక్షలు 22 లక్షల్లో 2 BHK హౌస్ ఇళ్ల పక్కన ఊరిని ఆనుకొని బస్టాండ్, గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన. ✆ 79977 66164

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

WANTED

■ రామకృష్ణ గ్రూపు. (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. ✆ 82474 50643, 82475 00792

■ ప్రముఖ సంస్థలో పనిచేయుటకు టెలీకాలర్స్ Qly: ఇంటర్/డిగ్రీ, జీ: 10-12 వేలు & HR కంప్యూటర్ నాలెడ్జి గల వారు కావలెను. Qly: Degree, జీ: 15 వేలు ✆ 93989 48678

■ జగ్గయ్యపేటలో వంట పనిచేయుటకు మరియు కిరాణా షాపు చూసుకొనుటకు ఆడ పనిమనిషి కావలెను. సంప్రదించండి. ✆ 99494 05555, 98662 42999

■ ప్రముఖ బ్యాంకు DSAల యందు కాంట్రాక్టు & ఔట్ సోర్సింగ్ పద్ధతిలో వర్క్ చేయడానికి ఫిమేల్ స్టాఫ్ అ.కా. ను అ: ఇంటర్, డిగ్రీ జీ. 17k to 35k ఇంట్రెస్ట్ ఉన్నవారు వెంటనే డిటెయిల్స్ వాట్సాప్ చేయండి. 7842295941

■ గుడివాడలో 12 గంటలు డ్యూటీ చేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్ కావలెను వయస్సు 45 సం. లోపు. సంప్ర. ✆ 98667 93288, 79970 23115

■ Wanted Staff విజయవాడ, జవహర్ ఆటోనగర్‌లోని ఆటోమొబైల్ షాపు నందు పనిచేయుటకు హెల్పర్ Male కావలెను. Qly: 10th P/F. Cont: ✆ 99491 64430

■ రామవరప్పాడు ఏరియాలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (M) కావలెను. శాలరీ 15,000/- , Q: 10th (P/F), Age 50 below. Spot joining. 12 hours duty. ✆ 97034 65118

■ రియల్ ఎస్టేట్ సంస్థలో మార్కెటింగ్ & టెలికాలింగ్‌లో చురుగ్గా పనిచేయుటకు యువతీ యువకులు కావలెను. శాలరి 8,000/- - 35,000/- ✆ 91337 28999

■ బజాజ్ ఫైనాన్స్ అనుబంధ సంస్థలో లేడీ టెలికాలర్స్ కావలెను. హిందీ భాష & అనుభవం గల వార్కి ప్రాధాన్యత. శాలరీ + ఇన్సెంటివ్స్ ✆ 92954 55422

■ Urgent Requirement of Marketing Field Officer and Computer Operator (Only Males) to work in Security Agency ✆ 80085 45666.

■ అనుభవం గల క్వాలిఫైడ్ నర్సులు-1 (ANM / GNM) & ఆయాలు-2 కావలెను. పున్నమ్మ ఫిజియోథెరపీ హాస్పిటల్, జిడగం వారి వీధి, సూర్యారావుపేట, VJA-2 ✆ 98852 22525

■ 30K ఇన్సూరెన్స్ ఏజెంట్స్‌కు, మార్కెటింగ్ జీతం + Inc. 8 వేలు డోర్ టు డోర్ విజిటింగ్ కార్డ్స్ పంచుటకు రోజుకు 400/- వర్క్ ఫ్రమ్ హోమ్ టెలికాలింగ్ ✆ 90524 70111

■ లక్ష్మీభవాని ఏజెన్సీస్, భవానీపురం నందు పని చేయుటకు Degree/Inter / Tally Accounts, OC అభ్యర్థులు (Male) కావలెను. జీతం: 11,000-13,000/- ✆ 94408 39728, 90320 89366

■ విజయవాడ నగరంలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు హోటల్‌లో పనిచేయుటకు బెల్‌బాయిస్ కావలెను. సంప్ర॥ ✆ 83338 51514

■ గుడివాడ పట్టణమందు పనిచేయుటకు అనుభవం గల సెక్యూరిటీగార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. 12 గం॥ డ్యూటీ, జీ:11000-14000/- డ్యూటీ నందు ఫ్రీ మీల్స్ కలదు. 6302252056, 7286909727

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15 వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మెసేజ్‌లు పంపిస్తూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 7702518530, 8019341329

■ వంటమనిషి కావలెను. గుంటూరులో శాఖాహారులు ఇంట్లోనే ఉండి ఇంటిపని, వంటపని చేయుటకు ఆడమనిషి కావలెను. ఏ బాదరబందీ లేని ఒంటరి మహిళ, తెలుగు చదవటం, వ్రాయటం వచ్చి ఉండవలెను. ఉచితంగా వసతి, భోజనం సౌకర్యం కల్పించబడును. జీతం: 15000/- ఇవ్వబడును. వివరములకై సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 90102 99252

■ విజయవాడ భవానిపురం, కబేళా పైపుల రోడ్డులో పనిచేయుటకు అనుభవం కలిగిన సెక్యూరిటీ గార్డ్స్ M/F కావలెను. అర్హత: 10thఆపైన, వ: 45 సం॥ ఆసక్తి గల వారు సంప్ర॥ ✆ 99513 87899

■ ఖమ్మం ఫార్మసీ నందు పనిచేయుటకు మినిమం 5 సంవత్సరాలు (తప్పనిసరి) మెడికల్ షాప్ అనుభవం కల ఫార్మసిస్టులు కావలెను. వర్క్ లొకేషన్: విజయవాడ సిటీ. ✆ 94400 79424

■ వాచ్‌మెన్ కావలెను. గుంటూరు జిల్లా, రేపల్లె దగ్గర విలేజిలో కళ్యాణమండపం నందు పని చేయుటకు 40 సం॥లు లోపు భార్యభర్తలు కావలెను. రూ. 15,000/- నుండి రూ. 17000/- వేతనము. వివరాలకు. ✆ 98499 83681

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు [illegible] 9160900324 / 9640400073

■ [illegible] 7993589999


గమనిక [illegible]

సాక్షి క్లాసిఫైడ్స్
సాక్షి దినపత్రికలో ప్రకటనలకై మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి
విజయవాడ వెస్ట్ భవానీపురం విజయవాడ టౌన్ 7995092112
విజయవాడ సెంట్రల్ గాంధీనగర్, ఎమ్.జి.రోడ్, 9010131135
విజయవాడ తూర్పు 9505507329
ఉయ్యూరు, కంకిపాడు 9010577706
గన్నవరం 9010210382
₹600 ₹150

జీజీహెచ్‌లో పిల్లలకు పునర్జన్మ

ఒకప్పుడు పిల్లలకు ఏదైనా ఆపరేషన్ కావాలంటే గుంటూరు పరుగులు తీయాల్సి వచ్చేది. ప్రైవేటుకు వెళితే వేలాది రూపాయాలు ఖర్చు అయ్యేవి. ప్రస్తుత ప్రభుత్వం చొరవతో విజయవాడలోనే పిడియాట్రిక్ సర్జరీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. సూపర్‌స్పెషాలిటీ విభాగమైన పిడియాట్రిక్ సర్జరీ విభాగంలో ఎన్నో అరుదైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. డిసెంబరు 29 జాతీయ పిడియాట్రిక్ సర్జరీ డే సందర్భంగా ప్రత్యేక కథనం..

- ఎన్నో అరుదైన ఆపరేషన్లు చేస్తున్న వైద్యులు
- జీజీహెచ్‌లో ఏడాదికి 450కి పైగా సర్జరీలు
- వాటిలో వంద వరకూ అరుదైన ఆపరేషన్లు
- అప్పుడే పుట్టిన శిశువుల నుంచి 15 ఏళ్ల లోపు వారికి శస్త్ర చికిత్సలు
- అందుబాటులో సూపర్‌స్పెషాలిటీ పిడియాట్రిక్ సర్జరీ విభాగం


జీజీహెచ్‌లో పిడియాట్రిక్ సర్జరీ దృశ్యం

లబ్బీపేట(విజయవాడతూర్పు): అప్పుడే పుట్టిన శిశువుల నుంచి పదిహేనేళ్లలోపు పిల్లలకు విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. సూపర్‌స్పెషాలిటీ విభాగమైన పిడియాట్రిక్ సర్జరీ ప్రారంభించి ఏడాది కాగా, ఇప్పటి వరకూ 450 వరకూ శస్త్ర చికిత్సలు నిర్వహించారు. వాటిలో వందకు పైగా అరుదైన శస్త్ర చికిత్సలు ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఒకప్పుడు పిల్లలకు ఏదైనా శస్త్ర చికిత్స చేయాలంటే గుంటూరు వెళ్లాల్సి వచ్చేది. లేదంటే డబ్బులు ఖర్చు చేసి ప్రైవేటులో చేయించుకోవాల్సి వచ్చేది. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా విజయవాడలో సూపర్‌స్పెషాలిటీ విభాగాలను అందుబాటులోకి తెచ్చింది. అందులో భాగంగా పిడియాట్రిక్ సర్జరీ విభాగం ఏర్పాటు చేశారు. ఈ విభాగంలో నలుగురు వైద్యులు సేవలు అందిస్తున్నారు.

అత్యాధునిక సౌకర్యాలు....

సూపర్‌స్పెషాలిటీ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన పిడియాట్రిక్ సర్జరీ విభాగంలో అత్యాధునిక సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అధునాతన వసతులతో 12 పడకల వార్డుతోపాటు ఐసీయూ అందుబాటులో ఉంది. వారంలో సోమ, బుధ, శుక్రవారాల్లో అవుట్‌పేషంట్ సేవలు అందుబాటులో ఉంటాయి. ఆయా రోజుల్లో 25 నుంచి 30 మంది వరకూ వివిధ సమస్యలతో చిన్నారులు వస్తుంటారు. వారిని వైద్యులు పరీక్షించి అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేస్తారు. పిల్లలకు శస్త్ర చికిత్సలు చేసేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఆపరేషన్ థియేటర్‌తో పాటు, పరికరాలు ఏర్పాటు చేశారు.

ఎన్నో జబ్బులకు చికిత్స...

పిడియాట్రిక్ సర్జరీ విభాగం ప్రారంభించి ఏడాది కాగా, ఆ విభాగంలో ఇప్పటి వరకూ 450 వరకూ శస్త్ర చికిత్సలు నిర్వహించారు. వాటిలో 100కు పైగా అరుదైన శస్త్ర చికిత్సలు ఉన్నట్లు వైద్యులు అంటున్నారు. ఇక్కడకు వచ్చే వారిలో నవజాత శిశువులో పేగులు సరిగా డెవలప్ అవని చిన్నారులు, పుట్టుకతో కిడ్నీ ప్రాబ్లమ్స్ ఉన్న వారు, ఊపిరితిత్తులు, లివర్ సమస్యలున్న వారు, చిన్న పిల్లల్లో క్యాన్సర్ వంటి సమస్యలకు శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు. పెద్ద పిల్లల్లో కిడ్నీలో రాళ్లు, 24 గంటల కడుపునొప్పి, హెర్నియా, విరోచనం సరిగ్గా అవకపోవడం వంటి సమస్యలతో వస్తున్నారు. అలాంటి వారికి నిర్ధారణ పరీక్షలు చేసి, శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు. దీంతో ఎంతో మంది పేద పిల్లలకు పునర్జన్మను ప్రసాదిస్తున్నారు.

అరుదైన సర్జరీలు చేస్తున్నాం



మా వద్దకు అప్పుడే పుట్టిన పిల్లల నుంచి పదిహేనేళ్లలోపు వయస్సు వారు వివిధ సమస్యలతో వస్తున్నారు. వారిని పరీక్షించి అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు. ఏడాదిలో 450 శస్త్ర చికిత్సలు నిర్వహించగా, వాటిలో వందకు పైగా అరుదైన సర్జరీలు ఉన్నాయి.

–డాక్టర్ రోహిత్, పిడియాట్రిక్ సర్జన్, జీజీహెచ్

పుట్టుకతో సమస్యలకు సర్జరీలు



మా వద్దకు పుట్టుకలో లోపాలున్న నవజాత శిశువులు ఎక్కువగా వస్తున్నారు. వారికి క్లిష్టతరమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నాం. ప్రభుత్వాస్పత్రిలో పుట్టిన వారితో పాటు, ప్రైవేటు ఆస్పత్రిల నుంచి కూడా సర్జరీల కోసం వస్తున్నారు. ఇలా ఎన్నో అరుదైన చికిత్సలు విజయవంతంగా నిర్వహించాం.

–డాక్టర్ దశరథరావు, పిడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతి, జీజీహెచ్

పకడ్బందీగా పోలీసుల చర్యలు


బార్లు, రెస్టారెంట్లు, ఈవెంట్ ఆర్గనైజర్లతో మాట్లాడుతున్న సెంట్రల్ ఏసీపీ భాస్కరరావు

పటమట(విజయవాడతూర్పు): నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సెంట్రల్ జోన్ ఏసీపీ పి. భాస్కరరావు అన్నారు. గురువారం ఆయన పటమటలోని తన కార్యాలయంలో బార్లు, రెస్టారెంట్లు, ఈవెంట్ ఆర్గనైజర్లు, పబ్‌ల నిర్వాహకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ జోన్ ఏరియాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పబ్‌లు, బార్లు నిర్దేశిత గడువులోగా మూసేయాలని చెప్పారు. మైనర్లకు మద్యం విక్రయించకుండా చ్యలు తీసుకోవాలని, పబ్‌లు, బార్ల వద్ద కచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, చిన్న వివాదమైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. దీని వల్ల వివాదాలను ప్రాథమిక దశలోనే పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు సహకరించాలని తెలిపారు. సమావేశంలో మాచవరం సీఐ గుణరాము, పటమట సీఐ కాశీనాథ్, గుణదల సీఐ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆడుదాం ఆంధ్రా పోటీలు పరిశీలన



పటమట(విజయవాడతూర్పు): ఆడుదాం ఆంధ్రా పోటీలకు వచ్చే క్రీడాకారులకు తగిన సదుపాయాలు కల్పించాలని, క్రీడాకారులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. నగరంలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఆటల పోటీలు సజావుగా నడుస్తున్నాయా లేదా, ఎన్ని మ్యాచ్‌లు నిర్వహించారనే విషయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర పోటీల్లో ఎలాంటి లోపాలు తలెత్తకుండా నిర్వహించాలని ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం ప్రతి మ్యాచ్ నిర్వహించాలని ఎప్పటికప్పుడు నిర్వహించిన మ్యాచ్‌ల నివేదికను నిరంతరం సమర్పించాలని అధికారులను సూచించారు. ఆడుదాం ఆంధ్రా పోటీల్లో కోకో, కబడ్డీ, బ్యాడ్మింటన్, క్రికెట్, వాలీబాల్ పోటీలు సజావుగా నిర్వహించాలని తెలిపారు.

షిరిడీ సాయిబాబా మందిరానికి అరుదైన పురస్కారం



మధురానగర్(విజయవాడసెంట్రల్): ముత్యాలంపాడు షిరిడీ సాయిబాబా మందిరానికి అరుదైన పురస్కారం లభించింది. మందిర గౌరవాధ్యక్షుడు డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో మందిరంలో దాతలు భక్తుల సహకారంతో పలు ఆధ్యాత్మిక, సేవా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీటిని గుర్తించి ఇంటర్నేషల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు అత్యున్నత పురస్కారం అందజేయాలని నిర్ణయించారు. ఈ మేరకు మందిరానికి సమాచారం అందజేశారు. ఈ నెల 29వ తేదీ శుక్రవారం అమృత్‌సర్‌లో ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యాన బాలీవుడ్ సెలబ్రిటీస్, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా మందిర గౌరవాధ్యక్షుడు డాక్టర్ పూనూరు గౌతంరెడ్డికి పురస్కారం అందజేయనున్నారు. మందిరంలో లోక కళ్యాణార్థం నిర్వహించిన నిర్వహించిన లక్ష నారికేళ అభిషేకం, లక్ష కిలోల బియ్యంతో తండులాభిషేకం, దశసహస్ర వస్త్రపూజ, కోటి రుద్రాక్ష అభిషేకంలకు ఇప్పటికే మందిరానికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డులు దక్కాయి. ఏటా నిరుపేద, అనాథలకు చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు. అలానే నగర పాలక సంస్థ పాఠశాలలో పదో తరగతి చదివే పేద విద్యార్థులకు పరీక్ష ఫీజులు చెల్లిస్తారు. నిత్యాన్నదానం, ఉచిత హోమియో వైద్యసేవలు నిరంతరం కొనసాగిస్తున్నారు.

సీనియర్ జర్నలిస్ట్ కొండా రాజేశ్వరరావు కన్నుమూత



భవానీపురం(విజయవాడ పశ్చిమ): సీనియర్ జర్నలిస్ట్ కొండా రాజేశ్వరరావు గురువారం మధ్యాహ్నం గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన గత కొంత కాలంగా గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నారు. వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా పని చేసిన ఆయన కొంత కాలం న్యాయవాది వృత్తిని చేపట్టారు. ఏపీయూజేడబ్ల్యూ విజయవాడ యూనిట్ కార్యదర్శిగా యూనియన్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారు. రచయితగా కొన్ని కవితలు రాసిన ఆయన హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థలో సేవలు అందించారు. కొండా రాజేశ్వరరావు ఆకస్మికంగా మరణించిన విషయం తెలుసుకున్న పలువురు జర్నలిస్టులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. రాజేశ్వరరావు అకాల మృతిపట్ల వివిధ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు తమ సంతాపాన్ని ప్రకటించారు.

విజేతలకు ప్రోత్సాహక బహుమతులు

పటమట(విజయవాడతూర్పు): ఆడుదాం ఆంధ్రా పోటీలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. ఎస్‌ఎస్‌ఎం స్కూల్లో జరిగిన క్రికెట్, కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీల్లో గెలుపొందిన వారికి వీఎంసీ జోనల్ కమిషనర్ కృష్ణ, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ వజీంబేగ్ ప్రోత్సాహక బహుమతులు అందించారు. క్రీడా స్ఫూర్తిని వెలికితీసేందుకు సీఎం వైఎస్ జగన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు. గ్రామీణ, పట్టణ స్థాయిలో మానసిక ఉల్లాసం, ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. అనంతరం పటమట 49వ సచివాలయంకు, 51వ సచివాలయంకు జరిగిన కబ్బడీ పోటీల్లో 59 వసచివాలయం 7 పాయింట్లు సాధించగా, 49వ సచివాలయం 12 పాయింట్లు సాధించి 5 పాయింట్ల తేడాతో గెలిచి మండలస్థాయికి అర్హత సాధించింది.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


కొండ ప్రాంతంలో నివాసితులతో మాట్లాడుతున్న దేవినేని అవినాష్

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): అర్హులందరికీ సంక్షేమ పథకాలు రూపొందించి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇంట్లో పెద్ద కొడుకు మాదిరిగా అందరికీ అండగా నిలుస్తున్నారని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ చెప్పారు. స్థానిక 6వ డివిజన్ పరిధిలోని అప్పలనాయుడు వీధి, మెట్రో ఎదురుగా ఉన్న కొండ ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం గురువారం నిర్వహించారు. కొండ ప్రాంతంలో ప్రతి ఇంటికి అవినాష్ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేశారు. అవినాష్ మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా డివిజన్లల్లో పర్యటిస్తున్నప్పుడు డివిజన్ వాసులు తెలియజేసిన సమస్యల్లో 95 శాతం పరిష్కరించామని చెప్పారు. జనవరి 1 తేదీ నుంచి పింఛను రూ.3 వేలు ఇస్తామన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో ఈ డివిజన్‌లో ఇప్పటి వరకు సుమారు ఐదు కోట్ల రూపాయాలతో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. కొండ అంచున ఉన్న ఇంటికి కూడా వలంటీర్లు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని అందచేస్తున్నామని చెప్పారు. ఏ ఒక్క సంక్షేమ పథకం కోసం కూడా ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరగకుండా ఇంటి దగ్గరకే వెళ్లి లబ్ధిని అందచేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతుంటే కేవలం తెలుగుదేశం పార్టీకి మేలు చేసేందుకు కొన్ని పత్రికలు పత్రికా విలువలకు తిలోదకాలు ఇచ్చి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై విష ప్రచారం చేయడం సిగ్గుచేటు అని ధ్వజమెత్తారు. డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్ అమర్, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ఇజ్జాడ తేజ, పార్టీ డివిజన్ అధ్యక్షుడు లంకా అబ్బినాయుడు, డివిజన్ నాయకులు తాత బాబు, దేవుడు, ఆంజనేయులు, పున్నం రాజు, నరేంద్రతో పాటుగా డివిజన్‌లోని కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి వ్యూహాల అమలుతో లక్ష్యాల సాధన

కలెక్టర్ ఢిల్లీరావు


వర్చువల్ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన జిల్లాలోని ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాల్లో అభివృద్ధి వ్యూహాలను సమర్థవంతంగా అమలుచేయడం ద్వారా లక్ష్యాలను చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అధికారులతో పేర్కొన్నారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల మూడో జాతీయ సదస్సులో ఆకాంక్షిత జిల్లాలు, బ్లాకులపై గురువారం ప్రత్యేక సెషన్ జరిగింది. భారత ప్రధానమంత్రి హాజరైన ఈ సెషన్‌కు ఆకాంక్షిత జిల్లాలు, బ్లాకులకు సంబంధించిన అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు. కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, వివిధ శాఖల అధికారులు కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి, అమలుచేసిన ఆకాంక్షిత జిల్లాల కార్యక్రమం (ఏడీపీ) మంచి ఫలితాలు ఇస్తోందన్నారు. మన జిల్లా నుంచి ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు ఎంపికయ్యాయని తెలిపారు. ఈ మండలాల్లో పాలనా కార్యకలాపాలను మెరుగుపరచి, అన్ని విధాలా సమగ్రంగా అభివృద్ధి చేసి.. ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల పటిష్ట అమలు, అధికారుల మధ్య సమన్వయం, పోటీతత్వ స్ఫూర్తి తదితరాలతో ఈ మండలాల సామాజిక, ఆర్థిక సూచికల్లో ప్రగతికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అయిదు కేటగిరీలకు సంబంధించి ఆరోగ్యం, పోషణ, విద్య, వ్యవసాయం, అనుబంధ రంగాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, ప్రాథమిక మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధి, ఆర్థిక సమ్మిళిత రంగాల్లో మొత్తం 40 సూచికల్లో ప్రగతిని నీతి ఆయోగ్ ఎప్పటికప్పుడు మదింపు చేస్తుందని వెల్లడించారు. అందుబాటులో ఉన్న సామాజిక, ఆర్థిక వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఈ సూచికల్లో ప్రగతిని కనబరచవచ్చని వివరించారు. ఇందుకు విద్య, వైద్య, ఆరోగ్యం, గ్రామీణ నీటిసరఫరా, వ్యవసాయం తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

సమ్మోహనం.. సాంస్కృతిక కళావైభవం


దండమూడి సుమతి, డాక్టర్ భారతిని సత్కరిస్తున్న నిర్వాహకులు


సాంస్కృతిక ప్రదర్శనలు

విజయవాడ కల్చరల్: అమెరికా తెలుగు సంఘం (ఆటా) ఆధ్వర్యంలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ గురువారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సమ్మోహనంగా సాగాయి. ఆంధ్ర నాట్యాచార్యుడు పిళ్లా ఉమామహేశ్వర పాత్రుడు బృందం, శారద నృత్య క్షేత్రం నిర్వాహకుడు సంతోష్ బృందం ఆధ్వర్యంలో ఆంధ్రనాట్య సంప్రదాయంలో కుంభహారతి అంశాలను ప్రదర్శించాయి. కూచిపూడి నాట్యాచార్యుడు సప్పా శివకుమార్, భాగవతుల వెంకట్రామశర్మ, సీహెచ్ అజయ్‌కుమార్ బృందం, పద్మశ్రీ హేమంత్, యల్లా జోస్యుల అనూరాధ కూచిపూడి సంప్రదాయంలో వచ్చెను అలివేలుమంగ, అదివో అల్లదివో శ్రీహరివాసము.. తదితర అంశాలకు నృత్యాలను ప్రదర్శించారు. జానపద గాయకుడు డాక్టర్ దామోదర గణపతిరావు బృందం జానపద గీతాలను ప్రదర్శించగా, బాలాజీ నాయుడు దుర్యోధన ఏక పాత్రను అభినయించారు. ఆటా అధ్యక్షుడు మధుబొమ్మినేని, ఆటా ఎలెక్టెడ్ అధ్యక్షుడు జయంత్ చిట్టా, తెలుగు సంఘం అధ్యక్షురాలు భాను స్వర్గం, నాట్యాచార్యుడు కె.వి. సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంగీత విద్వాంసులు దండమూడి సుమతీ రామ్మోనరావు, నాట్యాచారిణి డాక్టర్ ఎస్.పి.భారతని నిర్వాహకులు ఆత్మీయంగా సత్కరించారు.

31 లోగా పన్నులు చెల్లించండి

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగర పాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తి పన్ను, ఖాళీ స్థలాలు, డ్రైనేజీ, తాగునీటి పన్నులను ఈ నెల 31వ తేదీలోగా చెల్లించాలని డెప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) డి.వెంకటలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వడ్డీ లేకుండా ప్రస్తుత అర్ధ సంవత్సరానికి పన్ను చెల్లింపులకు మూడు రోజులు మాత్రమే గడువు ఉందని పేర్కొన్నారు. పన్ను చెల్లింపుదారుల కోసం వీఎంసీ ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని చిట్టినగర్, సత్యనారాయణపురం, పటమటలో ఏర్పాటు చేసిన మూడు క్యాష్ కౌంటర్లు ఆఫీస్ వేళల్లో పనిచేస్తాయని తెలిపారు. పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

వరహాలశెట్టి సేవలు చిరస్మరణీయం


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మాధవ్ కౌశిక్, శివారెడ్డి, శ్రీనివాసరావు తదితరులు


బుక్ స్టాల్‌ను తిలకిస్తూ పుస్తకాలు చూస్తున్న యువతీ, యువకులు


పుస్తకాలు పరిశీలిస్తున్న విద్యార్థులు



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ప్రముఖ ప్రచురణకర్త వరహాలశెట్టి సాహితీ లోకానికి అందించిన సేవలు చిరస్మరణీయమని ప్రముఖ రచయిత డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు. 34వ విజయవాడ పుస్తక మహోత్సవంలో భాగంగా పుస్తక మహోత్సవ ప్రాంగణానికి నిర్వాహకులు వరహాలశెట్టి పేరు పెట్టారు. అలాగే ప్రతిభావేదికకు శ్రీరమణ, సాహిత్యవేదికకు రచయిత కేతు విశ్వనాథరెడ్డి పేర్లను నిర్వాహకులు ప్రకటించారు. వారి సంస్మరణ సభలను గురువారం రాత్రి ప్రధాన వేదికపై నిర్వహించారు. ఈ సభకు సాహితీవేత్త, నాయకులు ఓబులేసు అధ్యక్షత వహించారు. అనంతరం యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర మూడు జిల్లాలోనూ 50 ఏళ్ల పాటు సాహితీప్రియుడు, పోషకుడుగా వరహాలశెట్టి తెలుగు సాహితీ లోకంలో చిరస్థానం పొందారన్నారు. మహాకవి శ్రీశ్రీ, చందు సుబ్బారావు లాంటి పలువురు కవులు, సాహితీమూర్తులు బుక్‌సెంటర్ కేంద్రంగా నిత్యం సాహితీగోష్టులు నిర్వహించుకునేవారని గుర్తు చేశారు. వరహాలశెట్టి పేరు విజయవాడ పుస్తకమహోత్సవ ప్రాంగణానికి పెట్టడం ద్వారా ఉత్తరాంధ్ర సాహితీమూర్తులందరినీ గౌరవించినట్లయ్యిందన్నారు. శ్రీరమణ గురించి పన్నాల సుబ్రహ్మణ్యభట్టు వివరించారు. తెలుగు సాహిత్యంలో వ్యంగ్యాన్ని వ్యక్తీకరించిన రచయితల్లో పానుగంటి లక్ష్మీనరసింహారావు తర్వాత స్థానాన్ని శ్రీ రమణకు ఇవ్వవచ్చన్నారు. సుతిమెత్తగా హృదయాల్లోకి చొచ్చుకుపోయేలా మన చుట్టూ జరుగుతున్న ఘటనలపై మనకు స్పృహ కలిగించే శక్తి హాస్య రచయితలకే ఉందన్నారు. సాహిత్యంలో కేతు విశ్వనాథరెడ్డి సాహితీకృషి గురించి సాహితీవేత్త మందలపర్తి కిషోర్ వివరించారు. విజయవాడ నగరాన్ని పూర్తిగా తిరిగి సొంతం చేసుకున్న రచయితల్లో కేతు విశ్వనాథరెడ్డి ఒకరన్నారు. పాత్రికేయుడుగా, రచయితగా తెలుగుసాహిత్యంపై కేతువిశ్వనాథరెడ్డి తనదైన ముద్ర వేశారన్నారు. పల్లెల నుంచి పట్టణాలకు వలసవచ్చి తమ అస్తిత్వం కోసం ఆవేదన చెందుతున్న వ్యక్తుల మనోభావాలను తన కథల ద్వారా అద్భుతంగా వెల్లడించారన్నారు. 'దాపుడుకోక', 'జప్తు', 'వానకురిసే' తదితర కథలను ఆయన ఉదహరించారు. కేతు విశ్వనాథరెడ్డి రచనాశిల్పం సామాన్యులను, మేథావులను ఒకేరకంగా ఆకట్టుకుంటుదన్నారు. ప్రతిభావేదికపై జరిగిన మేజిక్ షో విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది.

మత్స్యకారులకు అన్ని విధాలుగా గుర్తింపు

వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి అవినాష్



ఫిష్ మార్కెట్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న దేవినేని అవినాష్

పటమట(విజయవాడతూర్పు): మత్స్యకారులకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా గుర్తింపు ఇచ్చింది వైఎస్సార్ సీపీ అని ఆ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. గురువారం ఆయన పటమటలంక 9వ డివిజన్‌లో రూ.20 లక్షల నిధులతో నిర్మించిన ఫిష్ మార్కెట్ షెడ్, ఫ్లోర్ టైల్స్, నీటి, విద్యుత్ సదుపాయాలను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అవినాష్ మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు అపరిశుభ్ర వాతావరణంలో చేపల వ్యాపారం జరిగేదని చెప్పారు. మత్స్యకారులు పడుతున్న ఇబ్బందులు స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోక పోవటంతో తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. దీనిపై ప్రభుత్వ పెద్దలతో చర్చించి షెడ్డు ఇతర అవసరాలకు అవసరమైన నిధులు మంజూరు చేయటమే కాకుండా పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిని వదిలేసిన గత పాలకులు స్థానికుల సమస్యలను పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. రెండు నెలల క్రితం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇక్కడ పర్యటించినప్పుడు సమస్యలు విన్నవించారని వెల్లడించారు. వెంటనే వీఎంసీ కౌన్సిల్‌లో ప్రతిపాదన చేయించి రూ.20 లక్షలు నిధులు మంజూరు చేయించామని వివరించారు. డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు, 9వ డివిజన్ ఇన్‌చార్జ్ వల్లూరు ఈశ్వర ప్రసాద్, మాజీ డెప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు, 14వ డివిజన్ కార్పొరేటర్ చింతల సాంబయ్య, డివిజన్ ప్రెసిడెంట్ గద్దె కళ్యాణ్, ఫిషర్ మెన్ డైరెక్టర్ ఖాళీ, పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ, కన్నబాబు తదితరులున్నారు.

పెనమలూరు: కానూరులో కరోనా కలకలం రేగింది. శబరిమలకు వెళ్లి వచ్చిన వ్యక్తి వ్యాధి లక్షణాలతో హోం క్వారంటైన్‌లో ఉన్నారు. వివరాల్లోకి వెళ్తే.. కానూరు మహదేవపురం కాలనీ సమీపంలోని ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇటీవల కేరళ రాష్ట్రం శబరిమల వెళ్లి ఇంటికి చేరుకున్నాడు. తర్వాత అస్వస్థతకు గురయ్యాడు. తీవ్ర జ్వరం, తలనొప్పి లక్షణాలు కనిపించడంతో వైద్య పరీక్షలు చేయించగా, కరోనా వ్యాధిగా నిర్ధారణ అయింది.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
విజయవాడ ఈస్ట్ :
99122 20539, 90101 31135
Office mail : sakshiads@gmail.com

స్మార్ట్ ఫోన్‌లా ట్యాబ్‌లను వాడలేరు




గుంటూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వ పాఠశాలల్లోని 8వ తరగతి విద్యార్థులకు టెక్నాలజీ విద్యను చేరువ చేస్తూ ఉచితంగా అందించిన బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌ల వినియోగాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు పాఠశాల విద్యా శాఖ ఐటీ సెల్ డిజిటల్ ఇనీషియేటివ్స్ రాష్ట్ర నోడల్ అధికారి సీహెచ్‌వీఎస్ రమేష్‌కుమార్ చెప్పారు. గురువారం గుంటూరులో ట్యాబ్‌ల యాక్టివేషన్‌పై ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన రమేష్‌కుమార్ 'సాక్షి'తో మాట్లాడారు. ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన ట్యాబ్‌లను స్మార్ట్‌ఫోన్‌లా ఉపయోగించేందుకు ఆస్కారం లేదని, ప్రీ లోడెడ్ యాప్స్‌ను గూగుల్ సంస్థ ద్వారా బ్లాక్ చేయించినట్లు తెలిపారు. బైజూస్ కంటెంట్‌తో కూడిన యాప్‌తో పాటు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో కూడిన స్విఫ్ట్‌చాట్, ఈ–పాఠశాల, డ్యూలింగో, డిక్షనరీ యాప్‌లు మినహా మరే ఇతర యాప్‌లు ట్యాబ్‌లు ఉండవని స్పష్టం చేశారు. ఇంటర్నెట్‌తో పనిలేకుండా బైజూస్ కంటెంట్‌ను విద్యార్థులు చూడవచ్చని.. మిగిలిన 4 యాప్స్‌ను చూడాలంటే పాఠశాలల్లోని వైఫై ద్వారా కనెక్ట్ కావాలని చెప్పారు. సిమ్‌కార్డ్ స్లాట్‌ను బ్లాక్ చేశామని, 256 జీబీ సామర్థ్యం కలిగిన ఎస్‌డీ కార్డు ద్వారా 4వ తరగతి నుంచి 12వ తరగతి వరకు సీబీఎస్‌ఈ సిలబస్‌లో అన్ని పాఠ్యాంశాలను లోడ్ చేశామని తెలిపారు. డ్యూలింగో యాప్ ద్వారా విద్యార్థులు విదేశీ భాషలు నేర్చుకోవచ్చన్నారు. స్విఫ్ట్ చాట్ యాప్ ద్వారా విద్యార్థి ఏ సబ్జెక్టుకు సంబంధించిన సమాచారాన్నైనా తెలుసుకోవచ్చని.. సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని చెప్పారు.


ఏసర్ ట్యాబ్‌లోని ఫీచర్లను చూపిస్తున్న రమేష్‌కుమార్

ట్యాంపరింగ్ చేస్తే కఠిన చర్యలు..

ట్యాబ్‌లలో ఇన్‌బిల్ట్‌గా ఉన్న మొబైల్ డివైజ్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ ద్వారా విద్యార్థుల ట్యాబ్‌లను ఐటీ సెల్ నుంచి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు రమేష్‌కుమార్ చెప్పారు. ట్యాబ్‌లలో ఆధునిక భద్రతా వ్యవస్థ ఇమిడి ఉందన్నారు. ఈ ట్యాబ్‌లను విద్యార్థులు, ఉపాధ్యాయులు మినహా ఇతరులెవ్వరూ వినియోగించేందుకు అవకాశం లేదన్నారు. బ్లాక్ చేసిన యాప్‌లను అన్‌లాక్ చేసేందుకు సెల్‌ఫోన్ షాపులవాళ్లు, ప్రైవేటు వ్యక్తులు ప్రయత్నిస్తే వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. దీనిపై అన్ని జిల్లాల ఎస్పీలకు ప్రభుత్వం సమాచారం చేరవేసిందని తెలిపారు. విద్యార్థులు ట్యాబ్‌లలో ఏ సబ్జెక్టు ఎంతసేపు చూశారనే సమాచారం కూడా నమోదవుతుందని వివరించారు.


ట్యాబ్ యాక్టివేట్ చేయకముందు ఉన్న ప్రీ-లోడెడ్ యాప్స్

ట్యాబ్ యాక్టివేట్ చేశాక ప్రభుత్వం ప్రీలోడ్ చేసిన యాప్స్ మినహా కనుమరుగైన ఇతర యాప్స్


సర్వీస్ సెంటర్ల ద్వారా ఉచిత సేవలు

ట్యాబ్‌లలో ఏదైనా సాంకేతిక సమస్య ఎదురైతే.. ఆ సంస్థ సర్వీసు సెంటర్ల ద్వారా ఉచిత సేవలు పొందవచ్చని రమేష్‌కుమార్ చెప్పారు. పని చేయని ట్యాబ్‌ను సమీపం లోని గ్రామ, వార్డు సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌కు అందిస్తే, వాళ్లు ఆన్‌లైన్‌లో నమోదు చేసి టోకెన్ ఇస్తారని పేర్కొన్నారు. అనంతరం ఆ ట్యాబ్‌ను సర్వీసు కేంద్రానికి పంపించి.. బాగు చేయించి మూడు రోజుల వ్యవధిలో తిరిగి అందజేస్తారని చెప్పారు. ట్యాబ్ కింద పడినా పాడవకుండా సురక్షితమైన కవర్ కేస్‌తో పాటు స్క్రీన్ గార్డు, చార్జర్, ఇయర్ ఫోన్ అందిస్తున్నట్లు చెప్పారు.

ఎండీఎం ప్రత్యేకాధికారిగా శోభిక బాధ్యతల స్వీకారం



సాక్షి, అమరావతి: పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం (ఎండీఎం) ప్రత్యేక అధికారిగా ఎస్ ఎస్ శోభిక గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎండీఎం డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాస రావు ఆమెకు బాధ్యతలు అప్పగించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును శోభికకు వివరించారు. ఎండీఎం డైరెక్టర్ డాక్టర్ నిధి మీనా సెలవుపై వెళ్లిన విషయం తెలిసిందే.

ఎస్‌ఎస్‌ఏ ఏపీ కేలండర్ ఆవిష్కరణ


కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి

సాక్షి, అమరావతి: స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ (ఎస్‌ఎస్‌ఏ) ఏపీ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 సంవత్సర కేలెండర్‌ను గురువారం విజయవాడలో ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నరోత్తమరెడ్డి, ప్రధాన కార్యదర్శి చింతల సుబ్బారావు, కార్యదర్శి హరినాథ్, బాపట్ల జిల్లా అధ్యక్షుడు పిచ్చయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు పలు ఉపాధ్యాయ సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకొచ్చి పరిష్కారానికి కృషిచేయాలని కోరారు.

రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్ ప్రారంభం


సైన్స్ ఫేర్‌ను ప్రారంభిస్తున్న అంజాద్‌బాషా

కడప ఎడ్యుకేషన్: వైఎస్సార్ జిల్లా కడపలో రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, రాష్ట్ర ఉద్యానశాఖ సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఎస్‌సీఈఆర్‌టీ రాష్ట్ర డైరెక్టర్ బండ్లపల్లె ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సైన్స్ ఫేర్‌కు రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి 234 ప్రాజెక్టులు వచ్చాయి. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను అంజాద్‌బాషా, అమరనాథరెడ్డి పరిశీలించి వాటి పనితీరు అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దారన్నారు. ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణ కార్యక్రమాల్లో భాగమవుతాం

ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జైచంద్రనాయుడు

సాక్షి, అమరావతి: ప్రభుత్వం చేపట్టే ప్రజారోగ్య పరిరక్షణ కార్యక్రమాల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) భాగస్వామిగా ఉంటుందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జైచంద్రనాయుడు చెప్పారు. ఆయన గురువారం విజయవాడలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యుల పట్ల ఎంతో సానుకూలంగా ఉందన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకానికి నిధులు సకాలంలో విడుదలవుతున్నాయని చెప్పారు. ఏపీ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జయధీర్, అప్నా ప్రెసిడెంట్ డాక్టర్ మధుసూదన శర్మ, ఏపీ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

సీఎం మాట ఇస్తే అమలు చేస్తారు

- జనవరి 1 నుంచి రూ.3 వేల పెన్షన్
- 3వ తేదీ పెన్షన్ల పంపిణీలో సీఎం జగన్ పాల్గొంటారు
- మంత్రి బొత్స సత్యనారాయణ
- ఒకరిద్దరు పార్టీ నుంచి వెళ్లిపోతే పార్టీకి నష్టమనేది అమాయకత్వమే
- విశాఖలో త్వరలో రంగా విగ్రహావిష్కరణ
- మంత్రి గుడివాడ అమర్‌నాథ్




మహారాణిపేట (విశాఖ దక్షిణ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇస్తే అమలుచేసి తీరతారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. పార్టీ మేలు కోరే జగన్‌మోహన్‌రెడ్డి మార్పులు చేర్పులు చేస్తున్నారని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. విశాఖ కలెక్టరేట్ వద్ద గురువారం వారు మీడియాతో మాట్లాడారు. మంత్రి బొత్స మాట్లాడుతూ సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం జనవరి ఒకటో తేదీ నుంచి రూ.3 వేల పెన్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. మూడోతేదీన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం జగన్ పాల్గొంటారని చెప్పారు. వచ్చే నెలలో నాలుగు ముఖ్యమైన కార్యక్రమాలు జరగనున్నాయన్నారు. వైఎస్సార్ ఆసరా, చేయూత లబ్ధిదారులకు సీఎం జగన్ నగదు జమ చేయమన్నారన్నారు. రూ.404 కోట్లతో సామాజిక న్యాయాన్ని ప్రతిబింబించే విధంగా ఏర్పాటుచేసిన 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని సీఎం జగన్ ఆవిష్కరిస్తారని చెప్పారు.

వంశీకృష్ణది రాజకీయ ఆత్మహత్య

మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ రాజకీయ, సామాజిక పరిస్థితులకు అనుగుణంగా పార్టీ మేలు కోరే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలో మార్పులు చేర్పులు చేస్తున్నారని చెప్పారు. ఈ చర్యలను ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు. ఒకరిద్దరు పార్టీ నుంచి వెళ్లిపోతే పార్టీకి నష్టం జరుగుతుందనేది అమాయకత్వమేనని చెప్పారు. సీటిస్తేనే పార్టీలో ఉంటామనే నాయకులు వెళ్లిపోవడమే మంచిదన్నారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన సిట్టింగ్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసిన బలమైన నాయకత్వం వైఎస్సార్‌సీపీదే అని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ వంశీ కృష్ణశ్రీనివాస్ జనసేనలో చేరి రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ప్రత్యక్ష రాజకీయాల కోసమే పార్టీ మారాను తప్ప జనసేన, పవన్ నచ్చి వెళ్లినట్టు వంశీ చెప్పలేదని గుర్తుచేశారు. ఆయనకు ఎన్నో పదవులు ఇచ్చి పార్టీ ఎంతగానో గౌరవించిందన్నారు. జగన్ అన్యాయం చేయలేదని వంశీయే చెబుతున్నారని గుర్తుచేశారు. షర్మిల కాంగ్రెస్‌లో చేరిక ఆమె వ్యక్తిగతమని, ప్రజాస్వామ్యంలో ఎవరు ఏ పార్టీలో అయినా చేరవచ్చని పేర్కొన్నారు.

సీటు ఇవ్వకపోయినా.. పార్టీకోసం పాటుపడతా

రానున్న ఎన్నికల్లో తనకు సీటు ఇచ్చినా, ఇవ్వకపోయినా ఫర్వాలేదని, పార్టీ జెండా పట్టుకుని పార్టీకోసం పాటుపడతానని మంత్రి అమర్‌నాథ్ చెప్పారు. వైఎస్సార్‌సీపీలో సీట్లు ఇవ్వడం లేదని వెళ్లిపోతున్నామని చెబుతున్నారని, ఎవరు ఏ పార్టీలో చేరినా తమకు నష్టంలేదని పేర్కొన్నారు. అలాగే కె.ఎ.పాల్ పార్టీలో ఎవరైనా చేరవచ్చని, తమకేం సంబంధమని ప్రశ్నించారు. విశాఖలో త్వరలో రంగా విగ్రహాన్ని భారీగా సీఎం చేతుల మీదుగా ఆవిష్కరింపజేస్తామని చెప్పారు.

లోకేశ్‌కు నోటీసులు జారీచేయండి

- విజయవాడ ఏసీబీ న్యాయస్థానం ఆదేశం
- నోటీసులు ఇచ్చేందుకు వెళ్లిన సీఐడీ అధికారులు
- ఇంట్లోనే ఉన్నా బయటకురాని లోకేశ్

సాక్షి, అమరావతి: టీడీపీ ప్రభుత్వ హయాంలో అవినీతి కేసుల్లో చంద్రబాబుకు రిమాండ్ విధింపును తప్పుబట్టడంతోపాటు కీలక సాక్షులుగా ఉన్న అధికారులను బెదిరిస్తూ వ్యాఖ్యలు చేసిన నారా లోకేశ్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఈ వ్యవహారంలో ఆయనకు నోటీసులు జారీచేయాలని విజయవాడ ఏసీబీ న్యాయస్థానం గురువారం ఆదేశించింది. లోకేశ్‌ను అరెస్ట్ చేసేందుకు అనుమతించాలన్న సీఐడీ పిటిషన్‌పై న్యాయస్థానం కీలక ఆదేశాలివ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో 41ఏ నోటీసు కింద సీఐడీ విచారణకు హాజరైన సందర్భంగా విధించిన ఆంక్షలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించడం, ఈ కేసుల్లో కీలక సాక్షులుగా ఉన్న అధికారులు, న్యాయస్థానంలో వాంగ్మూలాలు ఇచ్చిన అధికారుల పేర్లను రెడ్ బుక్‌లో రాశానని.. వారి సంగతి తేలుస్తానని లోకేశ్ ఇటీవల పలు మీడియా సంస్థలకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో బెదిరించడం కలకలం రేపింది. గతంలో విధించిన ఆంక్షలను ఉల్లంఘించడంతోపాటు కేసు దర్యాప్తును ప్రభావితం చేసేందుకు యత్నిస్తున్న ఆయన్ని అరెస్ట్ చేసేందుకు అనుమతి కోరుతూ సీఐడీ విజయవాడ ఏసీబీ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌పై విచారించిన విజయవాడ ఏసీబీ న్యాయస్థానం ఈ అంశంలో లోకేశ్‌కు నోటీసులు జారీచేయాలని ఆదేశించింది. ఆయన్ని అరెస్ట్ చేసేందుకు అనుమతించాలన్న సీఐడీ పిటిషన్‌పై సమాధానం చెప్పాలని ఆ నోటీసుల్లో పేర్కొనాలని తెలిపింది. ఈ కేసులో తదుపరి విచారణను వచ్చే ఏడాది జనవరి 9కు వాయిదా వేసింది.

రేపు రావాలని సీఐడీ అధికారులకు చెప్పిన లోకేశ్ వ్యక్తిగత సిబ్బంది

ఏసీబీ న్యాయస్థానం ఆదేశించిన మేరకు లోకేశ్‌కు నోటీసులు అందించేందుకు సీఐడీ అధికారులు తాడేపల్లి కృష్ణా కరకట్ట మీద ఉన్న ఆయన నివాసానికి గురువారం సాయంత్రం వెళ్లారు. ఆ సమయంలో లోకేశ్ నివాసంలో ఉన్నప్పటికీ బయటకు రాలేదు. అధికారులు చాలాసేపు నిరీక్షించినా ఫలితం లేకపోయింది. నోటీసులు అందించేందుకు శుక్రవారం ఉదయం రావాలని లోకేశ్ వ్యక్తిగత సిబ్బంది చెప్పారు. దీంతో సీఐడీ అధికారులు నోటీసులు అందించకుండానే వెనుదిరిగారు.

మా అవినీతినే బయటపెడతారా.. మీ అంతు చూస్తాం

అసైన్డ్ భూముల కేసులో సాక్షులను బెదిరిస్తున్న చంద్రబాబు ముఠా

- 950 ఎకరాల అసైన్డ్ భూముల కేసులో సాక్షులకు వరుస బెదిరింపులు
- ఏకంగా ఐఏఎస్ అధికారులకే తీవ్ర హెచ్చరికలు
- అజయ్‌జైన్, కాంతిలాల్ దండే, చెరుకూరి శ్రీధరే లక్ష్యం
- రియల్టర్ బ్రహ్మానందరెడ్డికీ బెదిరింపులు
- అధికారుల పరిస్థితే ఇలా ఉంటే తమ గతేంటని ఎస్సీ, ఎస్టీ రైతుల ఆందోళన
- పచ్చ ముఠా బరితెగింపుతో శ్రీధర్‌కు ప్రభుత్వం భద్రత
- మిగిలినవారికి రక్షణ కల్పించడంపైనా ప్రత్యేక దృష్టి



సాక్షి, అమరావతి: టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇష్టారాజ్యంగా.. యథేచ్ఛగా బరితెగించి భారీ ఎత్తున అవినీతికి పాల్పడిన చంద్రబాబు ముఠా ఇప్పుడు మీ అంతు చూస్తామంటూ ఏకంగా ఉన్నతాధికారులకే తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తోంది. మా అవినీతినే బయటపెడతారా అంటూ బెదిరింపులకు పాల్పడుతోంది. అక్రమాలు, అవినీతితో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు ముఠా కేసుల నుంచి తప్పించుకునేందుకు మరిన్ని వక్రమార్గాలు వెతుకుతోంది. ప్రధానంగా 950 ఎకరాల అసైన్డ్ భూముల బాగోతం ఆధారాలతో సహా బట్టబయలు కావడంతో పచ్చ ముఠా తారెత్తిపోతోంది. ఈ కేసులో న్యాయస్థానాల్లో సమర్పించిన అధికారుల వాంగ్మూలాలను కూడా గుప్పిట పట్టి మరీ సాక్షులను బెదిరిస్తుండటం విస్మయపరుస్తోంది. నిబంధనలకు వ్యతిరేకం అని తాము అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ అప్పుడు సీఎం హోదాలో చంద్రబాబు ఒత్తిడి చేసి మరీ అవినీతి దందాకు పాల్పడ్డారని.. అసైన్డ్ భూముల కేసులో కీలక అధికారులు ఇప్పటికే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ప్రధానంగా నాడు సీఎంగా ఉన్న చంద్రబాబు అంతా తానై అసైన్డ్ భూముల దందాకు ఎలా పాల్పడిందో సవివరంగా వెల్లడించారు. ఈ కుంభకోణంపై ప్రస్తుతం న్యాయస్థానంలో విచారణ కొనసాగుతుండటంతో చంద్రబాబు ముఠా బెంబేలెత్తుతోంది. దీంతో ఈ కేసులో కీలక సాక్షులుగా ఉన్న ఉన్నతాధికారులు, ఇతరులను బెదిరించేందుకు చంద్రబాబు, ఆయన కుమారుడు నారా లోకేశ్ కుట్రలకు తెరతీశారు.

సర్వం చేసింది చంద్రబాబే..

ఉన్నతాధికారుల అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ మరీ చంద్రబాబు, నారాయణ అమరావతిలో 950 ఎకరాల అసైన్డ్ భూములను తమ బినామీల పేరిట కొల్లగొట్టారు. బడుగు, బలహీనవర్గాలకు ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్ భూములను అన్యాక్రాంతం చేయడం చట్ట విరుద్ధమని అప్పటి సీఆర్‌డీఏ ముఖ్య కార్యదర్శిగా ఉన్న అజయ్ జైన్, గుంటూరు కలెక్టర్‌గా ఉన్న కాంతిలాల్ దండే, సీఆర్‌డీఏ కమిషనర్‌గా ఉన్న చెరుకూరి శ్రీధర్ స్పష్టం చేశారు. ఆ మేరకు చట్ట నిబంధనలను ప్రస్తావిస్తూ నోట్ ఫైళ్లలో పేర్కొన్నారు. కానీ అసైన్డ్ భూములను ఎలాగైనా తమ హస్తగతం చేసుకోవాలని భావించిన అప్పటి సీఎం చంద్రబాబు, పురపాలక శాఖ మంత్రి నారాయణ ఉన్నతాధికారుల అభ్యంతరాలను బేఖాతరు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ భూములను తమ సన్నిహితులు, బినామీలకు బదలాయించారు.

ఎస్సీ, ఎస్టీ రైతులను భయపెట్టి..

అసైన్డ్ భూములపై కన్నేసిన చంద్రబాబు ముఠా కొమ్మారెడ్డి బ్రహ్మానందరెడ్డి అనే రియల్ ఎస్టేట్ వ్యాపారిని రంగంలోకి దించింది. సీఆర్‌డీఏ అధికారులను గ్రామాల్లోకి పంపించి అసైన్డ్ భూములకు ప్రభుత్వం ఎలాంటి పరిహారం ఇవ్వకుండా రాజధాని కోసం తీసుకుంటుందని ఎస్సీ, ఎస్టీ రైతులను బెదరగొట్టారు. అనంతరం బ్రహ్మానందరెడ్డి ద్వారా తమ ఏజెంట్లను గ్రామాల్లోకి పంపారు. ఎస్సీ, ఎస్టీ రైతుల నుంచి కారుచౌకగా భూములను నిబంధనలకు విరుద్ధంగా దక్కించుకున్నారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీడీపీ ప్రభుత్వంలో అసైన్డ్ భూముల కుంభకోణంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన సీఐడీ అధికారులకు విస్మయకర వాస్తవాలు తెలిశాయి. తాము అభ్యంతరం తెలిపినప్పటికీ చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోలేదని ఉన్నతాధికారులు అజయ్ జైన్, కాంతిలాల్ దండే, చెరుకూరి శ్రీధర్ సీఐడీకి తెలిపారు. అంతేకాకుండా ఆ మేరకు 164 సీఆర్‌పీసీ కింద న్యాయస్థానంలో వాంగ్మూలాలు కూడా ఇచ్చారు. ఈ నేపథ్యంలో అసైన్డ్ భూముల కేసు విచారణలో వారి వాంగ్మూలాలు అత్యంత కీలకంగా మారాయి.

అప్రూవర్‌గా మారతానన్న బ్రహ్మానందరెడ్డి

మరోవైపు చంద్రబాబు ఒత్తిడితోనే ఎస్సీ, ఎస్టీ రైతులను మోసగించి అసైన్డ్ భూములు కొల్లగొట్టామని బ్రహ్మానందరెడ్డి కూడా అంగీకరించారు. ఆ మేరకు తాను అప్రూవర్‌గా మారి కేసు దర్యాప్తునకు సహకరించేందుకు అనుమతించాలని కోరుతూ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఆయన వాంగ్మూలం కూడా అసైన్డ్ భూముల కేసు దర్యాప్తులో ప్రధాన పాత్ర పోషించనుంది.

కేసును నీరుగార్చేందుకు రంగంలోకి బాబు ముఠా

తమ భూబాగోతం బట్టబయలు అవుతుండటంతో చంద్రబాబు ముఠా బెంబేలెత్తింది. దీంతో కేసు దర్యాప్తును నీరుగార్చేందుకు రంగంలోకి దిగింది. ఈ కేసులో కీలక సాక్షులైన ఉన్నతాధికారులు అజయ్ జైన్, కాంతిలాల్ దండే, చెరుకూరి శ్రీధర్, రియల్ ఎస్టేట్ వ్యాపారి బ్రహ్మానందరెడ్డిలను లక్ష్యంగా చేసుకుంది. అందులో భాగంగానే చంద్రబాబుపై కేసులో వాంగ్మూలాలు ఇచ్చిన అధికారుల సంగతి తేలుస్తామని.. వారిని వదిలేది లేదని మీడియా ముఖంగా నారా లోకేశ్ హెచ్చరించడం గమనార్హం. అధికారుల పేర్లను రెడ్ డైరీలో రాశానని.. అధికారంలోకి వచ్చాక ఎవరినీ విడిచిపెట్టేది లేదని.. అంతు చూస్తానని బెదిరించడం లోకేశ్ బరితెగింపునకు నిదర్శనం. మరోవైపు ఏసీబీ న్యాయస్థానంలో నమోదు చేసిన వాంగ్మూలాల కాపీలను కూడా టీడీపీ పెద్దలు తీసుకోవడంతో ఈ వ్యవహారం సున్నితంగా మారింది. ఏకంగా అజయ్ జైన్, కాంతిలాల్ దండే, చెరుకూరి శ్రీధర్ వంటి ఉన్నతాధికారులనే లక్ష్యంగా చేసుకుని టీడీపీ బెదిరింపులకు పాల్పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఐఏఎస్ అధికారులనే టీడీపీ పెద్దలు బెదిరిస్తుంటే.. ఇక తమ పరిస్థితి ఏమిటని ఎస్సీ, ఎస్టీ అసైన్డ్ రైతులు బెంబేలెత్తుతున్నారు. అలాగే అప్రూవర్‌గా మారతానని పిటిషన్ దాఖలు చేసిన బ్రహ్మానందరెడ్డికి గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు ఫోన్లు వస్తుండటంతో ఆయన ఆందోళన చెందుతున్నారు.

అధికారుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

చంద్రబాబు ముఠా బెదిరింపుల నేపథ్యంలో సీనియర్ అధికారి చెరుకూరి శ్రీధర్ విజ్ఞప్తిపై ఆయనకు ప్రభుత్వం ప్రత్యేక భద్రతను కల్పించింది. అజయ్ జైన్, కాంతిలాల్ దండేల పట్ల కూడా అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. కొమ్మారెడ్డి బ్రహ్మానందరెడ్డి భద్రత పట్ల కూడా ప్రత్యేకంగా దృష్టి సారించింది. మరోవైపు ఈ వ్యవహారంపై సీఐడీ హైకోర్టును కూడా ఆశ్రయించింది. ఉన్నతాధికారులు 164 సీఆర్‌పీసీ కింద ఇచ్చిన వాంగ్మూలాల కాపీలు బయటకు వెళ్లడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సీఐడీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయనేది ఆసక్తికరంగా మారింది.

కెప్టెన్ విజయకాంత్ కన్నుమూత

- అనారోగ్యంతో ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచిన డీఎండీకే అధ్యక్షుడు
- విషాదంలో మునిగిన ఆయన అభిమానులు, పార్టీ శ్రేణులు
- ప్రధాని మోదీతోపాటు పలువురు రాజకీయ, సినీ ప్రముఖుల సంతాపం
- నివాళులర్పించిన తమిళనాడు సీఎం స్టాలిన్
- నేడు చెన్నైలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

సాక్షి, చెన్నై: డీఎండీకే అధ్యక్షుడు, తమిళ సినీ నటుడు విజయకాంత్ (71) అనారోగ్యంతో కన్నుమూశారు. చెన్నైలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం 6.10 గంటలకు తుది శ్వాస విడిచారు. ఈ సమాచారంతో ఆయన అభిమానులతోపాటు ఆ పార్టీ శ్రేణులు విషాదంలో మునిగిపోయాయి. విజయకాంత్ మృతితో సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తంచేశారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం 4.45 గంటలకు చెన్నై కోయంబేడులోని డీఎండీకే పార్టీ ప్రధాన కార్యాలయం ఆవరణలో విజయకాంత్ అంత్యక్రియలు నిర్వహించనున్నారు. సినీ రంగంలో పురట్చి కలైంజ్ఞర్‌గా, కెప్టెన్‌గా పేరుగడించిన విజయకాంత్ 2005లో డీఎండీకే (దేశీయ ముర్పోగు ద్రావిడ కళగం) పార్టీ ఏర్పాటుతో రాజకీయాల్లోకి ప్రవేశించారు. డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలకు ప్రత్యామ్నాయంగా నిలిచే ప్రయత్నం చేసి తమిళ రాజకీయాల్లో ఓ ఆశాదీపంగా కనిపించారు.

మరణంతో విషాదం...

విజయకాంత్ గత నెలలో మూడు వారాలు ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఈ సమయంలో అనేక వదంతులు వచ్చాయి. అయితే గత వారం జరిగిన డీఎండీకే పార్టీ సర్వ సభ్య సమావేశానికి ఆయన హాజరుకావడంతో అభిమానులు, కేడర్‌లో ఆనందం వెల్లివిరిసింది. ఈ క్రమంలో మళ్లీ అస్వస్థతకు గురికావడంతో మంగళవారం రాత్రి చెన్నైలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ పొందుతూ ఆయన గురువారం కన్నుమూశారు. తొలుత ఆయన పార్థివ దేహాన్ని చెన్నై శాలిగ్రామంలోని నివాసంలో ఉంచారు. ఇక్కడ సీఎం స్టాలిన్‌తోపాటు పలువురు ప్రముఖులు విజయకాంత్‌కు నివాళులు అర్పించారు. అనంతరం కోయంబేడులోని పార్టీ ప్రధాన కార్యాలయానికి భౌతికకాయాన్ని తీసుకొచ్చారు. విజయకాంత్‌కు నివాళులర్పించేందుకు ప్రముఖులతోపాటు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.


విజయకాంత్ పార్థివదేహానికి నివాళి అర్పిస్తున్న తమిళనాడు సీఎం స్టాలిన్

ప్రముఖుల సంతాపం

విజయకాంత్ మృతి పట్ల ప్రధాని మోదీ, తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, పి.చిదంబరం, సినీనటుడు కమల్‌హాసన్‌తో పాటు పలు పార్టీల నేతల సంతాపం వ్యక్తం చేశారు. 'విజయకాంత్ మరణం నన్ను ఎంతగానో కలచివేసింది. తమిళ సినీ ప్రపంచంలో దిగ్గజమైన ఆయన లక్షలాది మంది అభిమానుల మనసు గెలుచుకున్నారు. రాజకీయ నేతగా ప్రజలకు ఎంతగానో సేవచేసిన ఆయన తమిళనాడు రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారు' అని మోదీ 'ఎక్స్'లో పోస్ట్‌చేశారు.

'కరుప్పు ఎంజీఆర్'గా...

అన్నాడీఎంకే వ్యవస్థాపకుడు దివంగత ఎంజీఆర్ ఆశయ సాధన నినాదం, ఆయనే ఆదర్శంగా రాజకీయాల్లోకి వచ్చిన విజయకాంత్ 'కరుప్పు ఎంజీఆర్' (నల్ల ఎంజీఆర్)గా గుర్తింపు పొందారు. 2006 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పార్టీ పోటీచేయగా, తానొక్కడే గెలిచినా 8.2 శాతం ఓట్లు సాధించి తమిళ రాజకీయాల్లో కీలకంగా మారారు. 2011 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేను గద్దె దింపాలన్న లక్ష్యంతో జయలలిత (అన్నాడీఎంకే).. విజయకాంత్ పార్టీతో పొత్తు పెట్టుకున్నారు. ఆ ఎన్నికల్లో ఆయన పార్టీ 41 స్థానాల్లో బరిలో దిగగా, 29 చోట్ల గెలిచి రెండో అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఆ ఎన్నికల్లో ఆ కూటమి అధికారంలోకి వచ్చింది. దీంతో అప్పటివరకు అధికారంలో ఉన్న డీఎంకే మూడో స్థానానికి పరిమితమైంది. ఆ తదుపరి అసెంబ్లీ వేదికగా అన్నాడీఎంకే అధినేత్రి, సీఎం జయలలితతో తలెత్తిన విభేదాల కారణంగా విజయకాంత్ అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకే, అన్నాడీఎంకేలకు ప్రత్యామ్నాయంగా ఉండేందుకు ఎన్‌డీఏ నేతృత్వంలోని కూటమిలో చేరారు. ఆ ఎన్నికల్లో ఆయన పార్టీ ఒక్క స్థానంలోనూ గెలవకపోగా, ఓటు బ్యాంకు ఐదు శాతానికి పడిపోయింది. తర్వాత 2016 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్షాలతో కలిసి పీపుల్స్ వెల్ఫేర్ ఫ్రంట్‌గా తన నేతృత్వంలోనే కూటమి ఏర్పాటు చేశారు. అందులో విజయకాంత్‌నే కూటమి తరఫున సీఎం అభ్యర్థిగా ప్రకటించారు. కానీ, ఆ ఎన్నికల్లో డీఎండీకే ఒక్క సీటు కూడా గెలవలేదు. చివరకు రాష్ట్ర పార్టీ గుర్తింపు కూడా కోల్పోయింది. ఈ రెండు ఎన్నికలు ఆయన్ని నిరాశ పరిచాయి.

సీఎం వైఎస్ జగన్ సంతాపం

సాక్షి, అమరావతి: ప్రముఖ సినీనటుడు, డీఎండీకే అధినేత విజయకాంత్ మృతిపట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. విజయకాంత్ కుటుంబసభ్యులకు, అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పేదోళ్ల పొట్టగొట్టడమే చంద్రబాబు నైజం

- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



తాడేపల్లిగూడెం అర్బన్: పేదోళ్ల పొట్టగొట్టి తన వర్గీయులను వృద్ధిచేయడమే చంద్రబాబు నైజమని ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని తన క్యాంపు కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్‌కు కావల్సింది డబ్బని, అది ఎలా వస్తే ఏంటిలే అని తనను నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట ముంచుతున్నాడని విమర్శించారు. అందుకే పవన్ కళ్యాణ్‌ను ప్రజలు విశ్వసించడం లేదని చెప్పారు. పవన్ చేసే పని సరైనది కాదని పలువురు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నారని తెలిపారు. కాపు జాతి పరువు తీయొద్దని చాలాసార్లు వారిస్తున్నా వినడం లేదన్నారు. పవన్ కారణంగా కాపు పెద్దలు సిగ్గుతో తలదించుకోవడం బాధాకరమని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో గెలిస్తే చంద్రబాబే ఐదేళ్లపాటు ముఖ్యమంత్రి అని లోకేశ్ బహిరంగంగా చెప్పడం చూస్తుంటే.. వారు కాపు ద్వేషులని అర్థమవుతోందన్నారు. తెలంగాణ తన వల్లే అభివృద్ధి చెందిందని చెప్పుకొనే చంద్రబాబు ఆ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు పోటీచేయలేదని ప్రశ్నించారు. పవన్ నాయకుడిగా ఎదగకూడదని చంద్రబాబు ప్లాన్ చేస్తున్నాడని, ఇది గ్రహించకుండా పవన్ వారివెంటే ఉంటే అతడి భవిష్యత్తు, జనసేన భవిష్యత్తు అంధకారమేనని మంత్రి పేర్కొన్నారు.

మా స్థానాల నుంచే మేం పోటీ చేస్తాం

- అసత్య వార్తలు నమ్మకండి
- స్పష్టంచేసిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి



పుంగనూరు(చిత్తూరు జిల్లా): 'ప్రస్తుతం మాకు కేటాయించిన స్థానాల నుంచే మేం పోటీ చేస్తాం. ఇందులో ఎలాంటి మార్పు లేదు. టీవీల్లో అసత్య వార్తలు, సోషల్ మీడియాలో వదంతులను ప్రజలు, పార్టీ కేడర్ నమ్మవద్దు' అని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ కొన్ని టీవీ చానళ్లు, సోషల్ మీడియాలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజ్యసభకు పోటీ చేస్తారని, తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని, తమ నియోజకవర్గాలు మార్చినట్లు వస్తున్న కథనాలన్నీ అసత్యమని కొట్టిపారేశారు. తమను చూసి ఓర్వలేక చేస్తున్న కుట్రల్లో ఇవన్నీ భాగమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పరిపాలన ఎంతో బాగుందన్నారు. వైఎస్సార్‌సీపీకి 2024 ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీ లభిస్తుందన్నారు. దీనిని చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు కుటిల బుద్ధితో సోషల్ మీడియాను, పచ్చమీడియాను వేదికగా చేసుకుని వైఎస్సార్‌సీపీపై, తమ కుటుంబంపై విమర్శలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు తమకు కేటాయించిన స్థానాల్లో తాము పోటీ చేస్తామని, ఇందులో ఎటువంటి సందేహం లేదన్నారు.

'యువగళం' సభలో గాయపడిన యువకుడి మృతి



మృతిచెందిన దొలపల్లి రవి (ఫైల్)

కొమ్మాది(విశాఖ): ఇటీవల విజయనగరం జిల్లా పోలిపల్లిలో నారా లోకేశ్ యువగళం యాత్ర ముగింపు సభకు వెళ్లి గాయపడిన చేపలుప్పాడకు చెందిన దొలపల్లి రవి గురువారం తెల్లవారుజామున మృతిచెందాడు. దొలపల్లి రవి యువగళం సభకు వెళ్లి ఫ్లెక్సీపైకి ఎక్కి జారి కిందపడ్డాడు. అతని మెడకు తీవ్ర గాయాలు కావడంతో అప్పటి నుంచి రుషికొండలోని గీతం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఆ సభకు వెళ్లొద్దని ఎంత చెప్పినా వినలేదని, జనసేన నాయకులు బలవంతంగా తీసుకెళ్లారని రవి తల్లిదండ్రులు రాంబాబు, మొగ్గమ్మ విలపిస్తున్న తీరు అందరిని కంటతడి పెట్టించింది.

జేసీ ప్రభాకర్‌రెడ్డిపై మరో కేసు

తాడిపత్రి అర్బన్: తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, టీడీపీ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డిపై తాడిపత్రి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో మరో కేసు నమోదైంది. ప్రభాకర్‌రెడ్డి బుధవారం సాయంత్రం తన అనుచరులతో వచ్చి పోలీస్‌స్టేషన్ ముందు హంగామా సృష్టించడమే కాకుండా పోలీసులతో నోటికొచ్చినట్లు మాట్లాడారు. ఈక్రమంలోనే ఎస్ఐ ధరణీబాబును 'ఒరేయ్' అంటూ దూషించారు. 30 పోలీస్ యాక్టు ఉల్లంఘించడమే కాకుండా నడిరోడ్డుపై బైఠాయించి వాహనదారులకు ఇబ్బంది కలిగించారు. దీంతో జేసీ ప్రభాకర్‌రెడ్డితో పాటు మరో ముగ్గురిపై క్రైం నంబర్ 416/2023 341,188 రెడ్‌విత్ 34 ఐపీసీ సెక్షన్ల కింద బుధవారం అర్ధరాత్రి కేసు నమోదు చేసినట్లు అర్బన్ ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

శాంతిభద్రతలు భేష్

పోలీసు యంత్రాంగం అత్యుత్తమ పనితీరుతో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో పూర్తిస్థాయిలో విజయవంతమవుతోందని డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రధానంగా దిశ వ్యవస్థతో మహిళల భద్రతను పటిష్టపరచడం దేశానికే ఆదర్శప్రాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దిశ మొబైల్ యాప్, దిశ వ్యవస్థ, గ్రామ/వార్డు సచివాలయ స్థాయిలో మహిళా పోలీసు వ్యవస్థతో మహిళల భద్రతకు పూర్తి భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో డీజీపీ గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.

- సాక్షి, అమరావతి



నేరాలకు కళ్లెం.. భద్రతకు భరోసా
2023లో గణనీయంగా తగ్గిన నేరాలు
దిశ వ్యవస్థతో మహిళలకు సంపూర్ణ భద్రత

ఎస్సీ, ఎస్టీలపై అఘాయిత్యాలు సమర్థవంతంగా కట్టడి

సైబర్ నేరాలకు ముకుతాడు..
రహదారి భద్రతకు పెద్దపీట
లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి ప్రాధాన్యం
డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి

వినూత్న విధానాలతో నేరాల కట్టడి



విజిబుల్ పోలీసింగ్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సమర్థ వినియోగం, వినూత్న విధానాలతో నేరాల కట్టడి సాధ్యమైంది. 2022 కంటే 2023లో రాష్ట్రంలో నేరాలు 8.13శాతం తగ్గాయి. 2022లో 1,75,612 కేసులు నమోదు కాగా 2023లో 1,61,334 కేసులకు తగ్గాయి. హత్యలు, దాడులు, దోపిడీలు, దొంగతనాలు, ఘర్షణలు, మహిళలపై నేరాలు, ఎస్సీ, ఎస్టీలపై నేరాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. హత్యలు, హత్యాయత్నం కేసులు 10 శాతం, దోపిడీలు 28.57 శాతం, దొంగతనాలు 37.24 శాతం, పగటి దొంగతనాలు 13.41 శాతం, రాత్రి దొంగతనాలు 13.54 శాతం, రోడ్డు ప్రమాదాలు 7.83 శాతం, ఎస్సీ, ఎస్టీలపై నేరాలు 15.20 శాతం, సైబర్ నేరాలు 25.52 శాతం తగ్గాయి. పోలీసు బీట్లు పునర్వ్యవస్థీకరించడం, నిరంతర పర్యవేక్షణ, అనుమానితుల వేలిముద్రల సేకరణ, పొరుగు రాష్ట్రాలతో సమన్వయం వంటి విధానాలను పటిష్టంగా అమలు చేశాం. మహిళా భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించి సత్ఫలితాలను సాధించాం. అసాంఘిక శక్తులపై నిఘా, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు, మహిళా పోలీసుల సమర్థ వినియోగం, పీడీ యాక్ట్ ప్రయోగం, కనిక్షన్ బేస్డ్ విధానాలతో నేరాలను గణనీయంగా తగ్గించగలిగాం. పోలీసు శాఖకు చెందిన 4,92,142 కేసులను లోక్ అదాలత్‌ల ద్వారా పరిష్కరించాం. రౌడీలపై ఉక్కుపాదం మోపుతున్నాం. రాష్ట్రంలోని 4వేల మంది రౌడీల్లో వెయ్యి మంది జైళ్లలో ఉన్నారు. ఈ ఏడాది 900 మంది రౌడీలకు న్యాయస్థానాల ద్వారా శిక్షలు విధించగలిగాం. మరో 200 మందిపై పీడీ యాక్ట్ నమోదు చేశాం.

మహిళలకు పటిష్ట భద్రత

2023లో రాష్ట్రంలో మహిళలపై నేరాలతోపాటు అన్ని రకాల నేరాలను గణనీయంగా తగ్గించడంలో పోలీసు యంత్రాంగం సమర్థవంతమైన పాత్ర పోషించింది. క్షేత్రస్థాయి వరకు పోలీసింగ్ వ్యవస్థను విస్తృత పరచడం, సమర్థ పర్యవేక్షణ, సున్నిత ప్రాంతాల జియో మ్యాపింగ్ వంటి విధానాలతో మహిళలకు పటిష్ట భద్రత. 2022లో కంటే 2023లో మహిళలపై అత్యాచార కేసులు 28.57శాతం, వరకట్న కేసులు 11.76శాతం, మహిళలపై ఇతర నేరాలు 14శాతం తగ్గడమే అందుకు నిదర్శనం. సమర్థ పోలీసింగ్ విధానాలతో రాష్ట్రంలో అన్ని రకాల నేరాలు భారీగా తగ్గాయి.

డ్రగ్స్, గంజాయి కట్టడి

డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను సమర్థంగా కట్టడి చేస్తున్నాం. నాటుసారాపై ఉక్కుపాదం మోపాం. మూడేళ్లలో 5 లక్షల కేజీల గంజాయిని జప్తు చేశాం. గిరిజనులకు 2.52 లక్షల ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సాహం అందిస్తున్నాం. విలేకరుల సమావేశంలో అదనపు డీజీ (శాంతి, భద్రతలు) శంకబ్రత బాగ్చి, డీఐజీ రాజశేఖర్‌బాబు కూడా పాల్గొన్నారు.

2023లో తగ్గిన నేరాల వివరాలు ఇలా..

నేరాలు	2022	2023
హత్య కేసులు	895	802
హత్యాయత్నం	1,596	1,294
దొమ్మీ	20,213	17,382
దోపిడీలు	49	35
దొంగతనాలు	290	182
పగటి దొంగతనాలు	753	652
రాత్రి దొంగతనాలు	3,270	2,827
రోడ్డు ప్రమాదాలు	18,898	17,417
అత్యాచారాలు	714	510
వరకట్నం	102	90
పోక్సో	2,304	1,911
మహిళలపై వేధింపులు	21,602	18,475
ఎస్సీ, ఎస్టీలపై నేరాలు	2,571	2,180
మొత్తం నేరాలు	1,75,612	1,61,334

విద్యపై ఎల్లోమీడియా విషపు కథలు

రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ఒకే తరహా సిలబస్

- బోధన ఏదైనా పుస్తకాలు ఒక్కటే
- పరీక్షా విధానం ఏదైనా ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలే కొనసాగుతాయి
- స్టేట్ సిలబస్ అయినా.. సీబీఎస్ఈ, ఐబీ అయినా అవే పుస్తకాలు
- సీబీఎస్ఈ, స్టేట్ స్కూళ్ల పరీక్షల్లో మాత్రమే వ్యత్యాసం
- పిల్లల్లో జిజ్ఞాసను పెంచేందుకు 21వ శతాబ్దపు నైపుణ్యాలు
- పేదల చదువులపై విషం చిమ్ముతున్న ఎల్లో మీడియా


సీఎం కళ్లలో ఆనందం..
విద్యార్థుల చదువులతో చెలగాటం..!

సాక్షి, అమరావతి: పేదింటి పిల్లలు అమ్మ.. ఆవు అనే పదాల దగ్గరే ఆగిపోవాలి గాని.. ఇంగ్లిష్ నేర్చుకోవడమేంటి? ప్రభుత్వ బడుల్లోని విద్యార్థులు చిరిగిన సంచీలో నాలుగు పుస్తకాలు పట్టుకుపోవాలే తప్ప.. కార్పొరేట్ పిల్లల్లా టై కట్టుకుని, బూట్లు వేసుకుని బడికి వెళ్లడమేంటి? మాలాంటి పెద్దల ఇంట్లో పిల్లలు వాడే ట్యాబ్‌లు.. డిజిటల్ విద్యను వారికి ఇవ్వడమేంటి? డబ్బున్న బాబులు మాత్రమే కొనుక్కునే ఐబీ కరిక్యులమ్ చదువులను ప్రభుత్వ బడుల్లో ఉచితంగా నేర్పించడమేంటి? నిరుపేద కుటుంబాల్లో పుట్టిన పిల్లలకు అండగా నిలుస్తూ.. ప్రభుత్వం వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దడం నేరమే అంటోంది ఎల్లో మీడియా. రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్కరణలపై అవగాహనా రాహిత్యంతో తప్పుడు ప్రచారం చేస్తోంది.

ఒకే తరహా సిలబస్ అమల్లో ఉన్నా..

పాఠశాలల్లో ఏ సిలబస్ అమల్లో ఉందో.. ఏ పాఠ్య ప్రణాళికను అమలు చేస్తున్నారో తెలుసుకోకుండా విషపు కథలు అల్లుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లోనూ ఒకే తరహా సిలబస్ అమల్లో ఉంది. ఎన్‌సీఈఆర్‌టీ టెక్ట్స్‌బుక్స్ మాత్రమే చదువుతున్నారు. ఇంటర్నేషనల్ బాకలారియెట్ (ఐబీ) సిలబస్ అమలు చేసే పాఠశాలల్లో కూడా ఇవే టెక్ట్స్‌బుక్స్ ఉంటాయి. స్టేట్ బోర్డు, సీబీఎస్ఈ, ఐబీల్లో బోధన, పరీక్ష విధానాలు మాత్రమే మారుతాయి. ఎన్‌సీఈఆర్‌టీ బుక్స్‌ను మారిస్తే దేశంతో పాటు రాష్ట్రంలోనూ మారతాయిగాని, బోర్డు అనుబంధాన్ని బట్టి పుస్తకాలు మారవు.

వర్తమాన కార్యాచరణపై దృష్టి

ఆంధ్రప్రదేశ్‌లోని పాఠ్య పుస్తకాలు వర్తమాన కార్యాచరణ ఆధారిత పాఠ్యాంశాలపై ఎక్కువ దృష్టి సారించి రూపొందించారు. కొత్త పాఠ్య పుస్తకాల్లో 21వ శతాబ్దపు నైపుణ్యాలను పొందడం, పునాది అక్షరాస్యతను ప్రోత్సహించడం, పదజాలం, ద్విభాషా నిర్మాణం, క్యూఆర్ కోడ్స్‌తో శక్తివంతం చేయడం, గణితం, పర్యావరణ శాస్త్రంలో ప్రపంచ ప్రమాణాలను అందించడం వంటి విభిన్న దృక్కోణాలను ప్రోత్సహించేలా తయారు చేశారు. కాబట్టి పాఠ్యపుస్తకాలు మారతాయి అనేది అపోహ మాత్రమే. మెరుగైన బోధన, అత్యున్నత మూల్యాంకనం అంశాల్లో మాత్రమే మార్పు ఉంటుంది.

విద్యార్థికి ప్రపంచ పోకడలపై అవగాహన

రాష్ట్రంలో ప్రతి బిడ్డను ప్రపంచంతో పోటీపడేలా తయారు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. దాంతో వారి అభ్యాస ఫలితాలను మెరుగుపరిచేందుకు బోధనలో మార్పు తెచ్చింది. విద్యార్థి కేంద్రీకృత బోధనాభ్యసనం ప్రారంభించింది. అందుకు అనుగుణంగా ఇప్పటికే విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధన, విద్యార్థులు సులువుగా అర్థం చేసుకునేందుకు బైలింగ్వల్ పాఠ్య పుస్తకాలు అందించింది. డిజిటల్ మాధ్యమం ద్వారా బోధన అమలుచేస్తూ ఆశించిన ఫలితాలను సాధించింది. విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలు పెంచేందుకు 'ఇఫ్లూ' వంటి ప్రముఖ విద్యా సంస్థల సహకారంతో ఎస్‌సీఈఆర్‌టీ కృషి చేస్తోంది.

ప్రపంచంలో 11 వేల వర్సిటీలు ఆమోదించిన టోఫెల్

విద్యార్థుల్లో ఆంగ్ల భాషా సామర్థ్యాలను కొలిచేందుకు నిర్వహించే ఓ ప్రామాణిక పరీక్ష. ప్రపంచంలో దాదాపు 90 దేశాల్లోని 11 వేల కంటే ఎక్కువ విశ్వవిద్యాలయాలు, ఇతర సంస్థలు ఈ పరీక్షను ఆమోదించాయి. ప్రపంచంలో ఎక్కడైనా రాణించాలంటే ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలనే సదుద్దేశంతో 1947లో టోఫెల్ మొదలు పెట్టారు. ఇప్పటికీ ప్రపంచంలో అతిపెద్ద లాభాపేక్షలేని విద్యా పరీక్ష అంచనా సంస్థ అయిన ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీస్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. దీనిప్రకారం మన విద్యార్థుల్లో ఆంగ్ల కమ్యూనికేషన్ నైపుణ్యాలను కొలవడానికి, విద్యార్థుల బలాలు, సవాళ్లను సూచిస్తూ.. వారు ఏ దశలో ఉన్నారో తెలుసుకోవచ్చు. టోఫెల్ జూనియర్ పరీక్షకు విద్యార్థులను సిద్ధం చేసి, భవిష్యత్‌లో వారు టోఫెల్ పరీక్షను సునాయాసంగా ఎదుర్కొనేలా సిద్ధం చేయడం దీని ముఖ్యోద్దేశం. ఈటీఎస్ సహకారంతో ఎస్‌సీఈఆర్‌టీ ప్రతినెలా టోఫెల్ లెర్నింగ్ మెటీరియల్ విడుదల చేస్తోంది. లిక్విడ్ అనే సంస్థ ఉచితంగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తోంది. విద్యార్థులు 9వ తరగతిలో టోఫెల్ జూనియర్ పరీక్షకు హాజరవుతారు. దానికోసం మూడో తరగతి నుంచే విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నారు. దీనికి ప్రభుత్వంపై ఆర్థిక భారం లేదు. టోఫెల్ జూనియర్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఫీజు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుంది.

పిల్లలకు సమాజాన్ని అర్థం చేసుకునే విద్య

ప్రభుత్వం రాష్ట్రంలోని వెయ్యి పాఠశాలలను సీబీఎస్ఈకి అనుసంధానించింది. ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి ఉపాధ్యాయులను నియమించింది. విద్యార్థులు తమ చుట్టూ ఉన్న ప్రపంచ సంక్లిష్టతను అర్థం చేసుకునేందుకు వీలు కల్పించే విద్యనందించాలని నిర్ణయించింది. అందుకు అనుగుణంగా ఇంటర్నేషనల్ బాకలారియెట్ (ఐబీ) కరిక్యులంపై దృష్టి సారించింది. విద్యార్థులలో ప్రస్తుతమున్న కంఠస్థం, ధారణ, పరీక్ష సమయంలో పునశ్చరణ వంటి వాటికి భిన్నంగా ప్రాబ్లెమ్ సాల్వింగ్, క్రిటికల్ థింకింగ్, లేటరల్ థింకింగ్, అప్లికేషన్ ఆఫ్ నాలెడ్జి ఫర్ లైఫ్ స్కిల్స్, ఫ్యూచర్ స్కిల్స్ వంటివి అందిస్తోంది. దీంతోపాటు సంగీతం, కళ, వ్యాపార పరిపాలన మొదలైన వాటికి సమాన ప్రాధాన్యతనిస్తూ, చక్కటి పాఠ్యాంశాలను అందించే ఐబీ బోర్డు పాఠ్యాంశాలను మన విద్యా విధానంతో అనుసంధానించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తోంది. దీనికోసం ప్రస్తుత పరిస్థితిని అంచనా వేసి.. 2025 నాటికి ఐబీ కరిక్యులంను మన పాఠ్యప్రణాళికలో భాగం చేసేందుకు అడుగులు వేస్తోంది. విద్యార్థుల్లో అభ్యసనా నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులకు ట్యాబులను అందించింది. ఈ సంవత్సరం ట్యాబ్‌లలో సమస్యలను పరిష్కరించే డౌట్ క్లియరెన్స్ యాప్, విదేశీ భాషలు నేర్చుకునేందుకు డ్యుయోలింగో యాప్‌ను ఇన్‌స్టాల్ చేసింది. వీటిపై సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రతి డైట్‌లో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసింది. మరమ్మతులు వస్తే సచివాలయాల్లో వాటిని బాగుచేసి ఇస్తోంది. అంతేకాక తరగతి గదుల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్‌ను అమర్చి డిజిటల్ కంటెంట్‌ను అందించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 8వ తరగతిలో సిలబస్‌లో భాగం కానున్న ఫ్యూచర్ స్కిల్ సబ్జెక్టులు బోధించేందుకు పలు సంస్థల సహకారంతో ప్రణాళిక సిద్ధం చేసింది.

కర్ణాటక కాంగ్రెస్ చీఫ్‌తో చంద్రబాబు మంతనాలు

బెంగళూరు ఎయిర్‌పోర్టులో పక్కకువెళ్లి మాట్లాడుకున్న డీకే, బాబు



ఎయిర్‌పోర్టులో చంద్రబాబు, డీకే మాటామంతీ

బనశంకరి: బెంగళూరు విమానాశ్రయంలో గురువారం చంద్రబాబు, కర్ణాటక పీసీసీ చీఫ్ డీకే శివకుమార్ కొద్ది నిమిషాలు మాట్లాడుకున్నారు. ఇటీవల తెలంగాణ ఎన్నికల్లో తెలుగుదేశం లోపాయికారీగా కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చిందన్న ప్రచారం నేపథ్యంలో వీరు మాట్లాడుకోవడం చర్చనీయాంశమైంది. బెంగళూరులో టీడీపీ ఏర్పాటుచేసిన ఒక సమావేశంలో పాల్గొనేందుకు చార్టర్డ్ విమానంలో వచ్చిన చంద్రబాబు హెచ్ఏఎల్ ఎయిర్‌పోర్టులో దిగారు. అదే సమయంలో నాగపూర్‌లో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవానికి వెళ్లేందుకు ఎయిర్‌పోర్టుకు వచ్చిన కర్ణాటక డిప్యూటీ సీఎం, పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ ఆయనకు ఎదురుపడ్డారు. చంద్రబాబును డీకే పలకరించి చేయిపట్టుకుని సెక్యూరిటీ సిబ్బంది నుంచి కాస్త దూరంగా తీసుకెళ్లారు. అక్కడ వారిద్దరూ కొద్ది నిమిషాలు మాట్లాడుకున్నారు. వారు ఏం మాట్లాడుకున్నారనేదానిపై పలు చర్చలు సాగుతున్నాయి. అనంతరం టీడీపీ ఫోరం సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలుగు ప్రజలు వ్యవసాయదారులుగా ఉండేవారని చెప్పారు. నేడు ఆ రైతు బిడ్డలు ఐటీతో పాటు అన్నిరంగాల్లో రాణిస్తున్నారన్నారు. బెంగళూరు, హైదరాబాద్ ఐటీ హబ్‌లుగా గుర్తింపు పొందాయన్నారు. తెలుగు యువత ఐటీ రంగంలో రాణిస్తున్నారని, నాలెడ్జ్ ఎకానమీలో మనం ముందున్నామని చెప్పారు. ఐటీ రంగానికి ప్రోత్సాహం అందించింది తానేనని పేర్కొన్నారు.

కుప్పంలో లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించండి

- వందరోజులు నాకోసం పనిచేయండి
- వైఎస్సార్‌సీపీ సినిమా అయిపోయింది
- టీడీపీ అధినేత చంద్రబాబు

సాక్షి, చిత్తూరు/గుడుపల్లె: రానున్న ఎన్నికల్లో తనను లక్ష ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రతిపక్ష నేత చంద్రబాబు కుప్పం నియోజకవర్గ ప్రజల్ని కోరారు. నియోజకవర్గంలో మూడు రోజుల పర్యటనకు వచ్చిన ఆయన తొలిరోజు గురువారం గుడుపల్లెలో నిర్వహించిన బహిరంగసభలో మాట్లాడారు. 30 ఏళ్లుగా తనను ఆదరించిన కుప్పం ప్రజలు ఈసారి కూడా గెలిపించాలని కోరారు. నా కోసం, మనకోసం, మనందరి కోసం వందరోజులు పనిచేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించండి అని పదేపదే విజ్ఞప్తి చేశారు. ప్రశాంతమైన కుప్పం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అల్లర్లు, దాడులకు కేంద్రంగా మారిందని విమర్శించారు. అభివృద్ధి ఆగిపోయిందన్నారు. ఒకవైపు దాడులు, మరోవైపు కేసులతో పాటు ఊరికో రౌడీ, ఊరుకో ఆంబోతు తయారయ్యారని పేర్కొన్నారు. ముఠాకక్షలను అణచివేస్తామని, ప్రజాస్వామ్యాన్ని తీసుకొస్తామని చెప్పారు. అధికారంలోకి వస్తే ఎన్ని కావాలంటే అన్ని ఆవులు ఇచ్చి, ప్రస్తుతం మూడులక్షల లీటర్లున్న పాల ఉత్పత్తిని పదిలక్షల లీటర్లకు పెంచే బాధ్యత తనదేనన్నారు. ఏడాదిలోనే హంద్రీనీవా కాలువలో నీరు తెస్తానని చెప్పారు. తాను గ్రీన్‌హౌస్‌లు, ఇజ్రాయేల్ తరహా సేద్యం తీసుకొస్తే ఈ పనికిరాని ముఖ్యమంత్రి అంతా నాశనం చేశారన్నారు. బీసీలను అవమానిస్తే చర్యలు తీసుకునేలా కొత్త చట్టం తీసుకొస్తానన్నారు. త్వరలో కుప్పంలో జయహో బీసీ నినాదంతో కార్యక్రమం నిర్వహిస్తానని చెప్పారు. కుప్పం వైఎస్సార్‌సీపీ నేతలు మైనింగ్ అక్రమాలకు పాల్పడుతున్నారని, పుంగనూరు పుడింగి క్వారీలను దోచుకుపోతున్నారని విమర్శించారు. కుప్పంలో వైఎస్సార్ సీపీ నాయకులు మీ ఇళ్లకు వస్తారని, వారిని రానివ్వొద్దని చెప్పారు. 'మా బాస్ వస్తాడు. అన్నీ చేస్తాడు..' అని చెప్పాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సినిమా అయిపోయిందని, మిగిలింది మరో వందరోజులేనని చెప్పారు. ఇప్పుడు మార్చాల్సింది ఎమ్మెల్యేలను కాదని, సీఎంనని పేర్కొన్నారు.

ఈ ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదు

ఈ ప్రభుత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఇచ్చేది పది రూపాయలైతే దోచుకునేది ఎక్కువగా ఉందన్నారు. అంగన్‌వాడీ, కాంట్రాక్టు కార్మికులు, వలంటీర్లు రోడ్డు మీదికి రావడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. తాను అధికారంలోకి వస్తే అభివృద్ధి, ఇంతకు మించిన సంక్షేమం చేస్తానన్నారు. ఇంతకుముందు ఇచ్చిన హామీలను వల్లెవేశారు.

బాబును పట్టించుకోని జనం

చంద్రబాబు పర్యటనను ప్రజలు పట్టించుకోలేదు. రోడ్ షో, బహిరంగసభ పేలవంగా సాగాయి. సభకు వెయ్యిమంది జనం కూడా లేకపోవటం పార్టీ వర్గాల్లోనే చర్చనీయాంశం అయింది. ప్రసంగంలో ఎమ్మెల్యేగా లక్ష ఓట్లతో గెలిపించాలని పదేపదే చెప్పడం పార్టీ వారిని విస్మయానికి గురిచేసింది.

మజారె పావ్‌బాజీ.. బిర్యానీ భోజీ

- ప్రపంచవ్యాప్తంగా టాప్–100 జాబితాలో భారత్ నుంచి ఐదు నగరాలకు స్థానం
- టాప్–50లో ముంబై, హైదరాబాద్‌కు చోటు
- రుచుల ఎన్‌సైక్లోపిడియాగా పిలిచే 'టేస్ట్ అట్లాస్' నివేదిక వెల్లడి
- ఉత్తమ ఆహార పదార్థంగా బటర్ గార్లిక్ నాన్‌కు 7వ స్థానం
- ఉత్తమ అల్పాహారంగా శనగల కూరతో కూడిన పూరీకి 18వ స్థానం

సాక్షి, అమరావతి: దేశంలోని నగరాలను ప్రపంచానికి పరిచయం చేయడంలో స్థానిక ఆహార పదార్థాలు కీలక భూమిక పోషిస్తున్నాయి. వీధి చివరిలోని స్టాల్స్ నుంచి ఐకానిక్ హోటళ్ల వరకు నోరూరించే రుచులు ప్రపంచాన్ని చుట్టేస్తున్నాయి. ఢిల్లీ, ముంబై వడాపావ్, చాట్ బతాణీ, హైదరాబాద్ బిర్యానీ, చెన్నై ఇడ్లీ–దోశ, లక్నో కబాబ్–మొగలాయ్ వంటకాలు ఎల్లలు ఎరుగని ఆహార ప్రేమికులను సొంతం చేసుకుంటున్నాయి. ఒక ప్రాంత సంస్కృతి, చరిత్రను ప్రతిబింబించడంలో పాకశాస్త్రం ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని రుచుల ఎన్‌సైక్లోపిడియాగా పిలిచే 'టేస్ట్ అట్లాస్' సంస్థ పేర్కొంది. తాజాగా 'ప్రపంచంలోని ఉత్తమ ఆహార నగరాల' జాబితాను విడుదల చేసింది. ఇందులో టాప్–100లో భారతదేశం నుంచి ఐదు నగరాలకు స్థానం దక్కింది. టేస్ట్ అట్లాస్ 'ట్రావెల్ గ్లోబల్ ఈట్ లోకల్' నినాదంతో ప్రాంతీయ రుచులకు పెద్దపీట వేస్తోంది. తద్వారా వ్యవసాయం, వాణిజ్యాన్ని బలోపేతం చేయొచ్చని భావిస్తోంది.



ఇటాలియన్ నగరాలే టాప్

- టేస్ట్ అట్లాస్ నివేదికలో ఇటాలియన్ నగరాల రుచుల హవా కనిపించింది. అగ్రస్థానంలో రోమ్ (ఇటలీ) ఆ తర్వాత బోలోగ్నా, నేపుల్స్ నగరాలు నిలిచాయి. మొత్తం మూడు ఇటాలియన్ నగరాల్లో పాస్తా, పిజ్జా, జున్ను ఆధారిత వంటకాలకు ప్రసిద్ధి చెందడం విశేషం.
- ఉత్తమ రేటింగ్ పొందిన వంటకంగా బ్రెజిలియన్ మీట్ కట్ పికాన్హా, ఆ తర్వాత మలేషియన్ బ్రెడ్ రోటీ కనై, థాయ్ స్టిర్ ఫ్రై రెసిపీలు ఉన్నాయి.

హైదరాబాద్ బిర్యానీకి దేశంలో రెండో స్థానం

- ప్రపంచ ఉత్తమ ఆహార నగరాల్లో ముంబై (35), హైదరాబాద్ (39) స్థానాలను దక్కించుకున్నాయి.
- ఆ తర్వాత ఢిల్లీ (56), చెన్నై (65), లక్నో (92) స్థానాల్లో నిలిచాయి. ఇక్కడ పావ్ బాజీ, దోశ, వడపావ్, చోలే భాతురే, కబాబ్స్, నిహారీ, పానీ పూరీ, చోలే కుల్చే, బిర్యానీ, వివిధ రకాల చాట్‌లు కేవలం కడుపునింపే ఆహారంగానే కాకుండా జిహ్వకు సంతృప్తి, అత్యుత్తమ రుచిని అందిస్తాయని నివేదిక పేర్కొంది.
- ఉత్తమ రెస్టారెంట్ల విషయంలో భారత్ 4.52 స్కోరుతో 11వ స్థానంలో నిలిచింది.
- ఉత్తమ ఆహార పదార్థంగా బటర్ గార్లిక్ నాన్ 4.67 స్కోర్‌తో 7వ స్థానం, ముర్గ్ మఖానీ 4.54 స్కోర్‌తో 43వ స్థానం, టిక్కా 4.54 స్కోర్‌తో 47వ స్థానం, తందూరి 4.54 స్కోర్‌తో 48వ స్థానంలో నిలిచాయి.
- ఉత్తమ అల్పాహారంగా శనగల కూరతో కూడిన పూరీ 18వ స్థానంలో ఉండగా.. అత్యంత ప్రసిద్ధ ఆహార స్థలాల్లో మంగుళూరులోని పబ్బా ఐస్ పార్లర్‌కు 7వ స్థానం దక్కింది.

ప్రపంచంలోని టాప్‌-10 ఆహార నగరాలు

- రోమ్, ఇటలీ
- బోలోగ్నా, ఇటలీ
- నేపుల్స్, ఇటలీ
- వియన్నా, ఆస్ట్రియా
- టోక్యో, జపాన్
- ఒసాకా, జపాన్
- హాంకాంగ్, చైనా
- టురిన్, ఇటలీ
- గాజియాంటెప్, టర్కీ
- బాండుంగ్, ఇండోనేషియా


అనంతపురం జిల్లా విడపనకల్లు మండలం గడేకల్లులో ఈనాడు ప్రతులను దహనం చేస్తున్న వలంటీర్లు


అనకాపల్లి జిల్లా దేవరాపల్లిలో ఈనాడు పత్రిక కాపీలను తగులబెడుతున్న గ్రామ వలంటీర్లు


ఏలూరు జిల్లా బయ్యనగూడెంలో ఈనాడు, ఆంధ్రజ్యోతి పేపర్లతో దిష్టిబొమ్మను తయారు చేసి దహనం చేస్తున్న వలంటీర్లు

తప్పుడు రాతలపై వలంటీర్ల కన్నెర్ర

రాష్ట్రవ్యాప్తంగా ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికల దహనం

- మాతో సమ్మె చేయించాలన్న ఎల్లోమీడియా పాచిక పారదు
- సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాటకు కట్టుబడి పనిచేస్తాం
- వాడవాడలా స్పష్టం చేసిన వలంటీర్లు


బాపట్ల జిల్లా వలివేరులో ఈనాడు ప్రతులను దహనం చేస్తున్న వలంటీర్లు

విడపనకల్లు/రాయదుర్గం/దేవరాపల్లి/కొయ్యలగూడెం/వలివేరు: తాము సమ్మెలోకి వెళ్తున్నామంటూ తప్పుడు రాతలు రాసిన ఎల్లోమీడియాపై వలంటీర్లు కన్నెర్ర చేశారు. తప్పుడు వార్తలు రాయవద్దని హెచ్చరిస్తూ గురువారం రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలను దహనం చేశారు. తమతో సమ్మె చేయించాలన్న ఎల్లోమీడియా కుట్రలు సాగవని చెప్పారు. తాము ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాటకు కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా విడపనకల్లు మండలం గడేకల్లులో అవాస్తవ కథనాలు రాసిన ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలను తగులబెట్టారు. ఈ సందర్భంగా వలంటీర్ల సంఘం మండల అధ్యక్షుడు హేమంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజల ఇంటివద్దకే చేరే విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ల వ్యవస్థను ప్రవేశ పెట్టారని చెప్పారు. సీఎం ఏ ఉద్దేశంతో అయితే ఈ వ్యవస్థను ప్రవేశ పెట్టారో.. తామంతా అందుకు అనుగుణంగానే ప్రభుత్వానికి విధేయులుగా పనిచేస్తున్నామని తెలిపారు. కానీ ఎల్లోమీడియా తమకు లేని పోనివి ఆపాదించి కథనాలు ప్రచురిస్తూ ప్రజల్లో పత్రికలకున్న విలువను పోగొట్టుకుంటున్నాయని చెప్పారు. రాయదుర్గంలో వలంటీర్ల సంఘం నాయకులు జబివుల్లా, సునీల్, వంశీ, ప్రవీణ్, జునీయాద్‌బాష తదితరులు మీడియాతో మాట్లాడుతూ వలంటీర్లు సమ్మె చేస్తారంటూ ఎల్లోమీడియా తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. తమను వేగులని, సంఘవిద్రోహశక్తులని గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్ అన్నారని, ఆ వ్యాఖ్యల్ని ఈ పచ్చపత్రికలు పతాక శీర్షికలతో ప్రచురించాయని గుర్తుచేశారు. గతంలో తమపై అంతలా విషం చిమ్మిన పత్రికలు ఇప్పుడు కొందరితోనైనా సమ్మె చేయించాలని ప్రయత్నిస్తున్నాయన్నారు. కానీ ఆరునూరైనా వారి పాచిక పారదని చెప్పారు.

తప్పుడు రాతలు మానుకోవాలంటూ నినాదాలు

వలంటీర్లు సమ్మెకు సిద్ధమవుతున్నారంటూ అసత్య కథనాలు ప్రచురించిన ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలపై అనకాపల్లి జిల్లా దేవరాపల్లి గ్రామ సచివాలయం–1, 2 పరిధిలోని వలంటీర్లు నిరసన తెలిపారు. సేవాభావంతో పనిచేస్తున్న తమపై విషప్రచారం చేయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. మరోసారి తప్పుడు రాతలు ప్రచురిస్తే గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మండల కేంద్రం దేవరాపల్లిలో ఈనాడు పత్రికలు చేతపట్టి పచ్చమీడియాకు వ్యతిరేకంగా 'ఈనాడు డౌన్‌డౌన్, తప్పుడు రాతలు మానుకోవాలి' అంటూ నినాదాలు చేశారు. దేవరాపల్లి ప్రధాన రోడ్డులో పచ్చ పత్రికలను దహనం చేశారు. వలంటీర్ల వ్యవస్థకు రూపకల్పనచేసి తమకు సేవచేసే భాగ్యాన్ని కల్పించిన సీఎం జగన్ అంటే తమకెంతో గౌరవభావం ఉందని, ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తెస్తామని దేముళ్లు, పోతురాజు, జోష్, ఉమ, దేవి, రాజు, ఎర్రినాయుడు స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా పచ్చ పత్రికలు

పచ్చ పత్రికలైన ఈనాడు, ఆంధ్రజ్యోతి ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా మారాయని, మీడియా వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నాయని ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెం గ్రామ సచివాలయం వద్ద వలంటీర్లు ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. వలంటీర్ల అసోసియేషన్ నాయకుడు జొన్నకూటి పట్టియ్య ఆధ్వర్యంలో ఈనాడు, ఆంధ్రజ్యోతి డైలీ పేపర్లతో దిష్టిబొమ్మను తయారుచేసి దహనం చేశారు. తాము విధులకు హాజరై బాధ్యతలను నిర్వర్తిస్తున్నప్పటికీ ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు అసత్య కథనాలతో తమపై బురద చల్లుతున్నాయని మండిపడ్డారు. వలంటీర్ల వ్యవస్థను దేశమంతా కొనియాడుతుంటే అంపశయ్యపై ఉన్న తెలుగుదేశం, దాని తోకపార్టీ జనసేనను అధికారంలోకి తీసుకురావడానికి రామోజీ, రాధాకృష్ణ వెంపర్లాడుతున్నారని దుయ్యబట్టారు. వలంటీర్ల ఐక్యత వర్ధిల్లాలని, పచ్చ పత్రికల నీతిమాలిన రాతలు మానుకోవాలని నినాదాలు చేశారు.

సమ్మె చేయం

బాపట్ల జిల్లా చుండూరు మండలం వలివేరు గ్రామ సచివాలయం వద్ద గురువారం వలంటీర్లు ఈనాడు పత్రిక ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము సమ్మె చేయకుండా చేస్తున్నారని ఈనాడు పేపరులో రాయడం దారుణంగా ఉందని చెప్పారు. ప్రజలకు సేవచేసేందుకే గ్రామ సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని గుర్తుచేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎప్పుడూ సమ్మె చేయబోమని వలంటీర్లు స్పష్టం చేశారు.

జాతీయ మానవహక్కుల కమిషన్ సభ్యురాలిగా విజయభారతి

ఢిల్లీలో బాధ్యతల స్వీకరణ..



సాక్షి, న్యూఢిల్లీ: జాతీయ మానవహక్కుల కమిషన్ సభ్యురాలిగా విజయభారతి సాయని బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలో ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్మన్ అరుణ్‌కుమార్ మిశ్రా సమక్షంలో గురువారం ఆమె బాధ్యతలు చేపట్టారు. న్యాయవాది, సామాజికవేత్త అయిన విజయభారతిని ఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యురాలిగా నియమిస్తూ ఈ నెల 27న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రాష్ట్రపతి ముర్ముకు ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని విజయభారతి పేర్కొన్నారు.

స్టీల్ ప్లాంట్ సీఎండీ పోస్టుకు నోటిఫికేషన్ జారీ

ఉక్కునగరం: విశాఖ స్టీల్‌ప్లాంట్ చైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) పోస్టుకు నోటిఫికేషన్ విడుదలైంది. ప్రస్తుత సీఎండీ అతుల్ భట్ 2024 నవంబర్‌లో పదవీ విరమణ చేయనున్నారు. దీంతో పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సెలక్షన్ బోర్డు (పీఈఎస్‌బీ) బుధవారం ఈ పోస్టు భర్తీ కోసం నోటిఫికేషన్ జారీ చేసింది. అర్హులైన అభ్యర్థులు 2024 జనవరి 24 లోగా దరఖాస్తు చేసుకోవాలని బోర్డు తన వెబ్‌సైట్‌లో పేర్కొంది.

ఉమ్మడి 'తూర్పు' నేతలతో పవన్ భేటీ

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): కాకినాడ, తూర్పు గోదావరి, కోనసీమ జిల్లాల్లోని నియోజకవర్గాల ఇన్‌చార్జిలతో గురువారం జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. కాకినాడలోని పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి ఉదయ్ శ్రీనివాస్ నివాసంలో ఆయన నేతలతో భేటీ అయ్యారు. పార్టీకి బలంగా ఉన్న నియోజకవర్గాలు, పొత్తుల్లో భాగంగా నాయకులు పార్టీ మారే అవకాశం తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి మీడియాను అనుమతించలేదు.





VIJAYWADA: NEXA MG ROAD (PARAMSHIVA MOTORS PH: 04067263415), NEXA RING ROAD (VARUN MOTORS PH: 0866-2541513),
NELLORE: NEXA AYYAPA TEMPLE (BHARGAVI AUTOMOBILES PH: 04071326632), BHIMAVARAM: NEXA BHIMAVARAM WEST (NOVELTY REDDY AND REDDY MOTORS PVT. LTD. NEXA DIVISION PH: 04071326772),
GUNTUR: NEXA AUTONAGAR (JAYALAXMI AUTOMOBILES PH: 04067263454), ONGOLE: NEXA ONGOLE NORTH (JAYALAKSHMI AUTOMOTIVES PVT. LTD. PH: 9490733433).
Contact us at 1800-200-[6392], 1800-102-[NEXA] and visit www.nexaexperience.com to book online.
*Terms & conditions apply. Features and accessories shown may not be part of standard fitment. Black glass shade on the vehicle is due to the lighting effect. Images used are for illustration purposes only. All offers are brought to you by NEXA dealers only. Offers may vary subject to the model and variant purchased. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. All offers are applicable till 31st Jan'24 or till stocks last. Maruti Suzuki Smart Finance is now available pan-India. Maruti Suzuki Subscribe available only in selected cities.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

2023 - ఆంధ్రప్రదేశ్ మహిళ

సమాజ నిర్మాణంలో స్త్రీ పాత్ర కీలకం.
అవని అంతటినీ నడిపించే శక్తి ఆమె.
గ్రామీణ విద్యార్థులను అంతర్జాతీయ వేదిక మీద నిలిపిన టీచర్ ఒకరు.
సమాజంలో నెలకొన్న రుగ్మతలకు కూడా చికిత్స చేస్తున్న డాక్టర్ ఒకరు.
నిస్సహాయుల బతుకును ఈతతో దరిచేరుస్తున్న తల్లి ఒకరు.
సాటి మహిళకు స్వావలంబన సాధనలో సహకారం అందిస్తున్న శక్తి ఒకరు.
స్థితప్రజ్ఞత సాధనకై నాట్య యోగ ధ్యాన క్రియలతో శ్రమిస్తున్న ఔత్సాహిక ఒకరు.
చక్కటి జాతి నిర్మాణంలో తమదైన పాత్రను పోషిస్తున్న ఆణిముత్యాలు వీళ్లు.
ఇయర్ రౌండప్‌లో ఈ ఏడాది వారు సాధించిన లక్ష్యాల గురించి క్లుప్తంగా...

ఆణిముత్యాలు


గోపీచంద్‌తో రజనీ లక్కా

శ్రుతకీర్తి



శ్రుతకీర్తి ప్రముఖ కూచిపూడి నాట్యకారిణి. గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ డాన్స్ హెచ్‌వోడీగా శాస్త్రీయ నాట్యంలో కొత్తతరాలకు మార్గదర్శనం చేస్తున్నారు. మూడేళ్ల వయసులో వేదిక మీద తొలి ప్రదర్శన ఇచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు దేశవిదేశాల్లో వెయ్యికి పైగా ప్రదర్శనలిచ్చారామె. గొంతు, ఉచ్చారణ బాగుందని టీచర్లు స్కూల్ రేడియోలో వ్యాఖ్యాతగా అవకాశం ఇచ్చారు. అలా మొదలైన వ్యాఖ్యాన పరంపరలో ఆరవ తరగతిలో ప్రముఖుల కార్యక్రమాలకు వేదిక మీద వ్యాఖ్యాతగా వ్యవహరించే స్థాయికి ఎదిగారు. ఐదు వందలకు పైగా సభలను నిర్వహించిన శ్రుతకీర్తి తొమ్మిదవ తరగతి నుంచి న్యూస్ ప్రెజెంటర్‌గా జెమినీ టీవీలో వార్తలు చదివారు. ఎంబీఏ, ఎల్ఎల్‌బీ, కౌన్సెలింగ్ సైకాలజీలో డాక్టరేట్ చేసిన కీర్తి... దశాబ్దకాలంగా మాతా ఆత్మానందమయి శిష్యరికంలో సుషుమ్న క్రియ యోగదీక్ష సాధన చేస్తూ ప్రపంచ శాంతి, మెంటల్ అండ్ ఎమోషనల్ హెల్త్ కోసం దేశవిదేశాల్లో స్కూళ్లు, కాలేజీలతోపాటు కార్పొరేట్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. మనసు చంచలమైనది. సాధన ద్వారా స్థితప్రజ్ఞత సాధించాలి. ఇప్పుడు ప్రపంచం అంతటా యువతను పీడిస్తున్న సమస్య ఏకాగ్రతలోపం. నాట్యం, యోగసాధన, ధ్యానం ద్వారా ఏకాగ్రతను సాధించవచ్చని ఆచరణాత్మకంగా తెలియచేస్తున్నానని చెబుతారు శ్రుతకీర్తి.

రజనీ లక్కా

రజనీ లక్కా స్విమ్మింగ్ చాంపియన్. ఆమె తన కోసం తాను రికార్డు సాధించడమే కాదు, స్పెషల్లీ చాలెంజ్‌డ్ (దివ్యాంగులు) పిల్లలకు ఉచితంగా ఈతలో శిక్షణనిస్తున్నారు. ప్రమాదవశాత్తూ నీటిలో పడిపోయినప్పుడు మామూలు వాళ్లు ఈదుకుంటూ ఒడ్డుకు చేరతారు. కానీ దివ్యాంగులు... శారీరక వైకల్యం కారణంగా ఈదలేక నిస్సహాయంగా నీటిలో మునిగిపోవడాన్ని సహించలేకపోయారామె. వారికి ఉచితంగా ఈత నేర్పిస్తున్నారు. దశాబ్దకాలంగా సాగుతున్న ఆమె సర్వీస్‌లో అరవై మందికి పైగా పిల్లలు ఈత నేర్చుకుని, పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారు. ఆమె సాధించిన పతకాలు నూట పాతికకు చేరితే ఆమె శిష్యులు సాధించిన పతకాల సంఖ్య రెండు వందల యాభై దాటాయి. సాయి నిఖిల్ గత ఏడాది నేషనల్ రికార్డు సాధించగా గోపీచంద్ ఈ ఏడాది ఏషియన్ గేమ్స్‌లో పాల్గొన్నాడు. అనంతపురానికి చెందిన ఆమె బళ్లారిలో నివసిస్తున్నారు. ప్రతి వ్యక్తీ ఆల్ రౌండర్‌గా ఉండాలని అభిలషించే రజని సోలో ట్రావెలర్, గార్డెనర్, మిసెస్ ఇండియా కిరీటధారి కూడా. ఇంటర్నేషనల్ ఇన్‌స్పిరేషన్ అవార్డు- 2020 అందుకున్న రజని లక్కా ఈ ఏడాది కర్ణాటక ప్రభుత్వం నుంచి వ్యక్తిగత సేవావిభాగంలో పురస్కారం అందుకున్నారు.

నీరజ గొడవర్తి



'సంకల్ప బలమే లక్ష్యం వైపు నడిపిస్తుంది. నా జీవితంలో 'నో' అనే పదానికి స్థానమే లేదు' అంటున్న నీరజ గొడవర్తిది అంబేద్కర్ కోనసీమ జిల్లా ముంగండ. ఏకశిల కెమికల్స్ లిమిటెడ్‌కి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా దాదాపు నలభై ఏళ్లుగా ఆ సంస్థను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఇక ప్రవృత్తి, అభిరుచుల విషయానికి వస్తే... ఇకబెనా ఫ్లవర్ డెకరేషన్, కర్ణాటక సంగీత గాయని, పాటల రచయిత, స్వరకర్త, రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ బిజీగా ఉంటారు. పారిశ్రామిక రంగం అంటే మగవాళ్ల ప్రపంచం అనే అభిప్రాయం స్థిరంగా ఉన్న రోజుల్లో పరిశ్రమ స్థాపించి, విజయవంతమైన పారిశ్రామికవేత్తగా నిలదొక్కుకోవడానికి ఎంతగా శ్రమించాల్సి వచ్చిందో తనకు తెలుసంటారామె. అందుకే పరిశ్రమల రంగంలోకి రావాలనే ఆసక్తి ఉన్న మహిళలకు ఒక మార్గం వేయాలనే ఉద్దేశంలో కోవె(కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్) నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్ ద్వారా మహిళలను సంఘటితం చేస్తూ, ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తలకు సహాయ సహకారాలందిస్తున్నారు. ఆమె విశిష్ట సేవలకు గాను ఈ ఏడాది 'డాక్టర్ సరోజినీ నాయుడు ఇంటర్నేషనల్ అవార్డు, హార్టికల్చరిస్ట్, మల్టీ టాలెంటెడ్ ఉమన్' పురస్కారాలను అందుకున్నారు.

పెన్నా కృష్ణప్రశాంతి



డాక్టర్ పెన్నా కృష్ణ ప్రశాంతి, కన్సల్టెంట్ ఫిజీషియన్. తిరుపతిలోని ఎస్‌వీ మెడికల్ కాలేజ్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. జాతీయ స్థాయిలో బైరాక్ (బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెంట్ కౌన్సిల్) బోర్డు మెంబర్‌గా ఎంపికైన తొలి మహిళ. అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, డయాబెటిక్ రీసెర్చ్ సొసైటీ కౌన్సిల్ మెంబర్. ఇంతకు ముందు ఈ హోదాల్లో మగవాళ్లే బాధ్యతలు నిర్వర్తించారు. ఆ గిరిగీతను చెరిపేసిన మహిళ ఆమె. శ్రీసాయి హర్షిత చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తిరుపతి, పరిసర ప్రాంతాల్లో ఆమె వైద్యసేవలందిస్తున్నారు. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో బయోటెక్ ఇన్‌క్యుబేషన్ సౌకర్యాల కల్పనతోపాటు విద్యార్థినులకు సలహా సూచనలిస్తున్నారు. పలు విద్యాసంస్థల్లో పాలక వర్గంలో సభ్యురాలు. మహిళా సంక్షేమం కోసం పోలీస్ శాఖతో కలిసి పని చేస్తున్నారు. ఆమె వైద్యరంగానికి, సమాజానికి అందిస్తున్న సేవలకుగాను 'తెలివిగల నాయకత్వ లక్షణాలున్న మహిళ'గా రాష్ట్రపతి ప్రశంసలు అందుకున్నారు.

లక్ష్మీదేవి



కృష్ణా జిల్లా, పెడన గ్రామం, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సైన్స్ టీచర్ లక్ష్మీదేవి. విద్యార్థులకు పాఠాలు నేర్పించడంతోపాటు ప్రయోగాల్లోనూ మేటిగా తీర్చిదిద్దుతారామె. ఆమె స్టూడెంట్స్ మణికంఠ, వినయ్ కుమార్ ఈ ఏడాది యూఎస్‌లోని డాలస్‌లో జరిగిన ఇంటర్నేషనల్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఫేర్‌లో పాల్గొని ఎకో ఫ్రెండ్లీ ఫ్లవర్ పాట్‌ను ప్రదర్శించి నాలుగో స్థానంలో నిలిచారు. ఇప్పటివరకు వందకు పైగా ప్రయోగాలు చేసిన లక్ష్మీదేవి తన పరిశోధన ఫార్ములాను స్టార్టప్ కంపెనీలకు ఉచితంగా ఇస్తూ... 'వినియోగదారులకు తక్కువ ధరకు ఇవ్వండి. అదే మీరు నాకిచ్చే గొప్ప పారితోషికం' అంటారు. ప్రస్తుతం ఫ్లోరైడ్ బాధిత ఆదివాసీ గ్రామాల కోసం మట్టిలో తులసి ఆకుల పొడి కలిపి కుండలను చేసి ప్రయోగాన్ని విజయవంతం చేశారు. నూజివీడు సమీపంలోని ఆదివాసీ గ్రామాలకు వెళ్లి పంచడానికి కుండలను సిద్ధం చేస్తున్నారు. ఒక సందేహం రావడం, ఆ సందేహానికి సమాధానం కోసం అన్వేషణ. పరిశోధన, ప్రయోగాలతో సమాధానాన్ని రాబట్టడం ఆమె వంతు. ఆ సమాధానంతో సమాజంలోని సమస్యకు పరిష్కారం లభించడం... ఆమె ప్రయోగాల గొప్పతనం. సమాజానికి ఆమె అందిస్తున్న శాస్త్రీయ సేవకు గాను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పురస్కారాలందుకున్న లక్ష్మీదేవి ఈ ఒక్క ఏడాదిలోనే పదికి పైగా సత్కారాలందుకున్నారు.

కాలం తిరిగి రాదు. కాలం విలువైనది. తెలుసు మనకు.
కాని డిజిటల్ చొరబాటు పెరిగాక సమయమంతా ఫోన్‌కే పోయిందా?
ఒక ఇంట్లో భార్య 3 గంటలు, భర్త 3 గంటలు,
పిల్లలు చెరి 3 గంటలు ఫోన్ వాడితే రోజులో 12 విలువైన గంటలు నాశనమైపోతాయి.
2023లో మీ కుటుంబం మొత్తం కనీసం 180 రోజులు ఫోన్‌లో వృథా చేసింది.
2024లో మీ సమయం మీరు పొందగలరా?

2023కు వీడ్కోలు

మీ సమయమంతా ఫోన్‌కే పోయిందా?



ఏదో సినిమాలో 'నేనొక వంద రూపాయల అవినీతి చేస్తే తప్పేంటి?' అని విలన్ అంటే, 'అలా వంద రూపాయల అవినీతి కోటి మంది చేస్తే చిన్న తప్పు అవుతుందా?' అని హీరో ప్రశ్నిస్తాడు.

సేమ్.

'ఇంట్లో కాసేపు ఫోన్ చూస్తే తప్పేంటి?' అని తల్లో, తండ్రో, కొడుకో, కూతురో అనుకోవచ్చు. 'మీ అందరూ కలిసి చాలా టైమ్ వేస్ట్ చేయడం తప్పే' అని సమాధానం చెప్పాల్సి వస్తుంది.

టైమ్‌ను సద్వినియోగం చేస్తే చాలా పనులు అవుతాయి. దుర్వినియోగం చేస్తే చాలా నష్టాలు తప్పక జరుగుతాయి.

• • •

ఇటీవల చాలా స్కూళ్లల్లో పిల్లలు సరిగ్గా ఎగ్జామ్స్ రాయడం లేదని టీచర్లు మొత్తుకుంటున్నారు. దానికి కారణం పిల్లలు ఎగ్జామ్స్‌కు చదవడానికి కూచుని ఫోన్లు చూస్తున్నారని అర్థమవుతోంది. కరోనా వల్ల జరిగిన చాలా నష్టాల్లో పిల్లలకు ఫోన్లు అలవాటు కావడం ఒకటి. వాళ్లు ఫోన్లకు అడిక్ట్ అవడం వారి భవిష్యత్తునే ప్రభావితం చేస్తోంది. పిల్లల్ని ఫోన్లు చూడొద్దని చెప్పే నైతిక హక్కు తల్లిదండ్రులకు ఎప్పుడు వస్తుంది? వాళ్లు ఫోన్లు చూడనప్పుడు. కాని తల్లిదండ్రులు పిల్లల కంటే ఎక్కువగా ఫోన్లకు అలవాటు పడి ఉన్నారు. మానసిక, శారీరక, కౌటుంబిక, ఆర్థిక, అనుబంధ జీవనాలన్నింటికీ ఈ ఫోన్ వల్ల వృథా అవుతున్న సమయం చావు దెబ్బ తీస్తోంది.

• • •

ఫోన్ ఎందుకు? కాల్స్ మాట్లాడేందుకు. ఏ మనిషికైనా రోజులో ఐదారు కాల్స్ మాట్లాడే అవసరం ఉంటుంది. ఉద్యోగాల్లో వృత్తిగతమైన కాల్స్ ఆఫీస్ టైమ్ కిందకే వస్తాయి. కాని ప్రయివేట్ టైమ్‌లో ఫోన్లు- అవసరమైనవి మాత్రమే తీసుకుంటే ఐదారు మించవు. మరి ఫోన్లకు ఇవాళ ఎలా వాడుతున్నారు? ఫోనులోని ఏవేవి మీ సమయాన్ని తీసుకుంటున్నాయి?

1. వాట్సాప్,
2.యూట్యూబ్, 3. రీల్స్
4. ఫేస్‌బుక్, 5. ఓటీటీ యాప్స్
6. 'ఎక్స్'(ట్విటర్) 7.ఇన్‌స్టా

ఇప్పుడు 2023లో వీటి ద్వారా నిజంగా మీరు పొందిన జ్ఞానం ఎంత? ప్రయోజనం ఎంత? లాభం ఎంత? ఆలోచించండి. వీటిని చూడటం వల్ల ఆర్థికంగా ఏమైనా ఉపయోగం జరిగిందా? ఆరోగ్య పరంగా ఏదైనా ఉపయోగం జరిగిందా? ఉద్యోగాలు వచ్చాయా? ప్రమోషన్లు సమకూరాయా? పిల్లలకు ర్యాంకులు వచ్చాయా?

కెరీర్, విద్య కోసం సోషల్ మీడియాను ఉపయోగిస్తే సరే. లేకుండా ఊరికే కాలక్షేపం కోసం ఫోన్‌ను స్క్రోల్ చేస్తూ రోజులు దొర్లించేస్తే ఏం సాధించినట్టు?

• • •

'తేనెలో భార్యాభర్తల ఫొటో చూరితే వారు అన్యోన్యంగా ఉంటారు', 'షూటింగ్ మధ్యలో హీరో హీరోయిన్‌తో ఏమన్నాడో తెలిస్తే షాక్ అవుతారు', 'మా హోమ్‌టూర్‌కు రెడీయా?'... ఇలాంటి వీడియోలు, పిచ్చి నృత్యాల రీల్స్... వీటితో సమయం వృథా అయిపోతోంది ఫోన్ వల్ల. క్రైమ్, సస్పెన్స్, హారర్ వెబ్ సిరీస్‌లు బింజ్‌వాచ్ చేస్తే సమయం మొత్తం వృథా. గేమ్స్‌లో కూరుకుపోతే, ఫోన్‌లో బెట్టింగ్‌లకు అలవాటు పడితే, ఆన్‌లైన్ ట్రేడింగ్‌కు అడిక్ట్ అయితే, పోర్న్ వీడియోలు వదల్లేకపోతే... సమయం వృథా, వృథా, వృథా.

పుస్తకం మనం ఎంచుకుని చదివేది. ఫోన్ అదేం చూపాలనుకుంటే అది చూపేది.

• • •

కుటుంబం మొత్తం కలిసి ఏదైనా రెస్టారెంట్‌కు వెళితే కుటుంబ సభ్యులు నలుగురూ ఫోన్లు చూసుకుంటూ కూచుని ఉంటే కనుక అది ఏ మాత్రం కమ్యూనికేషన్ ఉన్న కుటుంబం కాదు. ప్రతి ఒక్కరూ సంబంధం లేని కంటెంట్‌తో కమ్యూనికేషన్‌లో ఉన్నట్టు. కుటుంబానికి ఇవ్వాల్సిన సమయం, వ్యాయామానికి ఇవ్వాల్సిన సమయం, స్నేహితులను పరామర్శించుకోవడానికి ఇవ్వాల్సిన సమయం, డాక్యుమెంట్స్ చక్కదిద్దుకోవాల్సిన సమయం, బ్యాంకు లావాదేవీలు.. పాలసీలు సరి చేసుకోవాల్సిన సమయం, సంపాదన మెరుగు పర్చుకోవాల్సిన సమయం, డబ్బు ఆదా కోసం వెచ్చించాల్సిన సమయం, పిల్లల్ని చదివించాల్సిన సమయం, భార్యాభర్తలు కలిసి మాట్లాడుకోవాల్సిన సమయం మొత్తం ఫోన్ల వల్ల, సోషల్ మీడియా వల్ల 2023లో ఎంత వృథా అయ్యిందో ఆలోచిస్తే 2024ను సరిగ్గా ఆహ్వానించగలుగుతారు.

2024వ సంవత్సరం విలువైన కాలాన్ని వెంటబెట్టుకుని వస్తోంది. సద్వినియోగం చేసుకోండి.

అప్‌డేట్ అవాల్సిందే!

ఫ్యాషన్




కొత్తగా మెరిసిపోవాలంటే కొత్త డ్రెస్సులు వేసుకోవాల్సిందేనా!
ట్రెండ్‌కు తగినట్టు ఉండాలంటే
మార్కెట్లో రెడీమేడ్‌గా ఉండే వాటిని కొనుగోలు చేయాల్సిందేనా!
ఈ మాటలకు కాలం చెల్లిపోయేలా
వినూత్నంగా ఆలోచన చేస్తున్నారు నేటి మహిళలు
పర్యావరణ అనుకూలంగా ఫ్యాషన్‌లోనూ మార్పులు చేసుకుంటున్నారు.
అప్‌సైక్లింగ్ పేరుతో పాత డ్రెస్సులను, చీరలను కొత్తగా అప్‌డేట్ చేస్తున్నారు.
ఈ యేడాది వచ్చిన ఈ మార్పు రాబోయే రోజులను మరింత
పర్యావరణ హితంగా మార్చేయనున్నారు అనేది ఫ్యాషన్ డిజైనర్ల మాట.




పాత వాటిని కొత్తగా మెరిపించడంలో ఖర్చు కూడా తగ్గుతుంది. పర్యావరణంపై కార్బన్ ఉద్గారాల ప్రభావమూ తగ్గుతుంది. ఈ రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ మన దగ్గర ఉన్న డ్రెస్సులనే కొత్తగా మార్చేయవచ్చు. చిన్నపాటి సృజనతో డ్రెస్సింగ్‌లో మెరుగైన మార్పులు తీసుకురావచ్చు.

డెనిమ్.. ప్యాచ్

పాతవి అనే పేరే గానీ చాలామంది ఇళ్లలో పక్కన పెట్టేసిన డెనిమ్ జాకెట్స్, ప్యాంట్స్, కుర్తాలు.. ఉంటాయి. వాటిని తిరిగి ఉపయోగించుకోవాలంటే రకరకాల మోడల్స్‌ని తయారు చేసుకోవచ్చు. ప్యాచ్‌వర్క్‌తో రీ డిజైనింగ్ చేసి ఓవర్‌కోట్స్ లేదా హ్యాండ్ బ్యాగ్స్ డిజైన్ చేసుకోవచ్చు.

శారీ ఖఫ్తాన్

కుర్తాల మీదకు సిల్క్ ష్రగ్స్ లేదా లాంగ్ ఓవర్ కోట్స్ వాడటం ఇండోవెస్టర్న్ స్టైల్. పాత సిల్క్ లేదా కాటన్ చీరలను కూడా లాంగ్ కోట్స్‌కి ఉపయోగించ వచ్చు. అలాగే, ఖఫ్తాన్ డిజైన్స్‌కి కూడా శారీస్‌ను వాడచ్చు.

పర్యావరణ అనుకూలం

ఆర్గానిక్ కాటన్స్, వీగన్ క్లాత్స్.. స్లో ఫ్యాషన్ కిందకు వస్తాయి. వీటితో చేసే డిజైన్స్‌లో ప్రత్యేకంగా మెరిసిపోవడమే కాదు పర్యావరణ ప్రేమికులుగా అందరి దృష్టిని ఆకర్షిస్తారు.

• • •



మన దగ్గర ఉన్న పాత బట్టలను ఎలా తీసేయాలా అనుకునేవారు కొందరు, అవసరమైన వారికి తక్కువ ధరకు అమ్మదాం అనుకునేవారు మరికొందరు ఉంటారు.

అలాంటివాళ్లకోసం కొన్ని వెబ్‌స్టోర్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ స్టోర్స్ అమ్మకందారుల దగ్గర నుంచి దుస్తులు సేకరించి కావల్సిన వారికి అందజేసే మాధ్యమంగా పనిచేస్తున్నాయి.

వంటిల్లు

టేస్టీ విషెస్

ఇంటిల్లిపాదికి.. బంధువులు, స్నేహితులకు కొత్త సంవత్సరంలో సరికొత్త రుచులను పరిచయం చేస్తూ విష్ చేద్దాం అంటోంది ఈ వారం వంటిల్లు...



స్వీట్ పొటాటో పిజా బాల్స్

కావలసినవి: చిలగడ దుంపలు – అరకేజీ(తొక్కతీసి ముక్కలు తరగాలి); **మటన్ ఖీమా** – అరకప్పు; **చీజ్ తురుము** – ముప్పావు కప్పు; **పీజా సాస్** – రెండు టేబుల్ స్పూన్లు; **గోధుమ పిండి** – ముప్పావు కప్పు; **గుడ్లు** – రెండు(సొనను బాగా కలిపి పెట్టుకోవాలి); **బ్రెడ్ క్రంప్స్** – కప్పు; **నూనె** – డీప్ ఫ్రైకి సరిపడా; **ఉప్పు** – రుచికి తగినంత.

తయారీ: చిలగడ దుంప ముక్కల్ని మెత్తగా ఉడకబెట్టి, చిదుముకోవాలి. ఇందులో మటన్ ఖీమా, చీజ్ తురుము, పీజా సాస్, రుచికి సరిపడా ఉప్పు వేసి కలిపి, బాల్స్‌లా చుట్టి పెట్టుకోవాలి ● గోధుమ పిండి, గుడ్లసొన, బ్రెడ్ క్రంప్స్‌ను వరుసగా పెట్టుకోవాలి. దుంపల బాల్స్‌ను ముందుగా గోధుమ పిండి, తరువాత గుడ్ల సొన, చివరిగా బ్రెడ్ క్రంప్స్‌లో ముంచి డీప్ ఫ్రైచేసుకోవాలి ● బాల్స్ క్రిస్పీగా గోల్డెన్ కలర్‌లోకి మారాక తీసేసి నచ్చిన సాస్‌తో సర్వ్ చేసుకోవాలి.

క్రాబ్ కేక్ పాపర్స్



కావలసినవి: **పీతల గుజ్జు** – అరకేజీ; **బటర్** – రెండు టేబుల్ స్పూన్లు; **స్ప్రింగ్ ఆనియన్ తరుగు** – పావు కప్పు; **ఎర్రక్యాప్సికం తరుగు** – రెండు టేబుల్ స్పూన్లు; **సెలెరీ తరుగు** – రెండు టేబుల్ స్పూన్లు; **కోషర్ సాల్ట్** – రుచికి సరిపడా; **కొత్తిమీర తరుగు** – టేబుల్ స్పూను; **గుడ్డు** – ఒకటి; **సోయా సాస్** – పావు టీస్పూను; **మయనైజ్** – పావు కప్పు; **ఆవ పొడి** – పావు టీస్పూను; **మిరియాల పొడి** – పావు టీస్పూను; **బ్రెడ్ క్రంప్స్** – ఒకటింబావు కప్పులు; **నూనె** – ఒకటిన్నర కప్పులు.

స్పైసీడిప్: **మయనైజ్** – అరకప్పు; **నిమ్మరసం** – టేబుల్ స్పూను; **వెల్లుల్లి రెబ్బ** – పెద్దది ఒకటి (సన్నగా తరగాలి); **చిల్లీ సాస్** – టీస్పూను.

తయారీ: బాణలిలో బటర్ వేసి, కరిగిన తరువాత.. స్ప్రింగ్ ఆనియన్ , క్యాప్సికం, సెలెరీ తరుగు వేసి వేయించాలి ● ముక్కలన్నీ మెత్తబడిన తరువాత పీతల గుజ్జు, కొత్తిమీర తరుగు వేసి వేయించాలి ● ఇది వేగుతుండగానే.. ఒక గిన్నెలో గుడ్డు సొన, సోయా సాస్, మయనైజ్, ఆవపొడి, మిరియాల పొడి వేసి కలుపుకోవాలి ● కలిపిన వెంటనే వేగుతున్న పీతల గుజుజపైన ఈ మిశ్రమాన్ని వేసి ఐదు నిమిషాలు మగ్గనిచ్చి దించేయాలి ● చల్లారాక మీడియం సైజు బాల్స్‌లా చుట్టుకోవాలి. బాల్స్ అన్నీ తయారయ్యాక.. బ్రెడ్ క్రంప్స్‌లో ముంచి కోటింగ్‌లా పట్టించి రిఫ్రిజిరేటర్‌లో పెట్టాలి ● అరగంట తరువాత నూనెలో గోల్డెన్ బ్రౌన్ కలర్‌లోకి మారేంత వరకు ఫ్రై చేస్తే క్రాబ్ కేక్ పాపర్స్ రెడీ ● స్పైసీడిప్ కోసం తీసుకున్న పదార్థాలను గిన్నెలో వేసి కలిపి.. వేడివేడి క్రాబ్ కేక్ పాపర్స్‌తో సర్వ్ చేసుకోవాలి.

పోమోగ్రానేట్ షాంపైన్ సార్బెట్



కావలసినవి: **బ్రూట్ షాంపైన్** – ఒకటిన్నర కప్పులు; **పంచదార** – కప్పు; **లైట్ కార్న్ సిరప్** – టేబుల్ స్పూను; **దానిమ్మ రసం** – ఒకటీ ముప్పావు కప్పులు; **విప్డ్ క్రీమ్** – రెండు టేబుల్ స్పూన్లు; **దానిమ్మ గింజలు** – రెండు టేబుల్ స్పూన్లు.

తయారీ: సాస్‌పాన్‌లో షాంపైన్, కార్న్ సిరప్, పంచదార వేసి మీడియం మంట మీద పంచదార కరిగేంత వరకు మరిగించి, దించిన తర్వాత దానిమ్మ రసం కలపాలి. ఈ మిశ్రమాన్ని రిఫ్రిజిరేటర్‌లో పెట్టాలి ● రెండుగంటల తరువాత మిశ్రమాన్ని ఐస్‌క్రీమ్ మేకర్‌తో బీట్ చేయాలి ● క్రీమ్‌లా మారిన మిశ్రమాన్ని షాంపైన్ గ్లాస్‌లో వేయాలి. పైన విప్డ్ క్రీమ్, దానిమ్మ గింజలతో గార్నిష్ చేస్తే పోమోగ్రానేట్ షాంపైన్ సార్బెట్ రెడీ.

● ముగ్గు-ముచ్చట


ఎస్. శాంతకుమారి
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్

17 చుక్కలు, 3 వరుసలు
అటు ఇటు వదిలి 3 వరకు



ముగ్గులకు ఆహ్వానం

ముగ్గులు పంపవలసిన చిరునామా:
ముగ్గు-ముచ్చట, సాక్షి ఫ్యామిలీ,
సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-34.
ఈ మెయిల్: muggulu.sakshi@gmail.com

నిశ్చయంగా, ఎవరైతే విశ్వసించి సత్కార్యాలు చేస్తారో,
వారి ఆతిథ్యం కొరకు ఫిర్దౌస్ స్వర్గ వనాలు ఉంటాయి. వారందులో
శాశ్వతంగా ఉంటారు. వారు అక్కడి నుండి వేరగుటకు ఇష్టపడరు.
– ఇస్లాం ధర్మం

సాక్షి
శుక్రవారం, 29 డిసెంబర్ 2023

ఇది ఎవరి తప్పు?

ప్రముఖ దర్శకుడు రాజ్‌కుమార్ హిరానీ చిత్రం 'డంకీ' గత గురువారం విడుదలైనప్పుడు, సరిగ్గా అలాంటి కథే కళ్ళ ముందుకొస్తుందని ఆయనా ఊహించి ఉండరు. సరైన విద్యార్హతలు లేకున్నా, సంపాదనకై లండన్‌కు అక్రమంగా వలసపోవాలనుకొనే నలుగురు పంజాబీల చుట్టూ తిరిగే షారుఖ్ ఖాన్ సినిమా అది. ఈ రోజుల్లో అలాంటి కథ ఏ మేరకు ప్రాసంగికమంటూ కొందరు స్తనశల్య పరీక్ష చేస్తున్నవేళ, యాదృచ్ఛికంగా అచ్చంగా ఆ సినిమాలో లానే, ఇంకా చెప్పాలంటే అంతకు మించిన రీతిలో భారతీయ అక్రమ వలసల ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి నికరాగ్వా వెళ్ళాల్సిన ప్రత్యేక విమానం ఇంధనం నింపుకోవడానికి ఫ్రాన్స్‌లో ప్యారిస్‌కు 150 కి.మీ.ల దూరంలోని వాత్రీ విమానాశ్రయంలో ఆగినప్పుడు ఊహించని విషయం బయటపడింది. విమానంలో మనుషుల అక్రమ రవాణా సాగుతున్నట్టు ఉప్పందడంతో ఫ్రాన్స్ పోలీసులు బరిలోకి దిగేసరికి, అమెరికాకు అక్రమంగా పోవాలనుకున్నవారి ఆశ అడియాస అయింది. పక్కన తోడెవరూ లేని 11 మంది మైనర్లతో సహా మొత్తం 303 మంది విమాన ప్రయాణికుల్లో అత్యధికులు భారతీయులే. భారత్ నుంచి నేటికీ భారీగా సాగుతున్న అక్రమ వలసలకు ఇది మచ్చుతునక.

వివిధ దేశాలకు అక్రమ వలసలు కొత్త కాదు. కానీ ఈ పద్ధతిలో, ఇంత భారీ సంఖ్యలో జరగడం మాత్రం కొత్తే. నికరాగ్వా వీసా మాత్రమే ఉన్నప్పటికీ వారిని అక్రమంగా అమెరికా పంపాలనేది పథకమనీ, ఈ వ్యవహారం నడిపిన ఇద్దరు అనుమానితుల్ని ఫ్రాన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారనీ, ప్రయాణికుల్లో పాతిక మంది శరణార్థులుగా ఆశ్రయం కోరారనీ వార్త. ఇక, మిగిలిన 276 మంది మంగళవారం ముంబయ్‌కి విమానంలో సురక్షితంగా తిరిగొచ్చారు. వ్యవహారం ఇంతటితో ముగిసినట్టనిపిస్తున్నా, అసలు కథ ఇప్పుడే ఉంది. రొమేనియా దేశపు ప్రైవేట్ కంపెనీ నడుపుతున్న విమానంలో ఈ అక్రమ వలస యానం వెనుక అసలు ఉన్నదెవరు? అమెరికా ఆశ చూపి అమాయకులకు టికెట్లు, వీసాలు ఏర్పాటు చేసిన ప్రయాణ ఏజెన్సీలేమిటి? ఈ 'డాంకీ/ డంకీ రూట్' (అక్రమ ప్రయాణమార్గం), ప్రత్యేక విమానాలను ఖరారు చేసిందెవరు? ఇలాంటి అనేక విషయాల దర్యాప్తు మిగిలే ఉంది. నికరాగ్వా చేరకముందే, ఫ్రాన్స్‌లో పోలీసులు అదుపులోకి తీసుకొనేసరికి కొందరు శరణార్థులుగా ఆశ్రయం కోరడం అచ్చంగా 'డంకీ' సినిమాలోని సన్నివేశాలను గుర్తు చేస్తుంది.

నిజానికి, అమెరికాలోని అక్రమ వలస జనాభా విషయంలో మెక్సికో, ఎల్ సాల్వడార్ తర్వాత మూడో స్థానం భారత్‌దే. 2021 నాటి ప్యూ రిసెర్చ్ సెంటర్ నివేదిక ఈ వాస్తవం వెల్లడించింది. భారతీయ అమెరికన్లలో దాదాపు 7.25 లక్షల మంది అక్రమ వలసదారులే! మరో మాటలో – అమెరికాలోని ప్రతి ఆరుగురు భారతీయ అమెరికన్లలో ఒకరు సరైన పత్రాలు లేకుండా ఆ దేశంలో ఉంటున్నవారే! గమనిస్తే, ఒక్క 2022– 23లోనే 96,917 మంది భారతీయులు అక్రమ వలసదారులుగా అమెరికాలో ప్రవేశించే ప్రయత్నం చేశారు. అంతకు మునుపటి ఏడాదితో పోలిస్తే, అది 51.61 శాతం ఎక్కువ. వీరిలో దాదాపు 41 వేల మందికి పైగా మెక్సికన్ సరిహద్దు మార్గం గుండా అమెరికాలోకి వెళ్ళాలని చూశారు. ఎలాగైనా సరే అగ్రరాజ్యపు సందిట్లోకి చేరాలనుకొనే వారికి ప్రయాణ పత్రాలు సులభంగా పుట్టే నికరాగ్వా వాటమైన మజిలీ. మధ్య అమెరికాలోని ఆ అతి పెద్ద దేశం మీదుగా వలస పోతున్నారు. మెక్సికో, కెనడాల నుంచి అమెరికాలోకి ప్రవేశించే ప్రయత్నంలో పలువురు భారతీయులు ప్రాణాలు కోల్పోయిన వార్తలు ఇటీవల అనేకం వచ్చాయి.

అసలింతమంది భారతీయులు విదేశాలకు వలస పోవాలని ఎందుకనుకుంటున్నట్టు? భారతీయ అమెరికన్ కుటుంబ సగటు ఆదాయం లక్షా 30 వేల డాలర్లు. స్వదేశంలో సరైన ఉపాధి, ఉద్యోగాలు లేక అధిక శాతం మంది విదేశాల వైపు చూస్తున్నారు. అమెరికా, కెనడా లాంటి చోట్ల మెరుగైన ఆదాయం, ఆనందమయ జీవితాలను వెతుక్కుంటూ, 'డాంకీ/ డంకీ రూట్'లోనైనా సరే అక్కడకు చేరిపోవాలని ఆరాటపడుతున్నారు. చిత్రమేమిటంటే, తాజాగా దొరికిన లెజెండ్ ఎయిర్‌లైన్స్ విమానంలో అధిక శాతం మంది పాశ్చాత్య సమాజంతో దీర్ఘకాలిక సంబంధమున్న సంపన్న రాష్ట్రాలైన పంజాబ్, గుజరాత్‌ల వారే! ఇప్పటికే విదేశాల్లో స్థిరపడ్డవారు సొంత భాష, ప్రాంతానికి చెందిన ఈ అక్రమ వలసదారులకు అండగా, సురక్షిత ఆశ్రయంగా మారడం సహజమే.

సంపన్న దేశాల్లో శ్రామికశక్తి లోటును భర్తీ చేయడానికి మనుషులు కావాలి కానీ, సాంస్కృతిక అంతరాల రీత్యా అక్కడ వలసదారులకు లభించే గౌరవం ఎంత అన్నది చర్చనీయాంశమే. దేశాల సరిహద్దులు చెరిపేసిన ప్రపంచీకరణ వ్యాపారంలో జరిగిందే తప్ప, ఇప్పటికీ వ్యక్తులను అనుమతించడంలో, ఆదరించడంలో కాలేదన్నది నిష్ఠురసత్యం. ఏ దేశానికి ఆ దేశం తనవైన నియమ నిబంధనలు పెట్టుకోవడం సహజమే. అయితే, ఉన్న ఊరినీ, కన్నతల్లినీ వదిలేసి, మెరుగైన జీతం, జీవితం కోసం మనవాళ్ళు గల్ఫ్ నుంచి అమెరికా దాకా వివిధదేశాలకు వలసపోతున్న తీరుకు కారణాలపై సమాజం, సర్కారు పెద్దలు ఇప్పటికైనా దృష్టి సారించాలి. భవిష్యత్తు అనిశ్చితమని తెలిసినా సరే, ఎండమావుల వెంటపడి ప్రాణాల్ని పణంగా పెడుతున్న భారతీయ శ్రామికశక్తికి ఇక్కడే ఎందుకు సలక్షణ జీవనమార్గం చూపించలేకపోతున్నామో ఆలోచించాలి. దూరపుకొండల వైపు ఆశగా చూస్తున్న అమాయకులను బుట్టలో వేసుకొని, కళ్ళ ముందు గాలి మేడలు చూపెడుతున్న ఏజెంట్ల వ్యవస్థను పసిగట్టాలి. ప్రాణాంతక అక్రమ వలసలకు ప్రోత్సహిస్తున్న వారి పనిపట్టాలి. ప్రాచీన కాలపు బానిస వ్యాపార వ్యవస్థకు ఆధునిక రూపాంతరమైన మానవ అక్రమ రవాణా వ్యవహారానికి అడ్డుకట్ట వేయాలి. తాజా విమానయాన ఉదంతం అందుకు ఓ మేలుకొలుపు.

సస్పెండ్ చేస్తే సరిపోతుందా?

డిసెంబరు 21న జరిగిన భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) ఎన్నికల్లో, మొత్తం పురుషులతో కూడిన 15 మంది సభ్యుల సంఘాన్ని ఎన్నుకున్నారు. వీరిలో 13 మంది సమాఖ్య మాజీ అధ్యక్షుడు, లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ సింగ్ విధేయులే. ఫలితాలు వెలువడిన తర్వాత విజేత ప్యానెల్ ప్రవర్తించిన తీరు, కొన్ని నెలల క్రితం బ్రిజ్ భూషణ్‌పై తీవ్రంగా పోరాడిన రెజ్లర్లనే కాకుండా, వారి సాహసోపేత పోరాటానికి మద్దతిచ్చిన వారిని కూడా దిగ్భ్రాంతికి గురి చేసింది. సామాజిక నిషేధాలను ధిక్కరించి క్రీడల్లో పాల్గొనేలా తమ కుమార్తెలను ప్రోత్సహిస్తున్నవారు ఈ సంక్లిష్ట స్థితిలో తీవ్రంగా ప్రభావితమయ్యారు. అయితే, ఈ కొత్త సమాఖ్యను క్రీడా మంత్రిత్వ శాఖ నాటకీయంగా సస్పెండ్ చేసింది. కానీ క్రీడల్లో మహిళల భద్రతపై ఇప్పటికే సన్నగిల్లిన ప్రజా విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి ఇది మాత్రమే సరిపోతుందా?



భారత రెజ్లింగ్ సమాఖ్యకు బ్రిజ్ భూషణ్ సింగ్ విధేయులే ఎన్నిక కావడం, అనంతరం వారి ప్రవర్తనతో తీవ్ర వేదనకు గురైన ఒలింపియన్ సాక్షి మాలిక్ రెజ్లింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించింది. మరో ఒలింపియన్ బజరంగ్ పునియా తన ప్రతిష్ఠాత్మక పద్మశ్రీని వెనక్కు ఇచ్చేస్తానని చెబుతూ ప్రధానికి లేఖ రాశాడు. అతని తర్వాత, మూడుసార్లు డెఫ్లింపిక్స్ (బధిరుల ఒలింపిక్స్) బంగారు పతక విజేత, 'గూంగా పహిల్వాన్'గా ప్రసిద్ధి చెందిన రెజ్లర్ వీరేందర్ సింగ్ కూడా సంఘీభావంగా తన పద్మశ్రీని వెనక్కు ఇచ్చేశాడు.

మల్లయోధుల్లో ఈ తీవ్రమైన ప్రతిచర్యలను ప్రేరేపించినది ఫెడరేషన్ ఎన్నికల ఫలితం మాత్రమే కాదు. తన ఆశ్రితుడు, భారత రెజ్లింగ్ సమాఖ్య నూతన అధ్యక్షుడు అయిన సంజయ్ సింగ్‌తో కలిసి నిలబడి... తన మద్దతుదారులతో మెడలో భారీ పూలదండలు వేయించుకుని, విజయ చిహ్నాన్ని రెపరెపలాడించిన బ్రిజ్ భూషణ్ ప్రవర్తన రెజ్లర్లను తీవ్రంగా స్పందించేలా చేసింది. దీనికి తోడుగా, బ్రిజ్ భూషణ్ కుమారుడు 'దబ్‌దబా థా... దబ్‌దబా రహేగా' (ఆధిపత్యం వహించాం, ఆధిపత్యం వహిస్తాం) అని రాసివున్న ప్లకార్డును పట్టుకోవడం పుండు మీద కారం జల్లింది. ఈ మొత్తం పరిణామాలు, విజేతల అవాంఛనీయ ప్రవర్తన... క్రీడలకు, పౌర సమాజానికి ఇబ్బంది కలిగించే ధోరణిని సూచిస్తున్నాయి. దేశంలో క్రీడాకారిణుల భద్రతకు సంబంధించి ప్రత్యేకంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

ఊహించిన ఫలితమే!

ఈ ఎన్నికలకు నిజమైన అర్థం ఏమిటి? మహా అయితే 50 మంది ఓటర్లతో కూడిన ఎలక్టోరల్ కాలేజీని నిర్వహించడం బ్రిజ్ భూషణ్‌కు కష్టమైన పనేం కాదు. పైగా అతను అధికార బీజేపీకి చెందిన శక్తిమంతమైన పార్లమెంటు సభ్యుడు. అందుకే ఈ ఎన్నికల ఫలితాలు ఊహించనివేం కాదు. కాకపోతే ఈ విజయానికి చెందిన వికార ప్రదర్శన, లైంగిక వేధింపుల కేసులకు సంబంధించి బ్రిజ్ భూషణ్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న మల్లయోధుల ప్రజా ఉద్య మానికి వ్యతిరేక క్లైమాక్స్‌గా వచ్చింది.

జంతర్ మంతర్ వద్ద జరిగిన మల్లయోధుల ప్రత్యేక ఆందోళన చెరగని ముద్ర వేసింది. మహిళలపై లైంగిక వేధింపులు, కుస్తీ పోటీల్లోని ప్రబలమైన అనారోగ్యకర ధోరణి వంటి వాటిని ప్రధాన వేదికపైకి తీసుకురావడంలో ఇది విజయం సాధించింది. మొత్తం జాతి మనస్సాక్షిని కదిలించడంలో 2023లో అత్యంత అద్భుతమైన నిరసన ఉద్యమాలలో ఒకటిగా నిలిచింది. బజరంగ్ పునియాతో పాటు ఇద్దరు మహిళా రెజ్లర్లు సాక్షి మాలిక్, వినేశ్ ఫోగట్ చూపిన అద్భుతమైన సంకల్పం, మహిళా సంస్థల నుండి అపూర్వమైన సంఘీభావాన్ని ఆకర్షించింది. రైతు సంఘాలు, క్రీడాకారులు, ఖాప్ పంచాయితీలు, విద్యార్థులు సహా పలు రకాల సామాజిక సంస్థలు సంఘీభావంగా నిలిచాయి.

నిరసనను అణచివేసేందుకు పాలక యంత్రాంగం ప్రదర్శించిన మొరటుదనం, పోలీసుల అణచివేత విఫలమవడంతో, కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఆందోళన చేస్తున్న రెజ్లర్లతో చర్చలు జరపవలసి వచ్చింది. బ్రిజ్ భూషణ్‌పై కోర్టులో ఛార్జిషీట్ సమర్పిస్తామనీ, అతని సన్నిహితులు రాబోయే ఎన్నికలలో భారత రెజ్లింగ్ సమాఖ్యను స్వాధీనం చేసుకోకుండా చేస్తామనీ హామీ ఇవ్వాల్సి వచ్చింది. కానీ రెండు అంశాలలోనూ మల్లయోధులు మోసపోయారు. మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన నేరాల కింద విచారణ జరిపి దోషిగా తేలేందుకు సరిపడే స్థాయిలో బ్రిజ్‌భూషణ్‌సింగ్‌పై కేసు నమోదైంది. కానీ మైనర్ ఫిర్యాదుదారుల్లో ఒకరిని తన అభియోగాన్ని ఉపసంహరించుకునేలా ప్రభావితం చేశాడని అతడిపై ఆరోపణ వచ్చింది. అలా ఉపసంహరించుకోనట్లయితే పోక్సో చట్టం కింద కచ్చితంగా అతడు అరెస్టు అయ్యే అవకాశం ఉండేది.

నిబంధనలను ఉల్లంఘించి...

అదేవిధంగా, ఎన్నికల ఫలితాల ప్రకటన తర్వాత వారి విజయ హాసాలను చూసినప్పుడు, బ్రిజ్ భూషణ్, అతని అనుచరుల ఉడుంపట్టు నుండి రెజ్లింగ్ సమాఖ్యను విడిపిస్తానన్న రెండవ హామీని కూడా ప్రభుత్వం వమ్ము చేసినట్లు తేలింది. జూనియర్ నేషనల్ రెజ్లింగ్ టోర్నమెంట్ వేదికగా ఉత్తరప్రదేశ్‌లోని గోండాలోని నందిని నగర్‌ను ఖాయం చేయడం కూడా వారి అహంకారానికి నిదర్శనం. ఇది బ్రిజ్ భూషణ్ సొంత నియోజకవర్గం పరిధిలోకి వచ్చే ప్రదేశం. చాలా మంది అమ్మాయిలు అక్కడికి వెళ్లడానికి భయపడుతున్నట్లుగా సాక్షి మాలిక్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసింది. బ్రిజ్ భూషణ్ తన సత్తాను బహిరంగంగా ప్రదర్శించడం, జాతీయ టోర్నమెంట్‌ల వేదికను నిర్ణయించడంలో నియమాలు, నిబంధనలను ఉల్లంఘించడంపై అవార్డులు గెలుచుకున్న క్రీడాకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు కొత్తగా ఎన్నికైన భారత రెజ్లింగ్ సమాఖ్యను సస్పెండ్ చేయాల్సిందిగా ఇది క్రీడా మంత్రిత్వ శాఖపై ఒత్తిడిని పెంచింది.

భారత రెజ్లింగ్ ఫెడరేషన్ నూతన బాడీ ఆకస్మిక సస్పెన్షన్ కారణంగా, బహుశా తాత్కాలికంగానైనా విజేతల ఆనందం ఆవిరైపోయినట్లు కనిపిస్తోంది. మరోవైపున బ్రిజ్ భూషణ్ శిబిరం ఈ ఎన్నికల ఫలితాలను కొత్తగా నిర్వచించడానికి ప్రయత్నించింది. తాము అమాయకులమని చేస్తూవచ్చిన వాదనలకు తగిన నిరూపణగా, ఇది కేవలం రాజకీయ ఉద్దేశ్యాలతో ప్రభావితమైనదిగా చూపేందుకు వాళ్లు ప్రయత్నించారు.

జ్యూడీషియల్ కస్టడీలో ఉంచాలి

ఏమైనా, సామాజిక నిషేధాలను ధిక్కరించి క్రీడల్లో పాల్గొనేలా తమ కుమార్తెలను ప్రోత్సహిస్తున్నవారు ప్రస్తుత సంక్లిష్ట స్థితిలో తీవ్రంగా ప్రభావితమయ్యారు. క్రీడల్లో మెరుగైన కెరీర్‌లు, ఉద్యోగావకాశాలు, వారు గెలిచిన పతకాలతో వచ్చే కీర్తిని చూసిన గ్రామీణ ప్రాంతాల్లోని చాలామంది తల్లిదండ్రులు తమ కుమార్తెలను క్రీడలను వృత్తిగా స్వీకరించేలా మొగ్గు చూపారు. కానీ ఇటీవలి నెలల్లో జరిగిన సంఘటనలు కచ్చితంగా వారి విశ్వాసాన్ని సడలించాయి. ఈ నేపథ్యంలో ఎన్నికైన సంఘాన్ని కేవలం సస్పెండ్ చేయడం క్రీడల్లో మహిళల భద్రతపై ఇప్పటికే సన్నగిల్లిన ప్రజా విశ్వాసాన్ని పునరుద్ధరించదు. కొనసాగుతున్న పోరు ఎలాంటి మలుపు తిరుగుతుందో నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. బ్రిజ్ భూషణ్‌పై బీజేపీ ఎటువంటి క్రమశిక్షణ చర్యా తీసుకోలేదనీ, సుప్రీం కోర్టు ఆదేశించే వరకూ ఢిల్లీ పోలీసులు కేసు కూడా నమోదు చేయలేదనీ ప్రజలకు స్పష్టమైంది. న్యాయమైన విచారణ జరిగేలా, ఫిర్యాదుదారులపై ప్రభావం చూపకుండా నిరోధించడానికి నిందితుడిని జ్యుడీషియల్ కస్టడీలో ఉంచడం అవసరం.

అన్ని క్రీడా సమాఖ్యలు సమగ్రమైన, సంపూర్ణమైన పరివర్తనల దిశగా తీవ్రమైన చర్యలు తీసుకోవడం అవశ్యం. మహిళల ప్రవేశాన్ని నిరోధించకుండా ఉండేలా ఒక ప్రత్యేక క్రీడా విధానం కావాలి. ఇటువంటి సమూలమైన మార్పునకు విస్తృత ప్రాతిపదికన ప్రచారం అవసరం. ఇందులో భాగస్వాములందరూ మరింత ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా, జవాబుదారీగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనలో మల్లయోధులు ప్రదర్శించిన స్ఫూర్తిని, బలాన్ని ఏకీకృతం చేయడం, మరింతగా విస్తరించడం అవసరం.

– జగమతీ సాంగ్వాన్, వాలీబాల్ క్రీడాకారిణి, భీమ్ అవార్డు తొలి మహిళా గ్రహీత, ఐద్వా జాతీయ ఉపాధ్యక్షురాలు;
– ఇంద్రజీత్ సింగ్, ఆల్ ఇండియా కిసాన్ సభ ఉపాధ్యక్షుడు

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

మంచి మనిషి



విజయకాంత్ మనతో లేరు. ఆయన నాకు మంచి స్నేహితుడు, మంచి నటుడు, అద్భుతమైన మనిషి. సినిమా కుటుంబానికీ, సినీ ప్రేమికులకూ, వ్యక్తిగతంగా నాకూ ఆయన లేని లోటు లోతుగా తెలుస్తోంది. ఆయన కుటుంబం, స్నేహితులకు నా హృదయపూర్వక నివాళి.

– మమ్ముట్టి, నటుడు

బుడగే పదిలం



బుడగలో జీవించడమే ఇండియాలో నయం. బాగా చదువు, కష్టపడు, డబ్బు సంపాదించు, గేటెడ్ కమ్యూనిటీలో ఉండు, మూకలు లోపలికి రాకూడదని ప్రార్థించు. ఎందుకంటే ద్వేషానికి విచక్షణ ఉండదు. మతం, ప్రాంతం, భాష... ఏదో ఒకటి. వాళ్లకు దొరక్కుండా ఉండటమే నీకు మిగిలిన ఆశ.

– శ్రీధర్ వి., స్టాండప్ కమెడియన్

సమష్టి వైఫల్యం



పేదరికం అనేది వ్యక్తిగత వైఫల్యం కాదు; అది వ్యవస్థ, సామాజిక వైఫల్యం. ఆ సమస్య ప్రభుత్వ విధానాల వల్ల స్థిరీకరించబడుతుంది. కానీ భారత సంపన్నులు ఏసీ క్యాబిన్లలో 24 గంటలూ కూర్చుంటూ, రోజుకు పన్నెండు గంటలకు మించి పనిచేసే పేద, మధ్యతరగతి జనాలు సోమరిపోతులని నిందిస్తుంటారు.

– అద్వైద్, క్రానికలర్

దివ్యమైన రుచి



జీవితంలో ఒక్క సారైనా దివ్యమైన ఖీర్/ పాయసం రుచి చూడకపోతే అది విషాదం. పాయస్, కృసర్ రెండూ భారత ప్రాచీన అంత్య ఖాద్యాలు (డిజెర్ట్స్). రామాయణం, మహా భారతం, సుశ్రుత సంహితల్లో కూడా వీటి ప్రస్తావన ఉంది. దేవుడి అమృతాన్ని మనం ఆనందించాలి.

– సావిత్రీ ముముక్షు, పరిశోధకురాలు

మంచి తెలుగోళ్లు



కన్నడిగులు, తమిళ వాళ్లలా తెలుగు వాళ్లకు భాషా గర్వం లేదా? లేక, వాళ్లు మంచి జనాలా? హైదరాబాద్‌లో తెలుగు మాట్లాడలేదని ఉత్తర భారతీయుల్ని ఎవరైనా బెదిరించినట్టుగా ఎప్పుడూ వినలేదు.

– నమ్రత, వ్యాఖ్యాత

దూకుడు పోరాటాలే అందలం ఎక్కిస్తాయా?

అభిప్రాయం



శ్యామ్ సుందర్ వరయోగి

దేశంలో గత కొన్ని దశాబ్దాలుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే అగ్రెసివ్ పోరాటాలూ, రాజకీయాలే ఆయా రాజకీయ పార్టీలను అందలం ఎక్కిస్తాయా అని అనిపిస్తోంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిజాయితీగా దూకుడు (అగ్రెసివ్)గా పోరాడిన పార్టీలనే ఓటర్లు ఆదరిస్తారని పలు ఎన్నికలు నిరూపిస్తున్నాయి. బీజేపీ చేపట్టిన రామజన్మ భూమి ఉద్యమం, అయోధ్య రథయాత్ర, అస్సాం గణ పరిషత్ రాజకీయాల నుంచి మొదలు పెట్టి ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దాకా నిశితంగా పరిశీలిస్తే ఈ సంగతి విదితమవుతుంది.



1984 సాధారణ ఎన్నికలలో కేవలం 2 సీట్లు మాత్రమే సాధించిన బీజేపీ అప్పటి దాకా విశ్వ హిందూ పరిషత్, హిందూ సంఘాలు నిర్వహిస్తున్న అయోధ్య ఉద్యమానికి బహిరంగంగా మద్దతు పలికింది. అప్పటి బీజేపీ అధ్యక్షుడైన లాల్ కృష్ణ అద్వానీ చేపట్టిన అయోధ్య రథయాత్ర దేశంలో సంచలనం రేపింది. అద్వానీతో పాటు అనేకమంది కార్యకర్తలు అరెస్ట్ అయ్యారు. తదనంతర పరిణామాలు ఆ పార్టీని కేంద్రంలోనూ, పలు రాష్ట్రాల్లోనూ అధికారంలోకి తీసుకువచ్చాయి.

ఈశాన్య రాష్ట్రమైన అస్సాంలో కూడా అగ్రెసివ్ రాజకీయాలే 'అస్సామ్ గణ పరిషత్'ను అధికారంలోకి తీసుకువచ్చాయి. అస్సాంలోకి విచ్చలవిడిగా జరుగుతున్న బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదార్లకు వ్యతిరేకంగా 'ఆల్ అస్సాం స్టూడెంట్స్ యూనియన్' (ఆసు) ఉద్యమించింది. ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో ఆసు ప్రఫుల్ల కుమార్ మహంత నేతృత్వంలో 'అస్సాం గణ పరిషత్ (ఏజీపీ) పేరుతో రాజకీయ పార్టీగా ఆవిర్భవించి అస్సాంలో అనతి కాలంలోనే అధికారంలోకి వచ్చింది. మహంత చేపట్టిన విద్యార్థి ఉద్యమానికి ప్రేరేపితులైన అస్సాం ప్రజానీకం ఆయన నేతృత్వంలోని అస్సాం గణ పరిషత్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతుగా నిలిచారు. అలాగే పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎమ్‌సీ) అధినేత్రి మమతా బెనర్జీ తన దూకుడుతనంతో కూడిన రాజకీయ ఉద్యమాలతోనే దశాబ్దాలుగా ఏకఛత్రాధిపత్యంగా ఏలిన కమ్యూనిస్టులను ఓడించారు.

రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ తొలి అసెంబ్లీ ఎన్నికల్లో సమైక్యాంధ్రకు 'రెండు కళ్ల సిద్ధాంతం'తో పరోక్ష మద్దతు తెలిపిన తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ తదితర పక్షాలను వెనక్కినెట్టి అధికారాన్ని చేపట్టింది. అయితే ప్రజా సమస్యలను తెలుసుకుంటూ నాటి తెలుగు దేశం పాలనను ఎండగడుతూ పాదయాత్ర చేసిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రజల మనసు గెలుచుకున్నారు. ఫలితంగా మలి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి అధికారం అప్పగించారు.

ఇక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించిన టీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రం ఏర్పాటు తర్వాత వరుసగా రెండు సార్లు తెలంగాణ ప్రజలు అధికారాన్ని కట్ట బెట్టడం గమనార్హం. ఆ పార్టీ చేసిన అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల ముందు ఎండగట్టిన బీజేపీ పోరాటాల ద్వారా ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగింది. నాటి తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడైన బండి సంజయ్ చేపట్టిన 'మహా సంగ్రామ పాదయాత్ర'తో బీజేపీ గ్రామీణ ప్రాంతాల్లో కూడా బాగా బలపడింది. నిరుద్యోగులు, ఉద్యోగులు ఆర్టీసీ కార్మికులు, టీచర్లు వంటి వారి సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసింది. దీంతో దుబ్బాక, హుజూరాబాద్ ఉపఎన్నికలతోపాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీకి అనూహ్య విజయాలను ప్రజలు అందించారు. అయితే అసెంబ్లీ ఎన్నికల ముందు బండి సంజయ్‌ను పార్టీ అధ్యక్ష స్థానం నుంచి బీజేపీ కేంద్ర నాయకత్వం మార్చింది. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వచ్చిన ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను ఎదుర్కొనేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ప్రజలను నమ్మించడంలో సఫలీకృతులయ్యారు. గతంలోని కాంగ్రెస్ నాయకుల కంటే విభిన్నమైన రీతిలో పార్టీని ఉద్యమ పంథాలో ముందుకు నడిపి రాష్ట్రంలో ఇతర పక్షాల మద్దతు అవసరం లేకుండానే 64 సీట్లు సాధించి ముఖ్యమంత్రి అయ్యారు.

ఈ విధంగా కేంద్రంలో కాని, రాష్ట్రాల్లో కాని ప్రజ లపక్షాన నిలిచి దూకుడుగా రాజకీయాలు చేసిన పార్టీలనే ప్రజలు అందలం ఎక్కిస్తారని తేటతెల్లమవుతోంది.

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి.
ఈ–మెయిల్: editpage@sakshi.com

కపటపు పొత్తుల ఎత్తులు... చిత్తు!

అభిప్రాయం



పూనూరు గౌతమ్ రెడ్డి

మరో మూడు మాసాల్లో ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నికల సమర శంఖారావం వినిపించనుంది. ఈ నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ గెలుపు సాధ్యాసాధ్యాలను విశ్లేషించుకుంటున్నాయి. గెలుపు గుర్రాలకు టిక్కెట్లు కూడా ఖరారు చేసే పనిని వేగవంతం చేస్తున్నాయి. అధికార వైసీపీ తన అభ్యర్థుల ప్రకటనను రెండు వారాల క్రితం నుండే ప్రారంభించింది. దీనిని దృష్టిలో పెట్టుకున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కూడా అభ్యర్థుల ఎంపికపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాయి. ఈ క్రమంలో ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఏపీ రాజకీయాల్లో అడుగు పెట్టారు. అది కూడా తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వడానికి మాత్రమే. ఇప్పుడు ఈ రెండు పార్టీల మధ్య ఇదే అసలు సమస్యగా మారినట్లు కనిపిస్తోంది.

సీఎం అభ్యర్థి ఎవరు అన్నదానిపై ఉన్న సందిగ్ధాన్ని పటాపంచలు చేస్తూ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేష్ ముఖ్యమంత్రి అభ్యర్థి చంద్రబాబేననీ, ఇందులో రెండో ఆలోచనే లేదనీ చెప్పారు. అందుకు పవన్ కూడా అంగీకరించారని అన్నారు. దీంతో ఇప్పటి వరకూ 'సీఎం ... సీఎం ...' అంటూ గొంతు చించుకుని నినాదాలు చేసిన జనసైనికులు నోరెళ్లబెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. లోకేశ్ బాహాటంగా సీఎం అభ్యర్థిని ప్రకటించినా... జనసేనాని మాత్రం కిమ్మనకుండా ఉండి పోవడంతో రాష్ట్రంలో ఆ పార్టీని నమ్ముకున్న సామాజికవర్గ నేతలు, కార్యకర్తల్లో నైరాశ్యం నెలకొంది.

ఇదిలా ఉండగా పీకే వ్యూహాలు మొట్ట మొదటిగా జనసేన పార్టీపైనే ప్రయోగించడం మొదలుపెట్టారన్న వాదన ఇపుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. లోకేశ్ ఇంత బాహాటంగా చంద్రబాబే సీఎం అని చెప్పడానికి ప్రశాంత్ కిశోర్ సలహానే కారణమని అంటున్నారు. ఇప్పటికే తెలంగాణ ఎన్నికల్లో జనసేనను బరిలోకి దింపి కనీసం డిపాజిట్లు కూడా రాకుండా చేసిన చంద్రబాబు వ్యూహానికి ఇప్పుడు ప్రశాంత్ కిశోర్ సలహా మరింతగా ఉపయోగపడిందని అంటున్నారు. పవన్ కల్యాణ్‌ను జీరో చేయడం ద్వారా వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ ప్రభావం ఏమీ ఉండబోదని, వచ్చే సీట్లన్నీ కేవలం తెలుగుదేశం, చంద్ర బాబు ఇమేజ్‌తోనే వచ్చాయని ప్రజల్లోకి, పార్టీ కేడర్‌లోకి తీసుకెళ్లడంలో ప్రశాంత్ కిశోర్ సూచన గన్ షాట్‌గా పనిచేసిందన్నది విశ్లేషకుల మాట.

నిన్న మొన్నటి వరకూ టిక్కెట్ల కేటాయింపు అంశంలో జనసేనాని అలిగితే చంద్రబాబు ఆయన ఇంటికి వెళ్లినట్లు ప్రచారం జరిగింది. తెలుగుదేశం – జనసేన పొత్తులో భాగంగా తమకు దక్కాల్సిన సీట్లు పోతున్నాయన్న బాధ తెలుగు తమ్ముళ్లలో ఉంది. ఇక జనసేనానిని నమ్ముకుంటే తమ రాజకీయ భవిష్యత్తు అంధకార బంధురమే అన్న ఆందోళన కూడా జనసేన కార్యకర్తల్లో కనిపిస్తోంది. ఇప్పటికే



తెలంగాణ ఎన్నికల్లో కనీసం డిపాజిట్లు కూడా దక్కని పార్టీ ఆంధ్రలో కూడా అదే పరిస్థితి ఉంటుంది తప్ప గెలిచే అవకాశాలు ఉండవని వ్యూహాత్మకంగా ఒక వాదనను తెలుగు దేశం పార్టీకి చెందిన సీనియర్లు పార్టీ కేడర్‌లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఒక పథకం ప్రకారం జనసేనను పలుచన చేశారని తెలుగుదేశం పార్టీ వ్యవహార శైలిపై జనసేన పార్టీ నేతలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు.

తమ అధినేత పవన్‌ను సీఎంగా చూడాలన్న అభిలాష నెరవేరకుండా ఉండేందుకు చంద్రబాబు కుయుక్తులు పన్నుతున్నారని జనసైనికులు ఆరోపిస్తున్నారు. సీట్ల సర్దుబాటు అంశంపై కూడా తెలుగుదేశం పార్టీ ఇంతకు ముందొకసారి 28 అసెంబ్లీ సీట్లతో పాటు రెండు లేదా మూడు పార్లమెంటు స్థానాలంటూ మీడియాకు లీకులిచ్చి తమను, తమ పార్టీని తక్కువగా జనానికి చూపిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా అసెంబ్లీకి 20 సీట్లు మాత్రమే ఇస్తామంటూ చంద్రబాబు చెబుతున్నారన్న ప్రచారాన్ని కూడా సోషల్ మీడియా వేదికగా చేస్తూ వస్తున్నారని ఆరోపిస్తున్నారు. సీట్ల సర్దుబాటు అంశంపై పవన్ కినుక వహిస్తే వచ్చే ఎన్నికల్లో జరగబోయే నష్టాన్ని ముందుగానే అంచనా వేసిన చంద్రబాబు పవన్‌ను కలిసి బుజ్జగింపు ప్రయత్నాలు చేశారని అంటున్నారు. అసలు పవన్ లక్ష్యాన్ని మరిచారా, లేక పవన్ సీఎం కాకుండా ఉండేందుకు చంద్రబాబు వేసిన ఎత్తుగడకు పవన్ గురయ్యారా అని రాష్ట్రంలో చర్చ నడుస్తోంది.

పార్టీ ఏర్పాటుచేసి 10 ఏళ్లు దాటిన తరువాత కూడా ముఖ్యమంత్రి అవ్వాలన్న లక్ష్యం జనసేన అధినేతకు లేకపోవటం, అందివచ్చిన ప్రతి అంశాన్నీ రాజకీయంగా తమకు అనుకూలంగా మలుచుకోవడంలో చంద్రబాబుకు ఉన్న నైపుణ్యం వంటి కారణాల వల్ల తమ పార్టీ ప్రజాక్షేత్రంలో నిలబడలేక పోతోందని జనసైనికులు వాపోతున్నారు. తాము బలంగా ఉన్నామని అనుకొంటున్న ఉభయ గోదావరి జిల్లా ల్లోనూ తమకు కావల్సిన సీట్లను అడిగి తీసుకోవడంలో జనసేనాని పూర్తిగా వైఫల్యం చెందారని జనసైనికుల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. అంతేకాక తెలుగుదేశం ప్రస్తుతం నియమించుకున్న రాజకీయ సలహాదారు తెలుగుదేశానికి ఉపయోగపడేలా సలహాలు ఇస్తారనీ, తమకు మాత్రం ఆ సలహాలు నష్టం చేకూర్చేలా ఉంటాయనీ వారి అభిప్రాయంగా కనిపిస్తోంది. మిత్రపక్షంగా ఉన్న జనసేనతో రానున్న రోజుల్లో పొంచి ఉన్న ప్రమాదాన్ని కనిపెట్టి... తెలుగుదేశంవారు పథకం ప్రకారం తమ పార్టీని నిర్వీర్యం చేసే కుట్రకు తెరలేపారని జనసేన కార్యకర్తలు ఆందోళనకు గురవుతున్నారు. ఇంత జరుగుతున్నా జనసేనాని మాత్రం కిమ్మనకుండా ఉండటం ఇప్పుడు ఆ పార్టీలో పలు అనుమానాలకు తావిస్తోంది.

వ్యాసకర్త వైఎస్సార్ టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు
మొబైల్: 98481 05455

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, మార్గశిర మాసం, **తిథి:** బ.విదియ ఉ.6.47 వరకు, తదుపరి తదియ, **నక్షత్రం:** పుష్యమి రా.2.31 వరకు, తదుపరి ఆశ్లేష, **వర్జ్యం:** ఉ.9.12 నుండి 10.52 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.8.42 నుండి 9.30 వరకు, తదుపరి ప.12.24 నుండి 1.12 వరకు, **అమృతఘడియలు:** రా.7.38 నుండి 9.02 వరకు; **రాహుకాలం:** ఉ.10.30 నుండి 12.00 వరకు, **యమగండం:** ప.3.00 నుండి 4.30 వరకు, **సూర్యోదయం:** 6.33, **సూర్యాస్తమయం:** 5.31.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899

సాక్షి బిజినెస్

శుక్రవారం
29-12-2023

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▲	372	72,410
నిఫ్టీ ▲	124	21,777

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)			
నాస్‌డాక్	15,122	▲	23
డోజోన్స్	37,709	▲	53
ఎఫ్‌టీఎస్ఈ 100	7,722	▼	3
డాక్స్	16,692	▼	50
షాంఘై	3,286	▲	40
నికాయ్	33,540	▼	142

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో


ముంబై		
బంగారం (99.9 స్వచ్ఛత)	63,452 ▲	229
బంగారం (99.5 స్వచ్ఛత)	63,198 ▲	228
వెండి (కిలో)	74,633 ▲	569

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఒకటికి	82.88	83.90
£	బ్రిటన్ పౌండ్	ఒకటికి	105.57	108.46
€	యూరో	ఒకటికి	91.53	93.91
¥	జపాన్ ఎన్ (100)	ఒకటికి	57.84	59.17
AUS$	ఆస్ట్రేలియా డాలర్	ఒకటికి	56.22	58.17
S$	సింగపూర్ డాలర్	ఒకటికి	61.75	63.25
SAR	సౌదీ రియాల్	ఒకటికి	21.22	22.85
UAE D	యూఏఈ దిర్హామ్	ఒకటికి	21.75	23.54
¥	చైనా యువాన్	ఒకటికి	10.59	12.66

డిజిటల్ ఎకానమీపై అదానీ గ్రూప్ దృష్టి

- అబుధాబీకి చెందిన ఐహెచ్‌సీతో జట్టు
- సిరియస్ డిజిటెక్ ఏర్పాటు



న్యూఢిల్లీ: దాదాపు 175 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉన్న దేశీ డిజిటల్ ఎకానమీలో అవకాశాలను అందిపుచ్చుకోవడంపై అదానీ గ్రూప్ దృష్టి పెట్టింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, బ్లాక్‌చెయిన్ తదితర ఉత్పత్తులు, సేవలను మరింతగా వినియోగంలోకి తెచ్చేందుకు కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా అబుధాబీకి చెందిన ఇంటర్నేషనల్ హోల్డింగ్ కంపెనీ (ఐహెచ్‌సీ) అనుబంధ సంస్థ సిరియస్ ఇంటర్నేషనల్ హోల్డింగ్‌తో అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో (ఏఈఎల్) భాగమైన అదానీ గ్లోబల్ జట్టు కట్టింది. సిరియస్ డిజిటెక్ ఇంటర్నేషనల్ పేరుతో జాయింట్ వెంచర్ సంస్థను ఏర్పాటు చేసింది. ఇది అబుధాబీ కేంద్రంగా పని చేస్తుంది. సిరియస్ జేవీలో సిరియస్‌కు 51%, అదానీ గ్రూప్‌నకు 49% వాటాలు ఉంటాయి. అంతర్జాతీయంగా డిజిటల్ పరివర్తన విభాగంలో సిరియస్ అనుభవం, దేశీ మార్కెట్‌పై అదానీ గ్రూప్ పరిజ్ఞానంతో భారత డిజిటల్ ఎకానమీలో అవకాశాలను అందిపుచ్చుకోవడంపై సిరియస్ జేవీ దృష్టి పెట్టనుందని ఏఈఎల్ తెలిపింది. ప్రస్తుతం 175 బిలియన్ డాలర్లుగా ఉన్న డిజిటల్ ఎకానమీ 2030 నాటికి ట్రిలియన్ (లక్ష కోట్ల) డాలర్లుగా ఎదగనుందని అంచనాలు ఉన్నట్లు పేర్కొంది. ఇన్‌ఫ్రాతో పాటు ఫిన్‌టెక్, హెల్త్‌టెక్, గ్రీన్‌టెక్ తదితర రంగాల్లోనూ అధునాతన కృత్రిమ మేథ (ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ), బ్లాక్‌చెయిన్ మొదలైన వాటిని మరింతగా వినియోగంలోకి తెచ్చేందుకు సిరియస్ జేవీ కృషి చేస్తుందని తెలిపింది.

బ్యాంకింగ్‌లో ఎస్‌బీఐ కీలకం

- హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంకులకూ ఇదే హోదా
- ఆర్‌బీఐ ప్రకటన



ముంబై: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్‌లు వ్యవస్థాగతంగా చాలా కీలకమైన బ్యాంకులని రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) పేర్కొంది. ఈ బ్యాంకులు దేశీయంగా వ్యవస్థాగతంగా ముఖ్యమైన బ్యాంకులుగా (డీ–ఎస్ఐబీలు) లేదా సంస్థలుగా తమ గుర్తింపును కొనసాగిస్తున్నట్లు తెలిపింది. బ్యాంకింగ్ రంగంలో ఈ బ్యాంకులు వైఫల్యం చెందడానికి అవకాశాలు అతి స్వల్పమని ఈ గుర్తింపు ఉద్ఘాటిస్తోంది.

ఎన్‌పీఏలు 0.8 శాతానికి డౌన్: ఎఫ్ఎస్ఆర్

ఇదిలావుండగా, సెప్టెంబరు 2023 చివరి నాటికి బ్యాంకుల నికర నిరర్థక ఆస్తుల (ఎన్‌పీఏ) నిష్పత్తి బహుళ సంవత్సరాల కనిష్ట స్థాయి 0.8%కి తగ్గిందని, దేశ దేశీయ ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని రిజర్వ్ బ్యాంక్ 28వ ఫైనాన్షియల్ స్థిరత్వ నివేదిక (ఎఫ్ఎస్ఆర్) పేర్కొంది. స్థూలంగా చూస్తే కూడా ఇది రికార్డు కనిష్ట స్థాయిలో 3.2 శాతంగా పేర్కొంది. అంతర్జాతీయంగా ఆర్థిక ప్రతికూలతలు ఉన్నప్పటికీ, భారత్ ఎకానమీ పటిష్టంగా కొనసాగుతున్నట్లు నివేదిక వివరించింది. భారత్ వేగవంతమైన వృద్ధి సామర్థ్యానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా నివారించడానికి ఆర్‌బీఐ తగిన చర్యలు తీసుకుంటోందని గవర్నర్ శక్తికాంత దాస్ నివేదిక ముందుమాటగా పేర్కొన్నారు.

ప్రపంచ టాప్ 10లో స్థానమే లక్ష్యం

- సాధించిన విజయాలతో సరిపెట్టుకోం
- రిలయన్స్ ఫ్యామిలీ డేలో చీఫ్ ముకేశ్ అంబానీ



న్యూఢిల్లీ: ఇప్పటివరకు సాధించిన విజయాలతో సంతృప్తి పడి, అలసత్వం వహించబోమని రిలయన్స్ చైర్మన్ ముకేశ్ అంబానీ చెప్పారు. డిజిటల్ డేటా ప్లాట్‌ఫాంలు, కృత్రిమ మేథ (ఏఐ) వినియోగంలో ప్రపంచ టాప్ 10 వ్యాపార దిగ్గజాల్లో ఒకటిగా ఎదగడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రూప్ వ్యవస్థాపకుడు ధీరుభాయ్ అంబానీ జయంతి సందర్భంగా నిర్వహించే రిలయన్స్ ఫ్యామిలీ డేలో పాల్గొన్న సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశిస్తూ ఆయన ప్రసంగించారు. 'నేడు దేశీయంగా, అంతర్జాతీయంగా వ్యాపార పరిస్థితులు అత్యంత వేగంగా మారిపోతున్నాయి. సాధించిన వాటితో సంతృప్తి చెంది ఆగిపోవడానికి తావు లేదు. రిలయన్స్ ఎప్పటికప్పుడు కొంగొత్త ఆవిష్కరణలతో ముందుకు సాగుతుంది' అని అంబానీ చెప్పారు. 'ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఎకానమీగా ఎదిగేందుకు భారత్ ముందుకు పరుగులు తీస్తున్న నేపథ్యంలో రిలయన్స్ ఎదుట అసాధారణ అవకాశాలు ఉన్నాయి. ప్రపంచంలోనే టాప్ 10 వ్యాపార దిగ్గజాల్లో రిలయన్స్ ఎదగగలదు. తప్పకుండా ఎదుగుతుంది' అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇందుకోసం ఉద్యోగులంతా కస్టమర్లకు మరింత విలువ చేకూర్చేలా సేవలందించడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. డిజిటల్ డేటా ప్లాట్‌ఫామ్‌లు.. ఏఐ వినియోగంలో గ్లోబల్ లీడర్లలో స్థానాన్ని పటిష్టం చేసుకోవడం, సంస్థాగత సంస్కృతి విషయంలో అంతర్జాతీయ దిగ్గజాల్లో ఒకటిగా ఎదగడం నూతన సంవత్సర తీర్మానాలుగా నిర్దేశించుకోవాలని ఆయన సందేశమిచ్చారు.

వృద్ధికి జనరిక్స్ దన్ను

డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ వెల్లడి

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: సమీప భవిష్యత్తులో, మధ్యకాలికంగా తమ సంస్థ వృద్ధికి ప్రధాన జనరిక్స్ వ్యాపారం దన్నుగా నిలవనున్నట్లు ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రికార్డు విక్రయాలు, లాభదాయకతకు కూడా ఇదే కారణమని వివరించింది. దీర్ఘకాలిక దృష్టితో రూపొందిస్తున్న వినూత్న ఉత్పత్తులతో తమ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరిస్తున్నామని సంస్థ అధికార ప్రతినిధి తెలిపారు. పైరోటినిబ్, టొరిపాలిమాబ్, కోయా 302 వంటి మాలిక్యూల్స్ కోసం జియాంగ్సు హెన్‌గ్రుయి, జున్షి లైఫ్‌సైన్సెస్, కోయా థెరప్యూటిక్స్ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు వివరించారు. డిజిటల్ థెరప్యూటిక్స్ దిశగా మైగ్రెయిన్ నివారణలో ఉపయోగపడే వేరబుల్ డివైజ్‌ను ప్రవేశపెట్టామని, అలాగే సెలెవిడా వెల్‌నెస్ ప్లాట్‌ఫాం ద్వారా ఈ–కామర్స్ విభాగంలోకి కూడా ప్రవేశించామని పేర్కొన్నారు. కీలకమైన జనరిక్స్‌ను మరింత పటిష్టం చేసుకోవడంపై దృష్టి పెడుతున్నట్లు సంస్థ ప్రతినిధి వివరించారు. 2030 నాటికి దేశీ ఫార్మా పరిశ్రమ 120–130 బిలియన్ డాలర్ల స్థాయిని, 2047 నాటికి 350–400 బిలియన్ డాలర్ల స్థాయిని లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.

రెండో రోజూ రికార్డుల ర్యాలీ

- సెన్సెక్స్ 372 పాయింట్లు ప్లస్
- 21,750 స్థాయి పైకి నిఫ్టీ
- ఇంధన, మెటల్ షేర్లకు డిమాండ్
- పారిశ్రామిక, ఐటీ షేర్లలో లాభాల స్వీకరణ



ముంబై: వరుసగా అయిదో రోజూ కొనుగోళ్ల మద్దతు లభించడంతో స్టాక్ సూచీల రికార్డు ర్యాలీ రెండో రోజూ కొనసాగింది. విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, ప్రపంచ ఈక్విటీ మార్కెట్లలో సానుకూలతలు, క్రూడాయిల్ ధరలు దిగిరావడం వంటి అంశాలు కలిసొచ్చాయి. ఫలితంగా స్టాక్ సూచీలు ఈ ఏడాది(2023) చివరి ఎఫ్అండ్ఓ గడువు ముగింపు రోజైన గురువారం మరోసారి ఇంట్రాడే, ముగింపుల్లో చరిత్రాత్మక గరిష్టాలను అందుకున్నాయి. సెన్సెక్స్ 372 పాయింట్లు పెరిగి 72,410వద్ద స్థిరపడింది. నిఫ్టీ 124 పాయింట్లు లాభపడి 21,777 వద్ద నిలిచింది. ఉదయం స్వల్ప లాభాలతో మొదలయ్యాయి. ట్రేడింగ్ ప్రారంభంలో కొంత అమ్మకాల ఒత్తిడికి లోనైనప్పటికీ.., తిరిగి పుంజుకోగలిగాయి. ఆయిల్అండ్‌గ్యాస్, ఇంధన, మెటల్, ఎఫ్ఎంసీజీ షేర్లు రాణించడంతో ఒక దశలో సెన్సెక్స్ 446 పాయింట్లు బలపడి 72,484 వద్ద, నిఫ్టీ 147 పాయింట్లు దూసుకెళ్లి 21,801 వద్ద జీవితకాల గరిష్టాలను నమోదు చేశాయి. పారిశ్రామిక, ఐటీ, కన్జూమర్ డ్యూరబుల్స్ షేర్లలో లాభాల స్వీకరణ చోటు చేసుకుంది. బీఎస్ఈ మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 0.66%, 0.23% చొప్పున లాభపడ్డాయి. విదేశీ ఇన్వెస్టర్లు రూ.4359 కోట్లు, సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.137 కోట్ల విలువైన షేర్లు కొన్నారు. వచ్చే ఏడాది నుంచి ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలతో ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి.

- సెన్సెక్స్ 5 రోజుల్లో 1,904 పాయింట్ల లాభంతో ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలో లిస్టెడ్ సంస్థల మార్కెట్ విలువ రూ.12.80 లక్షల కోట్లు పెరిగి జీవితకాల గరిష్ట స్థాయి రూ.363 లక్షల కోట్లకు చేరింది. గురువారం ఒక్కరోజే రూ.1.7 లక్షల కోట్లు పెరిగింది.
- కస్టమర్ల నుంచి వసూలు చేసిన డెవలరీ ఫీజుపై జీఎస్‌టీకి సంబంధించి రూ.402 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందంటూ డీజీజీఐ షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో జొమాటో షేరు 3% నష్టపోయి రూ.123 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో 5% పతనమై రూ.121 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకింది.
- హౌసింగ్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల ఫైనాన్సింగ్‌కు సంబంధించి గుజరాత్ ప్రభుత్వంతో రూ. 14,500 కోట్ల ఎంఓయూ ఒప్పందం కుదుర్చుకోవడంతో ప్రభుత్వ రంగ హడ్కో షేరు 12% పెరిగి రూ.128 వద్ద ముగిసింది.
- దేశీయ మార్కెట్లలోకి విదేశీ పెట్టుబడులు రావడం, క్రూడాయిల్ ధరలు దిగిరావడంతో డాలర్ మారకంలో రూపాయి గురువారం 17 పైసలు పెరిగి 83.17 వద్ద స్థిరపడింది.

ఆజాద్ ఇంజినీరింగ్ భళా



వైమానిక, రక్షణ, ఇంధన, చమురు రంగాలకు ప్రొడక్టులను సరఫరా చేసే ఆజాద్ ఇంజినీరింగ్ లిమిటెడ్ లిస్టింగ్‌లో మెప్పించింది. ఇష్యూ ధర రూ. 524తో పోలిస్తే బీఎస్ఈలో తొలి రోజు రూ. 710 వద్ద ట్రేడింగ్ ప్రారంభమైంది. ఇది 35.5 శాతం ప్రీమియంకాగా.. తదుపరి 39 శాతం వరకూ ఎగసింది. రూ. 728కు చేరింది. చివరికి 29 శాతం జంప్‌చేసి రూ. 677 వద్ద ముగిసింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ దాదాపు రూ. 4,003 కోట్లకు చేరింది.

ఇండియన్ ఇమ్యునలాజికల్స్ కొత్త ప్లాంట్

- నిర్మాణం ప్రారంభించిన కంపెనీ
- రూ.700 కోట్ల వ్యయంతో ఏర్పాటు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: వ్యాక్సిన్ల తయారీ దిగ్గజం ఇండియన్ ఇమ్యునలాజికల్స్ (ఐఐఎల్) నూతన ప్లాంటు నిర్మాణం ప్రారంభించింది. హైదరాబాద్ సమీపంలోని జీనోమ్‌వ్యాలీలో 14 ఎకరాల విస్తీర్ణంలో రూ.700 కోట్ల వ్యయంతో ఇది ఏర్పాటవుతోంది. గురువారం ఈ మేరకు నూతన కేంద్రం కోసం భూమి పూజను కంపెనీ నిర్వహించింది. పశువులకు అవసరమయ్యే వ్యాక్సిన్లను ఇక్కడ తయారు చేస్తారు. ఏటా 30 కోట్ల యూనిట్ల వ్యాక్సిన్లను ఉత్పత్తి చేయగలిగే సామర్థ్యంతో ఇండియన్ ఇమ్యునాలాజికల్స్ ఈ ప్లాంటును స్థాపిస్తోంది. తయారీ కేంద్రం కార్యరూపంలోకి వస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా 750 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. 'హైదరాబాద్‌లోని ఈ కొత్త ప్లాంటు దేశానికి అంకితం. భారత్‌లో ఫుట్ అండ్ మౌత్ డిసీస్ (గాలికుంటు వ్యాధి) నిర్మూలనలో ఈ కేంద్రం సహాయపడుతుంది. అందుబాటు ధరలో వ్యాక్సిన్ల అభివృద్ధి, తయారీలో ఐఐఎల్ సామర్థ్యం ఖజానాకు రూ. వేల కోట్లను ఆదా చేసింది' అని ఎన్‌డీడీబీ, ఐఐఎల్ చైర్మన్ మీనేశ్ షా ఈ సందర్భంగా తెలిపారు.

సాక్షి స్పోర్ట్స్



ప్రిక్వార్టర్స్‌లో సహజ ఓటమి

అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) మహిళల టోర్నీ సింగిల్స్ విభాగంలో హైదరాబాద్ అమ్మాయి సహజ యామలపల్లి పోరాటం ముగిసింది. నవీ ముంబైలో జరిగిన సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో సహజ 2–6, 4–6తో నహో సాటో (జపాన్) చేతిలో ఓడిపోయింది. డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో రష్మిక-వైదేహి (భారత్) ద్వయం 2–6, 6–3, 5–10తో కామిలా (లాత్వియా)-మకరోవా (రష్యా) జోడీ చేతిలో ఓడింది.

భారత్ బోల్తా

తొలి టెస్టులో ఇన్నింగ్స్ 32 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఘనవిజయం

రెండో ఇన్నింగ్స్‌లో చేతులెత్తేసిన భారత బ్యాటర్లు

'బాక్సింగ్ డే' టెస్టులో మన జట్టు మూడే రోజుల్లో మునిగింది. రోజు రోజుకూ ప్రత్యర్థి జట్టే పట్టు బిగించడం... మూడో రోజైతే ఏకంగా అటు బ్యాటింగ్‌లో ప్రతాపం... ఇటు బౌలింగ్‌లో పట్టుదల చూపిన దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ విజయం సాధించింది. దీంతో పటిష్టమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న భారత్ రెండో ఇన్నింగ్స్‌లోనూ సఫారీ బౌలింగ్ ముందు ఎదురు నిలువలేకపోయింది. ఈ ఓటమితో దక్షిణాఫ్రికా గడ్డపై టెస్టు సిరీస్ సొంతం చేసుకునేందుకు భారత్ మరోసారి పర్యటించాల్సి ఉంటుంది. ఈ గెలుపుతో రెండు టెస్టుల సిరీస్‌లో దక్షిణాఫ్రికా 1–0తో ఆధిక్యంలోకి వెళ్లింది.



సెంచూరియన్: టీమిండియా ఈ పర్యటనలో టి20లను సమం చేసుకున్నా... వన్డే సిరీస్‌ను వశం చేసుకున్నా... అసలైన క్రికెట్ టెస్టు ఫార్మాట్‌కు వచ్చేసరికి సఫారీలో సవారీ అంత సులభం కానేకాదని తొలిటెస్టు మూడు రోజుల్లోనే తెలుసుకుంది. 'బాక్సింగ్ డే' పోరులో భారత్ ఇన్నింగ్స్ 32 పరుగుల తేడాతో పరాజయం చవిచూసింది. మొదట ఓవర్‌నైట్ స్కోరు 256/5తో గురువారం మూడో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన దక్షిణాఫ్రికా 108.4 ఓవర్లలో 408 పరుగుల వద్ద ఆలౌటైంది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' డీన్ ఎల్గర్ (287 బంతుల్లో 185; 28 ఫోర్లు), మార్కో జాన్సెన్ (147 బంతుల్లో 84 నాటౌట్; 11 ఫోర్లు, 1 సిక్స్) భారీస్కోరుకు బాటవేశారు. ఇద్దరు కలిసి ఆరో వికెట్‌కు 111 పరుగులు జోడించారు. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 163 పరుగుల ఆధిక్యం సాధించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 34.1 ఓవర్లలో 131 పరుగులకే కుప్పకూలింది. కోహ్లి (82 బంతుల్లో 76; 12 ఫోర్లు, 1 సిక్స్) మినహా ఇంకెవరూ చెప్పుకోదగ్గ పరుగులే చేయలేదు. రెండు జట్ల మధ్య చివరిదైన రెండో టెస్టు జనవరి 3 నుంచి కేప్‌టౌన్‌లో జరుగుతుంది.

అప్పుడు రాహుల్... ఇప్పుడు కోహ్లి

ఈ టెస్టులో సఫారీ పేసర్లు భారత బ్యాటర్ల పాలిట గన్ గురిపెట్టినట్లుగా... బంతుల స్థానంలో బుల్లెట్లు సంధించారేమో! ఎందుకంటే రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ బ్యాటర్లు తేలిగ్గా వికెట్లను సమర్పించుకున్నారు. ముఖ్యంగా మూడో రోజైతే దక్షిణాఫ్రికా బ్యాటింగ్ బలాన్ని, బౌలింగ్ అస్త్రాల్ని ప్రయోగించిన తీరుకు భారత్ భీతిల్లిపోయింది. ప్రత్యర్థి తొలిసెషన్‌కు పైగా ఆడింది. 42.4 ఓవర్లలో మిగిలున్న 5 వికెట్లతోనే 152 పరుగులు చేసింది. కానీ 10 మంది భారత బ్యాటర్లు కనీసం 35 ఓవర్లయినా పూర్తిగా ఆడలేకపోయారు. రబడ (2/32), బర్గర్ (4/33), జాన్సెన్ (3/36) ముప్పేట దాడికి దిగడంతో అనుభవజ్ఞుడైన కెప్టెన్ రోహిత్ (0) ఖాతా తెరువలేకపోయాడు. యశస్వి (5), అయ్యర్ (6), కేఎల్ రాహుల్ (4), అశ్విన్ (0), శార్దుల్ (2) సింగిల్ డిజిట్లకే పరిమితమయ్యారు. కోహ్లి అర్ధసెంచరీతో పోరాడగా, శుబ్‌మన్ గిల్ (26) కాస్త మెరుగనిపించాడు.

స్కోరు వివరాలు

భారత్ తొలి ఇన్నింగ్స్: 245 ఆలౌట్; **దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్:** మార్క్‌రమ్ (సి) రాహుల్ (బి) సిరాజ్ 5; ఎల్గర్ (సి) రాహుల్ (బి) శార్దుల్ 185; టోని జార్జి (సి) జైస్వాల్ (బి) బుమ్రా 28; పీటర్సన్ (బి) బుమ్రా 2; బెడింగ్‌హమ్ (బి) సిరాజ్ 56; వెరిన్ (సి) రాహుల్ (బి) ప్రసిధ్‌కృష్ణ 4; జాన్సెన్ నాటౌట్ 84; కొయెట్జీ (సి) సిరాజ్ (బి) అశ్విన్ 19; రబడ (బి) బుమ్రా 1; బర్గర్ (బి) బుమ్రా 0; బవుమా (ఆబ్సెంట్ హర్ట్); ఎక్స్‌ట్రాలు 24; మొత్తం (108.4 ఓవర్లలో ఆలౌట్) 408. **వికెట్ల పతనం:** 1–11, 2–104, 3–113, 4–244, 5–249, 6–360, 7–391, 8–392, 9–408. **బౌలింగ్:** బుమ్రా 26.4–5–69–4, సిరాజ్ 24–1–91–2, శార్దుల్ 19–2–101–1, ప్రసిధ్ కృష్ణ 20–2–93–1, అశ్విన్ 19–6–41–1.

భారత్ రెండో ఇన్నింగ్స్: యశస్వి (సి) వెరిన్ (బి)బర్గర్ 5; రోహిత్ (బి) రబడ 0; గిల్ (బి) జాన్సెన్ 26; కోహ్లి (సి) రబడ (బి) జాన్సెన్ 76; అయ్యర్ (బి) జాన్సెన్ 6; రాహుల్ (సి) మార్క్‌రమ్ (బి) బర్గర్ 4; అశ్విన్ (సి) బెడింగ్‌హమ్ (బి) బర్గర్ 0; శార్దుల్ (సి) బెడింగ్‌హమ్ (బి) రబడ 2; బుమ్రా రనౌట్ 0; సిరాజ్ (సి) వెరిన్ (బి) బర్గర్ 4; ప్రసిధ్‌కృష్ణ నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 8; **మొత్తం (34.1 ఓవర్లలో ఆలౌట్) 131. వికెట్ల పతనం:** 1–5, 2–13, 3–52, 4–72, 5–96, 6–96, 7–105, 8–113, 9–121, 10–131. **బౌలింగ్:** రబడ 12–3–32–2, బర్గర్ 10–3–33–4, జాన్సెన్ 7.1–1–36–3, కొయెట్జీ 5–0–28–0.

ఆదుకున్న మార్ష్, స్మిత్



మెల్‌బోర్న్: పాకిస్తాన్‌తో జరుగుతున్న 'బాక్సింగ్ డే' టెస్టులో ఆస్ట్రేలియా జట్టును మిచెల్ మార్ష్ (96; 13 ఫోర్లు), స్టీవ్ స్మిత్ (50; 3 ఫోర్లు) అర్ధ సెంచరీలతో ఆదుకున్నారు. 54 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సంపాదించి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా 16 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి ఇబ్బందుల్లో పడింది. అయితే మార్ష్, స్మిత్ ఐదో వికెట్‌కు 153 పరుగులు జోడించి ఆసీస్‌ను ఆదుకున్నారు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 62.3 ఓవర్లలో 6 వికెట్లకు 187 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా ఓవరాల్ ఆధిక్యం 241 పరుగులకు చేరింది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 194/6తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన పాకిస్తాన్ 264 పరుగుల వద్ద ఆలౌటైంది.

హైదరాబాద్‌లో 'ఫార్ములా-ఇ' రేసుపై సందిగ్ధత



న్యూఢిల్లీ: హైదరాబాద్‌లో ఘనంగా ఈ ఏడాది మొదలైన 'ఫార్ములా–ఇ' తదుపరి సీజన్ల నిర్వహణపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ ఫిబ్రవరిలో భాగ్యనగర వాసుల్ని ఈ రేసు అలరించింది. సెలబ్రిటీలు, ప్రముఖులు, రాజకీయ నేతలు సైతం రేసుపై ఆసక్తిక నబరిచారు. నగరంలో విజయవంతమైన ఈ రేసు రెండో సీజన్ వచ్చే ఏడాది ఫిబ్రవరి 10న జరగాల్సి ఉంది. అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారడం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 'అభయ హస్తం' గ్యారంటీలపై తలమునకలై ఉండటంతో ఫార్ములా 'ఇ' నిర్వాహకులతో జరిగిన సంప్రదింపులు కొలిక్కి రాలేదు. అయితే ప్రభుత్వం నుంచి ఆశించిన స్పందన కరువవడంతో నిర్వాహకులు ఈసారి హైదరాబాద్‌లో నిర్వహించాల్సిన రౌండ్‌ను రాష్ట్రం నుంచి తరలించే అవకాశాలున్నాయని తెలిసింది. హైదరాబాద్ వెలుపల నిర్వహణపై ఇటు ప్రభుత్వం నుంచి గానీ, అటు నిర్వాహకుల నుంచి గానీ స్పష్టత రాలేదు.

రన్నరప్ హంపి

ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్‌లో రజత పతకం నెగ్గిన ఆంధ్రప్రదేశ్ గ్రాండ్‌మాస్టర్



సమర్‌కండ్ (ఉజ్బెకిస్తాన్): అద్భుతమైన ఎత్తులతో ప్రత్యర్థుల ఆట కట్టిస్తూ... భారత చెస్ స్టార్ ప్లేయర్, ఆంధ్రప్రదేశ్ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్‌లో రన్నరప్‌గా నిలిచింది. గురువారం ముగిసిన మహిళల ర్యాపిడ్ ఈవెంట్‌లో కోనేరు హంపి విజేతను నిర్ణయించిన 'ప్లే ఆఫ్' టైబ్రేక్స్‌లో 1.5–2.5 పాయింట్ల తేడాతో అనస్తాసియా బొడ్నారుక్ (రష్యా) చేతిలో ఓడిపోయి రజత పతకం సొంతం చేసుకుంది. ఒత్తిడిలో సంయమనంతో ఆడిన అనస్తాసియా తొలిసారి ప్రపంచ ర్యాపిడ్ చాంపియన్‌గా అవతరించింది. ప్రపంచ ర్యాపిడ్ చెస్ టోర్నీ చరిత్రలో హంపికిది మూడో పతకం కావడం విశేషం. 2019లో విశ్వవిజేతగా నిలిచిన హంపి 2012లో కాంస్య పతకం సాధించింది. నిర్ణీత 11 రౌండ్ల తర్వాత బొడ్నారుక్, హంపి, టింగ్‌జె లె (చైనా) 8.5 పాయింట్లతో ఉమ్మడిగా అగ్రస్థానంలో నిలిచారు. మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా బొడ్నారుక్, హంపి తొలి రెండు స్థానాల్లో నిలవడంతో వీరిద్దరి మధ్య విజేతను నిర్ణయించేందుకు టైబ్రేక్ నిర్వహించారు. బ్లిట్జ్ పద్ధతిలో జరిగిన తొలి గేమ్‌లో నల్లపావులతో ఆడిన హంపి 56 ఎత్తుల్లో నెగ్గగా... రెండో గేమ్‌లో హంపి 38 ఎత్తుల్లో ఓడిపోయింది. దాంతో స్కోరు 1–1తో సమమైంది. దాంతో తదుపరి గేమ్‌లో గెలిచిన ప్లేయర్‌కు టైటిల్ ఖరారు చేసే 'సడన్‌డెత్' గేమ్‌ను నిర్వహించారు. అయితే ఈ గేమ్ 52 ఎత్తుల్లో 'డ్రా' అయింది. అయితే నాలుగో గేమ్‌లో బొడ్నారుక్ 39 ఎత్తుల్లో హంపిపై గెలిచి టైటిల్‌ను ఖరారు చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ అమ్మాయిలు నూతక్కి ప్రియాంక, సాహితి వర్షిణి 7 పాయింట్లతో వరుసగా 22వ, 23వ స్థానాల్లో నిలిచారు.

13 రౌండ్లపాటు జరిగిన ఓపెన్ విభాగంలో భారత గ్రాండ్‌మాస్టర్ విదిత్ 9 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచాడు. భారత్‌కే చెందిన ప్రజ్ఞానంద 9 పాయింట్లతో 8వ స్థానంలో, తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ ఇరిగేశి అర్జున్ 8.5 పాయింట్లతో 15వ స్థానంలో నిలిచారు. నార్వే దిగ్గజం మాగ్నస్ కార్ల్‌సన్ 10 పాయింట్లతో మరోసారి ప్రపంచ చాంపియన్ అయ్యాడు.

పరాజయంతో ప్రారంభం



- తొలి వన్డేలో ఆస్ట్రేలియా చేతిలో ఓడిన భారత మహిళల జట్టు
- జెమీమా, పూజ అర్ధ సెంచరీలు వృథా



ముంబై: ఈసారైనా ఆస్ట్రేలియాపై వన్డే సిరీస్ నెగ్గాలనే పట్టుదలతో ఉన్న భారత మహిళల జట్టుకు శుభారంభం లభించలేదు. వరల్డ్ చాంపియన్ ఆస్ట్రేలియా జట్టుతో గురువారం వాంఖెడె స్టేడియంలో జరిగిన తొలి వన్డేలో హర్మన్‌ప్రీత్ నాయకత్వంలోని భారత జట్టు ఆరు వికెట్ల తేడాతో ఓడిపోయింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 282 పరుగులు సాధించింది. జెమీమా రోడ్రిగ్స్ (77 బంతుల్లో 82; 7 ఫోర్లు), పూజ వస్త్రకర్ (46 బంతుల్లో 62 నాటౌట్; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీలు చేయగా... ఓపెనర్ యస్తిక భాటియా (64 బంతుల్లో 49; 7 ఫోర్లు) రాణించింది. అస్వస్థత కారణంగా భారత వైస్ కెప్టెన్, ఓపెనర్ స్మృతి మంధాన ఈ మ్యాచ్‌లో ఆడలేదు. అనంతరం ఆస్ట్రేలియా జట్టు 46.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 285 పరుగులు చేసి గెలిచింది. కెప్టెన్ అలీసా హీలీ (0) ఖాతా తెరవకుండానే అవుటైనా... ఫోబి లిచ్‌ఫీల్డ్ (89 బంతుల్లో 78; 8 ఫోర్లు, 1 సిక్స్), ఎలీసా పెరీ (72 బంతుల్లో 75; 9 ఫోర్లు, 2 సిక్స్‌లు) రెండో వికెట్‌కు 148 పరుగులు జోడించారు. వీరిద్దరు అవుటయ్యాక తాలియా మెక్‌గ్రాత్ (55 బంతుల్లో 68 నాటౌట్; 11 ఫోర్లు), బెత్ మూనీ (47 బంతుల్లో 42; 4 ఫోర్లు) దూకుడుగా ఆడి ఆసీస్ విజయాన్ని ఖరారు చేశారు. భారత బౌలర్లలో రేణుక, పూజ, స్నేహ్ రాణా, దీప్తి శర్మ ఒక్కో వికెట్ తీశారు. రెండో వన్డే శనివారం ఇదే వేదికపై జరుగుతుంది.

● మన కథలు 'అనగనగా...' లేదా 'ఒకానొక కాలంలో...' అంటూ మొదలవుతాయి. కొరియా జానపదకథలు మాత్రం 'పులులు పొగ తాగే కాలంలో' అంటూ మొదలవుతాయి ● డెన్మార్క్‌లోని కొన్ని ప్రాంతాలలో కొత్త సంవత్సరం రోజు ప్లేట్లు పగలగొడతారు. దీని వల్ల మంచి జరుగుతుందని నమ్మకం

● అవును... ఇది నిజమే!



● జర్మన్ జానపద కథల్లో నోకెన్ లేదా నిక్స్ అనే అంతుచిక్కని జీవి ఉంటుంది. నదులు, సరస్సులు, ప్రవాహాలలో కనిపించే ఈ జీవికి అందమైన గుర్రం, ఆకర్షణీయమైన మనిషి, రాక్షస నీటిపాము... ఇలా వివిధ రూపాల్లోకి రూపాంతరం చెందే సామర్థ్యం ఉంటుంది. వ్యక్తులను మోసం చేయడానికి ఈ సామర్థ్యాన్ని ఉపయోగించుకుంటుంది.

యువర్స్



న్యూ ఇయర్ గ్రీటింగ్స్

● మే ది న్యూ ఇయర్ బ్రింగ్ యూ మోర్ హ్యాపీనెస్, సక్సెస్, లవ్ అండ్ బ్లెస్సింగ్స్ ● 2024 ఈజ్ యువర్ ఇయర్, ఐ కెన్ ఫీల్ ఇట్. చీర్స్ టు ఏ న్యూ ఇయర్ అండ్ న్యూ ఆపర్చునిటీస్ ● న్యూ ఇయర్ బ్రింగ్స్ అజ్ లాట్స్ ఆఫ్ న్యూ అండ్ ఎగ్జయిటింగ్ ఆపర్చునిటీస్ ఇన్ అవర్ లివ్స్. దిస్ న్యూ ఇయర్ విల్ బీ అవర్ ఇయర్. హ్యాపీ న్యూ ఇయర్ ● ఏ న్యూ ఇయర్ ఈజ్ లైక్ ఏ బ్లాంక్ బుక్, అండ్ ది పెన్ ఈజ్ ఇన్ యువర్ హ్యాండ్స్. ఇట్ ఈజ్ యువర్ చాన్స్ టు రైట్ ఏ బ్యూటీఫుల్ స్టోరీ ఫర్ యువర్ సెల్ఫ్. హ్యాపీ న్యూ ఇయర్.

ఏ కిక్ ఇన్ ది టీత్

షాకింగ్ లేదా డిజపాయింటింగ్‌లాంటి పరిస్థితుల్లో వాడే మాట... ఏ కిక్ ఇన్ ది టీత్.



ఉదా: లాసింగ్ దట్ గేమ్ వాజ్ ఏ రియల్ కిక్ ఇన్ ది టీత్

గెట్ టు ది బాటమ్ ఆఫ్

ఒక సంఘటన, దుర్ఘటన, పరిస్థితి వెనుక అసలు కారణం కనుక్కునే సందర్భంలో వాడే మాట...గెట్ టు ది బాటమ్ ఆఫ్. ఉదా: ది పోలీస్ డోన్ట్ నో హూ డిడ్ ది రాబరీ యెట్, బట్ దె ప్రామిస్డ్ టు గెట్ టు ది బాటమ్ ఆఫ్ ఇట్



ఫుల్ జోష్‌తో ఫ్యూచర్ ప్లాన్

ఆరోజుల్లో రావుగోపాల్‌రావు ఏమన్నారండీ? 'మడిసన్నాక కాస్త కళాపోసన ఉండాలి' అని. 'కళా పోషణ' మాట ఎలా ఉన్నా కలర్‌ఫుల్ ఫ్యూచర్ ప్లాన్ కంపల్సరీగా ఉండాలి. ప్రతి విజేత విజయం వెనుక బలమైన ఫ్యూచర్ ప్లాన్ ఉంటుంది. ఇంకో రెండు రోజుల్లో కొత్త సంవత్సరం మన జీవితాల్లోకి వస్తుంది. 365 పేజీల ఖాళీ పుస్తకం మన చేతికి అందుతుంది. మొదటి పేజీలో 'ఫ్యూచర్ ప్లాన్' రాసుకున్న వారికి చివరి పేజీ కల్లా విజయం చేతికి అందుతుంది. ఈసారి ప్రయత్నించి చూడండి....

మోస్ట్ చాలెంజింగ్ ఎంట్రెన్స్ ఎగ్జామ్‌గా చెప్పుకునే 'నీట్'లో మెరిసిన విజేతలు చారుల్ హోనరియ, ఉమర్ అహ్మద్ గన్నై. పెద్ద విజయాలు సాధించడానికి పేదరికం ఎంతమాత్రం అడ్డుగోడ కాదు అని నిరూపించారు వీరు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని కర్తార్‌పూర్ గ్రామానికి చెందిన చారుల్ 'నీట్' ప్రవేశ పరీక్షలో 720 మార్కులకు 680 మార్కులు తెచ్చుకుంది. ఆమె తండ్రి పేద రైతు. ఆర్థికంగా ఎన్ని కష్టాలు వచ్చినా సరే కుమార్తెను చదువుకు దూరం చేయలేదు.

జమ్మూకశ్మీర్‌కు చెందిన ఉమర్ అహ్మద్ గన్నై 'నీట్'లో 720 మార్కులకు 601 మార్కులు తెచ్చుకున్నాడు. పేద కుటుంబంలో పుట్టిన ఉమర్ అహ్మద్ కూలీ పనులు చేస్తూనే చదువుకున్నాడు. 'నీట్'లో ఆల్-ఇండియా ర్యాంక్(ఏఐఆర్) తెచ్చుకున్న ఈ ఇద్దరు విజేతలు అదృష్ట వశాత్తు అపూర్వ విజయం సాధించిన వారు కాదు. ఈ ఇద్దరి విజయం వెనుక బలమైన ఫ్యూచర్ ప్లాన్ ఉంది.

భవిష్యత్ ప్రణాళిక రూపొందించుకున్నప్పుడు మన బలాబలాల గురించి విశ్లేషించుకునే అవకాశం దొరుకుతుంది. డాక్టర్ కావాలనేది చారుల్ లక్ష్యం. ఇంగ్లీష్‌లో వీక్‌గా ఉన్న చారుల్ తన ఫ్యూచర్ ప్లాన్‌లో 'ఇంగ్లీష్‌లో నైపుణ్యం సాధించాలి' అని రాసుకుంది. అక్షరాలా సాధించింది.

'కొన్నిసార్లు చాలా కష్టపడినప్పటికీ ఫలితం చేతికి అందదు. దీనికి కారణం సరియైన ప్రణాళిక లేకపోవడమే' అంటున్న ఉమర్ అహ్మద్ ఒక ప్లానింగ్ ప్రకారం ముందుకు వెళ్లాడు. 'నీట్' గత విజేతలు చెప్పిన టిప్స్, సలహాలు నోటు చేసుకునేవాడు. పొద్దున కూలి పనులతో అలిసిపోయినా, ఆ అలసటను పక్కన పెట్టి 'నీట్' కోసం ప్రిపేరయ్యేవాడు.

ఈ ఇద్దరు మాత్రమే కాదు 'భవిష్యత్ ప్రణాళిక' ఆధారంగా వివిధ రంగాలలో విజయం సాధించిన యువతీ,యువకులు ఎంతోమంది కనిపిస్తారు.

'భవిష్యత్ దర్శనం అనూహ్యం, అసాధ్యమైనది కాదు. నేటి ప్రణాళికతో అద్భుత భవిష్యత్ సృష్టించుకోవచ్చు'

'నేటి ప్రణాళిక...రేపటి ఫలితం'

'నేటి కార్యాచరణపైనే మన భవిష్యత్ ఆధారపడి ఉంది'

'మనలో డ్రీమర్, ప్లానర్ అనే ఇద్దరు వ్యక్తులు ఉంటారు. వారు కలిసినప్పుడే విజయం సాధ్యం అవుతుంది'

'ప్లాన్ ఫర్ ది ఫ్యూచర్. లివ్ ఫర్ టుడే'....ఇలాంటి స్ఫూర్తిదాయక మాటలు ఎన్నో ఉన్నాయి.



'కొత్త సంవత్సరం అంటే పార్టీ చేసుకోవడం మాత్రమే కాదు. కొత్త జీవితాన్ని మొదలుపెట్టడం' అనే ఎరుకతో వ్యవహరించాలి. 'కొత్త సంవత్సరం తీసుకునే నిర్ణయాలు అట్టే కాలం ఉండవు' అనే మాట ఎలా ఉన్నా ఎంతోమంది తమను తాము మెరుగుపరుచుకోవడానికి, వ్యసనాలకు దూరం కావడానికి అవి ఉపయోగపడ్డాయి.

చెన్నైకి చెందిన 22 సంవత్సరాల అరుణ్‌ను కొన్ని సంవత్సరాలుగా 'స్మోకింగ్' అనే వ్యసనం దెయ్యంలా పట్టి పీడించింది. గత సంవత్సరం తొలిరోజు 'ఈ రోజు నుంచి సిగరెట్ ముట్టను' అన్నప్పుడు ఫ్రెండ్స్ బిగ్గరగా నవ్వారు. అయితే అరుణ్ ఇప్పటి వరకు ఒక్క సిగరెట్ కూడా ముట్టలేదు.

'చాలా పెద్ద విజయం సాధించినట్లుగా ఉంది. సిగరెట్ తాగను అని ప్రతిజ్ఞ అయితే చేశానుగానీ నా మీద నాకే డౌట్ వచ్చేది. అయితే బయటికి మాత్రం గంభీరంగా ఉండేవాడిని. ఒక వ్యసనానికి వారం రోజులు దూరంగా జరిగితే చాలు మన మీద మనకు నమ్మకం వస్తుంది. ఒక నెల దూరంగా జరిగితే ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుంది. ఇక కొన్ని నెలలు దూరంగా ఉంటే ఎంత పెద్ద వ్యసనమైనా మన పరిసరాల్లో లేకుండా పారిపోతుంది' అంటున్నాడు అరుణ్.

గతంలో యువతరం కొత్త సంవత్సరం ఎజెండాలో వ్యసనానికి దూరంగా ఉండాలనేది ప్రధానంగా కనిపించేది. ఇప్పుడు మాత్రం అనేకానేక అంశాలు ఆ ఎజెండాలో వచ్చి చేరాయి. అందులో కెరీర్ ప్లానింగ్ ప్రధానమైనది. అదిగో కొత్త సంవత్సరం వచ్చేస్తుంది.... ఫ్యూచర్ ప్లాన్‌తో రెడీగా ఉన్నట్లే కదా!

● యంగ్ టాలెంట్

ఎకో వారియర్

పర్యావరణ ప్రేమికురాలైన ఈష్న అగర్వాల్ డాక్యుమెంటరీ 'శాలరీ' దుబాయ్‌లో జరిగిన కాన్ఫరెన్స్ ఆఫ్ ది పార్టీస్(కాప్ 28)లో ప్రదర్శించబడింది. పర్యావరణంపై ఉప్పు పరిశ్రమ చూపుతున్న ప్రభావం, ఉప్పును పండించే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్రంగా తీసుకొని ఈష్న అగర్వాల్ రూపొందించిన ఈ డాక్యుమెంటరీకి ప్రపంచ ప్రతినిధుల నుంచి ప్రశంసలు లభించాయి.

'కాప్ 28లో నా డాక్యుమెంటరీని ప్రదర్శించడం నాకు మాత్రమే కాదు పర్యావరణ సంరక్షణకు సంబంధించిన అంశాలపై పనిచేస్తున్న ఎంతో మంది యువతీ,యువకులకు ఉత్సాహాన్ని ఇచ్చింది. చర్చను రేకెత్తించే, మార్పును ప్రేరేపించే, అసాధ్యాలను సుసాధ్యం చేసే శక్తి యువతకు ఉంది. వాతావరణ మార్పును కేవలం ఒక సమస్యగా కాకుండా అభివృద్ధి, ఆర్థిక వృద్ధి, ఆవిష్కరణలకు అవకాశంగా భావిస్తాను. విభేదాలకు అతీతంగా అందరికీ ఒకే భూమి పేరిట ఐక్యత రాగం ఆలపించడానికి ఇది మంచి తరుణం' అంటుంది అగర్వాల్.



● ఈష్న అగర్వాల్

పర్యావరణ కార్యకర్తగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన అగర్వాల్‌కు హిందుస్థానీ సంగీతం, వెస్టన్ మ్యూజిక్‌లో ప్రవేశం ఉంది. మార్షల్ ఆర్ట్స్‌లో కూడా ప్రతిభ చూపుతుంది. తైక్వాండోలో రెడ్‌బెల్ట్ సాధించింది. మోటివేషనల్ స్పీకర్‌గా కూడా రాణిస్తోంది. వ్యక్తిత్వ వికాసం నుంచి పర్యావరణ సంక్షోభం వరకు ఎన్నో అంశాలపై ప్రసంగాలు చేసింది.

గ్రోక్ ఏఐ వచ్చేసింది

ఎలాన్ మస్క్ నేతృత్వంలోని చాట్‌బాట్ గ్రోక్ ఏఐ ఇప్పుడు మన దేశంలో కూడా అందుబాటులోకి వచ్చింది. ఇతర దేశాల్లో లాగే మన దేశంలో కూడా 'ఎక్స్' ప్రీమియం ప్లస్ చందాదారులకు మాత్రమే గ్రోక్ యాక్సెస్ అవుతుంది. యూజర్‌లు వార్షిక సబ్‌స్క్రిప్షన్ కోసం ₹13,600 చెల్లించాల్సి ఉంటుంది. చాట్‌జీపీటీతో పోల్చితే గ్రోక్ ఏఐ చాట్‌బాట్ స్పోర్ట్స్, జియోపాలిటిక్స్...మొదలైన వాటికి సంబంధించి లేటెస్ట్ అప్‌డేట్స్‌తో ఉందంటున్నారు విశ్లేషకులు.

గూగుల్ ఫొటోస్‌లో కొలాజ్ క్రియేట్ చేయడానికి...



1. గూగుల్ ఫొటోస్ యాప్‌ను ఓపెన్ చేయాలి
2. కొలాజ్ చేయాలనుకుంటున్న ఆరు ఫొటోలను సెలెక్ట్ చేసుకోవాలి
3. ఫొటోలను సెలెక్ట్ చేసిన తరువాత స్క్రీన్ బాటమ్‌లో కనిపించే 'యాడ్ టు' బటన్ నొక్కాలి
4. పాప్-అప్ మెనూ నుంచి 'కొలాజ్'ను సెలెక్ట్ చేసుకోవాలి
5. ప్రీ-డిజైన్డ్ లేఔట్స్‌తో ఆటోమేటిక్‌గా కొలాజ్ క్రియేట్ అవుతుంది.
6. లేఔట్ నచ్చకపోతే ఇతర ఆప్షన్‌ల కోసం 'లేఔట్స్' బటన్ నొక్కాలి.

● టెక్.. టాక్



లావా స్టార్మ్ 5జీ

సైజ్: 6.78 అంగుళాలు రిఫ్రెష్ రేట్: 120 హెచ్‌జడ్ బ్యాటరీ: 5,000 ఎంఏహెచ్ ● 16 ఎంపీ ఫ్రంట్-ఫేసింగ్ కెమెరా ర్యామ్: 8జీబి స్టోరేజ్: 128జీబి కలర్స్: థండర్ బ్లాక్, గేల్ గ్రీన్

వుడెన్ ల్యాప్‌టాప్ స్టాండ్



బ్రాండ్: విర్త్ బరువు: 400 గ్రా.
సైజ్(ఓపెన్): 30×29×27 సీఎం
ఫామ్ ఫ్యాక్టర్: ట్రైపాడ్
● మల్టీ పర్పస్: రీడింగ్, రైటింగ్, డ్రాయింగ్ ప్లేయింగ్ బోర్డ్ గేమ్స్
కంపాటబుల్ డివైజెస్: ల్యాప్‌టాప్

సినిమా

● నివాళి



తమిళ ప్రేక్షకులకు విజయ్‌కాంత్ ఓ 'పురట్చి కలైజ్ఞర్' (విప్లవ కళాకారుడు)... నల్ల ఎంజీఆర్... అభిమానులకు మంచి మాస్ హీరో... కెప్టెన్.. ఇవే కాదు.. ధైర్యం, తెగువకు చిరునామా అనే పేరు కూడా ఉంది.. మంచి మానవతావాది కూడా. ఇలా ఎన్నో రకాల రూపాల్లో నటుడిగా, వ్యక్తిగా తమిళ ప్రజల మనసుల్లో 'మనసున్న మాస్ హీరో'గా చెరగని ముద్ర వేసుకున్న విజయ్‌కాంత్ ఇక లేరు.

మనసున్న మాస్ హీరో

విజయ్‌కాంత్
1952– 2023

విజయ్‌కాంత్ అసలు పేరు నారాయణన్ విజయ్‌రాజ్ అళగర్‌సామి. కేఎన్ అళగర్‌సామి, ఆండాళ్ అళగర్‌సామి దంపతులకు 1952 ఆగస్టు 25న తమిళనాడులోని మధురైలో జన్మించారాయన. కాగా అళగర్‌సామి కుటుంబానికి తెలుగు మూలాలు ఉన్నాయి. పదో తరగతి వరకు చదివిన విజయ్‌రాజ్ తండ్రికి సహాయంగా రైస్ మిల్లు బాధ్యతలను చూసుకునేవాడు. అయితే చిన్నతనం నుంచి నటనపై ఆసక్తి ఉండటంతో 1979లో చెన్నై చేరుకున్నాడు విజయ్‌రాజ్. సినీ అవకాశాల కోసం ప్రయత్నించిన ఆయనకు ఎంఏ రాజా దర్శకత్వం వహించిన 'ఇనిక్కుమ్ ఇళమై' (1979) చిత్రంలో ప్రతినాయకుడిగా తొలి అవకాశం వచ్చింది. ఆ చిత్ర దర్శక-నిర్మాత ఎంఏ కాజానే విజయ్‌రాజ్ పేరుని విజయ్‌కాంత్‌గా మార్చారు. 'ఇనిక్కుమ్ ఇళమై' తర్వాత 'అగల్ విళక్కు, నీరోట్టం, చామంతి పూ' తదితర చిత్రాల్లో ఆయన నటించినా ఆశించిన విజయాలు అందుకోలేకపోయారు. ఆ తర్వాత ఎస్ఏ చంద్రశేఖర్ దర్శకత్వం వహించిన 'దూరత్తు ఇడి ముళక్కమ్' (1980) సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చారు విజయ్‌కాంత్. ఈ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. ఎస్ఏ చంద్రశేఖర్ దర్శకత్వంలో నటించిన ద్వితీయ చిత్రం 'చట్టం ఒరు ఇరుట్టరై' (1981) సినిమా సంచలన విజయం సాధించడంతో పాటు విజయ్‌కాంత్‌కు మాస్ ఇమేజ్ తెచ్చిపెట్టింది. హీరోగా చాలా బిజీ అయిపోవడంతో రోజుకు మూడు షిఫ్టులుగా పని చేశారాయన. ఎంత బిజీ హీరో అంటే 1984లో ఆయన నటించిన 18 సినిమాలు విడుదలవడం విశేషం.

> విజయ్‌కాంత్ తమిళంలో తప్ప ఇతర భాషల్లో సినిమాలు చేయలేదు. కానీ ఆయన తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితులే. 'ఛాలెంజ్ రౌడీ, రౌడీలకు రౌడీ, పోలీస్ అధికారం, కెప్టెన్, కెప్టెన్ ప్రభాకరన్, మా బావ బంగారం, నేటి రాక్షసులు, సింధూరపువ్వు, అమ్మను చూడాలి, బొబ్బిలి రాయుడు, మరణ మృదంగం'.. ఇలా ఆయన నటించిన పలు తమిళ చిత్రాలు తెలుగులో అనువాదమై, ఇక్కడి ప్రేక్షకులకు విజయ్‌కాంత్‌ని దగ్గర చేశాయి.

విజయ్‌కాంత్ సినిమాల్లో ఎక్కువగా సామాజిక నేపథ్యం ఉంటుంది. వీరోచితం, విప్లవ భావాలు, ప్రజలను ఉత్తేజపరచే అంశాలు ఉంటాయి. అలాగే ఆయన యాక్షన్‌కు ప్రత్యేక అభిమానులున్నారు. 'అమ్మన్ కోయిల్ కిళక్కాలే, వైదేహి కాత్తిరిందాళ్, చిన్న గౌండర్, వానత్తై పోల' వంటి పలు కుటుంబ నేపథ్యంలో సాగే ప్రేమకథా చిత్రాల్లోనూ తనదైన నటనతో అలరించారాయన. పోలీస్ పాత్రలకు వన్నె తెచ్చిన విజయ్‌కాంత్‌కు 'కెప్టెన్ ప్రభాకరన్' సంచలన హీరోగా పేరు




● 'కెప్టెన్ ప్రభాకరన్'లో...

తెచ్చిపెట్టింది. ఈ చిత్రం తర్వాత ఫ్యాన్స్ ఆయన్ను 'కెప్టెన్' అని ప్రేమగా పిలవడం మొదలు పెట్టారు. కొందరు ఫ్యాన్స్ విప్లవ కళాకారుడు అంటూ గౌరవంతో పిలుచుకుంటారు. అయితే విజయ్‌కాంత్ సినీ కెరీర్ అంత సాఫీగా సాగలేదు. ఆదిలో ఎన్నో కష్టాలు, అవమానాలను ఎదుర్కొన్నారు. విజయ్‌కాంత్ నలుపు రంగులో ఉండటంతో మొదట్లో పలువురు ప్రముఖ నటీమణులు ఆయన సరసన నటించడానికి నిరాకరించారట. అయినా తనను ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి భారతీయ చలనచిత్ర పరిశ్రమలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు విజయ్‌కాంత్. అటు సందేశాత్మక చిత్రాలు, ఇటు వాణిజ్య సినిమాలు ఏకకాలంలో చేశారాయన. సినిమా ప్రారంభంలో కాకుండా విడుదల ముందు పారితోషికాన్ని అందుకుని నిర్మాతల హీరోగా పేరు తెచ్చుకున్నారు. ఒకవేళ ఆ సినిమా నిర్మాత ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంటే ఒక్క రూపాయి కూడా పారితోషికం తీసుకునేవారు కాదట. ఎంజీఆర్ అభిమాని అయిన విజయ్‌కాంత్.. తన అభిమాన హీరోలాగా ప్రజల ఆకలి తీర్చేవారు. ఆయన కార్యాలయంలో నిత్యాన్నదానం చేస్తూ.. కరుప్పు (నలుపు) ఎంజీఆర్‌గా కొనియాడబడ్డారు విజయ్‌కాంత్. ఆర్‌కే సెల్వమణి దర్శకత్వం వహించిన 'కెప్టెన్ ప్రభాకరన్' విజయ్‌కాంత్‌కు నూరవ చిత్రం. ఆయన కెరీర్‌లో 150కిపైగా సినిమాల్లో నటిస్తే.. అందులో 20కిపైగా పోలీస్ ఆఫీసర్‌గా నటించిన సినిమాలే ఉండడం విశేషం. చివరగా తన కొడుకు షణ్ముగ పాండియన్‌ను హీరోగా పరిచయం చేసిన 'సహాబ్దం' (1993) చిత్రంలో ముఖ్య పాత్రను పోషించారాయన. 'విరుదగిరి' అనే చిత్రానికి దర్శకత్వం వహించారు విజయ్‌కాంత్. బావ ఎల్.కె. సుధీశ్‌తో కలిసి మూడు సినిమాలు నిర్మించారు విజయ్‌కాంత్. దక్షిణ భారత సినీ నటీనటుల సంఘం అధ్యక్షుడిగానూ విశేష సేవలందించారాయన. సినీ పరిశ్రమలో అజాత శత్రువుగా పేరు తెచ్చుకున్న విజయ్‌కాంత్ మృతికి పలువురు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి, తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి కూడా ఆయనకు మృతి పట్ల విచారం వ్యక్తం చేశాయి. విజయ్‌కాంత్‌కుభార్య ప్రేమలత, కుమారులు విజయ ప్రభాకరన్, షణ్ముగ పాండియన్ ఉన్నారు.

> తెలుగు హీరోలు పలువురు విజయ్‌కాంత్ తమిళ సినిమాలను తెలుగులో రీమేక్ చేసి బ్లాక్‌బస్టర్స్ కొట్టారు. చిరంజీవి కెరీర్‌లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'ఠాగూర్' (2003) విజయ్‌కాంత్ హీరోగా వచ్చిన తమిళ సినిమా 'రమణ' (2002)కు రీమేక్. అలాగే విజయ్‌కాంత్ హీరోగా నటించిన 'సట్టమ్ ఒరు ఇరుట్టరై' (1981), 'వెట్రి' (1984), 'అమ్మన్ కోయిల్ కిళక్కాలే' (1986) సినిమాలు తెలుగులో 'చట్టానికి కళ్ళు లేవు' (1981) 'దేవాంతకుడు' (1984), 'ఖైదీ నంబరు 786' (1988)గా రీమేక్ కాగా, ఈ చిత్రాల్లో చిరంజీవి హీరోగా నటించారు. విజయ్‌కాంత్ 'చిన్న గౌండర్' (1992) తెలుగు రీమేక్ 'చినరాయుడు' (1992)లో వెంకటేశ్, 'నానే రాజా నానే మంత్రి' (1985) రీమేక్ 'నేనే రాజు నేనే మంత్రి (1987)', 'ఎన్ పురుషన్‌దాన్ ఎనక్కు మట్టుమ్‌దాన్' (1989) రీమేక్ 'నా మొగుడు నాకే సొంతం' (1989) చిత్రాల్లో మోహన్‌బాబు హీరోగా నటించారు. విజయ్‌కాంత్ 'వానత్తై పోల' (2000) సినిమాను తెలుగులో 'మా అన్నయ్య'గా రీమేక్ చేసి హిట్ అందుకున్నారు రాజశేఖర్. కాగా కొందరు తెలుగు హీరోల సినిమాల తమిళ రీమేక్‌లో నటించి హిట్స్ అందుకున్నారు విజయ్‌కాంత్. బాలకృష్ణ హీరోగా నటించిన 'భానుమతిగారి మొగుడు' (1987) సినిమా తమిళ రీమేక్ 'తెర్కత్తి కళ్లన్' (1988)లో, ఎన్టీఆర్ బ్లాక్‌బస్టర్ ఫిల్మ్ 'సింహాద్రి' (2003) రీమేక్ 'గజేంద్ర' (2004)లో విజయ్‌కాంత్ హీరోగా నటించి, బ్లాక్‌బస్టర్స్ అందుకున్నారు. ఇలా ఆయన కెరీర్‌లో మరికొన్ని సినిమాలు ఉన్నాయి.

ఆఫీసర్ ఆన్ డ్యూటీ

ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్ బచ్చన్‌గా బాధ్యతలు తీసుకున్నారు రవితేజ. 'మిరపకాయ్' వంటి బ్లాక్‌బస్టర్ ఫిల్మ్ తర్వాత హీరో రవితేజ, దర్శకుడు హరీశ్‌శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. 'నామ్ తో సునా హోగా' అనేది ఈ సినిమా ఉపశీర్షిక. ఈ చిత్రంలో రవితేజ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారు. పనోరమా స్టూడియోస్, టీ సిరీస్‌ల సమర్పణలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్ బచ్చన్ పాత్రలో రవితేజ నటిస్తున్నారని సమాచారం. కాగా ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్‌ను గురువారం ప్రారంభించినట్లుగా చిత్ర యూనిట్ వెల్లడించింది.



● రవితేజ

సినిమా చూసి నాన్న ఎమోషన్ అయ్యారు - రోషన్ కనకాల



''నటన పరంగా అమ్మానాన్న (సుమ, రాజీవ్ కనకాల) సలహాలు తీసుకుంటాను. 'బబుల్‌గమ్' మూవీని వారు చూశారు.. బాగా నచ్చింది. ఆ టైమ్‌లో నేను అక్కడ లేను. కొన్ని సన్నివేశాలు చూస్తున్నప్పుడు నాన్న ఎమోషన్ అయి, ఏడ్చారని అమ్మ చెప్పింది. నాన్నని అడిగితే 'బాగా చేశావ్' అన్నారు. ఆయన్నుంచి ప్రశంస రావడం ఆనందంగా అనిపించింది'' అని రోషన్ కనకాల అన్నారు. రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్ కనకాల, మానసా చౌదరి జంటగా నటించిన చిత్రం 'బబుల్‌గమ్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మించిన ఈ సినిమా నేడు విడుదలవుతోంది. ఈ సందర్భంగా రోషన్ కనకాల మాట్లాడుతూ- ''నా బాల్యం అంతా దాదాపుగా తాతగారి (దేవదాస్ కనకాల) నటనా శిక్షణ కేంద్రంలో గడిచింది. నాకు చిన్నప్పటి నుంచి నటనంటే ఇష్టం. అది తెలియని ఒక థ్రిల్ ఇస్తుంది. నటుడు కావాలనే నా కల 'బబుల్‌గమ్'తో నెరవేరడం ఆనందంగా ఉంది. న్యూ ఏజ్ కంటెంట్‌తో వస్తున్న ఈ సినిమా అలరిస్తుందనే నమ్మకం ఉంది. సినిమా షూటింగ్‌కి వెళ్లే నెల రోజుల ముందే వర్క్ షాప్ నిర్వహించడం మాకు ప్లస్ అయింది. ఈ మూవీలో ఓ సీన్ కోసం దాదాపు మూడు గంటలు పాటు షర్టు లేకుండా తిరిగాను. మొదట్లో సిగ్గుపడ్డా... ఆ తర్వాత పోయింది (నవ్వుతూ). మా అమ్మానాన్నలకు పరిశ్రమలో చాలా మంచి పేరుంది. నేను హీరోగా వస్తుండటం బాధ్యతగా అనిపిస్తోంది. ఫలానా జోనర్ మూవీ చేయాలనే ఆలోచన నాకు లేదు. ప్రేక్షకులను అలరించే మంచి సినిమాలు చేయడం ఇష్టం'' అన్నారు.

కామెడీ కిస్మత్

నరేష్ అగస్త్య, అభినవ్ గోమఠం, విశ్వదేవ్, రియా సుమన్ ప్రధాన పాత్రధారులుగా, 'అవసరాల' శ్రీనివాస్ ఓ కీలక పాత్రలో నటించిన కామెడీ ఎంటర్‌టైనర్ చిత్రం 'కిస్మత్'. శ్రీనాథ్ బాదినేని దర్శకత్వంలో కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అథీరా ప్రొడక్షన్స్ పతాకాలపై రాజు నిర్మించారు. కాగా ఈ సినిమాను ఫిబ్రవరి 2న విడుదల చేస్తున్నట్లుగా చిత్ర యూనిట్ గురువారం వెల్లడించింది. ఈ సినిమాకు సంగీతం: మార్క్ కె. రాబిన్, సహ-నిర్మాత: సీహెచ్ భానుప్రసాద్ రెడ్డి.



● 'కిస్మత్' పోస్టర్

వినోదాల పొట్టేల్

యువ చంద్రకృష్ణ, అనన్య నాగళ్ల ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'పొట్టేల్'. 'బందం రేగడ్', 'సవారీ' చిత్రాల ఫేమ్ సాహిత్ మోతుకూరి దర్శకత్వంలో నిశాంక్ రెడ్డి కుడితి, సురేష్ కుమార్ సడిగే నిర్మిస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా ఫస్ట్ ఇంపాక్ట్ లాంచ్ ఈవెంట్‌కు అతిథిగా హాజరైన నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా మాట్లాడుతూ- ''పొట్టేల్' సినిమా ఫస్ట్ లుక్ వీడియో చాలా ఇంపాక్ట్‌ఫుల్‌గా అనిపించింది. ఈ సినిమా షూటింగ్‌ను చూసేందుకు సెట్స్‌కు వెళ్లాను. ప్రేక్షకులకు ఓ మంచి కథని చూపించడానికి టీమ్ చాలా కష్టపడి పని చేసింది. ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చి, పెద్ద విజయం సాధిస్తుందని నమ్ముతున్నా'' అన్నారు. ''వినోదంతో పాటు మంచి ప్రయోజనం కోసం చేసిన చిత్రమిది'' అన్నారు యువ చంద్రకృష్ణ. ''పొట్టేల్' కథ రాసినప్పుడు ఎంత హై ఫీలయ్యానో అదే హై ఈ రోజు వరకూ వుంది. నిశాంక్, సురేష్ చాలా ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు. యువ చంద్ర, అనన్య బెస్ట్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారు. ఈ చిత్రంలో అజయ్‌గారు కీ రోల్ చేశారు'' అన్నారు సాహిత్ మోతుకూరి. ''సినిమా అద్భుతంగా వచ్చింది. త్వరలో రిలీజ్ డేట్ ప్రకటిస్తాం'' అన్నారు నిశాంక్, సురేష్. ''అందరూ గుర్తుంచుకునే చిత్రం అవుతుంది'' అన్నారు అనన్య.



● 'పొట్టేల్' పోస్టర్